Vol. V
No. 1

12th March, 1979.
(Monday)
21 Phalgun, 1900 S. E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

	PAGES
Oral Answers to Questions	.. 1
Short Notice Questions and Answers	.. 26
Written Answers to Questions (Starred and Unstarred)	.. 30
Matters under Rule 329 :	
re : Incident which took place when Sri Eranna, M.L.A. was Travelling in Adoni-Tirupathi Express Bus.	.. 55
Calling Attention to Matters of Urgent Public Importance :	
re : (1) Reconstruction of Feeder Channels across a bund near Nagarjunasagar Right Canal in Ediapet.	.. 79
re : (2) Release of Water to No. 6 Channel of K.C. Canal to protect the Sugarcane and Turmeric Crops.	.. 82
re : (3). Making Water available to Red Soil Blocks under Tungabhadra Project Low Level Canal.	.. 84
Papers Laid on the Table.	.. 88
Annual Financial Statement (Budget) for 1979-80 : —Demands for Grants :	
Co-operation, Animal Husbandry, Dairy Development, Agriculture; Forests, and Fisheries	.. 89

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1980

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker :	..	Sri D. Kondiah Chowdary
Deputy Speaker :	..	Sri K. Prabhakar Reddy
Panel of Chairmen :	..	1. Sri A. Eswara Reddy
		2. Smt. M. N. Vijayalakshmi Dev
		3. Sri S. Alwar Dass
		4. Sri K. B. Siddayya
		5. Sri S. Sambiah
		6. Sri K. Govinda Rao
Secretary :	..	Sri E. Sadasiva Reddy
Joint Secretary :	..	Sri D. L. Narasimham
Assistant Secretaries :	..	1. Sri M. Ramanadha Sastry
		2. Sri S. Purnananda Sastry
		3. Sri R. N. Sharma
		4. Sri Md. Ghouse Khan
		5. Sri T. L. Balaram
		6. Sri M. Viswanatham
		7. Sri P. Bashaiah
		8. Sri A. V. G. Krishna Murthy
		9. Sri V. S. R. Sarma
Chief Reporter		Sri Habeeb Abdur Rehman

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker:	..	Sri D. Kondiah Chowdary.
Deputy Speaker:	..	Sri K. Prabhakar Reddy.
Panel of Chairmen:	..	1. Sri A. Eswara Reddy.
		2. Smt. M. N. Vijayalakshmi Devi.
		3. Sri S. Alwar Dass.
		4. Sri K. B. Siddayya.
		5. Sri S. Sambiah.
		6. Sri K. Govinda Rao.
Secretary :	..	Sri E. Sadasiva Reddy.
Joint Secretary:	..	Sri D. L. Narasimham.
Assistant Secretaries:	..	1. Sri M. Ramanadha Sastry.
		2. Sri S. Purnananda Sastry.
		3. Sri R. N. Sharma.
		4. Sri Md. Ghouse Khan.
		5. Sri T. L. Balaram.
		6. Sri M. Viswanatham.
		7. Sri P. Bashaiah.
		8. Sri A. V. G. Krishna Murthy.
		9. Sri V. S. R. Sarma.
Chief Reporter:	..	Sri Habeeb Abdur Rehman.

CONTENTS—(Contd.)

PAGES

Papers Laid on the Table .. 253

Annual Financial Statement (Budget) for 1979-80 :
Demands for Grants: .. 253

Minor Irrigation, Multipurpose River Projects. Irrigation, Compensation and Assignments toLocal Bodies and Panchayat Raj Institutions.

Statutory Resolution:

Disapproving the A.P. Motor Vehicles Taxation (Amendment) Ordinance, 1978. .. 280

Government Bill:

The A.P. Motor Vehicle Taxation (Amendment) Bill,1979. .. 281

Statement made by the Chief Minister :

re: Formation of a New District--Vizianagaram and Municipal Corporation of Visakhapatnam Town. .. 301

Government Resolution :

re: Ratification of Amendments to the Constitution of India, proposed to be made by the Constitution (forty-fifth Amendment) Bill, 1978. .. 310

(Continued from 19—2—1979)

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

PRINCIPAL OFFICERS

Speaker:	..	Sri D. Kondiah Chowdary.
Deputy Speaker:	..	Sri K. Prabhakar Reddy.
Panel of Chairmen:	..	1. Sri A. Eswara Reddy. 2. Smt. M. N. Vijayalakshmi Devi. 3. Sri S. Alwar Dass. 4. Sri K. B. Siddayya. 5. Sri S. Sambiah. 6. Sri K. Govinda Rao.
Secretary:	..	Sri E. Sadasiva Reddy.
Joint Secretary:	..	Sri D. L. Narasimham.
Assistant Secretary:	..	1. Sri M. Ramanadha Sastry. 2. Sri S. Purnananda Sastry. 3. Sri R.N. Sharma 4. Sri Md. Ghouse Khan. 5. Sri T.L. Balaram. 6. M. Viswanatham. 7. Sri P. Bashaiah. 8. Sri A.V.G. Krishna Murthy. 9. Sri V.S.R. Sarma.
Chief Reporter:		Sri Habeeb Abdur Rehman.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker: .. Sri D. Kondiah Chowdary.

Deputy Speaker: .. Sri K. Prabhakar Reddy.

Panel of Chairmen: ..
1. Sri A. Eswara Reddy.
2. Smt. M. N. Vijayalakshmi Devi.
3. Sri S. Alwar Dass.
4. Sri K. B. Siddayya.
5. Sri S. Sambiah.
6. Sri K. Govinda Rao.

Secretary: .. Sri E. Sadasiva Reddy.

Joint Secretary: .. Sri D. L. Narasimham.

Assistant Secretaries:
1. Sri M. Ramanadha Sastry.
2. Sri S. Purnananda Sastry.
3. Sri R. N. Sharma.
4. Sri Md. Ghouse Khan.
5. Sri T. L. Balaram.
6. Sri M. Viswanatham.
7. Sri P. Bashaiah.
8. Sri A. V. G. Krishna Murthy.
9. Sri V. S. R Sarma.

Chief Reporter: .. Sri Habeeb Abdur Rehman.

CONTENTS — (Contd.)

PAGES

Annual Financial Statement (Budget) for 1979-80:
Demands for Grants:

Excise Administration, District Administration, Land Revenue Department, Stamps and Registration, Political and other Pensions, Relief on account of Natural Calamities, Commercial Taxes Administration, Administration of Religious Endowments, Civil Supplies Administration. .. 623

Half-an-Hour Discussion:

re: Exploration of Ground Water in Swarnamukhi and Araniar Basins in Chandragiri and Puttur Taluks. .. 639

Non-Official Resolutions:

re: Fixing up reasonable prices of Paddy and allowing export to other States. .. 650

re: Broadbased Programme to provide Housing facilities to poor Harijans etc., by spending Rs. 5000 on each House. .. 652

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Twenty Third Day of the Third Session of the

Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 12th March, 1979.

The House met at Half-Past Eight of the Clock.

(Mr Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Activities of Chamber of Municipal Chairmen

265—

*3467 Q.—Sri S. Jaipal Reddy (Kalvakurthy):—Will the Minister for Municipal Administration be pleased to state:

(a) the activities of the Chamber of Municipal Chairmen;

(b) the purpose for which the building of the Chamber in Hyderabad City is being used;

(c) the total monthly expenditure incurred for the maintenance of the building in Hyderabad City; and

(d) the source of income from which the expenditure on maintenance of the Chamber building is being incurred?

మునిసిపలు పరిపాలన శాఖమంత్రి (శ్రీ వడ్డె నాగేశ్వరరావు):—

(ఎ) ఆంధ్రప్రదేశ పురపాలక సంఘ చైర్మన్ల మండలి రాజ్యాంగంలో పేర్కొన్న లక్ష్యాలు ఆశయాల పరికారం దాని కార్యకలాపాలు ఏవంటే—

(1) మునిసిపలు కౌన్సిళ్లకు సంబంధించిన అన్ని పరిపాలన మరియు రాజ్యాంగపరమైన విషయాలను చర్చించటం, నిర్ణయించటం;

(2) ప్రజాస్వామ్య పాలితపదికపై మునిసిపలు పరిపాలనను వ్యవస్థీకరించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవటం;

(3) పురపాలక సంస్థలను శక్తివంతమైన సాధనాలుగా తీర్చిదిద్దటం, దీనికి సంబంధించిన పరిజ్ఞానాన్ని వ్యాపింప చేయటం;

---

*An asterisk before the name indicates confirmation by the Member.

(4) మునిసిపలు కౌన్సిళ్ల శ్రేయస్సును కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకోవటం. ఉత్తమ పరిపాలనకు దోహదం చేసే సంస్థలను ప్రోత్సహించటం, నిర్వహించటం, పౌర చైతన్యాన్ని, విద్యను పటిష్టం చేయడం.

(బి) ఆ మండలి సర్వసభ్య సమావేశాలు, ఎక్జిక్యూటివ్ కమిటీ సమావేశాలు జరపడానికి, పురపాలక సంఘాల చైర్మన్లు, మాజీ చైర్మన్లు, కౌన్సిలర్లు, కమీషనర్లు మొదలైన వారు హైదరాబాదుకు వచ్చినప్పుడు, వారు ఉండటానికి ఈ భవనం ఉపయోగిస్తున్నారు.

(సి) దాని నిర్వహణకు ప్రతి నెల సుమారు రూ. 1182/ల మొత్తం ఖర్చు అవుతున్నది.

(డి) దానికి ఆదాయ వనరులు—(1) పురపాలక సంఘాలు చెల్లించే వార్షిక విరాళాలు; (2) ఆ భవనంలో బసచేసినందుకు వారి వద్ద నుండి వసూలు చేసిన సర్వీసు చార్జీలు.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి):— మంత్రిగారు ఒక ఐదు ఆదర్శాలు ఉన్నాయి అన్నారు, మన అందరికీ కూడా తెలుసు. ఈ ఆదర్శాలను నిలబెట్టడం కోసం మున్సిపల్ కౌన్సిల్స్‌లో వారి పరిధిలో నిలబడి వారి ఏమైనా ప్రయత్నంచేయాలి గాని చాంబర్ ఆఫ్ మున్సిపల్ కౌన్సిల్స్ దీనిలో ప్రధానంగా చేసేటటువంటి పని ఏమీ లేదు; ఇది నిరపయోగము అని, అనవసరంగా మళ్ళా కొంతమందికి పునరావాసము కల్పించడం కోసం ఇది కేటాయించబడింది అనే అనుమానం ప్రజలలో ఉంది. ఈ దృష్ట్యా దీనిని రద్దు చేస్తారా? పోతే రెండవది, డి. కి సమాధానం చెబుతూ మంత్రిగారు రూ 1182లు అన్నారు. వీరికి వచ్చే పేమెంట్సుద్వారా దీనిని అడ్జస్టు చేస్తాము అంటున్నారు. వారికి వచ్చే పేమెంటు అయ్యే ఖర్చుకు సరిపోతుందా, లేకపోతే ప్రభుత్వం ఏమైనా అదనంగా దానిని భరించవలసిన పరిస్థితి ఉందా?

(శ్రీ వడ్డె నాగేశ్వరరావు:— అధ్యక్ష, గౌరవ సభ్యులు ముందు చెప్పిన విషయం ఆలోచనలో లేదు రెండవ విషయములో అక్కడ ఉన్నటువంటి మేనేజరుకి 875 రూపాయలు, నెలకు, అసిస్టెండరుకి 295 రూపాయలు, స్వీపరుకి 145 రూపాయలు, దోబికి 25 రూపాయలు, స్కావెంజరుకి 12 రూపాయలు, డ్రయినేజి క్లర్కుకి 75 రూపాయలు ఇస్తున్నారు. ఇది 865 రూపాయలు. ఎలక్ట్రిసిటీ చార్జెస్‌కి 150 రూపాయలు, వాటర్‌కి 70 రూపాయలు, కరెంటు చార్జీలు 50 రూపాయలు మొత్తం కలిసి 1182 రూపాయలు అవుతుంది. అది కాకుండా అక్కడ నివసించేవారి వలన సర్వీస్ చార్జెస్ క్రింద నెలకు 250 రూపాయలు వస్తున్నది. మొత్తంమీద కటాకటీగా మునిసిపాలిటీవారు ఇచ్చే డబ్బు మనకు ఈ చార్జీలు 14,450 రూపాయతోటి ఇంచుమించు సరిపోతూ ఉంది. అయితే 14,450 రూపాయలు మున్సిపాలిటీ నుంచి రావలసి ఉందిగాని అది 10,950

రూపాయలు లేకపోతే 11 వేల రూపాయలో వస్తూ ఉంది. తతిమాది బాకీలు పడి ఉంది. కొంతమంది మున్సిపాలిటీవారు ఇవ్వకుండా ఉన్నారు.

(శ్రీ) కొరటాల సత్యనారాయణ (రేపల్లి):— ఇప్పటివరకు ఈ మండలి చేసి . శిఫార్సులు ఏమిటి? వాటిని ప్రభుత్వం ఏమైనా అమలు పరిచిందా?

(శ్రీ) వడ్డె నాగేశ్వరావు:— ఆ విషయాలు చెప్పానేగాని వారి శిఫార్సులు నా దగ్గర ఏమీ లేవు.

(శ్రీ) కొరటాల సత్యనారాయణ:—లక్ష్యాలు వివరించారు. ఆ లక్ష్యాలకు అనుగుణంగా ఈ మండలి పని చేసిందా లేదా, అని తెలుసుకోడానికి అయినా సిఫార్సులు ఏమైనా చేసిందా, చేస్తే సిఫార్సులు ఏమైనా అమలు జరిపారా?

(శ్రీ) వడ్డె నాగేశ్వరరావు — ఆ సిఫార్సులు నా దగ్గర ఏమీ లేవు. ప్రశ్నలో లేదు కనుక తెప్పించలేదు. వారు వేరే ప్రశ్న వేస్తే తెప్పించి ఇస్తాను.

(శ్రీ) డి. వెంకటనారాయణరెడ్డి (మదనపల్లి):— ఈ మున్సిపల్ కౌన్సిల్ సూపర్‌సీడ్ అయి దాదాపు 8 సంవత్సరాలు అయింది. స్పెషల్ ఆఫీసర్‌ని పెట్టినారు. చాంబర్ ఆఫ్ చైర్మన్‌ని పెట్టవలసిన అవసరం ఏమి వచ్చింది? అసలు చైర్మనే లేనప్పుడు చాంబర్ ఆఫ్ చైర్మన్ పెట్టవలసిన అవసరము ఏమి ఉంది ?

(శ్రీ) వడ్డె నాగేశ్వరరావు.—ఒక సారి ఎన్నిక అయిన తరువాత కొత్త బాడీ వచ్చేంతవరకు ఆ బాడీ కంటిన్యూ అవుతుందని దానిలో ఉంది. అందుచేత కౌన్సిల్స్ వచ్చేంతవరకు ఈ పాత బాడి కంటిన్యూ అవుతుంది.

Completion of Underground Drainage Scheme in Nellore Municipality

266—

*3257Q.—Sarvasri K.V. Subba Reddy (Nellore) and C.V. Sesha Reddy (Sarvepalli):—Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that the Underground Drainage Scheme in Nellore Municipality is left incomplete;

(b) if so, when it will be completed:

(c) whether it is also a fact that the drainage mains are laid only in the main streets of the slum areas unlike in other parts of the town; and

(b) if so, whether the Government will take steps to see that drainage sub-mains are laid in all the streets of the slum areas in a short period?

మునిసిపలు పరిపాలన శాఖ మంత్రి (శ్రీ వడ్డె నాగేశ్వరరావు):—(ఎ) పథకం ఇంకా అమలు జరుగుతున్నది.

(బి) పథకం పూర్తి కావడం అనేది దానికి అవసరమైన ఆర్థిక సహాయం లభించడంపై ఆధారపడి ఉంటుంది.

(సి) మురికి పేటలలో గల ఇరుకు సందులలో లైనులు వేయడం సాంకేతికపరంగా కాని, ఆచరణ రీత్యా కాని సాధ్యం కాదు. అలా సాధ్యం కాని చోట్లమినహా మెయిన్ రోడ్లలోను అడ్డ గొందులలోను కూడా మెయినులు వేయబడ్డాయి.

(డి) సాంకేతిక పరంగా సాధ్యమైనంత మేరకు నిధుల లభ్యతను బట్టి మురికి పేటలతోను, బలహీన వర్గాలవారు నివసించే ప్రాంతాలలోను గల అన్ని వీధులలోను సబ్ లైనులు వేయబడతాయి.

శ్రీ ఎన్. వెంకటరత్నంనాయుడు :—అధ్యక్షా, భూగర్భ నీటి పథకం నెల్లూరులో దాదాపు ముగిసిపోయినట్లే అనుకుంటున్నారు. మరి దీనికి ఎక్కడ నుంచి నిధులు రావాలో ఎప్పటికి ప్రభుత్వం చేస్తారో, మా చిన్నతనంనుంచీ మేము చూస్తున్నాము. ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క రోడ్డు పగలగొట్టడం మళ్ళ దానిని రిపేరు చేసుకోవడంతో పోతోందిగాని దానికి అంతూ పొంతూ కనబడడంలేదు. దానికి నిధులు ఎక్కడనుంచి తీసుకుంటారు? ఎప్పటిలోపల పూర్తి చేస్తారు. దీనికి ఏమైనా ప్రభుత్వంముందు ఒక ఆలోచన ఉందా?

శ్రీ వడ్డె నాగేశ్వరరావు :—ఈ నెల్లూరు పట్టణాన్ని నాలుగు భాగాలుగా విభజించడం జరిగింది. ఆ నాలుగు భాగాలలో రెండవ భాగము తీసుకోవడం పూర్తి చేయడం జరిగింది. తతిమా మూడు భాగాలు కూడా పూర్తి చేయడానికి ఈ రివ పంచవర్ష ప్రణాళికలో పెట్టడం జరిగింది కూడా. వారు ప్రపోజల్స్ పంపించడం జరిగింది. వారు శాంక్షన్ చేస్తే మూడు భాగాలు కూడా తొందరలోనే పూర్తి చేస్తాము.

శ్రీ జి. సుందరరామయ్య (అల్లూరు):—మొదట ఎ కి సమాధానం ఇస్తూ జరుగుతూ ఉంది అన్నారు. ఎన్ని సంవత్సరాలనుంచి జరుగుతూ ఉంది, పోయిన మూడు సంవత్సరాలలో ఎంత ఎక్స్‌పెండిచరు దీనిమీద పెట్టినారు. ఈ విధంగా జవాబు చెప్పడానికి ఆధారము ఏమి ఉన్నది? నిలబడిపోయిందని చెప్పి అందరి ఉద్దేశము, అనుమానము.

శ్రీ వడ్డె నాగేశ్వరరావు :—మొట్టమొదట మొదలుపెట్టిన ఖరీదు 46 లక్షల రూపాయలతో స్టార్టు చేయడం జరిగింది. 1969 లో దీనిని మంజూరు చేయడం జరిగింది. ఈ పథకానికి ఒక లక్ష, 84 వేల రూపాయలు తీసుకోవడం జరిగింది రెండవ భాగం మొదలుపెట్టినప్పుడు.

8-40 a.m. శ్రీ జి. సుందరరామయ్య :—వారు నిలపలేదు అన్నారు. నిలపకపోతే ఎట్లా జరుగుతుంది? 1969 నుంచి 1979 వరకు 20 సంవత్సరాలు కాలంలో ఎక్కడా నిలపకుండా ఊరికే స్టాఫ్ చార్జెస్ పే చేస్తూ జరుగుతున్నది అని చెబుతున్నారా లేక వర్కు చేస్తూ జరుగుతున్నది అని చెబుతున్నారా?

(శ్రీ) వి. నాగేశ్వరరావు :—బ్లాకు నెంబరు 2 పూర్తిచేయడం జరిగింది. 542.18 ఎకరాలు విస్తీర్ణం గల పరియాను 65 లక్షల 69 వేల రూపాయలతో పూర్తి చేయడం జరిగింది, తతిమ్మా బ్లాకులలో కూడా మునిసిపాలిటి కొన్ని భూగర్భ నీటిపారుదల చేయనిచోట ఓపెన్ డ్రెయిన్స్ చేయడానికి వాళ్ళ ఫండ్సు నుంచి కూడా కొంత చేస్తున్నారు.

(శ్రీ) జి. సుందరరామయ్య :—ఆఖరికి ఏ సంవత్సరాలలో పని జరిగింది ?

(శ్రీ) వి. నాగేశ్వరరావు :—ఇప్పుడు కొంత జరుగుతున్నది. రెండవ భాగం జరిగిన తరువాత మధ్య లేదు. తరువాత ఇప్పుడు కొంత ఇన్వాల్వ్ మెంట్ స్కీము క్రింద నీరిగిరి సంఘం, కొండదిబ్బ, శ్రీనివాసపురం. జాకీర్ హుస్సేన్ నగర్, వెంగళరావు నగర్, మహాత్మాగాంధి నగర్ ఈ స్థలాలలో ఓపెన్ డ్రెయిన్స్ కట్టడానికి మునిసిపాలిటీవారు మాత్ర లోపల ప్రారంభం చేయాలని ఉద్దేశంలో ఉన్నారు.

(శ్రీ) జి. సుందరరామయ్య :—ఇది అండర్ గ్రవుండ్ డ్రెయినేజి గురించి వేసిన ప్రశ్న. ఓపెన్ డ్రెయిన్స్ విషయం మేము అడగలేదు వెంగళరావు నగర్ ప్రత్యేకమైన స్కీము. 1959 లో ఈ వెంగళరావు నగర్ లేదు. ఇది అండర్ గ్రవుండ్ క్రింద వేసిన ప్రశ్న.

(శ్రీ) వి. నాగేశ్వరరావు :—అండర్ గ్రవుండ్ స్కీము క్రింద రెండవ బ్లాకు తీసుకున్నాము. తతిమ్మా బ్లాకులు 6 వ పంచవర్ష ప్రణాళికలో పెట్టాము. అది మంజూరు అయివస్తే మొదలుపెడతాము.

(శ్రీ) ఎమ్. వెంకయ్యనాయుడు :—పట్టణంలో ఇతర ప్రాంతాలలోనేకాక మురికి వాడలలో ఉన్న ప్రాంతాలలో ముఖ్య వీధులలో మాత్రమే మురికి నీటి మైనులు వేయబడిన విషయం వాస్తవమేనా అని ప్రశ్న ఉంది. దానికి మంత్రి చెప్పిన సమాధానం అర్థం కాలేదు. నెల్లూరు పట్టణంలో చాలా పాంతాలలో రోడ్లు తెగకోట్టి డ్రెయిన్సు కోసమని ఆపి పెట్టేస్తున్నారు. ఫండ్సు స్కేర్సిటి ఉన్నప్పుడు ముందుగానే మనకు ఇంత ఫండ్సు ఉంది, ఇంతవరకు డ్రెయిన్ వేయగలము అనే విషయాన్ని పరిశీలనలోకి తీసుకొని అంతవరకే రోడ్డు కట్ చేయవలసి ఉంది. రోడ్లు కట్ చేసి డబ్బు లేదని అగిపోతున్నారు. మీరు డ్రెయిన్సు వేయకపోతే కనీసం రోడ్డు కట్ చేయకుండా ఉండే విధంగా మునిసిపాలిటీ వారికి ఆదేశాలు ఇస్తారా?

(శ్రీ) వి. నాగేశ్వరరావు:—ఆ విషయాలు సేకరించి అట్లా చేయకుండా తప్పకుండా చర్య తీసుకుంటాను.

Sharing of Power Generated by Ramagundam Super Thermal Station by the Southern States

267—

*3943 Q.—Sri S. Alwar Das (Visakhapatnam):—Will the Minister for Finance and Power be pleased to state:

మనకు రావాలని చెప్పి మనం కోరుతున్నాము. ఆ రికార్డు వారి దగ్గిర లేనట్లు ఉంది. పూర్తి వివరాలు ఎసంబ్లీ ముందు పెడతారా? దీని మీద 10 నిమిషాలు వాదించాను. ఆ పెద్ద గ్రంథం అంతా ఉంది. అది గ్రహ్వి పైకితీసి మాకు ఇవ్వమనండి.

(శ్రీ జి. రాజారాం :— మన వాటా లేదని నేను అంటే కదా. మనవాటా ఉందని నేను వాదిస్తూనే ఉన్నాను. కేంద్రం కూడా నిరాకరించలేదు ; మనకు వాటా లేదని ; కానీ ప్రస్తుతం ఉత్పత్తి అయ్యే విద్యుత్ ఇంత తగ్గువ ఉంది అది ఆ రాష్ట్రి అవసరాలకే సరిపోడం లేదు. కాబట్టి అది పెరిగినప్పుడు చూస్తాము అంటున్నారు గానీ మన వాదలుకోలేదు. వారు లేదు అనడం లేదు.

(శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—చట్టరీత్యా ఈ వాటాలు నిర్ణయించే అధికారం ఎవరిది? కేంద్ర ప్రభుత్వానిదా, రాష్ట్రి ప్రభుత్వానిదా? రామగుండంలో మనం ఒప్పుకోనట్లయితే మన మెడ వంచి కేంద్రప్రభుత్వం ఇప్పించే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉందా? అటువంటి అధికారం ఉంటే అదే అధికారం నైవేలి, కల్పకం విషయంలో ఎందుకు వాడడం లేదు?

8-50 a.m.

(శ్రీ జి. రాజారాం :— చివరకు కేంద్రానికి అధికారం ఉంటుంది కాని సంబంధించిన రాష్ట్రాలతో వారు సంప్రదించి ఏదయినా ఒక ఒప్పందము కుదుర్చుకోడానికి ప్రయత్నము చేస్తారు. వారు ఉత్తరవెడతారు అన్న మాట కాదు.

(శ్రీ జి. మల్లి ఖార్జునరావు (గురజాల) :— కల్పకంలో 50 శాతం అక్కడి ప్రాంతానికి, మిగతా 50 శాతం మిగతా రాష్ట్రాలకు ఇస్తున్నారని చెప్పారు. రామగుండములో మాత్రము నాలుగోవంతు మన రాష్ట్రానికి మిగతాది ఇతర రాష్ట్రాలకు అంటున్నారు. ఈ డిస్పారిటీకి కారణం ఏమిటి?

(శ్రీ జి. రాజారాం :— కల్పకములో వచ్చే అణువిద్యుత్ విషయములో వారు అలా ఒక నిర్ణయం చేశారు, రామగుండము విషయం నేను మనవి చేశాను. మొత్తం 6 సూపర్ థర్మల్ స్టేషన్లు ఉన్నాయి. పోరుపా, సింగ్రౌలిలో ఇదివరకే ఈ సూత్రాలకు ఆ సంబంధించిన రాష్ట్రాలు ఒప్పుకున్నాయని అందుకొరకు రామగుండము విషయములో మనము గాడా ఒప్పుకుంటే బాగుంటుందని వారు సూచించారు. దాని ప్రకారం మన వాటా చెప్పాను కాని మేము ఒప్పుకోలేదు.

మిస్టర్ స్పీకర్ :—మెంబర్స్ యొక్క బాధ ఏమంటే—కల్పకం సెంట్రల్ ప్రాజెక్టు, నైవేలి సెంట్రల్ ప్రాజెక్టు, రామగుండం సెంట్రల్ ప్రాజెక్టు, నైవేలిలో వారు పెద్దగా ఇవ్వమని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయములో ఏమీ పల్లాకుండా ఉన్నారు. అట్లాగే కల్పకం నుంచి 50 శాతం ఇస్తాము అంటున్నారు. కాని రామగుండము మన అవసరాలకు చాలకపోయినప్పటికి కూడా మనము 1/3 వంతు ఉపయోగించుకొని 2/3 వంతు వారికి ఇవ్వాలనే ప్రయత్నము చేశారు. ఇది అన్యాయం కాదా అని మెంబర్స్ అభిప్రాయం.

(శ్రీ జి. రాజారాం :— ఇది న్యాయము కాదని మేము వాదిస్తున్నాము. మేము వేరే సూత్రాలు సూచిస్తున్నాము.

Mr. Speaker :— With what results., with no results.....

(శ్రీ జి. రాజారాం :— ఇంకా నిర్ణయం కాలేదు. రెండు సూపర్ థర్మల్ స్టేషన్స్ ఉన్న రాష్ట్రాలు ఏ సూత్రాలు అయితే ఒప్పుకున్నాయో అవి మనకు తెలియజేశారు. మన రాష్ట్రము కూడా అని ఒప్పుకుంటే బాగుంటుందని అంటున్నారు. మేము వేరే కౌంటర్ ప్రపోజల్స్ పెట్టాము.

(శ్రీ యం. వెంకయ్యనాయుడు :—వారు కల్పకం, నైవేలీని ఇచ్చేంత వరకు రామగుండము నుంచి ఇవ్వడం ఆపివేయడానికి ఈ ప్రభుత్వము సిద్ధముగా ఉందా?

(శ్రీ జి. రాజారాం :—ముందు సంప్రదిస్తారు. మన దగ్గర కల్పించే అవకాశాలను బట్టి మనము కూడా రామగుండములో 50 శాతం బేసిక్‌గా మనకు కావాలని అననముగా భూమి, నీరు ఇతర సదుపాయాలు కల్పించి సంపకు 50 శాతం కావాలని మేము వారు చెప్పినదానికి కౌంటరుగా అడుగుతున్నాము. మేము వారు చెప్పినది ఒప్పుకోలేదు.

(శ్రీ పూల సుబ్బయ్య :— ఇప్పుడు నైవేలీ గురించి ఆఖరుసారిగా రాష్ట్రం కేంద్రానికి ఎప్పుడు వ్రాసింది? వారు ఇచ్చిన సమాధానం ఏమిటి?

(శ్రీ జి. రాజారాం :—సమాధానము లేదు.

(శ్రీ పూల సుబ్బయ్య :—ఇది కేంద్రానికి—రాష్ట్రాలకు సంబంధించినది. మన వాటా పోతున్నది. మన అసమర్థతవల్ల అయితేనేమి, మరి దేనివల్ల అయితేనేమి స్పష్టముగా ఇప్పుడు చెప్పినదాని గురించి భోగట్టా ఉంది. వారు సూపర్ ఫిషియల్‌గా చెపుతున్నారు. ఆ భోగట్టా అంతా అసెంబ్లీ ముందు పెడతారా అంటే దానికి సమాధానము చెప్పగు. ఆది లేకపోతే మేము ఎట్లా నిర్ణయం చేయాలి?

(శ్రీ జి. రాజారాం :— వేరే ప్రశ్న వేయమనండి. భోగట్టా ఏమీలేదు.

Rebabilitation of the People of the Villages Submerged Under Srisailam Projcet

268—

*2902-Q.-Sri M. Jaya Ramloo (Wanaperthy):—Will the Minister for Finance & Power be pleased to state :

(a) the steps being taken by the Government to rehabilitate the people of those villages which will submerge under the Srisailam project; and

(b) the time by which they will be rehabilitated ?

(శ్రీ జి. రాజారాం :—(ఎ), (బి) వివరణ సభా సమక్షంలో ఉంచబడింది.

ప్రశ్న నెం. 2902 సమాధానంగా సభా సమక్షంలో ఉంచబడిన వివరణ :—

(ఎ) శ్రీశైలం ప్రాజెక్టు క్రింద ముంపుకు గురయ్యే గ్రామాలలోని వారి పునరావాసానికై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు.

సమాధానం : శ్రీశైలం ప్రాజెక్టు క్రింద పునరావాస కేంద్రాల స్థాపనను పూర్తి విరమించి దానికి బదులు నిర్వాసితులైన కుటుంబాలకు క్రింది పెచ్చు లేలో నగదు పరిహారాన్ని చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

(I) భూములు మాత్రమే సేకరించబడిన నిర్వాసిత కుటుంబాలకు, రూ. 1,000ల గరిష్టపరిమితికి లోబడి, సేకరించబడ్డ భూములకు చెల్లించిన పరిహారంలో 50 శాతం మంజూరు చేయవచ్చు.

(II) ఇళ్లు మాత్రమే కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు రూ. 1,000ల గరిష్ట పరిమితి లోబడి ఇంటి ఆర్థిక సేకరణకు చెల్లించిన పరిహారంలో 50 శాతం మంజూరు చేయవచ్చు.

(III భూములు ఇళ్లు సేకరించబడ్డ నిర్వాసిత కుటుంబాలకు, రూ. 5,000ల గరిష్ట పరిమితికి లోబడి, భూమి, ఇళ్ళ ఆస్తుల సేకరణకు చెల్లించిన పరిహారంలో 50 శాతం చెల్లించవచ్చు.

(ఖ) వారికి ఎప్పటికి పునరావాసం కల్పిస్తారు ?

సమాధానం – ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం నిర్వాసిత కుటుంబాలకు నగదు పరిహారం చెల్లించే దృష్ట్యా, శ్రీశైలం ప్రాజెక్టు ముంపు క్రింద వచ్చే గ్రామాలలోని వారికి పునరావాసం కల్పించే విషయం ఉత్పన్నం కాదు.

శ్రీ యం. జయరాములు :—శ్రీశైలం ప్రాజెక్టు క్రింద 98 గ్రామాలు మునిగిపోతున్నాయి. ఆ గ్రామాల ప్రజలకు పునరావాస సౌకర్యము కల్పించేందుకు ప్రభుత్వము ఎప్పుడు ఏర్పాటు చేస్తుంది? నీళ్ళు వచ్చి ఇళ్ళన్నీ లేచిపోయాక చేస్తుంచా లేక నీరు వచ్చి మునగక ముందు—ఎన్ని రోజుల ముందు పునరావాస సౌకర్యము కల్పిస్తారు? వాళ్ళు ఇళ్ళు కట్టుకోవాలంటే రాళ్ళు తోలుకోవాలి, స్థలం చూసుకోవాలి. దీనికి చాలా సైము పడుతుంది. అందుకని ఎప్పుడు ఏర్పాటు చేస్తారు? నీరు వచ్చేందుకు ఇంకా ఎంతకాలము పడుతుంది?

శ్రీ జి. రాజారాం :—అనేక గ్రామాలకు అనేక స్టేజెస్‌లో ముంపులు వస్తాయి. మొదట ముంపులు వచ్చేవాటికి తొందరగా పునరావాసం కొరకు వాళ్ళకి కాంపెన్‌సేషన్ ఇచ్చేందుకు ప్రయత్నము చేస్తున్నాము. శ్రీశైలం ప్రాజెక్టు క్రింద కాని, ఏ ఇతర ప్రాజెక్టులకు సంబంధించి కాని ఒక రిహేబిలిటేషన్ సెంటర్లు నిర్మాణము చేయకూడదని ప్రభుత్వం ఒక పాలసీ నిర్ణయము చేసింది. దానికి బదులుగా కేష్ కాంపెన్సేషన్ ఇవ్వాలని కూడా నిర్ణయం చేసింది. ఆ ప్రకారముగా శ్రీశైలము ప్రాజెక్టు ముంపులో వచ్చేవారందరికి కేష్ కాంపెన్సేషన్ ఇవ్వబడుతుంది.

శ్రీ యం. జయరాములు : —కేష్ కాంపెన్సేషన్ ఇస్తారు. వీళ్ళు ఎప్పుడు వస్తాయి. 1, 2, 3, స్టేజెస్ ఏర్పాటు చేశారు. శివ స్టేజ్‌లో గ్రామాలు ఎప్పుడు ముణుగుతాయి? ఆ మునిగే దానికి ఎన్ని రోజుల ముందు డబ్బు ఇస్తారు? స్థల సౌకర్యం ఎప్పుడు కలుగచేస్తారు?

శ్రీ జి. రాజారాం :—మొత్తం ముంపు సైము వచ్చేటప్పటికి 1983 అవుతుంది.

శ్రీ ఎ. వాసుదేవరావు (కోదాడ్) :—ముంపు గ్రామాలవారికి పునరావాసం కల్పించే దానికి పోచంపాడు క్రింద నివ్వండి, నాగార్జునసాగర్ క్రింద నివ్వండి-రిహాబిలిటేషన్ సెంటర్సును క్రమబద్ధముగా ఏర్పాటు చేశారు. అదే స్థితి శ్రీశైలం ముంపు గ్రామాలకు వర్తింపచేయకుండా ప్రభుత్వం దానిని తీసి సి కేష్ ఇస్తాము అంటోంది. ఈ కేష్ ఇవ్వడం వల్ల వారికి ఏమీ ఉపయోగము కపోగా మార్కెటు వాల్యూతో పోల్చుకొని చాలా తక్కువగా ఇస్తాము అంటున్నారు. మినిస్టరుగారి స్టేట్ మెంటు ప్రకారం వారు నిర్ణయించిన దానికి 50 శాతం మేరకు ఇస్తామనే మాట చెపుతున్నారు. అలా కాకుండా ఇది ఫస్టు ప్రియారిటీగా తీసుకొని ముంపు గ్రామాల ప్రజలకు స్థిరనివాసం కల్పించడానికి, తర ప్రాజెక్టుల క్రింద అమలుపరించిన విధానాన్ని ఇక్కడ కూడా అమలు చేయడానికి పునరాలోచన చేస్తారా? లేకపోతే ఇది కేవలం ఒక క్రిమినల్ పటిట్యూడ్‌గా పరిగణింపవలసి వస్తుంది. ఇందులో ప్రభుత్వం మానవతా ధర్మాన్ని దృష్టిలో పెట్టుకొనకుండా ప్రభుత్వం సరిగా వ్యవహరించడం లేదని చెప్పవలసి వస్తోంది. దీనిని పునరాలోచించి శాశ్వత ప్రాతిపదికగా పునరావాసాన్ని కల్పించడానికి ప్రభుత్వం తిరిగి ఆలోచిస్తుందా?

శ్రీ బి. రాజారాం :—పోచంపాడు క్రింద రీహాబిలిటేషన్ సెంటర్సు ఏర్పాటు చేసే ప్రయత్నము చేశాము దాని ఫలితాలు బాగా లేనందువల్లనే, అక్కడి ప్రజలు రిప్రజెంటు చేసినందు వల్లనే ఇది చేశాము. అక్కడ అడవి అంతా కొట్టి పెట్టాము. ఎవరూ పోవడం లేదు. వారు ఆ అడవిని అమ్మి వేసుకుంటూ వెళ్లిపోతున్నారు, అందుకని అది బాగాలేదు. ఈ రీహాబిలిటేషన్ సెంటర్సులో ఎవరూ ఉండడం లేదు వారు తమ బంధువుల గ్రామాలకు పోయి అక్కడ కాంపెన్‌సేషన్‌తో పాటు, 2, 3 ఎకరాలు కొనుక్కొని స్థిరపడి ఉంటారనే ఉద్దేశముతో ఇలా నిర్ణయించాము. రెండు ఎకరాల అడవి కొట్టి ఇచ్చే బదులు 5 వేల రూపాయలు కేష్‌గా వారికి ఇవ్వాలని నిర్ణయం చేశాము. దానితో వారు కొనుక్కుంటారు. ఇదివరకటి ఫలితాల దృష్ట్యా నిర్ణయం తీసుకోవడం జరిగింది.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) :—దీనిలో (1) Displaced families whose lands only were acquired might be grant d 5t per-ccnt of the compensation paid for the lands acquired, subject to a maximum of Rs. 1,000.

(2) In the case of displaced families, whose lands as well as houses were acquired might be paid 50 per cent of compensation paid for the acquisition of land and house properties subject to a maximum of Rs. 5,000. భూములు పోయే వారికి ఈ సందర్భములో రు. 5 వేలు మాగ్జిమమ్ రేటు ఫిక్స్ చేశారు. కేవలం భూమి పోయినా లేకపోతే ఇల్లు మాత్రము ఎక్వయిర్ చేస్తే కేష్ కాంపెన్సేషన్ ఎక్స్‌గ్రేషియా వేమెంటు పేరుతో ఒక పెయ్యి రూపాయలు మాగ్జిమమ్ ప్రకటిస్తూ ప్రకటించారు. ఈ సందర్భములో రు. 5 వేల లిమిట్ పెంచే ఆస్కారము ఏమయినా ఉందా?

దీనితోపాటు విచక్షణ లేకుండా భూమి మాత్రము లేక ఇల్లు మాత్రము ఎక్వయిర్ చేసి కాంపెన్సేషన్ చెల్లిస్తే వారికి రు. 1,000 వరకు మాత్రము చెల్లిస్తామన్నది సక్రమముగా లేదు, సహేతుకంగా లేదు. ఈ విషయములో పునరాలోచనచేసి ఈ కేస్ కాంపెన్సేషన్ క్రింద రు. 1,000 పరిమితి సక్రమంగా లేదు కనుక ఇది యూనిఫారమ్‌గా రు. 5 వేలు పే చేయడానికి అవకాశం ఉందా ?

Sri G. Rajaram :—This is apart from the compensation they get for the actual value of the houses and lands, పునరావాసం కొరకు 2 సెంట్లు భూమి - అది గుడిసె కొరకు. రెండు ఎకరాల భూమి, భూమి మిలిగిన వారికి చేశాము. కాని ఈ రిహేబిల్ లేషన్ సెంటర్స్ లోకి ఎవరూ పోవడం లేదని అక్కడ రెండు సెంట్లు భూమి ఇచ్చే బదులు ఇల్లు పోయిన వారికి రూ. 1000, ఇస్తే రెండు సెంట్లు భూమి ఎక్కడయినా తీసుకోవచ్చును, భూమి, ఇల్లు పోయిన వారికి రూ. 5 వేల మేరకు ఇచ్చినట్లయితే ఒకటి రెండెకరాల భూమి కొనుక్కోవచ్చు. ప్రక్క గ్రామాలలో ఇల్లు కూడా తీసుకోవచ్చు అని ఈ ఏర్పాటు చేశాము. దీనికి ఇంకా పునరాలోచన ఏమి చేయాలనే దానికి రాష్ట్ర ప్రభుత్వం ఒ కేబినెట్ సబ్-కమిటీని వేసింది. ఆ కేబినెట్ సబ్-కమిటీ అనేక విషయాలు ఆలోచిస్తుంది.

(శ్రీ కె వెంకటేశ్వరరావు :— వచ్చే సంవత్సరం ఫస్టు ఫేజ్‌లో చేరిన గ్రామాలు మిలిగిపోతున్నాయి. ఆ ఏర్పాటు చేసిన సబ్-కమిటీ ఇంతవరకు మీట్ కాలేదు. అది ఎప్పుడు మీటవుతుంది ? ఎప్పుడు నిర్ణయాలు తీసుకుంటారు, ఇప్పుడు అక్కడి వారిని ఎప్పుడు బయటకు పంపిస్తారు ?

(శ్రీ జి. రాజారాం :— అతి త్వరలోనే మీట్ అవుతుంది.

Completion of Nallamada Canal Drainage Extension Scheme

269—

*3933 Q.—Sri K. Satyanarayana, Smt. G. Dhana Suryavati. Sarvasri A. Lakshminarayana, (Srikakulam), M. Omkar, (Narsampet), Kona Prabhakara Rao (Bapatla), M. Venkaiah Naidu (Udaygiri), M. Venkateswara Rao (Nandigama), E. Subba Rao (Kuchinapudi) G. Nageswara Rao (Ponnur) M. Narayana Rao (Parchur) B. Sammaiah (Parkala):—Will the Minister for Major Irrigation be pleased to state :

(a) whether it is a fact that the Government have decided to complete the Nallamada canal drainage extention scheme in Guntur district by the end of February;

(b) whether it is also a fact that the work has not been started so far;

(c) if so, the reasons therefor; and

(d) the details of the said scheme and estimated cost of the same?

మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి (శ్రీ కె. ఓబులరెడ్డి):—

(ఎ) లేదండీ.

(బి) ఆ పని ప్రారంభించబడింది.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(డి) ఆ పథకం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

(1) నల్లమడకు అదనంగా భూగర్భ సొరంగము నిర్మించడం.

(2) సక్కువాగు క్రింది భాగానికి అదనంగా భూగర్భ సొరంగం నిర్మించడం.

(3) 11/1+440 వ మైలు వద్ద, 4/4+550వ మైలువద్ద గల వంతెనలకు అదనపు తూములు ఏర్పాటు చేయడం.

(4) ముసుగు కాలువ లోతు, వెడల్పు ఎక్కువ చేయుటకు మట్టి తవ్వకం పని చేపట్టడం.

ఆ పథకపు అంచనా ఖర్చు రు. 394.51 లక్షలు కాగా ప్రత్యక్ష, పరోక్ష చార్జీలతో కలిపి రు. 444.32 లక్షలు ఖర్చవుతుంది.

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—మొదటి ప్రశ్నకు లేదు అని చెప్పారు. 9-00 a.m.
1979 ఫిబ్రవరి నెలాఖరుకు పూర్తి చేయవలెనని ప్రభుత్వం నిర్ణయించినదా అంటే లేదు అనే చెప్పాలి. ఎందుకంటే ఫిబ్రవరి దాటి పోయింది. అవును అని ఎలా చెపుతారు ? చాల యింపార్టెంట్ యిస్యూ. ఆ ఏరియాలో ఉండే జనం దీనిమీద చాల ఆందోళన చెంది ఉన్నారు. ఇంతకుముందు సైక్లోన్ రాకపోయినప్పుడు కూడ వారికి దెబ్బలు తగిలి ఉన్నాయి. అందువల్ల ప్రభుత్వం యిప్పటికైనా ఈ పరిస్థితి యొక్క తీవ్రతను గుర్తించి ఎంత తొందరలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తారు ? ఏమైనా డేట్ నిర్ణయించారా ?

(శ్రీ కె. ఓబులరెడ్డి :—పని ప్రారంభించడం జరిగింది. రెండువర్కింగ్ సీజన్స్‌లో పూర్తి చేస్తాము.

(శ్రీ ఎమ్. నారాయణరావు :—ప్రతి సంవత్సరం పది వందల కోట్ల రూపాయలు నల్లమడ మురుగు కాలవ నష్టం కలు చేస్తున్నది. 20 గ్రామాలలో నివసించే 30 వేల మంది జనం రైటకు రావడానికి వీలు లేని పరిస్థితి వున్నది. ఇప్పటికి ఆస్కిమ్‌కు 30 లక్షల రూపాయలు యిచ్చారని తెలుస్తున్నది. అట్లా కాకుండా ఎక్కువ డబ్బు యిచ్చి వెంటనే పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ కె. ఓబులరెడ్డి :—రు. 80 లక్షలు మార్చి నెలాఖరువరకు. ఈ పని నిలపకుండా పనిసాగిపోతూ ఉండే దానికొరకు కోటి రూపాయలు కెండర్స్ పిలిచాము. కాంట్రాక్టర్స్ కూడ వచ్చినారు. కెండర్స్ సెటిల్ చేశారు. పని జరుగుతున్నది.

(శ్రీ ఎమ్. ఓంకార్ :—నాలుగున్నర కోట్ల రూపాయల ఖర్చు అన్నారు. రెండు సీజన్స్ లో పూర్తి చేస్తాము అన్నారు. మార్చి ఆఖరువరకు

కేటాయించిన డబ్బు 80 లక్షల రూపాయలు. వచ్చే సంవత్సరం కోటి రూపాయలు కెండర్స్ పిలిచాము అన్నారు. ఈ లెక్కన యిది పూర్తి అవుతుందా? దానికి బదులుగా కనీసం రెండున్నర కోట్ల రూపాయలు ఈ సంవత్సరం కేటాయించే పథకం ఆలోచిస్తారా?

శ్రీ కె. ఓబుల రెడ్డి :— గత జనవరిలో ప్రారంభించాలి అయితే అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఆలస్యం కావడం వల్ల రెండు నెలలు గడిచి పోయింది. ఇక ఉండేది రెండు నెలలు మాత్రమే. ఈ వర్కింగ్ సీజన్ రెండు నెలలు కనుక కోటి రూపాయలు, వచ్చే వర్కింగ్ సీజన్‌లో మిగతా మొత్తం ఖర్చు పెడతారు.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) :—ఈ సమస్య నాగార్జునసాగర్ మురుగుకు కూడ ముడిపడి వున్నది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద నుంచి దీనికి ఏదైనా కొంత ఎలాట్‌మెంట్ వస్తుందా? వస్తే ఎంత? ఈ డ్రైనేజ్ బోర్డ్‌లో వసూలు అయ్యే సెస్‌తో సంబంధం లేకుండా ప్రత్యేకంగా ప్రభుత్వం దీనికి కేటాయించి ఈ రెండవ వర్కింగ్ సీజన్స్‌లో కంప్లీట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారా?

శ్రీ కె. ఓబుల రెడ్డి — నాగార్జునసాగర్ ఎడ్జ్ నుంచి సూచింగ్. కంట్రిబ్యూషన్‌కింద 50 పర్సంట్ మనం రెండు కోట్ల రూపాయలు చిల్లర పెడితే వారు రెండు కోట్లరూపాయలు చిల్లర పెడతారు. ఖచ్చితంగా రెండు సీజన్స్‌లో మేము పూర్తి చేస్తాము అని ఎస్యూరెన్స్ యిస్తూ అంటే మిగతా సప్లిమెంటరీస్ .

శ్రీ కోన ప్రభాకర రావు .—తరువాత ఏమి చేశారు అంటే డబ్బు లేదు అంటారు డబ్బు విషయం తేల్చారా?

శ్రీ కె ఓబుల రెడ్డి :—డబ్బు విషయం తేల్చే అన్ని విషయాలు తేల్చే చెప్పాము.

శ్రీ కొరటాల సత్యనారాయణ:—అండర్ టనెల్స్‌కు కెండర్స్ పిలిచారు. వై డెనింగ్ డ్రెయిన్స్ ఎగువ భాగము దిగువభాగము అని యిందాక మిత్రులు చెప్పారు. 30 గ్రామాలవరకు మునిగిపోతున్న విషయం వున్నది, ఇప్పుడు డిజైన్ చేసిన డ్రెయిన్ 7,000 క్యూసెక్స్‌కు మాత్రమే. 19000 క్యూసెక్స్ వాటర్ లాస్ట్ సీజన్‌లో వచినట్లు వారే చెపుతున్నారు. నాగార్జునసాగర్ మురుగునీరు కాకుండా సర్ ప్లస్ వాటర్ కూడ వాగేరు అనేచోట వదలిపెట్టడం వల్ల మొత్తం ఆ గ్రామాలు అన్నీ ముంపుకు గురి అవుతున్నాయి. నాలుగున్నర కోట్ల రూపాయల పథకం అని చెపుతున్నారు, 18 కోట్ల రూపాయలతో మరొక పథకం వున్నది. నాలుగున్నరకోట్ల రూపాయలతో సమగ్ర మురుగునీటి పథకం పూర్తి అవుతుందా? 18 కోట్ల రూపాయల పథకం ఎందుకు రూపొందించబడింది. దానికి దీనికి ఉన్న యిబ్బందులు ఏమిటి? నాలుగున్నర కోట్ల రూపాయలు చాలదని 18 కోట్ల రూపాయల పథకం అమలుజరపాలనే విషయం వాస్తవమేనా?

శ్రీ కె. ఓబుల రెడ్డి :— 18 కోట్ల రూపాయల పథకం నా నోటీసులో లేదు. నాలుగున్నర కోట్ల రూపాయలు ఖర్చు పెడితే నల్లమడ డ్రెయిన్‌కు పూర్

రిలీఫ్ వస్తుందని యింజనీర్స్ యొక్క అభిప్రాయం. దాని ప్రకారం నేను సమాధానం చెప్పాను.

శ్రీ ఎమ్. నారాయణరావు :—పోయిన ప్రభుత్వంలో శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 70 లక్షల రూపాయలు ప్రత్యేకంగా ఈ స్కీమ్‌కు గాను గ్రాంట్ ఇవ్వడం జరిగిందని ఆ గ్రాంట్ ప్రభుత్వం రిలీజ్ చేయలేదని చెపుతున్నారు. అది వెంటనే రిలీజ్ చేయాలి. మనం ఎంత యిస్తామో నాగార్జునసాగర్ బోర్డ్ వారు అంత యిస్తారు కాబట్టి ఏ స్కీమ్‌కు ఈ అవకాశం లేదు. కాబట్టి ఈ స్కీమ్‌ను వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నాను. చాల లో లెవెల్‌లో ఉన్న భూమి. సాగర్ వాటర్ వచ్చినందువల్ల ఆ బడ్డున ఉన్న గ్రామాలు అన్నీ కూలిపోయే ప్రమాదం వున్నది. చిలుకలూరిపేట, వెదనందిపాడు, ఉప్పలపాడు, రాజుపాలెం యిటువంటి గ్రామాలు కొన్ని ఉన్నాయి. ఆ గ్రామాలకు లాకులు కట్టి కోత జరుగకుండా ఏర్పాట్లు అయినా ఆలోచిస్తారా? ఆ రూ. 70 లక్షలు, ప్రభుత్వం నుంచి యింకో రూ. 70 లక్షలు యిచ్చి వర్క్ వెంటనే చేయిస్తారా?

శ్రీ కె. ఓబులరెడ్డి :— ఈ దారుణమైన పరిస్థితి నుంచి తప్పించాలనే వాలుగు కోట్ల రూపాయల పథకం ప్రారంభించడం జరుగుతున్నది. పూర్తి రిలీఫ్ వస్తుందని పదేపదే మనవి చేస్తున్నాను.

శ్రీ కోన ప్రభాకరరావు :—రెండు వర్కింగ్ సీజన్స్‌లో పూర్తి చేస్తాము అంటున్నారు. అప్పాపురం, కొమ్మమూరు కెనాల్‌కు అండర్ టన్నెల్స్ పూర్తి అయిపోతున్నాయి ఈ సంవత్సరం. పైన వారి బాధ అంతా క్రింద ఉన్న గ్రామాల మీద పడుతున్నారు. 19 వేల క్యూసెక్స్ డిస్‌చార్జ్‌కి సంబంధించినది. వైడెనింగ్ జరగకుండా అది చేసినట్లయితే క్రింది గ్రామాలు ప్రమాదానికి గురి అవుతాయి. అంతే కాకుండా పి. టి. ఛానెల్‌కు సంబంధించినటువంటి ఆక్విడెట్ వున్నది. అది కొట్టుకుపోతుంది. చీరాల గుంటూరు మధ్య బ్రిడ్జి కొట్టుకు పోతుంది. కర్లపాలెం బాపట్ల మధ్య ఉన్న బ్రిడ్జి కొట్టుకుపోతుంది మొత్తం నీరు వదలినట్లయితే. ఇది ఆలోచించకుండా పని చేపట్టినప్పుడు వచ్చే బాధలు చూచి ఎంతమటుకు డిస్‌చార్జ్ క్రింద ప్రొవైడ్ చేయగలుగుతారో అంతవరకు అండర్ టన్నెల్స్ వైడెన్ చేసే ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. ఓబులరెడ్డి :—ఇంతవరకు డిస్‌చార్జు 7 వేల వరకు డిజైను చేశారు. ఇప్పుడు యింప్రూవ్ చేసి 15 వేల క్యూసెక్సు డిస్‌చార్జ్‌కి అనువుగా ఏర్పాటు చేస్తున్నారు? అందువల్ల సమస్య తీరిపోతుంది.

శ్రీ కోన ప్రభాకరరావు :—15 వేల క్యూసెక్సు వాటర్ మా మీద పడితే మేము ఏమి అవుతాము? క్రింది సంగతి చెప్పడం లేదు.

శ్రీ కె ఓబులరెడ్డి :—అలాంటి టెక్నికల్‌కు సంబంధించిన సలహా ఉన్నట్ల యితే పి. ఇ. లను పిలిపించి వారిని కూర్చోబెడతాము. వారి సలహాలు అమూల్యంగా ఉపయోగంగా ఉంటాయని అంటే ఖచ్చితంగా వారు ఎడాప్టు చేసే దానికి ప్రయత్నం చేస్తారు.

(శ్రీ కోన ప్రభాకరరావు :—ఈ విషయం గుంటూరుజిల్లాలో ఉన్నటువంటి లెజిస్లేటర్స్, మంత్రులు అందరు కలిసి డిస్కస్ చేసి ఎడ్లపాటి వెంకటరావుగారి ద్వారా మెమొరాండం పంపించాము. ఈ బాధలన్నీ చెప్పాము. ఆ విషయమై మీరు ఇంజనీర్సును consult చేశారా?

(శ్రీ కె. ఓబులరెడ్డి :—చేశాము. చేయగలిగే ఒక పథకం రూపొందించారు. ఆ పథకం ప్రకారం సాగిపోతున్నది.

(శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపూర్) :—ఈ విషయమై ఇటీవలనే ఒక సందర్భంలో చీఫ్ ఇంజనీరు గారితో చర్చించడం జరిగింది. వారు చెప్పడమేమిటంటే పైనా, క్రిందా రెండూ ఒకేసారి తీసుకుంటేతప్ప, లేకపోతే రిలీఫ్ రాదు అని. లేకపోతే, పై వారు తీసుకుంటే కిందివారు దెబ్బతింటారు అని, వారు చెప్పినది వాస్తవం అయితే, మీరు యీ నాలుగున్నర కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి, సైమల్టేనియస్‌గా పైనా కిందా పని ప్రారంభించి, రైతులకు నష్టం లేకుండా చేస్తారా?

9-10 a. m.

(శ్రీ కె. ఓబులరెడ్డి :—దీనిలో, అదివరకే దాని స్వంత కాంక్రీటు ఉన్నది ఆ స్వంత కాంక్రీటుకు అప్పుడు 7000 క్యూసెక్కులను ప్రసాదం ఉన్నది. డిస్‌చార్జి. దానికి అనుగుణంగా డిజైన్ చేశారు అప్పుడు. నాగార్జున సాగర్ పర్వడిన తరువాత, దాని ఫ్లో వలన మరొక్క 8, 9 వేల క్యూసెక్కులు వస్తుంది కాబట్టి అవ్‌స్టీమ్‌పై వుండే రైతులెంతో బాధపడుతున్నారు. ఇక్కడ ఇనన్ డెట్ కావడం, పైన స్టాగ్‌నేట్ కావడం. ఇప్పుడు సుమారు 1500 క్యూసెక్కులకు డిజైన్ చేస్తున్నాం కాబట్టి, ఇప్పుడు పైన స్టాగ్‌నేట్ కావడం అనేది జరగదు. పై వారికి లాభిస్తుంది. కిందివారికి వుపయోగంగా ఉంటుంది. కాబట్టి సైమల్టేనియస్‌గా చేయడమనే విషయం ఇంజనీర్సుకు వొదలండి.

(శ్రీ కె. సత్యనారాయణ :—ఇప్పుడు ప్రధానమైన విషయం ఓబులరెడ్డి గారికి తెలియనిది కాదు. పైన రిలీఫ్ ఇవ్వడం కోసం అండర్ టన్నెల్స్ చేస్తున్నాం. 7 వేలకు బదులు 1500 క్యూసెక్స్ వాటర్ డిస్‌చార్జ్ వస్తుంది. అయినప్పుడు కిందవున్న గ్రామాలు మునిగిపోయే దీవ్రమైన పరిస్థితి ఏర్పడుతుంది. రెండవది ఇది మంత్రిగారు టెక్నికల్ విషయం అంటున్నారు. ఇందులో టెక్నికల్ ఏమీ లేదు. మీరు మనీ ప్రొవైడ్ చేస్తే ఎర్తన్ వర్క్ అంతా వైడనింగ్ ఆఫ్ చానెల్ తప్ప మెషినరీ వర్క్ అనేదేమీ కిందలేదు. అంచేత వైడెనింగ్ ఆఫ్ చానెల్‌కు అవసరమైన డబ్బు కేటాయించి, దిగువభాగాన్ని వైడెన్ చేయడం, యీ సంవత్సరమే పూర్తి చేస్తారా?

(శ్రీ జి. ఓబులరెడ్డి :— ఈ సంవత్సరం పూర్తిచేయడం అసాధ్యం. హ్యూమ్ పైప్స్ నాట్ పాసిబుల్, రెండు నెలలే ఉన్నాయి, ఆ కొమ్మమూరు కాల్వ క్రింద వుండేవారికి రెండవ పంటకు యివ్వడం కూడా మానివేశారు. ఇది ఇప్లిమెంట్ చెయ్యాలని, నెక్స్టు సీజన్‌లో 1981 కల్లా మేము పూర్తి చేస్తామని ఎస్యూరెన్సు ఇస్తున్నాను.

Deep Holes on Front Elevation of South Anicut of K.C Canal Headworks at Sunkesula

270—

*3826-Q.—Sarvasri M. Omkar, K. Satyanarayana, N. Raghava Reddy, (Nakrekal) Nallapareddi Sreenivasul Reddi (Venktaagiri) and Smt. M. Swarajyam (Tungaturthy):—Will the Minister for Major Irrigation be pleased to state:

(a) whether it is a fact that five deep holes have been noticed on the front elevation of the South anicut of K.C. Canal Headworks at Sunkesula in Kurnool district in the first week of January, 1979;

(a) if so, the reasons for the occurance of the said holes; and

(c) the steps being taken to carry out repairs on the same and protect the K.C. Canal anicut.

(శ్రీ జి.వి. సుధాకరరావు:—

(ఎ) అవునండీ. సుంకేసుల ఆనకట్ట గోడ వెనుక భాగంలో 5 రంధ్రాలు ఏర్పడిన మాట నిజమే అవి దక్షిణ ఆనకట్ట కుడి వైపున సిపెచ్. 6P0 నుండి 600 మీటర్ల మధ్య భాగంలో ఏర్పడినాయి.

(బి) సుంకేసుల ఆనకట్టను నిర్మించి వంద సంవత్సరాలు పైగా అయినందు. దానిని రాతితో నిర్మించారు. ఆనకట్ట పైనుండి ఎక్కువ నీరు ప్రవహించి నపుడల్లా సిమెంటు పూత లేచిపోతున్నది. ఈ ఏడాది వర్షాకాలంలో అంటే 1978 జూలై 14వ తేదీ నుండి డిశంబరు 1వ తేదీ వరకు చాల ఎక్కువ నీరు వదలడం జరిగింది. మొత్తం మీద 1.77 లక్షల క్యూసెక్కుల నీరు ఆనకట్ట మీద నుండి ప్రవహించి 30-9-78 తేదీన సిమెంటు లేచిపోయి, రాళ్లు బయటపడి, రంధ్రాలు ఏర్పడ్డాయి.

(సి) ఆ పనిని నంద్యాలలోని కర్నూలు డివిజను ఎగ్జిక్యూటివు ఇంజనీరు స్వయంగా పర్యవేక్షించారు. అన్ని రంధ్రాలను 18-1-1979 తేదీ నాటికి పూడ్చి వేశారు. పునరుద్ధరణ పనులు చేసిన దృష్ట్యా ఆనకట్టకు ఎట్టి అపాయము లేదు. వచ్చే వేసవి కాలంలో నీళ్లు ఇచ్చేసమపుడు. ఆ ఆనకట్టకు పూర్తిగా సిమెంటు కాంక్రీటు చేసి, దానిని పటిష్టం చేయాలని సంకల్పించ బడింది.

(శ్రీ ఎ. ఓం ర్:— అధ్యక్షా, దీనికో పెద్ద చరిత్ర వుంది. 1964-72 మధ్య అయిదుసార్లు గండ్లుపడ్డాయి. అయిదు గండ్లు పడిన విషయం వాస్తవమని వారు ఒప్పుకున్నారు. నేను కోరేది ఒకటే. మామూలుగా, ఏదో. సాధారణమైన మరమత్తు చేస్తే యిది అయ్యేది కాదు ఇదివరలా పాత కాల్వ కాంట్రాక్టు శాశ్వతమైన బందోబస్తుకు చర్యలు తీసుకుంటారా?

(శ్రీ జి వి. సుధాకరరావు — అధ్యక్షా ఈ గండ్లు అంత పెద్దవి కావని నేను మనవిచేశాను. ఇవి గండ్లు కాదు. రాళ్ళు తొలగిపోయి సిమెంటుకు బొక్కలుపడ్డాయి. కాంటీన్ నుండి నీళ్ళు రావడం లేదు. సీపేజ్ కూడా లేదు.

ఇవి నిజంగా గండ్లు అయినట్లయితే, ఆ గండ్ల నుంచి నీరు పారేది. నీళ్ళు పారడమే గాక, మొత్తం ఆనకట్టకు ప్రమాదం పర్పడేది. అందువల్ల, సీపేజ్ లేదు. రెండవది, గోదావరి డెల్టా, గోదావరి బ్యారేజ్, కృష్ణానీటితో పోల్చి చూస్తే యీ సుంకేసుల ఆనకట్ట- అది కేవలం రాతిపై నిర్మించబడింది. రాతిపై నిర్మాణం జరగడంవలన, పునాదులకు ఎటువంటి ప్రమాదమూలేదు, సాధారణంగా ఆనకట్టలకు ప్రమాదం పునాదులనుంచి వస్తుంది. ఈ ఆనకట్టకు బొక్కలు పడలేదు. ఆ ఆనకట్టకు ఒక గోడ కడితే, దానికిపడిన బొక్కలుతప్ప మరేమి కాదు. ఇవి ఒరిజినల్ ఆనకట్టకు పడిన బొక్కలుకాదు.

మూడవది—ఆనకట్ట అడుగుభాగాన 24 అడుగుల వెడల్పు వుంది. పైభాగాన 10.6 అడుగుల వెడల్పు వుంది. అందువలన, ఆనకట్ట మంచి స్థితిలోనే వుంది. నేను వెళ్ళి చూశాను. చీఫ్ ఇంజనీరు కూడా వచ్చారు, అందరం చూశాము. రెండున్నర అడుగుల మందంతో రెండు పక్కలా ఆర్. సి. సి. కాంక్రీటుతో వేస్తే ఆ ఆనకట్టకు ఎలాంటి ప్రమాదమూ వుండదని నిర్ణయించబడింది. బహుశా ఈ ఎండాకాలములో నీళ్ళు ఆవుదల అయినతరువాత పని ప్రారంభించబడుతుంది.

Bus Service Facilities to Certain Villages

271—

*20-Q.-Sarvasri Bhattam Srirama Murthy (Paravada), P. Sree Ramamurthy (Amdalavalasa) and K. B. Siddaiah (Puttur) :-Will the Minister for Transport be pleased to state :

(a) whether it is a fact that about 9,000 to 10,000 villages in the State do not have any bus service facilities ;

(b) whether he State Government ave prepared any integrated plan for expanding the public transport system :

(i) so as to cover all such villages; and

(ii) to improve the existing road facilities to the above villages New Railway Line to Link up Nellore with Cuddapah via Badvel

శ్రీ ఎ. వెంగళరెడ్డి:—

(ఎ) అవునండీ. అప్రోచ్ మార్గాలను సర్వే చేయటానికి తాలూకా స్థాయి సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి. 16,102 గ్రామాలకు ఏ విధమైన బస్సు సౌకర్యం లేదని ఆ సంఘాలు గుర్తించాయి.

(బి) 1. అవునండీ. ఏ విధమైన బస్సు సౌకర్యాలు లేని గ్రామాలలో సాధ్యమైనన్ని ఎక్కువ గ్రామాలకు బస్సులు నడపటానికి ప్రభుత్వం ప్రణాళిక తయారు చేసింది. తాలూకా స్థాయి సంఘాలు గుర్తించిన మార్గాలలో రోడ్డు రవాణా సంస్థ 484 పథకాలను తయారు చేసి ప్రచురించింది ఆ మార్గాలలో బస్సులు ప్రవేశపెట్టిన తరువాత, ఇప్పటి వరకు బస్సు సౌకర్యం లేని 8,211 గ్రామాలకు ఆ సౌకర్యం కల్పించబడుతుంది.

2. "కొత్త రోడ్లు" అనే విషయం క్రింద ఒక ప్రణాళిక తయారుచేయబడింది. దాని క్రింద మారుమూల గ్రామాలను కలుపుతూ ఆ ప్రాంతాలకు బస్సు రవాణా సౌకర్యాలు కల్పించటం కోసం ఈ క్రొత్త రోడ్లు నిర్మిస్తారు.

ఆధ్యక్షా, మిగతా వాటికి చిన్నచిన్న కల్వర్టు, షుమారైన బ్రిడ్జెస్ కడితే షుమారుగా ఆరువేల గ్రామాలకు తప్ప మిగతా వాటికి అంతా మనం బస్సు సౌకర్యం కల్పించవచ్చు. దీని కొరకు పంచాయతీరాజ్ వారికి—చీఫ్ ఇంజినీర్ ఆర్. అండ్ బి. వారికి ఏమేమి చెయ్యాలో ఈ బడ్జెట్‌లోనే చెయ్యాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఫండ్సు ఎవైలబిలిటీనిబట్టి వారు చేస్తున్నారు. మిగతా ఏడువేల గ్రామాలకు చాలా అప్‌హిల్ టాస్క్. కొండలు, లోయలు వున్న గ్రామాలున్నాయి. వీటికి సంబంధించి కూడా చెయ్యాలని ప్రభుత్వం యొక్క ఆశయం.

(శ్రీ) ఖాట్టం (శ్రీ) రామమూర్తి :—మూడు వేల గ్రామాలకు సౌకర్యం కల్పించాలని ఆర్.టి.సి చేస్తున్నారని అన్నారు. అందులో ఎన్ని వేల గ్రామాలకు ప్రస్తుతానికి బస్సులు వేయడం జరిగింది? అది ఆర్.టి.సి పరంగానే జరిగిందా? 9-20 a.m.

(శ్రీ) ఎ. వెంగళ రెడ్డి :— అప్‌టుడేట్ 2500 గ్రామాలకు కలిపారు. వాటిలో ఆర్.టి.సి. కొంత ప్రయివేటు కొంత చేశారు.

So for, 2,500 villages were connected by A.P.S.R.T.C. and private people.

(శ్రీ) ఖాట్టం (శ్రీ) రామమూర్తి :—ఆరు వేల గ్రామాలకు కల్వర్ట్స్ కడితే సరిపోతుంది అన్నారు. ఈ సంవత్సరంలోగా జరుగుతుందని మంత్రిగారి అభిప్రాయమా? ఆ రకంగా ఎష్యూరెన్స్ తీసుకోవచ్చునా?

(శ్రీ) ఎ. వెంగళ రెడ్డి :—పోయిన అక్టోబరు నుంచి 3,211 గ్రామాలకు కలపాలని అనుకున్నాం. అందులో రెండు వేలు కలిసాయి. మిగతావి 1980 లోపల, అంటే వచ్చే ఫైనాన్షియల్ ఇయర్ లోపల కలుపుతాం అన్నారు.

(శ్రీ) ఎస్. ఎస్. ఎన్. రెడ్డి (విశాఖపట్టణం-II) :— గతసారి 774 బస్సు రూట్లు వేస్తాం అన్నారు. అందులో ఏమైనా పూర్తి చేశారా? ఎన్ని గ్రామాలకు వేశారు? విశాఖపట్టణం జిల్లాలో ఎన్ని రూట్లు శాంక్షను చేశారు?

Sri A. Vengal Reddy :—I have answered Sir. 2,500 villages were connected.

(శ్రీ) వి. సుబ్బయ్య :—ఆరువేల గ్రామాలకు తప్ప మిగతా గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించవచ్చును అన్నారు. ఆర్.టి.సి రూట్లు పర్మిట్ చేసిన తరువాత ప్రభుత్వ అప్రూవల్ కొరకు చాలా కేసులు పెండింగ్‌గా ఉన్నాయి. సంవత్సరాల తరబడి ప్రభుత్వం వద్ద పెండింగ్‌గా ఉన్నాయి. అందుకు కారణాలు ఏమిటి? అక్కడ ఆర్.టి.సి. బస్సులు లేక ప్రయివేటు బస్సులు నడుస్తున్నాయి. ఎప్పుడు పర్మిట్ చేస్తారో తెలుపుతారా?

(శ్రీ ఎ. వెంగళ రెడ్డి :—మొన్న 1977 రూట్లు పబ్లిష్ చేయడం జరిగింది. అబ్జెక్షను లేనివి అప్రూవ్ చేసాము. అబ్జెక్షను ఉన్న వాటికి హియరింగ్ ఇచ్చి డిసైడ్ చేయాలి.

(శ్రీ కె. బి. సిద్దయ్య :—774 రూట్లు పబ్లిష్ చేశారు. అన్ని బస్సులు వేశారు? ఎన్ని బస్సులు కావాలి? ఎప్పుడు వేస్తారు?

Sri A. Vengal Reddy :—So far, we have put 199 bus routes.

(శ్రీ ఎన్. జయపాల్ రెడ్డి :—774 రూట్లలో 199 రూట్లు మాత్రమే ఓపెన్ చేశాం అన్నారు 199 లో ఎన్ని ప్రైవేటు రూట్లు? ఎన్ని ఆర్.టి.సి. రూట్లు? 774 రూట్లలో వేయడానికి ఆర్.టి.సి. కి ఎంత ఫైనాన్షియల్ ప్రాపిజను కల్పించారు? తక్కువ ప్రాపిజను కల్పించడంవల్లనే ఇది జరగలేదా?

(శ్రీ ఎ. వెంగళ రెడ్డి :—ప్రభుత్వం చేతనయినంతవరకు ప్రొవైడ్ చేసారు. వారికి సాటిస్ఫయి అయేట్లు ప్రొవైడ్ చేయలేము?

(శ్రీమతి ఎం స్వరాజ్యం :—తుంగతుర్తి నియోజకవర్గంలో రెండు రూట్లు శాంక్షన్ అయినవి. ఇప్పటికీ వాటిని ప్రారంభించలేదు. బస్సు డిపోలలో బస్సులు లేవు. ఎప్పుడు ప్రారంభిస్తారు?

(శ్రీ ఎ. వెంగళ రెడ్డి :—త్వరగానే ప్రారంభిస్తారు.

DIVISION OF A.P.S.R.T.C. TO ZONES

272—

*3654-Q.—Sarvasri Poola Subbaiah, Nallapareddi Srinivasul Reddy and K. B. Siddaiah :—Will the Minister for Transport be pleased to state :

9-20 a. m

(a) whether the Government propose to divide the A.P.S.R.T.C into some Zones ;

(b) is so, the number of Zones with their location ; and

(c) the reasons for the division ?

(శ్రీ ఎ. ఎం రెడ్డి :—(ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యొక్క పాలనావ్యవస్థను అయిదు ప్రాంతాలుగా వికేంద్రీకరించారు. ఈవిభజన 18-1-1978 నుండి అమలులోనికి వచ్చింది. దానికి 28-1-78 తేదీన లాంఛన ప్రాయంగా ప్రారంభోత్సవం జరిగింది.

(బి) ఆ సంస్థను అయిదు ప్రాంతాలుగా విభజించి, ఆ కేంద్రాలను: (1) హైదరాబాదు, (2) కరీంనగరు, (3) విజయవాడ, (4) కడప, (5) విజయనగరాలలో నెలకొల్పారు.

(సి) దానిని విభజించడానికి కారణాలు :

1. పరిపాలన సౌలభ్యం.

2. ఒక సీనియరు మేనేజరును కార్యాచరణ మండలానికి దగ్గరగా అందుబాటులో ఉంచడం.

3. అకౌంట్సు, ట్రాఫిక్, మెకానికల్, స్టోర్సు వంటి వివిధ కర్తవ్యాలను సమన్వయం చేయడం.

4. ప్రధాన కార్యస్థానంలో విధాన నిర్ణయాలకు సంబంధించిన విషయాలపట్ల శ్రద్ధ వహించడానికి వీలుగా ఈ కర్తవ్యాలను కార్యాచరణ ప్రాంతాలకు బదిలీ చేయటం,

5. ఒక్కొక్క ప్రాంతము స్వశక్తిపై ఆధారపడేట్లు చేయడం.

6. యాజమాన్యాన్ని వృత్తిపరం చేయడం,

7. నిర్ణయాలను శీఘ్రగతిని అమలుపరచడానికి వీలుగా కార్యాచరణ స్థాయిలో నిర్ణయాలు తీసుకోవడం.

8. సమతుల్యమైన ప్రాంతీయాభివృద్ధి సాధించడం,

9. ఇంకా ఉత్తమమైన ప్రణాళికలు రూపొందించి, వనరులను సద్వినియోగం చేయడం.

(శ్రీ) పి. సుబ్బయ్య :—డివిజన్లు వేరుగా చేయడం వల్ల ఎఫిషియన్సీ పడిపోయిందని వార్తలు ఏమైనా వచ్చాయా ?

మిస్టర్ స్పీకర్ :—ఫిర్యాదులు—

(శ్రీ) పి. సుబ్బయ్య :—అవును, ఫిర్యాదులు

(శ్రీ) ఎ వెంగళరెడ్డి :—మొత్తం రాష్ట్రానికి ఒకే ఆర్గనైజేషను హైదరాబాదులో ఉంటే కంట్రోలు కష్టం, ఎఫిషియన్సీ తగ్గుతుందనే ఉద్దేశంతోనే ఇట్లా చేయడం జరిగింది. The main reason is to make the transport system more economic.

(శ్రీ) పి. సుబ్బయ్య :—స్పేర్ పార్ట్స్ కోసం ఇక్కడ మంచి ఆయాడివిజన్లకు పంపించాలి. అధికారాలు దఖలు చేయకుండా అధికారాలు ఇక్కడే పెట్టుకుని జోన్సు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు లాభం ఏమిటి ? ఎఫిషియన్సీ ఎట్లా పెరుగుతుంది ? To make it more efficient, we have divided.

(శ్రీ) ఎమ్. ఆదెయ్య (పాయకరావుపేట) :—ఏరియా మేనేజరు ఆఫీసు విజయనగరంలో పెట్టారు అంటున్నారు. విశాఖపట్టణంలో మానివేసి విజయనగరంలో ఎందుకు పెట్టారు ?

(శ్రీ) ఎ. వెంగళరెడ్డి :—విశాఖపట్టణంలో పెట్టాలని ప్రపోజలు ఉండి మారిస్తే కదా ఆ ప్రశ్న వచ్చేది. To the extent possible, all the powers were given tothe officers at the area,

Introduction of " Consumer Loan Scheme" in the State :

273—

*3562 Q.—Sri P. Sriramamurthy :—Will the Minister for Co-operation be pleased to state:

whether the Government are contemplating to introduce a scheme known as "Consumer Loan," as sponsored by the Karnataka Government wherein by depositing some amount roughly Rs.250 in the Bank advantage could be taken by the weaker section at the times of necessity?

సహకార శాఖామాత్యులు (ఎన్. అమరనాథరెడ్డి) :—

(అ) ప్రతి సభ్యునికి ఒకేసారి 500 రూపాయల వరకు "వినిమయ అప్పును" మంజూరు చేసే పథకం ఆంధ్ర ప్రదేశ్‌లో 1976 సంవత్సరం నుంచి అమలులో ఉంది.

(శ్రీ పి.శ్రీరామమూర్తి:—స్మాల్ ఫార్మర్ కాని ఎస్.సి. కాని ఎస్.టి. కాని ఐన వారి ప్రతి కుటుంబానికి కర్నాటక ప్రభుత్వం రూ. 250 లు డిపాజిటు చేశారు. వారు ఎప్పుడు అవసరం వస్తే అప్పుడు విత్‌డ్రా చేసుకోవచ్చు. డబ్బు ఉన్నప్పుడు రెమిట్ చేయవచ్చు. ఆక్కడ బాంకులు చేసే సదుపాయంలో రూ. 50 లు ఖర్చు చేస్తేనేకాని రూ. 250 లు రావు. మన ప్రభుత్వం కర్నాటకలో మాదిరిగా ప్రతి కుటుంబం వాడుకోడానికి రూ. 250 లు డిపాజిటు చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ ఎన్.అమరనాథరెడ్డి :-కర్నాటకలో ఆ పద్ధతిలో చేయలేదు మొత్తం భారత దేశానికి కన్‌సంప్షన్ లోను శివరామను కమిటీ సిఫార్సులు ప్రకారం ఇవ్వడం జరిగింది. 1976–77 లో ఆంధ్రప్రదేశ్‌కు షుమారు 216 లక్షలు ఎలాట్ చేస్తే 19 లక్షల 86 వేలు ఇచ్చాము.

1977-78 లో 88 లక్షల 81 వేలు యిచ్చాము. ఈ కన్‌సమ్‌ప్షన్ లోన్ డిపాజిట్ చేసే పద్ధతి కాదు. సెంట్రల్ బ్యాంక్స్ ద్వారా, గ్రామ సంఘాల ద్వారా, నేషనలైజ్డ్ బ్యాంక్స్ బ్రాంచెస్ ద్వారా, షెడ్యూల్ బ్యాంక్స్ బ్రాంచెస్ ద్వారా యివ్వడానికి ఏర్పాటు చేయడం జరిగింది.

9-30 a.m.

(శ్రీ పి. సుబ్బయ్య :—ఈ కన్‌సమ్‌ప్షన్ లోన్‌కి కూడ గ్యారంటీ అడుగుతున్నారు. రూ. 250 లకు కూడ గ్యారంటీ లేనిదే యివ్వము అని చెప్పడంవల్ల నిరుపయోగంగా వుంటున్నది. సొంత పూచీమీద యివ్వడానికి ఉత్తర్వులు జారీ చేస్తారా ?

(శ్రీ యన్. అమరనాథరెడ్డి :—దీనికి గ్యారంటీ అవసరం లేదు. అర్ధ ఎకరం లోపల వున్నవారికి సొంత పూచీ మీద యిచ్చేది ఈ లోను. 4 మంది ఆ మంది గ్రూపు గ్యారంటీ వుంటే చాలు. సెక్యూరిటీ అవసరం లేదు.

MAINTENANCE OF CERTAIN MINOR IRRIGATION TANKS BY P.W.D. IN RAYALASEEMA

274—

* 3719 Q.—Sri N. P. Venkateswara Chowdary (Chittoor):—Will the Minister for Minor Irrigation be pleased to state :

(a) whether it is a fact that the Minor Irrigation tanks which are having an acerage of more than 200 acres are being maintained by the P.W.D. in Rayalaseema ;

(b) whether it is also a fact that the Chief Minister and the Minister for Minor Irrigation have announced in a public meeting in Chittoor that the tanks which are having an ayacut of more than 100 acres would be handed over to Irrigation Department ; and

(c) if so, the action taken thereon ?

చిన్న తరహా నీటిపారుదల శాఖా మంత్రి (శ్రీ సి. దాస్) :—

(ఎ) అవునండీ.

(బి) అవునండీ.

(సి) ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించింది. వీటి నిర్వహణకు సంబంధించి ఇరు ప్రాంతాలలో ఒకే విధమైన విధానం అమలులో ఉండేలా చూసే విమిత్తం ఉత్తరువులు జారీ చేయబడ్డాయి. ఈ ఉత్తరువుల ప్రకారం, తెలంగాణా ప్రాంతంలో 100 నుండి 200 ఎకరాల ఆయకట్టుగల చిన్న నీటిపారుదల పనరు లన్నీ చీఫ్ ఇంజినీరు (చిన్న తరహా నీటిపారుదల) నియంత్రణ నుండి బడ్జెటు కేటాయింపు సిబ్బందితోపాటు చీఫ్ ఇంజినీరు (పంచాయితీరాజ్)కు బదిలీ చేయబడినాయి.

(శ్రీ యన్. పి. వెంకటేశ్వర చౌదరి :— ముఖ్యమంత్రిగారు చిత్తూరుకు వచ్చినప్పుడు మైనరు యిరిగేషన్ మంత్రిగారు, సహకార శాఖామాత్యులు వచ్చారు. వారికి రిప్రజెంటేషన్ యివ్వడం జరిగింది. తెలంగాణాలో 100 ఎకరాల పైన వున్నది మైనర్ యిర్రిగేషన్ వారు చెక్ అప్ చేస్తున్నారు. పంచాయత్‌రాజ్ కంట్రోల్ లేదు. 100 ఎకరాలపైన వుంటే ఆంధ్రప్రాంతములో పంచాయత్‌రాజ్ క్రింద వుంది. దానిని 100 ఎకరాలకు తగ్గించాలని కోరారు. ముఖ్యమంత్రిగారు బహిరంగసభలో ప్రకటన చేశారు. ఆంధ్ర ప్రదియాలో కూడ 100 ఎకరాల పైన వున్నది పి. డబ్ల్యూ. డి. కి యిస్తామని, పంచాయత్‌రాజ్ నుంచి తొలగిస్తామని చెప్పారు. మేము దానికి ఎంతో ఆశ పడితే దానివల్ల తెలంగాణాకు కూడ అన్యాయం జరిగింది. ఇట్లా అన్యాయం చేస్తే ఎట్లా ?

(శ్రీ సి. దాస్ :— 4-5-78 న చిత్తూరులో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నప్పుడు రైతులు మనవి చేసుకొనడం వాస్తవమే. తెలంగాణా ప్రదియాలో 100 ఎకరాల పైన వున్నది మైనర్ యిరిగేషన్ క్రింద వుంది. ఆ సమావేశములో నేను, మంత్రి అమరనాథరెడ్డిగారు వున్నారు. ఈ

వ్యత్యాసాన్ని తొలగిస్తామని ముఖ్యమంత్రిగారు అన్నారు. రెండు ప్రాంతాలలోను యూనిఫార్మిటీ వుండడానికి ప్రయత్నిస్తామని చెప్పిన మాట వాస్తవమే.

(శ్రీ యస్. పి వేంకటేశ్వర చౌదరి :— అసమానతను తొలగిస్తామని చెప్పిన దానిలో 100 ఎకరాలకు పైన వున్న దానిని తీసుకుంటామని అన్నారు.

(శ్రీ యస్. అమరనాథరెడ్డి :— ముఖ్యమంత్రిగారికి రిప్రజెంటేషన్ యిచ్చారు. డిస్పారిటీని తొలగిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు కాని ఆంధ్రలో, తెలంగాణాలో అది చేస్తాము, ఇది చేస్తాము అని చెప్పలేదు.

(శ్రీ యస్. పి. వేంకటేశ్వర చౌదరి :— ముఖ్యమంత్రిగారి ప్రకటనలో స్పష్టముగా వుంది.

(శ్రీ జి. రాజారాం :— ఈ వ్యత్యాసమును దూరము చేయాలనే విషయములో తుణ్ణముగా ఆలోచించాలని ముఖ్యమంత్రిగారు సబ్ కమిటీని వేశారు. నన్ను పిలిచారు. నేను, మైనర్ ఇరిగేషన్ మినిస్టరుగారు, పంచాయతీరాజ్ మినిస్టరు, సెక్రటరీలు అందరూ కూర్చున్నాము. ఈ వ్యత్యాసమును దూరము చేయాలన్నప్పుడు తెలంగాణాలో 200 ఎకరాలు అయినా చేయాలి. లేకపోతే ఆంధ్రలో 100 ఎకరాలు అయినా చేయాలి. క్లోజు సూపర్ విజన్ పంచాయత్ రాజ్‌కి వుంటుంది కాబట్టి స్టాఫ్‌తో, డబ్బుతో సహా 200 ఎకరాల వరకు జిల్లా పరిషత్తులకు యిస్తే కంట్రోల్ బాగా వుంటుందనే మాట. 100 ఎకరాలవరకే చేయాలంటే ప్రభుత్వం పునరాలోచన చేయడానికి సిద్ధముగా వుంది.

(శ్రీ యం. వెంకయ్యనాయుడు :— రెండు ప్రాంతాలలో కూడ 100 ఎకరాలే చేయాలని మేము అడుగుతున్నాము.

Sri G. Rajaram :— We wanted to strengthen the Zilla Parishad Organisation by handing over money, staff and everything for closer supervision. 100 ఎకరాల వరకు పంచాయతీరాజ్‌కి వుంచి, పైన వున్నది మైనర్ యిరిగేషన్‌కి వుంచాలని గౌరవ సభ్యులు అంటున్నారు కాబట్టి దానిని పునరాలోచన చేస్తాము.

(శ్రీ నిపాచ్. విఠలరెడ్డి (నరసాపూర్) :— తెలంగాణాలో 100 ఎకరాల పైన వున్నది మైనర్ యిరిగేషన్ శాఖ క్రింద వుండేది. ఇప్పటి ఈ ఆర్డరు ప్రకారము 100 ఎకరాల పైన వున్నది జిల్లా పరిషత్తుకు యిస్తున్నారు. కనుక ఆ జి. ఓ. ని విత్‌డ్రా చేసుకుంటారా ?

మిస్టర్ స్పీకర్ :— ఆర్థిక మంత్రిగారు పునరాలోచన చేస్తామని అన్నారు కదా. మరల దానిపైన చర్చను ఓపెన్ చేస్తారు ఎందుకు ?

New Railway Line to Link up Nellore with Cuddapah via Badvel

276. *1085. Q. Dr. V. Sivaramakrishna Rao (Badvel) :— Will the Minister for Roads and Buildings be pleased to state :

(a) whether there is any proposal for laying a new railway line to link up Nellore with Cuddapah via Badvel;

(b) whether Kurnool will be linked with Tirupati Cuddapah through a meter gauge line; and

(c) if so, the reasons for the delay in implementing the scheme?

Shri M Manik Rao :(a&b) : No, Sir

(c) Does not arise.

(శ్రీ పి. శివరామకృష్ణారావు :—1952 నుంచి కడప, నెల్లూరు జిల్లాల ప్రజలు దీనిని గూర్చి బ్రహ్మాండమైన ఆందోళన చేస్తున్నారు. ఇప్పటికి మంత్రిగారు లేదు అవును అన్నారు. అటువంటి ప్రతిపాదన గవర్నమెంటు ముందు లేదా? అటువంటి ఆలోచన వుంటే డబ్బు లేక వాండ్ఫన్ చేయడం లేదా?

(శ్రీ యం మాణిక్ రావు:—లేదు, వుంది అని నేను సంతోషముగా చెప్పడము లేదు. భారతో చెబుతున్నాను. రైల్వే మంత్రిగారికి ప్రాధాన్యత మొత్తము ఆంధ్రప్రదేశ్ స్కీములన్నీ యిప్పుడే పూర్తి చేసే పరిస్థితులో లేరు ఫైనాన్షియల్ కండిషన్ స్టడీ చేయాలి అన్నారు. నడికూడి - బీబీనగర్ ఒప్పుకున్నాం. They are not in a position to take any new line which is already pending since so many years అన్నారు

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—వారు చేక్ అప్ చేయకపోవడము డబ్బు లేక పోవటమువల్ల కదా. 1962 లో రైల్వే డిపార్టుమెంటు సర్వే చేసి ఫీజిబిలిటీ వుంది. ఆ లైనులో కలపాలని యిచ్చిన రిపోర్టు రాష్ట్ర ప్రభుత్వంగారి వుందా? వనరులు సమకూరినపుడు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రపోజ్ చేస్తుందా?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—వీరన్న గారి మీద పెట్టిన చార్జెస్ ఏమిటో కూడా మాకు కావాలి. అవి మాకు అందిన తరువాత తిరిగి చర్చించడానికి మాకు అవకాశం ఇవ్వాలి. ముందుగప్ప విషయం కోర్టులో వుండగా కూడా ఇక్కడ మనం చర్చించాము. మనం పాయింట్ ఆఫ్ ఫాక్టస్ మీద చర్చిస్తున్నాము కాని పాయింట్ ఆఫ్ లా మై కాదు. ఫ్యాక్టు తెలుసుకోకుండా చేయడం ధర్మంగా వుంటుందా? ఫ్యాక్టు లేకుండా మీరిచ్చే రూలింగువల్ల ఉత్తరోత్రా ఇబ్బంది కలుతుంది. 11-20 a.m.

మిస్టర్ స్పీకర్ :—ఇక్కడ పాయింట్ ఎవరికి అన్యాయం జరగకూడదు. వాటి కాపీలు తెప్పించుకుంటాము. చర్చించాలంటే లీడర్ ఆఫ్ ది హౌస్. లీడర్ ఆఫ్ ది అప్పొజిషన్‌తో మాట్లాడి చర్చిద్దాము. బి.ఎ.సి.లో చర్చిద్దాము. అక్కడ అందరు లీడర్స్ వుంటారు కాబట్టి అక్కడ ఒక అభిప్రాయంతీసుకుందాము

శ్రీ ఎ. వెంకటరెడ్డి :—ఫ్యాక్టు సప్రెస్ చేయాలనే అభిప్రాయం ఎవరికీ లేదు.

Mr. Speaker : We have come to a conclusion that after the charge sheets and the complaint petitions are obtained..

(interruptions)

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఆ కాపీలు మాకు ఎప్పట్లో ఇస్తారు ?

(శ్రీ శ్రీనివాసరావు :—చార్జిషీటు ఇవాళ ఫైలు చేస్తే ఎలా ? I am telling you that yesterday it was not filed.

Mr. Speaker:—When the Minister says that charge sheet is filed you cannot refute unless you have got an authentic evidence.

(శ్రీ సిహెచ్ విఠల్ రెడ్డి :—ఇవాళ 12వ తేది. మీరు పోలీసింగ్స్ చూడండి. కేసు రిజిష్టరు అయినది కాని ఇవాల్టికి ప్రాసిక్యూషన్ జరగలేదు. ప్రాసిక్యూషన్ చేయకపోయినా చేసినట్లు చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్ ;—లేనిపోని మోటివ్స్ చెప్పకండి.

(శ్రీ సిహెచ్. కాళయ్య :—వీరన్నగారి ప్రాణ రక్షణకు మీరు ఏమి ఏర్పాట్లు చేస్తున్నారు ?

మిస్టర్ స్పీకర్ ;—మీరు వ్రాసి యివ్వండి. నేను ముఖ్యమంత్రిగారికి, హోంమంత్రిగారికి పంపుతాను. ఇక్కడితో ఈ విషయముపై చర్చను ముగిస్తున్నాను.

Sri M. Venkaiah Naidu :—Even in Parliamentary practice when a Member says or if somebody raises that there is no proteetion for the life of a Member..

(interruptions)

Mr. Speaker :—This is the first time you are telling me.

Ssi M. Venkaiah Naidu :—We request you to kindly ensure us safety.

మిస్టర్ స్పీకర్ :—మీరు వ్రాసి యివ్వండి.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—వ్రాసి ఇచ్చాము. మోషన్ కూడా ఇచ్చాము. తమరు వారికి పాసాన్ చేయండి.

Mr. Speaker :—You give it to me I will pass on...

(interruptions)

(శ్రీ నిజాంవలి :—అధ్యక్షా, ప్రభుత్వముపైన నిందలు వేయడానికి వారు ఏమైనా చేస్తారేమోననే అనుమానం వుంది.

(శ్రీ ఎమ్. ఆల్వార్ దాసు (విశాఖపట్టణం I) :—అధ్యక్షా, 829 కింద ఏదైనా నోటీసు యిచ్చినప్పుడు వీలైతే ఆనాడు లేకపోతే మరునటిరోజు తీసుకుంటామని తమరు మనవి చేశారు. నేను రెండు యింపార్టెంటు మోషన్సు 14వ తేదీనాడు

18 తేదీనాడు పైప్‌లైన్స్‌లు హాన్స్ చేశారని, కొట్టారనే దాని మీద యిచ్చాను. యింతవరకు రాలేదు. తమ దృష్టికి తీసుకురావడానికి యిందాకటి నుండి తంటాలు పడుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—ఛాంబరులో అడిగితే సరుగా పరిష్కారం అయేది. నేను ఎలాచేశాను తమరు దయచేసి కూర్చోండి.

(శ్రీ) యం వెంకయ్యనాయుడు :—తమరు ఏమి సెలవిచ్చారంటే—ఈరన్న గారి ప్రాణానికి అపాయం కలిగిందనే విషయం నా దృష్టికి తెచ్చారుగదా దాని మీద చర్య తీసుకోవాలిగదా అంటున్నారు. (శ్రీ)రామమూర్తి గారు ఈరన్న గారి ప్రాణానికి ప్రమాదం వుందని, పరిధానమంత్రిగారికి చెప్పుకున్నారని దాని గురించి సభ చర్చించాలని మూడవ తేదీన నోటీసు యిస్తే దానిని డిస్ ఎలా చేశారని చెప్పారు అందుకని యీనాడు ఈ సభలో చర్చకు వచ్చింది. తమరు వారి ప్రాణ రక్షణకు తీసుకున్న చర్యలు ఏవో రేపు ఆయినా సభద్వారా తెలియజేస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :—చర్య అని గాదు. మీరు యిచ్చిన రిక్వెస్టును హోం మినిస్టరు గారికి పంపించగలను చీఫ్ మినిస్టరుగారికి పంపించగలను, ఆ చర్య ఒక్కటే నేను చేయగలిగింది.

(శ్రీ) భాట్టం (శ్రీ)రామమూర్తి :—మీరు గౌరవ స్పీకరుగారు, మీ ఆధ్వర్యములో మేము వున్నాము. మా ప్రాణరక్షణ కొరకు మీరు డైరక్షను యివ్వాలని కోరుతున్నాను.

Mr. Speaker :—I will consider. I will bring it to the notice of the Chief Minister. చీఫ్ మినిస్టరు గారికి గాని హోం మినిస్టరు గారికి గాని పంపించగలను, అంతవరకే... వారు యిప్పుడు లేరు.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :—Now, I will take up Call Attention Matters.

(శ్రీ) సిహెచ్. కాశయ్య :—ప్రాణాలుపోయే విషయం కంటే కాల్ ఎటెన్షన్స్ యింపార్టెంటా?

(ఇంటరప్షన్స్)

(శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :—ప్రాణ రక్షణకొరకు మీరు చర్య తీసుకోవడం లేదు కాబట్టి నా నిరసన తెలియజేస్తూ వెళ్ళిపోతున్నాను.

(Smt. T. Lakshmikantamma staged a walk out)

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re : (1) Reconstruction of Feeder Channels across a bendnear Nagarjunasagar Right Canal at Ediapet

పెద్ద తరహా నీటి పారుదల, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి (శ్రీ) జి. వి. సుధాకరరావు :— నాగార్జునసాగరు కుడికాల్వలో మిగులు నీరు 52/5/165వ

మైలు వద్ద ఒక వాగులోకి వెళ్ళిపోతున్నాయి. అక్కడి నుండి రెండు ఫర్లాంగుల దూరంలో, ఆ వాగుపై నాగార్జునసాగరు అధికారుల అనుమతి లేకుండా ఒక అడ్డుకట్ట నిర్మించారు. స్థిరీకరించిన అగుతడి భూములను అనుమతి లేకుండా ఆ నీటిని ఉపయోగించి, మాగాణి పంటలు పండించుకునే ఉద్దేశంతో ఆ అడ్డుకట్ట నిర్మించారు. దానిని నాగార్జునసాగరు ప్రాజెక్టు అధికారులు నిర్మించలేదు. ఆ అడ్డుకట్ట 1977లో వచ్చిన తుఫానుకు తాకిడికి దెబ్బతింది.

2. 1977 డిసెంబరులో గ్రామస్థులు, అడ్డుకట్టను, దాని కాల్వను మరమ్మత్తు చేసేందుకు రూ. 60,000/-లు మంజూరు చేయవలందని ప్రభుత్వాన్ని కోరారు. ఆ అడ్డుకట్టను నాగార్జునసాగరు అధికారులు నిర్మించలేదు కాబట్టి, దాని మరమ్మత్తు కోసం ప్రభుత్వం పై మొత్తాన్ని మంజూరు చేసే ప్రసక్తి లేదని ప్రభుత్వం ఆ గ్రామస్థులకు 1978 జనవరిలో తెలియజేసింది.

11-30 a.m.

శ్రీ కె. వెంకటకృష్ణారెడ్డి (నరసరావుపేట) :— అధ్యక్షా, ప్రప్రథమంగా 1971 లో సైక్లోను వచ్చిన సందర్భములో నాగార్జునసాగరు ప్రాంతములో ఎడ్వర్ట్ పేట కొత్తపల్లి మధ్యలో వున్నటువంటి హరిజనులు, వడ్డెరులు. తదితర చిన్న వర్గాలవారు ఆర్థికంగా తక్కువ స్థాయిలో వున్న వారు ఆనాడు వున్న ప్రభుత్వానికి మెమొరాండం పెట్టుకున్నారు. సైక్లోను రిలీఫ్ కొరకు అనేక కార్యక్రమాలు చేస్తున్నారు, మాకు డిఫార్మ్ పట్టాలు యిచ్చారు, మమ్ములను రైతులుగా చూశారు గాబట్టి నీటివసతి కల్పిస్తే బాగుంటుంది అని. మాకు యిచ్చినదానిలో ఎడ్వర్ట్ పేటను యిండియట్ పేట చేశారనుకోండి. ఆ కార్యక్రమాలు తీసుకోవలసిందని అప్పడున్నటువంటి కలక్టరు జయశారతరెడ్డిగారికి అప్పడున్న రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు యివ్వడం ఆయన ఆ ప్రాంతానికి వచ్చి రైతులను కలసి ఎస్. ఇ. ని పిలిపించి యిది చాలా అన్యాయం, సైక్లోను రిలీఫ్ ప్రకారం దీనిని తీసుకోవాలని చెప్పి తీసుకోవడం జరిగింది. కలక్టరు సైక్లోను రిలీఫ్ ఫండునుండి 600 రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి వంద రూపాయల చొప్పున 60 వేల రూపాయలు యివ్వడం తద్వారా లక్షా పదివేలు పెట్టి అడ్డుకట్ట కట్టడం జరిగింది. అది మొన్న సైక్లోన్‌లో పూర్తిగా ధ్వంసం అయిపోయింది. అప్పటినుండి చెప్పుకుంటే రెండు సంవత్సరాలనాడు అప్పడువున్న రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పుకుంటే ఎమర్జన్సీ వర్కు క్రింద తీసుకోవాలని నరసరావుపేట ఎస్. ఇ. కి టెలిగ్రాం మెసేజ్ యివ్వడం జరిగింది. కాని యిప్పుడున్న ఎస్. ఇ గారు ఏమి చెప్పారంటే మా అధికారులు పొరపాటు చేశారు, తొందరపడి చేశారు, చేయడానికి వీలులేదు. అప్పడున్నటువంటి ఎ. ఇ. ని సస్పెండు చేస్తామన్నారు డిఫార్మ్ పట్టాలు ఎందుకు యిచ్చారు, అడ్డకట్ట క్రింద 60 కుటుంబాలు హరిజనులు, గిరిజనులు అట్టడుగున వున్నవారు ఎకరా, అర ఎకరం చేసుకుంటూవుంటే సుమారు రెండు సంవత్సరాలను డి ప్రభుత్వానికి వినతి పత్రాలు యివ్వడం జరుగుతున్నది.

re: Reconstruction of Feeder Channels across a bund near Nagarjunasagar Right Canal in Ediapet.

సంస్కార కాలములో ముఖ్యమంత్రిగారి దృష్టికి రెండువార్లు తెచ్చాము. ఆప్రజంటేషను పంపిస్తే యిప్పటివరకు పట్టించుకునే స్థితిలో ప్రభుత్వం లేదని ఆరోపణ చేస్తున్నాను. దానికి మంత్రిగారు ఏదైనా సమాధానం యిస్తారా? చిన వాపోషణకోరకు ఏర్పడిన ప్రభుత్వమని చెప్పుకునే యీ ప్రభుత్వం డి ఫార్మ్ పట్టాలు యిచ్చినప్పుడు నీరు యివ్వకపోతే ఎట్లా? ఫర్టిలైజర్సు యివ్వలేరు, ట్రాక్టర్సు యివ్వలేరు, కనీసం నీరు యివ్వకపోతే ఎట్లా? గుంటూరు ప్రాంతి కెనాల్ పోతూవుంది, చిన్నరైతులు అడ్డకట్ట కట్టాలని ఆనాడు రైతు కుటుంబాలు 11-40 a.m కలక్టరుగారిని ఇన్సిస్ట్ చేస్తే ఆనాడు కార్యక్రమం చేట్టి చేస్తే యీనాడు పడిపోయిన దానిని రిపేరు చేయమంటే ఇప్పుడున్న ఎక్. ఇ. నాకు సంబంధం లేదు అంటున్నాడు. ఆరోజు ఎవరో పొరపాటు చేశారు, ఇప్పుడు వారందరిని నేను సస్పెండు చేస్తాను అనడం ఏమైనా విడ్డూరమా? కాబట్టి మంత్రిగారు దీనిని ఎమర్జన్సీ కేసుగ్రహింగ తీసుకోకపోతే నాగార్జునసాగరులో ఉన్నటువంటి రైతులకు ముఖ్యంగా హరిజన, గిరిజన, బలహీన వర్గాల రైతులకు అన్యాయం చేయడమేనని ఆరోపణ చేస్తున్నాను. వారికి న్యాయం చేయాలని మీరు అనుకుంటే వెంటనే ఈ కార్యక్రమం చేపట్టాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను,

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, అనుమతి లేకుండా కట్టారు, నిజమే. కట్టింది గ్రామస్థులుకాదు. జిల్లాపరిషత్ వారు, డిస్ట్రిక్టు కలెక్టరు—అంతా ఇన్స్పెక్షను చేసిన తరువాత క్రాస్ బండ్ కట్టడం జరిగింది. జిల్లాపరిషత్ ఫండ్స్ నుంచి ఫీడర్స్ ఛానల్స్ కూడా త్రవ్వడం జరిగింది దానినుంచి 5 సంవత్సరాలు ఫలితాన్ని అనుభవించారు. ఇప్పుడు 100 మంది రైతులకు 600 ఎకరాలకు నీరందకపోయినంతమాత్రాన ఈ నాగార్జునసాగరు ప్రాజక్టు రైట్ కెనాల్‌లో 52.5 మైళ్ళ దగ్గర ఉండే నీరు తగ్గే ప్రమాదం లేదు. ఆ పేద రైతులమీద మంత్రిగారు సానుభూతి వహించి ఒప్పుడు చీఫ్ ఇంజనీరుగారికి సూపరింటెండింగ్ ఇంజనీరుగారికి ఇన్స్ట్రక్షన్సు ఇచ్చి వీరి ఫండ్సుతో కాకపోతే సంచాయతిరాజ్ ఫండ్సుతోనో, జిల్లాపరిషత్ ఫండ్సుతోనో ఆ వాగుకు అడ్డకట్ట కట్టడానికి ప్రయత్నం చేస్తారా? ముందు మంత్రిగారు అనుమతి ఇప్పిస్తారా?

(శ్రీ జి. వి. సుధాకరరావు :—అధ్యక్షా, గౌరవసభ్యులు ఒక ఆరోపణ చేసారు. వారు సానుభూతితో చూడమని అన్నారు, సానుభూతి ఎప్పుడూ ఉంటుంది. వారు చేసిన ఆరోపణకు ఆధారం లేదు ఈ సమస్య చాలా జటిలమైన సమస్య కలెక్టరుగారి రిపోర్టుద్వారా గౌరవసభ్యులు చెప్పిన విషయాలన్నీ వాస్తవం కాదని మనవిచేస్తున్నాను. రైతులే స్వయంగా కట్ట కట్టుకున్నారని, కేవలం కాలువలు త్రవ్వడానికే జిల్లాపరిషత్‌నుంచి 10 వేల రూపాయలు మంజూరు చేయబడిందని, ఆ 10 వేల రూపాయలలో 4 వేల రూపాయలు మాత్రమే ఖర్చు అయిందని ఉంది. ఆరు రూపాయలు జిల్లా పరిషత్‌నుంచి లేక ఫ్లడ్ రిలీఫ్‌మంచి

ఆచ్చారనేవానికి మా దగ్గర ఆధారం లేదు. హరిజనులు, గిరిజనులు, బలహీన వర్గాలవారు ఎవరైనా ప్రాజక్టుక్రింద ఉన్న ఆయకట్టుకు సరిపడే నీరు ఇచ్చే బాధ్యత ప్రాజక్టువాళ్ళమీద ఉంది. వారికి నీరు సరిపోకపోతే వాళ్ళు ప్రాజక్టువారిని ప్రశ్నించవలసి ఉంది. ఏవో కాలుల్లోనుంచి నీరు పోతున్నది, మేము అడ్డకట్టలు వేసుకున్నాము, ఇప్పుడు దానికి రెండు వేల రూపాయలు పెట్టి రిపేర్సు చేయాలని అంటే అది సాధ్యంకాదు దానికి రెండు కారణాలు ఉన్నాయి. ప్రాజక్టు క్రింద ఐ. డి. వెట్ ఏ ప్రపోర్షను లో ఎక్కడ జరగాల్సింది ఒక పాలసీగా ఉంది. ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు ఐ.డిని వెట్ చేసుకోవాలని అంటే కమాండు ఏరియా డెవలప్‌మెంటు సాధ్యం కాదు. ఈ చాగుకు అడ్డకట్టవేసి కాలువ తీస్తే ఆ గంటూరు ప్రాంతం కాలువకు, మెయిన్ కెనాలుకు ప్రమాదం ఉంటుందని కూడా గుర్తి చాలి. ఈ కట్ట ఏదైతే కట్టబడిందో అది ప్రాజెక్టు అధికారుల అనుమతి లేకుండా, వారి సహకారం చేయకుండా చేయబడింది కను ప్రాజెక్టువారు నిర్దిష్టమైన పాలసీకి వ్యతిరేకంగా ఈ కార్యక్రమం చేబట్టడంజరిగిందని మనవి చేస్తున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

re :(2)Need to release Water to No. 6. Channel of K. C. Canal to protect the standing Crops of Sugar Cane and Turmeric.

పెద్దతరహా నీటిపారుదల, వాణిజ్యపన్నులశాఖ మంత్రి (శ్రీ జి. సుధాకర రావు) — కర్నూలు–కడప కాలువకు నీరు నిలిపివేయడాన్ని వ్యతిరేకించడానికి సంబంధించి ఈ క్రింద స్థిరీకరించబడిన పంట విధానం యిలా వున్నది:

ఒక మాగాణి పంట	15,689.13	ఎకరాలు (ఖరీఫు వరిమాత్రమే)
ఆరుతడి (ఖుష్కి)	2,813 58	ఎకరాలు (రబీ మాత్రమే)
మొత్తం	18,452 66	ఎకరాలు

2. 16—5—78 న కడపలో పంట విధానం గురించి పారుదల ప్రాంత అభివృద్ధి అధికారవర్గపు ఉపసంఘ సమావేశం జరిగింది. చేపాడు కాలువ క్రింది అన్ని ఆరుతడి భూములను ఖరీఫు కాలానికి తెరవాలని, ప్రయోగాత్మక ప్రాతిపదికపై క్రమబద్ధమైన పంటవిధానాన్ని అలవాటు చేసే నిమిత్తం రబీకాలంలో చేపాడు కాలువను పూర్తిగా మూసివేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ ప్రయోగ ఫలితాలనుబట్టి ఉపసంఘం, ఆరుతడి భూములను మాగాణిగా అభివృద్ధి పరచే నిమిత్తం తదుపరి పరిశీలన కోసం వాస్తవిక ప్రాతిపదికపై తన సూచనలను ప్రత్యేక బృందానికి సిఫారసు చేయడానికి వీలవుతుంది. అదువలన, జిల్లా

కలెక్టరుగారి 22-7-78 తేదీగల ప్రకటన ప్రకారం, ఖరీఫు కాలానికి నీరు సరఫరా చేసిన తరువాత ఈ రబీ కాలంలో చేపాడు కాలువ మూసివేయబడింది

3. 6వ పంపిణీ కాలువతో సహా చేపాడు కాలువ పొడుగునా, చెరకు, పసుపు మొదలైన దుఫసిల్ పంటలు వేసిన ఆయకట్టుదార్లు నిలుపు పంటలకోసం కాకుండా కనీసం ఒక్క తడికైనా నీరు విడుదల చేయవలసిందిగా 1979, ఫిబ్రవరి మొదటి వారంలో కడప కలెక్టరుకు విజ్ఞప్తి చేసుకున్నాము. కడప కలెక్టరు, అనంతపురం నీటిపారుదల సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరుగార్ల ఆదేశాల ననుసరించి, సంబ్యాలలోని వార్నాలు డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు చేపాడు కాలువ ప్రధాన తూము తెరచి 15-2-79 నుండి 26-2-79 వరకు నీరు వదిలారు. 6వ పంపిణీ కాలువ క్రింది పంటతోపాటుగా చేపాడు కాలువ పొడుగునా గల నిలువు పైరంతా తడప బడింది. పంట బాగా ఉన్నది

4. తల్లెమ్మపురం తదితర చుట్టుపల్ల గ్రామాలకు ఉపకరించే 6వ పంపిణీ కాలువ క్రింద గల నిలువపైరు దాదాపు 103.12 ఎకరాలు కాగా యావత్తు చేపాడు కాలువ క్రింద గల పంట దాదాపు 588.25 ఎకరాలు. ఈ రబీ కాలంలో సధరు మొత్తం విస్తీర్ణానికి నీరు అందజేయబడినది.

(శ్రీ వి శివరామకృష్ణారావు (బద్వేలు) : అధ్యక్షా, మంత్రిగారు పాలసీ 11-50 a.m.
గురించి చెప్పారు. అక్కడున్నటువంటి రైతులు జిల్లా కలెక్టరుగారికి కోరడంవల్ల ఒక తడికి సరిపోయే నీరు వదలడం జరిగిందని చెప్పారు దానికి అభివందనములు తెలియచేస్తున్నాను. ఖరీఫ్ సీజను జూన్ 15వ తేదీనుంచి నవంబరు 30 వరకు, రబీ సీజను డిసెంబరు మొదటి తేదీనుంచి మార్చి 31 వరకు అని వారు విన్నవించారు. కడప సంగతి చాలామంది సభ్యులకు తెలుసు. చెన్నూరులో షుగర్ ఫ్యాక్టరీ ఒకటి ఉంది. ఆ చుట్టు పక్కల పార్లిమెంటు పరిధిలో కె.సి. కెనాల్ క్రింద షుగర్ కేన్ ఉంటుంది. దానికి గవర్నమెంటు ప్రోత్సాహం ఉంది. అటువంటి సందర్భంలో మా పాలసీకి విరుద్ధంగా ఉందనే ఉద్దేశంతో నవంబరు 30వ తేదీకి చేపాడు కెనాల్‌లో నీరు మూసివేసే ఫిబ్రవరి వరకు చెరకు ఉంచవలసిన అవసరం ఉంది. అక్కడ షుగర్ ఫ్యాక్టరీ పనిచేయాలని అంటే అక్కడ షుగర్ కేన్ వేయాలి. షుగర్ కేన్ వేస్తే నీరు ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. కాబట్టి ఈ పాలసీలో మార్పు తీసుకొని వచ్చి షుగర్ కేన్ ఉన్నంతవరకు షుగర్ ఫ్యాక్టరీ నడవవలసిన అవసరం ఉంది కనుక ఈ షుగర్ కేన్‌కు నీరు సప్లయి చేయడానికి వీలు ఉందా?

(శ్రీ జి. వి సుధాకరరావు :—అది మొదట లోకలైజ్డ్ ఏరియా అయితే, అక్కడ షుగర్ కేన్ ఉంటే; అక్కడున్నటువంటి షుగర్ ఫ్యాక్టరీకి ఆ షుగర్ కేన్ అవసరం ఉంటే తప్పకుండా ఆ షుగర్ కేన్‌ను కాపాడే బాధ్యత ప్రభుత్వం పైన ఉంటుంది.

re: (3) Water Supply to Red Soil Blocks under Tungabhadra Project Lower Canal.

శ్రీ జి. వి. సుధాకరరావు : తుంగభద్రా ప్రాజెక్టు దిగువకాలువ క్రింద పరికరించిన ఎరుపుడి (ఖమ్మి) ఆయకట్టు విస్తీర్ణం 1,07,000 ఎకరాలు. ఇందులో 64,150 ఎకరాలు మాగాణిమే అభివృద్ధి అయింది మిగతా ఆయకట్టు ఈ క్రింది కారణాల అభివృద్ధి కాలేదు. ఈ ప్రాంతంలో, భూదాపు పూర్తిగా నల్ల రేగడి నేలలు ఉన్నందువల్ల, రైతులు తమ భూములు ఉప్పుచేలుపోయి సాగుకు పనికిరాకుండా పోతాయేమో అన్న భయంతో వాటిని అభివృద్ధి చేసుకోటానికి భయపడుతున్నారు.

2. కాలువ చివరిలో వున్న 1500 ఎకరాలు మినహా 40,000 ఎకరాల ఎర్రనేల భూముల ఆయకట్టు పూర్తిగా అభివృద్ధి జరిగింది. వేసవికాలంలో ముఖ్యంగా పంటకాలంలో ఏప్రిల్ మాసాంతంలో నీరు అవిరైపోవడం, తగ్గిపోవటం జరుగుతుంది కాబట్టి ఆ కాలంలో ఎర్రనేల పంటలకు ఎద్దడి రాకుండా అవసరమవుతుంది. ఆ తడి పంటకు మార్చి 160 గా మొత్తం ఉద్దేశించడం జరిగినా అది ఆచరణయోగ్యంగా లేనికనుగొనబడింది.

దిగువ కాలువ క్రింద గల ఆయకట్టు అభివృద్ధి కోసం ఎదురవుతున్న వివిధ సమస్యలను పరిశీలించి వాటి నివారణకు సూచనలు చేయడంకోసం పూర్వపు ఎంపారి కెండింగు ఇంజనీరు అయిన శ్రీ కె. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటి తమ నివేదిక సమర్పించింది.

వరుసలవారీగా నీరు పెట్టుకునే పద్ధతి, సున్నపురాయి, గట్లనిర్మాణం, మురుగు పారుదల సదుపాయాలు గురించి ఆ కమిటీ చేసిన సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది ఆయకట్టును తొలగించే పద్ధతిని ఆపివేయవలసిందిగా కూడా ఆ కమిటీ సిఫారసుచేసింది.

శాసనసభ్యులు శ్రీ కె. ఆర్ హనుమంతరెడ్డి గారు 1978 లో ఈ క్రింది విషయాలను గురించి విజ్ఞప్తి చేశారు.

1. నల్ల రేగడి నేలలను ఆయకట్టు నుండి తొలగించవద్దని కోరుతున్న పాంతాలలో అందుకు పరిహారంగా ఆ ఆయకట్టులో ఎర్రనేల భూములు చేర్చాలి.

2. ఆయకట్టులో చేర్చని సుమారు 4,800 ఎకరాల ఎర్రనేల భూములకు తాత్కాలిక అనుమతి ఇవ్వాలి.

సంకర జొన్న, ధనియాలు, గోధుమలు మొదలగు పంటలు పండించటానికి ఆ ఆయకట్టు క్రింద గల నల్ల రేగడి భూములు యోగ్యంగా వున్నట్లు వ్యవసాయ శాఖ నిర్వహించిన పరియోగాలలో వెల్లడైంది. అయితే ఫిబ్రవరి మాసంలో

పంట కోతకు వచ్చేవిధంగా ఆ పంటలు నవంబరు మాసంలోనే వేసుకోవలని వుంటుంది. పంట కాలువ చివరిభాగాలలో వున్న ఆరుతడి భూములలో మామూలుగా పండించే పంటలు వేసుకొనేందుకు 1978, నవంబరు నుండి 1979 మార్చి వరకు, ఇతర అన్ని భూములకు 1978, డిశంబరు 15 నుండి 1979, ఏప్రిల్ 24 వరకు నీరు విడుదలబడుతుందని తెలియజేస్తూ కర్నూలులోని తుంగభద్రా ప్రాజెక్టు కలెక్టరు 6-11-78 తేదీన పత్రికా ప్రకటన చేశారు. కాబట్టి పరిస్థితి ఎలా వుండేది, అభివృద్ధి ఎలా జరిగేది మరికొంతకాలం పాటు గమనించే వరకు, నల్ల రేగడి భూములకు ఆరుతడి ఆయకట్టు నుండి ప్రస్తుతం తొలగించే ప్రసక్తే లేదు.

1983 ఫసలీ, రబీకాలంలో సుమారు 70,000 ఎకరాల అధికృత ఆరుతడి ఆయకట్టుకు నీరు ఇవ్వాలని సంకల్పించబడింది. ఇందుకు 12.29 శతకోటి ఘనపుటడుగుల నీరు కావలసి వుంటుంది. ఇందుకోసం కేటాయించిన 10.56 శతకోటి ఘనపుటడుగుల నీటితోపాటు తుంగభద్రా ప్రాజెక్టు ఎగువకాలువలో పొదుపుచేసిన 1.87 శతకోటి ఘనపుటడుగుల నీరు ఉపయోగించుకోవాలని ఉద్దేశించబడింది. ఎం. మూసావాని గ్రామం, హోలహర్వి గ్రామంలోని రైతులు నీరు ఇస్తారని ఆశించి 180 ఎకరాలలో పంటలు వేసుకొని వున్నారు. వారి పంటలను కాపాడే ఉద్దేశంతో 70,000 ఎకరాలకు మాత్రమే నీరు సరిపోతున్నందున, ఆ విధంగా స్థిరీకరించిన ఆయకట్టు క్రింగ చేర్చని కొన్ని భూములలో వేసుకొన్న పంటలను కాపాడే ఉద్దేశంతో నీరు అందజేయటం జరిగింది. అనుమతి లేకుండా నీరు పెట్టుకొనే పద్ధతిని అరికట్టివేయడం కోసం, అట్లు పంటలు పండించిన వారిపై రెవిన్యూ అధికారులు దండనాత్మకమైన చర్య తీసుకుంటున్నారు.

12-00 noon

(శ్రీ కె. ఆర్. హనుమంతరెడ్డి (ఎమ్మిగనూరు) :—అధ్యక్షా, మంత్రిగారు తెలిపినట్టు ఇప్పుడు తుంగభద్ర ఆయకట్టుక్రింద లోకలైజేషను వచ్చి అరా ఎనిమిది వేల ఎకరాలు. దాని క్రింద ఇప్పుడు సాగు అయ్యేది ఇంతవరకు 20 ఏళ్లు అయినప్పటికి 60 వేల ఎకరాలకంటే ఎక్కువగా సాగు కావడం లేదు. ఎందుకంటే వారు నీరు ఇవ్వలేరు. కొన్ని కారణాలవల్ల వారు చెప్పినట్లు, ఉప్పసారు, నల్లరేగడులు అయినందువల్ల అది సాగు కావడంలేదు. 44 వేల ఎకరాలు సాగు కావడం లేదు. లాస్టియర్ వరకు 64 వేల ఎకరాలు సాగు అయ్యేదిని వారు చెప్పేది ఏమిటంటే మేము 70 వేల ఎకరాలకంటే ఎక్కువ నీరు ఇవ్వలేము, అంతకంటే ఎక్కువ చేతకాదు అని ఇరిజనీర్లు రిపోర్టు ఇచ్చివారు. నేను పోయిన సంవత్సరం ఏమి చెప్పాను అంటే ఇది 20 సంవత్సరాల నుంచి జరుగుతోంది. అంతే కాకుండా పోయిన సంవత్సరం నుంచి నేను మంత్రిగారితో మాట్లాడి సర్ 64 వేల ఎకరాలే ఇప్పుడు సాగు అయింది. ఇంకా 6, 7 వేల ఎకరాలకు నీరు ఉంది గదా 70 వేలకు ఇచ్చినా మరి ఈ నాలుగు వేల ఎకరాలకు అయినా రైతులకు కొంపరరీ పర్మిట్స్ ఇవ్వండి, అట్లు ఇవ్వకపోతే డిపార్టుమెంటల్ లాలోచీ పడి రైతులు ఇబ్బంది అనుభవించవలసి వస్తుంది అంటే అట్లా ఇవ్వడానికి వీలులేదు అన్నారు. ఒకసారేమో మంత్రాలయములో వారు మన

సూపర్టిగా ఇతర రైతుల ఎదుట పర్మిషను ఇచ్చినాను అన్నారు మాట ఇచ్చి వారు. ఇస్తే దానిమీద రైతులు అందరు సంతోషపడి కాలువలు త్రవ్వుకున్నారు. దానిలో ఉండే పంట గింటలు కొట్టివేసి సేద్యానికి, రెండవ పాపుకి తయారు చేసుకున్నారు. అయితే మళ్ళీ డిపార్టుమెంటువారు ఒత్తిడి వల్ల కొంచెము పొలిటికల్‌గా పైన బాగా లేవల్ల ఇబ్బంది వున్నవల్ల ఏమి జరిగిందోగాని మళ్ళీ లాస్టులో ఇచ్చేనానికి వీలుకాదని 160 ఎకరాలకు మాత్రమే ఇచ్చారు. అయితే తరువాత వారికి చెప్పినాను; సర్ ఇది డిపార్టుమెంటువారి మిస్‌చీఫ్‌గాని ఆక్కడ నీరు తక్కువ అనే క్వశ్చను లేదు ఈ నాలుగువేల ఎకరాలకు ఇస్తే నీరు తక్కువ అడవు, అని చెప్పినాను. అయినా వారు వినిపించుకోలేదు. సరే మంచిది లెండి తమకు తరువాత చెబుతుంది అన్నాను. ఇప్పుడు నా నియోజకవర్గములోనే ఎటువంటి పర్మిషను లేకుండా, నాలుగు వేల ఎకరాలకు నేను ఏదైతే అడిగినానో అదే పొలాలకే వారు ఇచ్చినారు. డిపార్టుమెంటువారు. అది ఏ విధంగా ఇచ్చినారు? నాకేమో అప్పుడు ఒక చెడ్డపేరు వచ్చింది. నేను ఎకరానికి ఇంత అని డబ్బు వసూలుచేసి నేనేమో డబ్బులు వసూలు చేసుకున్నాను అని ఇది చీఫ్ మినిష్టరుగారి వరకు పోయింది మేజర్ ఇరిగేషను మంత్రిగారి నుంచి చీఫ్ మినిష్టరు వరకు పోయింది. వాగు అడిగినారు. నేను చెప్పినాను; సర్ ఒక సి.ఐ.డి.సి వేసి ఎన్‌క్వయిర్ చేసి ఇది ఏమైనా నేను డబ్బు తీసుకున్నట్లు రుజువు అయితే నేను శాసనసభా సభ్యత్వానికి రాజీనామా ఇస్తాను అని చెప్పినాను అందువల్ల నా అపవాదు పోగొట్టుకునేదానికే విధిలేక ఈ ప్రశ్న తమ ముందుకు రావలసి వచ్చింది. ఎందుకంటే అప్పుడు నేను దానికి అపరాధిని. ఇప్పుడు ఎవరు దానికి అపరాధులు? ఎట్లా డెవలప్ అయింది? ఇన్ని వేల ఎకరాలు? నా నియోజకవర్గాలలోనే నాలుగు వేల ఎకరాలు అయింది. తరువాత ఆలోని నియోజకవర్గంలో 2 వేల, కోడుమూరు నియోజకవర్గంలో 2 వేలు, మొత్తం 8 వేల ఎకరాలవరకు నాన్-ఆయకట్టు ఉంది. ఇది ప్రతి సంవత్సరము పెనాల్టీ వేస్తున్నారు. వంచా రెండువందల వరకు, మరి పోచిగ మంచి కోడుమూరు వరకు ఉండేది 8 వేల ఎకరాలు ఆయకట్టులో చేర్చి వేస్తే ఈ నాన్-ఆయకట్టు అనే గొడవ ఉండదు. పెనాల్టీ ఉండదు, ఈ ఆఫీసర్లకు భయపడవలసిన అవసరం ఉండదని మంత్రిగారికి చెప్పినాను, వారికి చెప్పినా అట్లాగే కొనసాగుతూ ఉంది, కనుక దయచేసి అధ్యక్షుల వారి ద్వారా ఒక కమిటీని నియమించి దీనిని ఎంక్వయిరీ చేయించి ఎవరు బాధ్యులు అయితే వారిపైన తగిన చర్య తీసుకొని రైతులకు రక్షణ కల్పించవలసిందిగా నేను మీతో విన్నవించుకుంటున్నాను.

ఇంకొక విషయము ఏమిటంటే ఇప్పుడు కంపల్సరీ బెటర్‌మెంటు టాక్సు లక్షా 8 వేల ఎకరాలకే వసూలు చేస్తున్నారు రెవెన్యూ డిపార్టుమెంటు వారు ఇచ్చేది ఏమో 70 వేల ఎకరాలకే నీరు ఇస్తాము అంటున్నారు. మరి అప్పుడు కలెక్టరు ఆర్.డి.ఓ, తాసీల్‌దారు వారు అంతా డిమాండు నోటీసులు వ్రాసి ఇవ్వలు చేసి వసూలు చేస్తున్నారు. అందువల్ల నేను కలెక్టరుగారిని మీటు అయి

సర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారిని పిలిపించి, నా ఎదుట గెస్టు హౌస్‌లో పిలిపించి మీరు ఎన్ని వేల ఎకరాలకు వీరుఇస్తారు అని అడిగాము. 70 వేల ఎకరాలకు ఇస్తామని అన్నారు. మరి లక్షా 8 వేల ఎకరాలకు ఎట్లా వసూలు చేస్తారంటే, అది కాదండి మేము ఇవ్వలేము ఇంకా కొన్ని కట్టు సెంటర్ నుండి డబ్బు ఇస్తే కాల్వలు బాగు చేసి ఇస్తాము గానీ ఇప్పుడు ఇవ్వలేము అన్నారు. దాని దృష్టితో ఇట్లా వసూలు చేయడం మంచిది కాదు, లక్షా 8 వేల ఎకరాలకు నీరు ఇవ్వలేము, టైల్ ఎండ్‌కు మీరు పవర్ చేయలేరు కనుక రైతులను ప్రతి సంవత్సరం ఎందుకు ఇట్లా బాధిస్తున్నారు? నా తాలూకాలోనే ఈ పెనాల్టీ క్రింద, కంపల్సరీ వాటర్ మెంట్ చెక్స్ క్రింద 10 లక్షలు బాకీ ఉంది వీటిని తీసిపారెయ్యండి అని రైతులు అన్నప్పుడు ఎందుకు తీసిపారెయ్యకూడదు? ఏదో నాగేశ్వరి రావు కమిటీ అని ఒక కమిటీ వేశారు హై పవర్ కమిటీ అని ఒకటి వేశారు. వాళ్ళు ఇక్కడ కూర్చుని చెప్పడమే కానీ వారు లోకల్‌గా అక్కడ కెళ్ళవడి ఎందుకు చేస్తారు? శివరాజ్ అనే ఆయన రిసిపిడెట్ బిరుదు తీసుకున్నారు. అయనే 12 వందల ఎకరాలు ఎలిమినేషన్‌కు అప్లికేషన్ ఇచ్చాడు. అవన్నీ నేను ఇజనీర్సుకు పెట్టాను. అటువంటి వారే సాగు చేయలేనప్పుడు డిపార్ట్‌మెంట్ వాడు ఇక్కడ హైదరాబాదులో కూర్చుని చేస్తే అయ్యేదా? కనుక దయచేసి ఒక కమిటీని నియమించి ఈ అక్రమాలు జరగకుండా రైతులకు కష్టం లేకుండా పరిష్కారం చేస్తారని అడుగుతున్నాను.

శ్రీ జి. వి. సుధాకర రావు:—గౌరవ సభ్యులు అనేక విషయాలు చెప్పారు. వారికి వచ్చిన ఆరోపణలు, నిందలు నేను గాని మా ప్రభుత్వం గాని నమ్మడం లేదు, అని స్పష్టం చేస్తున్నాను, నిందలు వస్తూనే ఉంటాయి రాజకీయాలలో ఉన్న వ్యక్తుల పైన నిందలు వస్తూనే ఉంటాయి. చివరికి వారి ఆత్మసాక్షో, లేక దానికి తగిన ఆధారమో ఉంటే నిర్ణయించ బడుతుంది. లక్షా 8 వేల ఎకరాలకు నీరు సరిపోవడం లేదంటే, 160 డ్యూటీ తప్పని అనుకోబడింది అందుకని ఆ డ్యూటీ తగ్గించినప్పుడు ఆయకట్టు కూడా తగ్గుతుంది. నేను మంత్రాలయంలో కొంపరరీ పర్మిట్ను ఇస్తానని వాగ్దానం చేసిన సమస్య-రైతులు వచ్చినప్పుడు నీరు కావాలన్నప్పుడు, వీలు ఉన్నట్లయితే ఇచ్చేందుకు ప్రభుత్వం ఎప్పటికీ కూడా ఆ దృష్టితోనే ఉంటుంది. కానీ తరువాత విచారించిన నీళ్ళు ఇచ్చే వీలు లేదని, నీరు సరిపోదని తేలింది. ఇది కేవలం ఇంజనీర్లు చెప్పింది కాదు. ఆదోని ఆ ప్రాంతం నుంచి అనేక టెలిగ్రాములు, లీగల్ నోటీసు కూడా ప్రభుత్వానికి అందాయి మీరు మా చివరి కాల్వ వరకు నీళ్ళు అందచేయకున్నట్లయితే. వారి లోకల్ రైజుడు ఏరియా, మేము ప్రభుత్వం పైన సూట్ వేయవలసి వస్తుంది అవి లీగల్ నోటీసులు వచ్చాయి. అందువల్ల కొంపరరీ పర్మిట్ను ఇచ్చేందుకు వీలుపడలేదు. అయితే కొన్ని ప్రాంతాలలో అన్ ఆథరైజుడు కల్టివేషన్ ఉందని చెప్పారు. అన్ ఆథరైజుడు కల్టివేషన్‌కు తగిన చర్య తీసుకోడానికి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారు

ఉన్నారు. ఈ ఆన్ ఆథరైజుడు కల్టివేషన్ జరుగుతూనే ఉంటుంది. దానిని అరికట్టాలంటే సాధ్యం కాదు. కానీ అరికట్టాలంటే పెనాల్టీ తప్ప వేరే మార్గం లేదు. అందువల్ల సభ్యులకు మనవిచేసేది ఏమంటే పెనాల్టీ వేసేప్పుడు ఆ రైతుల తరపున వచ్చి పెనాల్టీ వేయవద్దని మాత్రం కోరవద్దని కోరుతున్నాను. లోకలైజేషన్ విషయంలో హైపవర్ కమిటీ ఉంది. ఆ కమిటీ ఆ విషయం ఆలోచిస్తుంది. గౌరవ సభ్యులు అవసరం అనుకుంటే ఆ హైపవర్ కమిటీ ముందు వారి అభిప్రాయాలు చెప్పే అవకాశం ఉంది. వారికి ఈ విషయంలో చాలా అనుభవం ఉంది ఆ కమిటీ సభ్యులను కలవవచ్చు. కలిసి వారి అభిప్రాయాన్ని చెపితే వారి అభిప్రాయాలను తప్పకుండా హైపవర్ కమిటీ గౌరవిస్తారు.

(శ్రీ కె. ఆర్. వానుమంతరెడ్డి:— నాన్ ఆయకట్టు ఉందని వారే చెప్పుకుంటున్నారు. ప్రతి సంవత్సరం జరుగుతున్నది, అది అరికట్టలేము అంటున్నారు అందుకనే అది రిగ్యులేట్ చేయమని, అది ఆయకట్టులో చేర్చమని కోరుతున్నాను అప్పుడు ఈ బాధ ఉండదు కదా అని మనవి చేస్తున్నాను.

PAPERS LAID ON THE TABLE

1. Notification, containing amendment to A. P. State Legislature (Provision of Accommodation) Rule, 1974.

Minister for Agriculture (Sri Y. Venkat Rao) :—Sir, on behalf of Sri P. Ganga Reddy, Minister for Excise, with your permission, I beg to lay on the Table of the House, a copy of the Notification containing amendment to the Andhra Pradesh State Legislature (Provision of Accommodation Rule, 1974, issued in G. O. Ms. No. 2, Legislature (Hostels) dated 4-1-1979 as required under Sub-section (3) of Section 13 of the Andhra Pradesh Payment of Salaries and Pensions and Removal of Disqualifications Act, 1953.

2. Annual Report for 1976-77 of the State Irrigation Development Corporation Ltd.

Minister for Medium Irrigation (Sri K. Obul Reddy):—Sir, I beg to lay on the Table of the House, a copy of the 3rd Annual Report for 1976–77 of the Andhra Pradesh State Irrigation Development Corporation Ltd, together with the Audit Report thereon for the year 1976–77 as required under section 916 A(2) of the Indian Companies Act, 1965.

3. Notifications issued under the A. P. Motor Vehicles Taxation Act, 1963.

Minister for Transport (Sri A. Vengal Reddy) :—Sir, I beg to lay on the Table of the House, under Sub-section (2) of Section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 (Act 5 of 1963), a copy in each of the following notifications issued in the G. Os. under Sub-Section (1) of Section 9 of the said Act.

1. G.O.Rt. No. 678/TR & B. Dept. dated 23-6-78, published on 24-8-78 in the A. P. Gazette.

2. G. O. Rt. No. 908/TR & B Dept., dated 23-8-78, published on 7-9-1978 in the A. P. Gazette.

Mr. Deputy Speaker :—Papers laid.

Annual Financial Statement (Budget) for1979-1980 Demands for Grants.

Co operation, Animal Husbandry, Dairy Development, Agriculture, Forests, Fisheries (contd.)

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (వుయ్యూరు):- అధ్యక్షా, మనరాష్ట్రం ప్రధానంగా ఈరోజుకు కూడా వ్యవసాయిక రాష్ట్రమే. ఈరోజుకు కూడా నూటికి 70 మంది వ్యవసాయం మీదే ఆధారపడి వారి జీవనాన్ని కొనసాగిస్తున్నారు.ఇందులో చాలాపుగా నూటికి 40 మంది పావర్టీ లైనుకు క్రిందన ఉన్నారు. వారి ఆర్థిక పరిస్థితి బాగాలేదు అనేది ప్రభుత్వమే వప్పుకొంటున్నది సత్యం. అయితే దురదృష్టవశాత్తు ఇప్పటికి కూడా ఈ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి ఈ వ్యవసాయం మీదే తన మనుగడ కొనసాగిస్తున్న రైతులు, అందులో ముఖ్యంగా చిన్న రైతులు, మధ్యతరగతి రైతాంగానికి కానీ ఆ రైతులను ఆకూమిని నమ్ముకొని పనిచేస్తున్న వ్యవసాయ కార్మికుల పరిస్థితులు మెరుగుపరచడానికి 12.10 p.m. గానీ మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లోగడ నుంచి కూడా దానికి తగిన చర్యలు తీసుకోలేదు దురదృష్టం ఏమంటే ఈరోజుకు కూడా ఎటువంటి కార్యక్రమం తీసుకోలేదు. అని చాలా బాధతో మీ ముందుకు నేను తీసుకువస్తున్నాను. మనం కనుక పరిశీలించినట్లయితే ప్రణాళిక పెట్టుబడిలో వ్యవసాయం మీద ఎంతెంత పెట్టుబడి పెడుతున్నారు అని చూస్తే హిమాచల్ ప్రదేశ్ లో 23 శాతం, మధ్యప్రదేశ్ లో 18.6 శాతం మహారాష్ట్రలో 16 శాతం. పశ్చిమ బెంగాల్ లో 15.9 శాతం, తమిళనాడులో 14.5 శాతం, బీహార్ లో 13 2 శాతం వ్యవసాయం మీద ఖర్చుపెడుతున్నారు. కాని మన రాష్ట్రంలో మాత్రం కేవలం 10.7శాతం వ్యవసాయం మీద ఖర్చు పెడుతున్నారు. లోగడ నుంచి అనుభవం మనం చూశాము. మన రాష్ట్రంలో కానీ దేశంలో గానీ ఈ వ్యవసాయ రంగాన్ని ఈ గ్రామీణ ప్రాంతాల యొక్క అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రభుత్వ పెట్టుబడులు, ప్రభుత్వం పెట్టిన ఖర్చు అత్యధిక జనాభాగా ఉన్న ఈ రైతాంగానికి, వ్యవసాయ కూలీలకు ఈ గ్రామాలలో ఉన్న ప్రజానీకానికి అందకుండా ఎక్కువగా కొద్ది మందిగా ఉన్న కంట్రాక్టర్లకు; వ్యాపారస్తులకు, కోటీశ్వరులకు మధ్యన ఉన్న దళారీలకు పోయిందని గతంలో చూశాము. కాబట్టే కేంద్రంలో ప్రభుత్వం మారిన తరువాత స్పష్టంగా ఈ రోజున ప్రభుత్వం పెట్టే ప్రణాళిక ఖర్చులో 43 శాతం వ్యవసాయం మీద, గ్రామీణ అభివృద్ధి మీద ఖర్చుపెట్టడం జరుగుతున్నది. కానీ మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఎందుకో అర్థం కాదు

లోగడ చేసిన పోరపాటును సరిదిద్దుకొని, కనీసం ఇతర రాష్ట్రాలు ఎలా చేస్తున్నాయి అనే విషయం కూడా గమనించకుండా 10.7 శాతం మాత్రం కేటాయించడం చాలా దురదృష్టం. దాని మూలంగా మన రాష్ట్రంలో ఇరిగేషన్ వనరులు బాగా ఉన్నప్పటికి కూడా దేశం మొత్తం మీద ఇరిగేషన్ వనరులు ఉన్నటువంటి రాష్ట్రాలలో మనది మూడవ స్థానంలోకి వస్తుంది. రైతాంగం కష్టపడి పనిచేసే రైతాంగం. ఖర్చు పెట్టడానికి వెనకాడేవారు కాదు. శాస్త్రీయంగా కొత్తగా వచ్చిన విషయాలను, మార్పులను, ఆ పరిశోధనలను తమ చేతిలో పెటడానికి వెనకాడే వారు కాదు కాని, ఈ ప్రభుత్వ పరంగా తగినటువంటి ప్రోత్సాహము లేక మనకు ప్రధానమైనటువంటి వరి ధాన్యంలో మనము తగినంత అభివృద్ధిని సాధించలేకపోతున్నాము. ఈ రోజు మనము చూసుకుంటే 1975-76 కన్నా 1977-78 వచ్చేటప్పటికి బియ్యము 1657 కిలోల నుండి 1565 కిలోలకు తగ్గిపోయింది. హర్యానా, పంజాబు, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలలో ఎకరానికి 2,000 కిలోలకు పైన పండిస్తున్నారు. మన రాష్ట్రము వాటికన్నా తక్కువ స్థాయిలో ఉన్నదని మనవి చేస్తున్నాను మెట్ట ప్రాంతాలలో పండే జొన్న చూసుకుంటే 1977-78లో సగటున 620 కిలోలు పండేటప్పుడు అదే మనకు రికార్డు అయింది. కాని కర్నాటక, తమిళనాడు, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో 800 కిలోలు పైబడ్డారుకు వారు ఇదివరకే ఎఫీవ్ చేశారు. వారు ముందుకు వెళుతున్నారు. ఈ విధంగా గవర్నమెంటు యొక్క ప్రోత్సాహము లేకపోవడం మూలాన ఎకరా దిగుబడులు పెరిగి రైతాంగము దగ్గర ధాన్యం పండించే భూమి మీద ఆదనముగా ఫలసాయాన్ని తీసి దానిలో మార్కెట్ సర్ప్లస్ ఎక్కువ ఎవైలబుల్‌గా ఉంటే తద్వారా అతను ఇతర వినియోగ వస్తువులను కొనుక్కునే దానికి పర్చేజింగు కెపాసిటీ పెంచడానికి మన రాష్ట్ర ప్రభుత్వము ఎంతమాత్రం దోహదం చేయడం లేదని మనవి చేస్తున్నాను దీని మూలాన రైతాంగములో నిరాశ, నిస్పృహ కలుగుతోంది. దాని మూలాన మన రాష్ట్రములో ఎరువుల వినియోగము చూసుకుంటే చాలా తగ్గిపోయింది. 1976-77 లో 81.2 వేల టన్నుల వినియోగము జరిగితే 1977-78 లో 72.5 వేల టన్నులు మాత్రమే వినియోగించారు. అట్లాగే అయారియా 1976-77 లో 888 వేల టన్నులు వాడితే 1977-78 లో 320 వేల టన్నులు మాత్రమే వినియోగించారు. మొత్తము లక్ష్యము 1978-79 లో 6.76 లక్షల టన్నులు పెట్టుకుంటే 5.8 లక్షల టన్నులు మాత్రమే వినియోగించడం జరిగింది. ఈ విధంగా మన ప్రభుత్వం నుంచి మన రైతాంగానికి సరయినటువంటి ప్రోత్సాహము లేకపోవడం వలన ఇటువంటి పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా, కొన్ని వెలల క్రిందట ప్రధానముగా రైతుకు ప్రోత్సాహకర మైన చర్య అతను పండించిన పంటకు గిట్టుబాటు రేటు ఇవ్వడం అట్లాగే అతను పండించిన ధాన్యాన్ని కాని ఇతర ఆహార పదార్థాలు వీటిని ప్రభుత్వం కొనుగోలు చేయడము అనేది ప్రధానముగా లేకపోవడం తమకు తెలిసే ఉంటుంది. నాకు ప్రత్యేకంగా వ్యవసాయ శాఖామాత్యులు పెద్దపాటి వెంకట్రావుగారితో గత

12 సంవత్సరాలుగా చాలా అవినాభావ సంబంధము ఉండేది. మేము కాలేజీ నుంచి వచ్చిన తరువాత వారితో సన్నిహితముగా ఉండి రైతు ఉద్యమాలలో వారి క్రింద పని చేయడం జరిగింది. కాని ఒక దురదృష్టం, ఈ రోజున ఆయన వ్యవసాయ శాఖామాత్యులుగా ఉండి చెన్నారెడ్డిగారి ప్రభుత్వం రైతాంగం రక్తకులుగా ఉండే బదులు భక్షకులుగా తయారవుతూ ఉంటే వారు సైలెంట్ స్పెక్టేటరుగా ఊరుకోవడం చాలా దురదృష్టకరమైన విషయం. వారిమీద నాకు వ్యక్తిగతంగా అభిమానము, ప్రేమ ఉన్నప్పటికి ఈ విషయములో చాలా బాధ పడుతున్నాను. ఇదివరకు బజ్జెట్ సెషన్ జరిగినప్పుడు ఈ శాసనసభలో ఈ మంత్రి వర్గానికి సంబంధించిన మంత్రులే ఆ రోజున కేంద్ర ప్రభుత్వపు కనీస ధర మీద ఒక ఐదు, పది రూపాయలు పెచ్చు ఇవ్వడానికి నిర్ణయించుకున్నామని స్పష్టముగా చెప్పారు. కాని ఏమైంది? ఆ మాటలు ఏమయ్యాయి? అవన్నీ నీటిలో మూటలై పోయాయా అని నేను మనవిచేస్తున్నాను. నిరుడు రూ. 77, ఈ సంవత్సరం 88 అక్కున్నళ్ళకు చేశారు, ముతక ధాన్యానికి రూ. 70 చేశారు. రైతాంగము ఇంకా ఎక్కువ ఇవ్వమని చెప్పారు; కాని అంతవరకు పెంచారు. కాని ఆ రోజున స్పష్టముగా కర్ణాటకలో ఇంత పెచ్చు ఇవ్వడానికి ఆ ప్రభుత్వము అంగీకరించింది. కేరళలో ఆ ప్రభుత్వము ఇంత రేటు ఇవ్వడానికి నిర్ణయించుకుంది; మన ప్రభుత్వము కూడా కొంత ఎక్కువ ఇస్తుందని స్పష్టముగా ఈ శాసనసభలోనే చెప్పారు. కాని, ఎక్కువ ఇవ్వకపోగా జరిగింది ఏమిటి? కనీసం, ప్రభుత్వం నిర్ణయించిన ధర కూడా రైతాంగానికి వచ్చే పరిస్థితి లేకుండా ఈ ప్రభుత్వం చేసింది. ఎందుకంటే ఈ విషయములో యఫ్. సి. ఐ. వారు కొనుగోలు కేంద్రాలు తెరిచారు. వారు కొనలేదు కాబట్టి మేము ఏమి చేయ మనే వాచాల చాలా తప్పు, ప్రక్క దారి పట్టించే విషయము అవుతుందని మనవి చేస్తున్నాను. రైతు పండించిన పంటకు - ధాన్యానికి నిర్ణయించిన కనీస ధర ఇవ్వమనండి. సర్వ సాధారణముగా ముప్పు నూర్పిళ్ళు 15, 20 రోజులలో జరిగిపోతాయి. కళ్ళములో పంట నూర్చుకొని ఈ ప్రభుత్వమో, యఫ్.సి.ఐ, లేక ఇంకొకటో కొనేవరకు నెల రోజులు రైతు చేతో పెట్టుకొని కావలా కాసుకుంటూ కూర్చోలేడు. ఈ 15, 20 రోజులు లేక మేగ్జిమమ్ ఒక నెల రోజుల వ్యవధిలో రైతు అమ్మజూపే ధాన్యాన్ని కొనమని అందుకు కావలసిన మిషనరీని ప్రభుత్వము రంగములో ప్రవేశపెట్టాలి. మనము పంజాబు రాష్ట్రం విషయము చూస్తే, ఆ రాష్ట్రములో రాష్ట్ర ప్రభుత్వము ఈ సంవత్సరము (1978-79) 10.7 లక్షల టన్నుల గోధుమలు కొంది. యఫ్.సి.ఐ. 7.4 లక్షల టన్నులు కొనుగోలు చేసింది. అట్లాగే మార్కెటింగు ఫెడరేషన్ ద్వారా 6.6 లక్షల టన్నులు కొనడం జరిగింది. ఇదిగాక పంజాబు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా 6.56 లక్షల టన్నుల గోధుమలు కొనుగోలు చేయడం జరిగింది. అంటే మొత్తము 23, 24 లక్షల టన్నుల గోధుమలు అక్కడి రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ ఏజన్సీలు అక్కడి రైతాంగము నుంచి కొంటే

యఫ్.సి.ఐ. వారు కేవలం 7.00 లక్షల టన్నుల గోధుమలు కొన్నారు పంజాబు రాష్ట్రములో రైస్ చూసుకుంటే 14 లక్షల టన్నుల బియ్యం అక్కడి మిల్లర్స్ దగ్గరనుంచి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసింది. బియ్యము యఫ్ సి.ఐ ఒక గింజ కూడా కొనలేదు. పంజాబు ప్రభుత్వం .7 లక్ష టన్నుల ధాన్యము రైతుల దగ్గర నుంచి కొంది. యఫ్. సి. ఐ. పంజాబులో ధాన్యాన్ని రైతుల దగ్గర నుంచి 15.5 లక్షల టన్నులు కొనుగోలు చేసింది. ఇతరశాఖ సగటులు లేవు. అట్లాగే హర్యానాలో ఆ రాష్ట్ర ప్రభుత్వము 5.58 లక్షల టన్నుల రైస్ కొనుగోలు చేసింది. యఫ్.సి.ఐ. ఏమి కొనలేదు. అక్కడ ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనలేదు. యఫ్.సి.ఐ. 2.69 లక్షల టన్నులు కొంది. అక్కడ అయా రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తమ మీద పెట్టుకొని తమ యంత్రాంగాన్ని, వివిధ మార్కెటింగు ఫెడరేషన్స్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌లను కూడా రంగములోనికి దించి కొనుగోలు చేయడం జరిగింది. ఆ తరువాత యఫ్.సి ఐ. వారు తాము తీసుకొని రెండు మూడు నెలలలో ఇస్తారు అనుకోండి అంటే తాత్కాలికంగా రెండు, మూడు నెలలకు కావలసిన డబ్బు, బాధ్యత మాత్రమే వీరు చేయవలసినది. ఆఖరున వీరు కొనడానికి అయిన ఖర్చు. స్టాఫ్ జీతభత్యాలు అన్నీ కూడా యఫ్ సి.ఐ. వారే భరిస్తారు. అట్లాగే ప్రక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రములో ఈ ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వము వారే 1.39 లక్షల టన్నులు కొనుగోలు చేశారు. కర్నాటకలో యఫ్.సి.ఐ. వారు ఒక్క గింజ కూడా కొనలేదని మనవి చేస్తున్నాను. ఈ రకమైన పరిస్థితులు ఉంటే, ఈ రాష్ట్రములో మొట్టమొదట యఫ్.సి.ఐ. కొనుగోలు కేంద్రాలు ఏర్పరచినపుడే ఇవి మనకు ఉపయోగపడవని మాకు అప్పుడే అర్థమయింది. ఎందుకంటే, ఉదహరణకు మా కృష్ణా జిల్లా 9 లక్షల ఎకరాలు విస్తీర్ణము ఉంది. దాదాపు 18 లక్షల టన్నుల ధాన్యము ఉత్పత్తి అవుతుంది. అయితే వీరు మొట్టమొదట తెరిచిన మూడు రోజులకే సంచులు లేవని చెప్పారు. నెల రోజులు అయిన తరువాత కాదు. మూడవ రోజునే సంచులు లేవన్నారు. మొట్టమొదట యఫ్.సి.ఐ. వారు కొనుగోలు చేద్దాము అనుకున్నప్పుడు - కృష్ణా జిల్లాలో ఇంత కొనుగోలు చేద్దాము, గుంటూరు జిల్లాలో ఇంత కొనుగోలు చేద్దాము, తూర్పు, పశ్చిమ, గోదావరి జిల్లాలలో ఇంత కొనుగోలు చేద్దాము అన్న ఒక కనీస అవగాహన లేకుండా, ఆలోచన లేకుండా ఊరికే కొనుగోలు కేంద్రాలు మాత్రము తెరిచారు. తెరిచిన రోజు నుంచి రైతులు పడిన ఇబ్బందులు ఇన్నీ అన్నీ కావు. అక్కడ ఒక గుమాస్తా ఉంటాడు. ఆయన రోజుకు 10 సాంపుల్స్ చూస్తాడు. వాటిని అన్నిటినీ ఈకకు ఈక తోకకు తోక లాగి సాంప్లింగ్ చేసేటప్పటికి తాడు తెగి పోతుంది. ఒక్కొక్క ఊరిలోనే కొన్ని వందలమంది ఉంటే, రోజుకు 10 మంది కన్నా అవదు. గన్నవరం తాలూకాలో 4 కేంద్రాలు తెరిచారు. గ్రామాలేమో 120 దాకా ఉన్నాయి. నాలుగు కేంద్రాలలో రోజుకు 10 సాంపుల్స్ వీరు

చేస్తే అసలు మేము ఎప్పటికి సప్లయి చేయగలుగుతాము? అక్కడ ఉన్న పొలాల్లో బ్లాక్ కాటన్ సాయిల్ అవడం వల్ల సర్వసాధారణముగా ఎడ్లతోటి ట్రాక్టర్లతోటి నూర్పిళ్ళు నల్ల కొంతవరకు గెడ్డ అందులోకి వచ్చిన మాట వాస్తవమే. దీనిని పనికిరాదు పొమ్మంటున్నారు. అక్కడ ఉన్న వారికి వ్యవసాయం గురించి తూ అంటే తా తెలియదు. ఏవి అక్కుళ్లో తెలియదు. కాని యల్టుబి రేషియో ఇంత ఉండాలి, ఇవి అక్కుళ్ళు కాదంటారు. మేము తీసుకు వెళ్ళినవి అక్కుళ్ళే. వ్యవసాయశాఖ నుంచి అక్కుళ్ళు విత్తనాలు తెచ్చి, రైతుల నుంచి మంచి విత్తనాలు తెచ్చి చేలల్లో ఊడ్పులు చేసుకుంటే ఈ వేళటికి మా దురదృష్టం–కృష్ణాజిల్లాలో, ఇవి అక్కుళ్ళే కాదంటున్నారు. అసలు మాకు ఏడవాలో, నవ్వాలో అర్థం కావడం లేదు. ఈ పరిస్థితి ఉంటే, ఇక సంచుల కోసం 15 రోజులు తిప్పి డబ్బులు కూడా రైతుల దగ్గర నుంచి కాజేస్తున్నారు. 12.20 p.m.
ముందు సంచులు ఇస్తామని చెప్పి రూ. 100, రూ. 200 ఇవ్వమంటున్నారు. తీరా సంచుల కోసం 15 రోజులు తిరిగి, సంచులు తీసుకు వెళ్ళి ధాన్యం తీసుకు వస్తే కాటా వేయడానికి మూడు నాలుగు రోజులు పడిగాపులు పడవలసిన పరిస్థితి వస్తోంది. ఇంతా చేసి యివ్వాళ్టికి చాదాపు నెల 15 రోజుల నుంచి నాకు తెలిసినంత వరకు మా జిల్లాలో ఒక బస్తా కూడ కొనుగోలు చేయడం లేదు. అక్కడక్కడ కొన్ని సెంటర్స్ పెట్టారు. ఆ స్పేస్ అంతా నిండిపోయింది. ఆ నిండిపోయిన చానిని ఎక్కడికి అయినా తరలించడంగాని లేకపోతే ఆ సెంటర్ అట్లాగే ఉంచి అక్కడ ఒక కాపలావానిని పెట్టి ప్రక్క ఊళ్ళో విశాలంగా ఖాళీగా ఉండే ప్రదేశం చూసి అక్కడ పర్ చేజ్ సెంటర్ ఓపెన్ చేద్దామనే జ్ఞానం వారికి లేదు. ఫలితంగా ఆంధ్రదేశంలో రైతాంగం స్వతంత్ర్యం వచ్చిన తరువాత ఎప్పుడూ ఎరగనటువంటి నికృష్టమైన పరిస్థితిని ఈ సంవత్సరం ఎదుర్కోవలసి వస్తే నిమ్మకు నీరు ఎత్తినట్లుగా షష్టిపూర్తిగా సన్మానాలు అని తులాభారాలు అని వాటితో తిరుగుతూ వాటికి చందాలు వసూలు చేస్తూ వాటిలో మునిగి, మునగినాం. తేలినాం అని వ్యవహరించినటువంటి, బాధ్యత లేనటువంటి ఈ రాష్ట్ర ప్రభుత్వం చాల ఖచ్చితంగా కావాలని దుర్బుద్ధితో ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగాన్ని అగచాట్లకు గురి చేసినదని మనవి చేస్తున్నాను. పార్లమెంట్ ఎలక్షన్స్‌లో, అసెంబ్లీ ఎలక్షన్స్‌లో ఎక్కువ మంది రైతులు జనతాపార్టీకి ఓటు వేశారు, ఇందిరా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారు, కాబట్టి వీరికి గుణపాఠం నేర్పాలి అని ఎఫ్.సి.ఐ. కొనకుండా పోయినది, ఎఫ్.సి.ఐ. మీద ఈ రైతులలో తీవ్రమైన అసంతృప్తి వస్తున్నది తద్వారా కేంద్రప్రభుత్వం మీద, వీరు బుడబుడ మని జనతాకు ఓటు వేశారు కాబట్టి వీరికి తెలిసి వస్తుందని చెప్పి కక్ష సాధింపుతో వ్యవహరించారు తప్పితే యింకో రకమైన మంచి పరిస్థితితో ఆలోచించలేదు. ఆలోచించి ఉంటే పక్క రాష్ట్రాలలో ఏమి జరుగుతున్నది, అక్కడ రైతులకు ఎందుకు యిబ్బంది జరగడం లేదు. ఈ రాష్ట్రంలోనే ఎందుకు యిబ్బంది పడుతున్నారు, మన బాధ్యత మనం నిర్వర్తించాలా లేదా అని ఆలోచించేవారు.

కాని అలా ఆలోచించడంలేదు. డిశంబరు 23న ఢిల్లీలో బ్రహ్మాండంగా కిసాన్ ర్యాలీ వెళ్లాము. ఆ రోజున 24వ తారీఖున ఈ రాష్ట్రం నుంచి 2 వేల మంది రైతాంగం వెళ్ళి భాస్కరప్రతాప్‌సింగ్‌ను నిగ్గదీసి అడిగాము అసలు మీరు కొనాలని అనుకుంటున్నారా లేదా, ఊరికే మా కళ్ళ నీళ్ళ తుడుపుకోసం చెడుతున్నట్లు వున్నది. మీరు ఓరల్‌గా యిన్‌స్ట్రక్షన్స్, ఎక్కువ కొనుగోలు చేయవద్దు అనిచెపుతున్నారనే మాట జిల్లాలలో అనుకుంటున్నారు, యిది వాస్తవమా అని రెండు వేల మంది జనం నిగ్గదీసి అడగడం జరిగింది. ఆయన ఆ సందర్భంలో చెప్పింది—మేము కొనవద్దని ఉత్తరువులు యివ్వలేదు. ఎంత అయినా సరే స్పెసిఫికేషన్స్ ప్రకారం వస్తే కొనడానికి సిద్ధంగా ఉన్నాము అని చెప్పారు. ఎడ్‌మిక్స్‌చర్ 16 పర్సంట్ నుంచి 18 పర్సంట్ వరకు పెంచాలని రూల్స్ ప్రకారం రిలాక్స్ చేయమని అడిగాము. అది పెంబడేశారు. ఆ రోజునే ఆయన చెప్పారు. ఫల్గుణ ధాన్యం గురించి అనేకమంది బాధ పడుతున్నారు. ముఖ్యంగా గోదావరి జిల్లాలో ఫల్గుణా వెరైటీ ప్యాడి బాగా స్యూట్ అయింది. మంచి ఫలితాలు వస్తున్నాయి. దిగుబడులు వస్తున్నాయి. అనేక లక్షల టన్నుల ధాన్యం అక్కడ వున్నది. దానికి నల్లమొన వున్నదని, కొనడం లేదని చెప్పడం జరిగింది ఆ రోజున డిశంబరు 24వ తారీఖున ఆయన స్పష్టంగా చెప్పారు. రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా ఫల్గుణ ధాన్యాన్ని కొనుగోలు చేయమని చెప్పాము. దానిని ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్స్‌లో పెట్టుకోమని చెప్పాము. దానికి క్వింటాల్ 160 రూపాయలు రేట్ చూపున ఎంత అయితే అంత యిస్తామని చెప్పామని వారు చెపితే నిన్న గాక మొన్న రాష్ట్ర ప్రభుత్వం ఫల్గుణ ధాన్యం కొనడానికి నిర్ణయం చేసుకొన్నట్లు పేపర్లలో చూస్తుంటే మాకు ఏడవాలో, నవ్వాలో అర్థం కావడంలేదు. ఇంత బాధ్యతా రహితంగా—డిశంబరు 24 ఎక్కడ, మార్చి 16వ తారీఖు ఎక్కడ? ఈ రకంగా...

శ్రీ వై. వెంకటరావు: సెంటర్స్ ఓపెన్ చేసి చాల కాలం అయింది

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:— ఇంతవరకు ఎన్ని వేల టన్నులు కొన్నారో మంత్రిగారి సమాధానంలో చెప్పమనండి. బాధ్యత లేకుండా వ్యవహరించారు. దాని మూలాన ఈ రాష్ట్రంలో రైతాంగం చెప్పనలవి కాని యిబ్బందులు పడ్డారో మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఏనాడో రైతు సంఘాలు చెప్పుకొన్నాయి. అఖిలపక్ష కమిటీలు చెప్పుకొన్నాయి. రాజకీయ పార్టీలు చెప్పుకొన్నాయి. ప్రజాప్రతినిధులు చెప్పారు. ఎఫ్.సి.ఐ. మాకు బువ్వపెట్టేది కాదు. ఇది మాకు ఉపయోగపడదు. రాష్ట్రప్రభుత్వం కూడ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు ప్రారంభం చేయండి అని ఏనాడో చెప్పితే వీరికి పట్టలేదు. దాని మూలంగా చాల నష్టపోయాము. మొత్తం అంతా కలిపి ఎఫ్.సి.ఐ. వారు కొన్నది రెండున్నర లక్షల టన్నులకు మించలేదు. రెండు లక్షల టన్నుల బియ్యం కొన్నారు. బియ్యం కొనడంవల్ల ఒక రకంగా నష్టం వచ్చింది. 60 రూపాయలకు కొన్నారు, ఇవ్వాళ్ళ 66, 67 రూపాయలకు ఎఫ్.సి.ఐ అమ్ముకుంటున్నారు. చాల లాభాలు సంపాదిస్తున్నారు.

ఈ రాష్ట్రంలో రెండవ ప్రధానమైన పంట చెరుకు. ఈ చెరుకుకు 8.5 రికవరీ దగ్గర లోగడ 85 రూపాయల రేటు ఉండేది. 1974లో 50 రూపాయలు ఉన్నటువంటి యూరియా 100 రూపాయలు చేశారు 10 రూపాయలకు బోర కలేదు. 150 రూపాయలు పెట్టి బ్లాక్‌లో కొనుక్కున్నాము. కరెంట్ రేట్ 12 నుంచి 16 పైసలకు పెంచారు ఇంతకుముందు చెరుకు వస్తే ఎకరపు నీటి తీరువ 16 రూపాయలు ఉండేది. దానిని 64 రూపాయలు చేశారు. ఈ విధంగా పెంచేస్తే చెరుకు కనీస ధర పెంచమని, ఆనాడు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం అనండి, ఇందిరాగాంధి ప్రభుత్వం అనండి అనేక దఫాలు ఆంధ్రప్రదేశ్ చెరుకు ఉత్పత్తి దారులు సంఘం కలుసుకొని విజ్ఞప్తి చేసినా ఒక్క రూపాయి పెంచలేదు. ఈ సంవత్సరం 8.5 రికవరికి 85 రూపాయల రేటు నుంచి 100 రూపాయలకు కేంద్ర ప్రభుత్వం పెంచినది. అదీగాక రికవరి వచ్చేదానికి ఒక్కొక్క పాయింట్‌కు ఒక్కొక్క రూపాయి యిచ్చే పరిస్థితి వున్నది నవంబరులో చెరుకు సీజన్ మొదలు అయింది. అక్కడ పంజాబ్‌లో బీహార్‌లో హరియానాలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు చెరుకు కనీస ధర 125 రూపాయలు యివ్వాలనేది కాదు. మద్దతు ధర నిర్ణయించి కనీస ధర రికవరి కలిపి ఆ 125 రూపాయలలో నుంచి తీసివేస్తే ఎంత అవుతుందో అంతా ఆ రాష్ట్ర ప్రభుత్వాలు తాము భరించి సబ్సిడైజ్ చేసి చెరుకు రైతులకు ఆక్కడ యిస్తున్నది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంలో వెస్టరన్ యు.పి. 125 రూపాయలు యిస్తున్నది. ఈస్టరన్ యు.పి. 135 రూపాయలు మద్దతు ధర యిస్తున్నది. మేము ఢిల్లీలో ఉండగా ఈ న్యూస్ ఐటమ్ చూశాము. జనవరి ఫస్టు వీక్‌లో కె బి నరసప్పగారిని కలిసి ఆ రాష్ట్ర ప్రభుత్వాలు యిస్తున్నాయి. దీనిని గురించి ఆలోచించి నిర్ణయం తీసుకోండి; నవంబరు 15కు చెరుకు సీజన్ మొదలు అయింది. మీరు కూడా 125 రూపాయలు ధర నిర్ణయించి గవర్నమెంట్ చెరుకు రైతులను ఆదుకోవాలని వారికి విజ్ఞప్తి చేశాము. మొన్న సీమన్య అసెంబ్లీలో దానిని గురించి ఏమి చేశారని కాల్ ఆటెన్షన్ నోటీసు పెడితే ఆయన పరిశీలిస్తున్నాము. యింకా యిన్‌ఫర్మేషన్ తెప్పిస్తున్నాము అంటున్నారు. ఇంక 15 రోజులలో చెరుకు ఫాక్టరీలు కట్టేస్తున్నారు ఆంధ్ర దేశంలో ఉన్న చెరుకు రైతులు 125 రూపాయల రేట్ వస్తుందా రాదా అనే అయోమయంలో ఉన్నారు. కె. బి. నరసప్పగారు జులై 1977 లో ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ యింజనీర్స్ బిల్డింగ్‌లో షుగర్ టెక్నాలజిస్టును ఎడ్రెస్ చేస్తూ చక్కెర పరిశ్రమ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి, తాము ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని బ్రహ్మాండంగా చెప్పారు. అక్టోబరు 16న సెక్రటేరియట్‌లో ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెలలో ప్రారంభం అయ్యే సీజన్‌లో చెరుకు ధరను 1 కి 125 నుంచి 130 రూపాయల మధ్య చెల్లించాలని నిర్ణయం తీసుకుంటున్నట్లు ప్రకటించారు. అది అక్టోబరు 16వ తారీఖున, ఇవ్వాళ అడుగుతున్నాను. షుగర్ మినిస్టర్ గారిని చెప్పమనండి. What is your policy? గవర్నమెంట్ ఏమి డిసైడ్ చేసింది. లోగడ చెప్పినట్లు 125 రూపాయలు ఈ రాష్ట్రంలో చెరుకు రైతులకు మద్దతు ధర ఉంటుందో లేదో

స్పష్టంగా సమాధానంలో చెపితే We will be very happy. The Ryots will be very thankful to you. ఇతర పంటలు అయిల్ సీడ్స్ గాని మెస్టా గాని వీటన్నిటిలో సాధించిన లక్ష్యాలు ఫలితాలు చూసుకుంటే చాలతక్కువ ఉన్నాయి. వీటి అభివృద్ధికి మనం తీసుకోవలసిన చర్యలు సరిగా తీసుకోలేదు అని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధి అయిసదా లేదా, రైతులయొక్క ఆర్థిక స్థోమత బాగా ఉన్నదా అనే దానికి కొలమానం—ఆ రాష్ట్రంలో వ్యవసాయానికి విద్యుచ్ఛక్తిని ఎంత ఉపయోగిస్తున్నారనేది యార్డుస్టిక్ గా తీసుకోవచ్చు. అట్లా చూసుకుంటే యు.పి.లో తలసరి వ్యవసాయానికి 1702 మిలియన్ కిలో వాట్ అవర్స్ ఉపయోగించుకుంటున్నారు, తమిళనాడులో 1694. పంజాబ్ లో 897, గుజరాత్ లో 868, ఆంధ్రప్రదేశ్ 616 మిలియన్ కిలోవాట్ అవర్స్ మాత్రమే వ్యవసాయానికి ఉపయోగించుకుంటున్నారు. మనది వ్యవసాయం మీద వచ్చే ఆదాయం పర్ ఏకర్ చాల తక్కువ వున్నది. రైతువద్ద వుండే పశువులను కూడా కలుపుకుని ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయం మీద సగటున ₹25 రు. లు వస్తున్నది. మహారాష్ట్రలో రు. 447 వస్తున్నది హరియానాలో రు. 437 వస్తున్నది. బీహార్ లో రు. 421 వస్తున్నది. గుజరాత్ లో రు. 891 లు వస్తున్నది. తమిళనాడులో రు. 878 వస్తున్నది. మన రాష్ట్రంలో మాత్రం రు. 825 లు వస్తున్నది, మన ప్రభుత్వం సరియైన విధంగా చెయ్యక పోవడం వలన యీ విధంగా జరుగుతున్నది.

12-30 p. m. అట్లాగే, టొబాకో విషయం వుంది, ఈ మధ్య కోఆపరేషన్ మినిష్టర్ గారు ఒక సమావేశం ఏర్పాటు చేశారు. 15 మిలియన్ కె. జీస్ పర్ చేజ్ చేయడం గురించి నిర్ణయం తీసుకున్నారు, చాలా సంతోషించాము. నేను మనవిజేసేదేమంటే యీ టొబాకో గ్రోయర్స్‌ను ఎక్సయిజ్ అధికారుల జులుం నుండి రక్షించాలి. వారిపై జులుం చేసి అదనంగా వసూలు చేసే పరిస్థితి నుంచి వారిని తప్పించాలి. కేంద్ర ఆర్థికమంత్రి చరన్ సింగ్ గారు మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మొత్తం ఎక్సయిజ్ డ్యూటీ అనేది తీసివేసి 235 కోట్లకు రాయితీలు కల్పించారు. అంతే గాక, యీ 15 మిలియన్ కే.జీస్ టొబాకో కొనడంతో యీ సమస్య పరిష్కార మైపోలేదు. మన రాష్ట్రప్రభుత్వం కేంద్రంతో ప్రయత్నించి కనీసం ఇంకొక పదివేల మిలియన్ కె.జీస్ కొనాలి. ఒకవేళ వారు గనుక ముందుకు రాకపోయినట్లయితే, మన రాష్ట్రం తరపున, మనం క్రిందటిసారి, ప్లేట్ క్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా, మార్కెటింగ్ ఫెడరేషన్ ద్వారా కొనడం జరిగింది, అటువంటి ఏర్పాటయినా చేయాలని నేను కోరుతున్నాను.

ఇంక మన రాష్ట్రంలో, ఇప్పుడు నేను మనవిజేసినట్లుగా, కొనుగోలు విషయంలో యీ విధంగా జరగడానికి, రైతు ఎంతో నష్టపోవడానికి కారణం మన రాష్ట్రంలో మార్కెటింగ్ యార్డ్సు తగినంతగా అభివృద్ధిచెందకపోవడమే, పంజాబ్, హరియానా రాష్ట్రాలలో యివి ఎంతో అభివృద్ధి చెందాయి. ఈ సంవత్సరం యీ మార్కెటింగ్ యార్డ్సు అభివృద్ధి కోరకు వారకక్కడ రు.22 కోట్లు

ఖర్చు చేస్తున్నారు. ఇక మన దగ్గర, తెలంగాణాలో ఏమైనా కొంతవరకు పరిస్థితి మెరుగేమోగాని మా కోస్తా జిల్లాలలో చాలాచోట్ల మార్కెటింగ్ యార్డ్సు లేవు. ఇంకా చాలాచోట్ల స్థలసేకరణ కూడా జరగలేదు. కొన్నిచోట్ల పల్లంలో (మాగాని) సేకరించడం జరిగింది. అక్కడ బరందు తోలితే, అక్కడ బిల్డింగు కడితే, రైతులు తాము పండించిన ధాన్యాలను తీసుకొచ్చి అమ్ముకునే పరిస్థితి వస్తుంది. అందువలన, రెగ్యులర్ మార్కెట్ యార్డ్సు మన రైతులకు ఎంతో అవసరమని మనవిజేస్తున్నాను. ఇక, ఎఫ్. సి. ఐ. వారిని క్లీనింగ్ మెషిన్స్ ప్రొవైడ్ చేయమని అడగడం జరిగింది. గడ్డి వుంటుంది. వాటిని క్లీనింగ్ మెషిన్స్ గనుక వున్నట్లయితే రైతులు శుభ్రం చేసుకుని సప్లయ్ చేయవచ్చును. ఉత్తరాది రాష్ట్రాలలో క్లీనింగ్ మెషిన్స్ ఉంటాయి. ఇప్పుడు 200 సెంటర్సు ఓపెన్ చేశారు. అక్కడ, పెద్ద ఖరీదు కాదు యీ క్లీనింగ్ మెషీన్స్‌కనుక ఏర్పాటు చేసినట్లయితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. రాష్ట్రప్రభుత్వం తరఫున వాటిని తెప్పించి, అవసరమైనప్పుడు ప్రతి జిల్లాలోను, తాలూకాలోను ఇప్పుడు మార్కెటింగ్ కమిటీస్ ఏర్పడి వున్నాయి కాబట్టి వాటి పర్యవేక్షణలో వీటిని పెట్టి, యిటువంటి కొనుగోలు సెంటర్సులో ఏర్పాటు చేసినట్లయితే రైతులకు కొంత రిలీఫ్ వస్తుంది.

అట్లాగే డెయిరీ డెవలప్‌మెంట్ విషయం వుంది. ఇప్పుడు ఆపరేషన్ ఫ్లడ్-2 కార్యక్రమం రూ.480 కోట్లతో కేంద్రప్రభుత్వం తీసుకుంటున్నది. దాని క్రింద మన రాష్ట్రానికి 48 కోట్ల రు.లు ఇస్తామని అన్నారు. చాలా సంతోషం. మామూలుగా రెండెకరాలు, మూడెకరాలు, అయిదెకరాలుగల సన్నకారు రైతులు భూమిపై వచ్చే ఆదాయంతో కుటుంబాలను వెళ్ళమార్చుకోలేక, అప్పుల పాలై, భూములు అమ్ముకొని భూమిలేని నిరు పేదలయ్యారనే విషయం మీకు తెలుసు, ప్రభుత్వం వద్ద లెక్కలు కూడా ఉన్నాయి, వీరి పరిస్థితి మెరుగుపరచడానికి మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలు, యానిమల్ హజ్బెండ్రీ కార్యక్రమాలు కొంత సబ్సిడీ యిచ్చి చేపడతామన్నారు, మంచిదే, కాని, వీనిలో ప్రధానంగా పాలు ఉత్పత్తిచేసే వారికి కొంత ఇన్‌సెంటివ్ యివ్వాలి, ఎందుకంటే-ఇప్పుడు డెల్టా జిల్లాలలో పశువులు మేయడానికి, తిరిగి రావడానికి స్థలం లేదు. కాల్వ గట్ల వెంట ఉదయంపూట రెండు గంటలసేపు తోలుకు వస్తున్నారు. ఇవాళ వీటి ఫుడ్ కాస్ట్ పెరిగింది, మిల్క్ ప్రొడక్షన్ కాస్ట్ పెరిగింది. అదనంగా పైసా ఇస్తే తప్ప పాలకేంద్రాలకు రైతు సరఫరా చేసే అవకాశం లేదు. అలాగే, పాల నిలయమ్ అని హైదరాబాద్‌లో పెడతామని ఒక అపీలు కూడా ఏపించారు, అది మీకు కూడా వచ్చి ఉంటుంది, అందరికీ పంపించారు. ఇందులో ఇచ్చికంగా పాల సరఫరా సంఘాల వారు యిచ్చేడబ్బును- 4-2-79 వ తేదీన ప్రతి పాల కేంద్రం లోను, ఆ పాల కేంద్రాలకువచ్చి ఎవరైతే పాలు పోస్తున్నారో వారు ఒక రోజు పాల విలువ మాకు పంపించాలి అన్నారు. ఆచరణలో ఏమి జరుగుతున్నదంటే- బలవంతంగా, నిర్బంధంగా అక్కడి మిల్క్ చిల్లింగ్ సెంటర్సు పాల ఉత్పత్తి దార్ల నుండి వసూలు చేస్తున్నారు. 27వ తేదీ వరకు బిల్లు ఇవ్వకుండా ఆపి, యీ విధంగా వసూలు చేశారు.కొన్ని చోట్ల యీ సంఘాలవారు సమావేశమై-మేము యివ్వము,ఆ పాల

నిలయం మాకు వుపయోగపడుతుందనే నమ్మకం లేదు ; అది డెయిరీ డెవలప్ మెంటులో వుంచే ఉద్యోగులకు గెస్టు హౌస్‌గా వుపయోగపడుతుంది తప్ప మా రైతులకు ఒక రూం యిస్తారనే నమ్మకం లేదు అని స్పష్టంగా తీర్మానం చేశారు. కాని, యీ విధమైన టాక్‌టిక్స్ వుపయోగించి జనవరి 27వ తేదీ వరకు బిల్లు యివ్వకుండా, వారి వద్ద నుంచి బ్లాక్ చెక్స్‌పై సంతకాలు పెట్టించే పరిస్థితి ఏర్పడింది. దీనివలన, యిటువంటి పద్ధతులవలన, యీ డెయిరీ కార్పొరేషన్‌పై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లే పరిస్థితి వున్నది. చల్లపల్లి పరియాలో 1971లో డెయిరీ డెవలప్‌మెంట్ అధికారులు అక్కడొక మిల్క్ చిల్లింగ్ సెంటర్ పెడతామని 81 వేల రూపాయలు వసూలు చేశారు. ఆ 81 వేల రూపాయలు ఇప్పుడు ఎక్కడ వున్నాయో తెలియదు. మూడు రూపాయలు కూడా కనబడడం లేదు. అక్కడ మిల్క్ చిల్లింగ్ సెంటర్ పెట్టే విషయం ఏమైనది ? ఆ 81 వేల రు. లు ఏమైనవి ? వాటిని ఏమి చేశారు ? ఇవాళ వాటి లెక్కలు చూపకపోతే, లేక ఎవరివద్ద నుండి ఆ మొత్తం వసూలు చేశారో దానిని వారికి తిరిగి ఇవ్వకపోతే వూరుకునేది లేదు. దానిపై తగిన చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ బి. రామదేవ్ :— ఎవరు వసూలు చేశారో వారి పేర్లు చెప్పండి.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— నేను పేరు చెప్పను, మీరు ఎంక్వయిరీ చేయించండి.

ఇంక, ఫిషరీస్ విషయం చూస్తే, అందులో డెవలప్ చేయడానికి ఎంతో స్కోప్ కనబడుతున్నది. ఇవాళ గ్రామాలలో - పనికి ఆహారం అనే కార్యక్రమం క్రింద బరందు పొయ్యడంగాని, రోడ్లు వెయ్యడం, టాంక్సు, మైనర్ ఇరిగేషన్ మొదలయిన కార్యక్రమాలు చేస్తున్నారు, ఇట్లా చేసేటప్పుడు, గ్రామాలలోని చెరువులు లోతట్టు చేసి, ఆ వచ్చిన మట్టిని గ్రామాలలో బలహీన వర్గాలకు, హరిజనులకు, గిరిజనులకు ఇచ్చిన ఇళ్ళ స్థలాలలో అక్కడ బరందుకు వుపయోగించవచ్చు. చెరువు లోతు అయినప్పుడు ఆ పంచాయితీకి తద్వారా ఆదాయం పెరిగే అవకాశం వుంది. ఇవాళ ఫిషరీస్ - టాంక్సుపై ఆరేడు వేలు ఆదాయం వస్తుంది. దీనివలన రాబోయే కాలములో పంచాయతీలకు మెయిన్ పోర్స్ ఆఫ్ ఇన్‌కం ఫిషింగ్ టాంక్సు అవుతాయి. ఆది లేకపోతే, ఆ ఊళ్ళో సినిమాహాలు వుంటేనో యిటువంటి వాటివల్ల తప్ప వేరే ఆదాయం వచ్చే మార్గం లేదు. అందువలన అభివృద్ధి కార్యక్రమాలేవీ అక్కడ జరిగే వీలు లేదు. కాబట్టి ఫిషరీస్ డిపార్టుమెంటు గ్రామాలలో చెరువులు అభివృద్ధి చేస్తే ఆదాయం బాగా వస్తుంది. తద్వారా అక్కడ అనేక కార్యక్రమాలు చేపట్టడానికి వీలవుతుంది.

ఇంక, కో ఆపరేషన్‌కు సంబంధించి. లోగడ మంత్రిగారు ఎన్నికలు జరుపుతామని చెప్పారు. చట్టాన్ని సవరించారు. మేము సహకరించాము, ఆమోదించాము. అయితే, ఎందకు లేటు చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఇప్పటికే చాలా కాలాతీతం అయిపోయింది. ఇంకా కొన్ని చోట్ల పర్సన్ ఇన్‌ఛార్జు నిర్వహిస్తున్నారు, లేక లోగడ బాడీనే నడిపిస్తున్నవి. ఇవి ఎఫెక్టివ్‌గా పంక్షన్ చేయడానికి గాను, వీటికి ఎన్నికలు జరిపించాలి.

రెండవది—కో ఆపరేటివ్ అధికారులు కూడా కొన్ని సందర్భాలలో మెలకువగా ఉండడం లేదు. ఉదాహరణకు-క్రిందటి మంత్రిగారు హైదరాబాద్‌లో సూపర్ బజార్ నూసివేయడం గురించి చెప్పారు; చాలా నష్టాలు వచ్చాయి అని, ఉయ్యూరులో విజయ సత్య కోఆపరేటివ్ షాప్ పెడితే మూడేళ్ళుగా అక్కడ ఆడిట్ జరగలేదు. మొదటి కాడీకి ఆర్. డి. ఓ. చైర్మన్‌గా ఉన్నారు. తరువాత డెప్యూటీ రిజిస్ట్రార్. మూడేళ్ళ ఒట్టి ఆడిట్ జరగకుండా వుంటే గవర్న మెంటు ఉద్యోగులు ఎట్లా పూరకున్నారు? దీనిలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. ఇప్పుడు కాడీ తిరిగి మారింది వెంటనే అక్కడ ఆడిట్ జరిపించండి. ఉయ్యూరులోనే కాదు, ఎక్కడయినా సరే, యిటువంటి సంఘాలు పున్నప్పుడు మన డిపార్టుమెంటు మెలకువతో, సకాలములో వ్యవహరిస్తే దానిలోని అవకతవకలు అరికట్టవచ్చు అప్పుడే ప్రజలకు ఏమి చేయాలని యీ సహకార సంఘాలను స్థాపించిన ఆశయం నెరవేరే అవకాశ ముంటుంది కాబట్టి, అవిఘ్నంగా చేయించాలని నేను మనవిజేస్తున్నాను. అట్లాగే యీ వడ్డుపై కోటాయింపు తగ్గడం విచారకరం. మొన్న కూడా చరణ్ సింగ్ గారు మేము అప్పుపైన ఒక పర్సెంట్ యింటరెస్టు మినహాయిస్తామని ప్రకటించారు. ఈ రోజున లాండ్‌మార్టుగేజ్ బ్యాంక్సు, లాండ్ డెవలప్‌మెంట్ బ్యాంక్స్ అక్కడ రైతులకు ఇచ్చేటప్పుకు పకకొండున్నర పర్సెంట్ యింటరెస్టు చార్టు చేస్తున్నవి. వారు రిజర్వు బ్యాంకు నుండి ఏడున్నర పర్సెంట్‌కు తీసుకుంటున్నవి ఇక్కడ సి. ఎల్. ఎ. 2 పర్సెంట్ తీసుకుంటున్నది. ఎందుకని? మెయిన్ చాకిరీ అంతా చేసేది ప్రైమరీ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ బ్యాంక్సు వారు. వారు తీసుకునే మార్జిన్ ఒకటిన్నర. వీరు తీసుకునేది రెండున్నర. సూపర్ ప్రాఫిట్ వస్తున్నది. టాక్సు కడుతున్నారు. అక్కడ, ఒటురైతుంపై ఎక్కువ ఇంటరెస్టు పడుతున్నది. ఉద్యోగులకు జీతాలు సరిపోవడం లేదనే బాధ వుంది అందుకని, ఇక్కడ తీసుకునే రెండున్నర పర్సెంట్‌ను ఒక పర్సెంట్‌కు తగ్గించాలని నేను మనవిజేస్తున్నాను.

(శ్రీ ఎన్. అమరనాధరెడ్డి :—శోభనాద్రీశ్వరరావు గారు గమనించ లేదు అనుకుంటాను. మొదటిసారిగా ప్రభుత్వం అపరాధపు వడ్డి తీసివేయడానికి ఒప్పుకున్నది. నోటులో 18 వ పేజి చూడాలని కోరుతున్నాను. 12-40 p.m.

Mr. Speaker :—He is speaking on the long term interest of the LMBs.

(శ్రీ ఎన్. అమరనాధరెడ్డి :—సింపిల్ ఇంటరెస్టు కాకుండా ప్రైవెలు 81 లోపల చెల్లిస్తే అపరాధపువడ్డీ తీసివేయడానికి ఒప్పుకున్నాం.

వి. శోభనాద్రీశ్వరరావు :—పీనల్ ఇంటరెస్టు తీసివేస్తాం అన్నారు. బాగానే ఉంది. హైదరాబాదులోని సెంట్రల్ లాండ్ డెవలప్ మెంటు బ్యాంకువారు 2 శాతం కలెక్టు చేస్తున్నారు, దానిని ఒటి శాతం చేయాలి. గ్రామాలలో ప్రతి వ్యక్తికి ఉండడానికి ఇల్లు ఉండాలని అనుకుంటున్నాము. ఇండ్లు కట్టుకోడానికి పరపతి

సౌకర్యం ఎక్కడ వుంది? ఎల్.ఐ.సి. నుంచి ఫండ్స్ ఇస్తున్నారు. ఇందులో ఎంత అన్యాయం జరిగిందో చెబుతాను. ఇందులో మన రాష్ట్రంలోని కో ఆపరేటివ్ హౌసింగు సంస్థలకు వచ్చినది 17 కోట్లు మాత్రమే. గుజరాతులో ఉన్న వాటికి 101 కోట్లు ఇచ్చారు. మహారాష్ట్రలో 100 కోట్లు ఇచ్చారు. తమిళనాడుకు 32 కోట్లు ఇచ్చారు. మనకు 17 కోట్లే ఇచ్చారు. మన గ్రామాలలోని రైతాంగం వ్యవసాయ కూలీలు ఇండ్లు కట్టుకునే కార్యక్రమం నత్త నడక నడుస్తున్నది హడ్కో అని వేరే ఉంది. వారికికూడా మన రాష్ట్రంయెడల చిన్న చూపే. వారి దృష్టి అట్లా ఉందో, లేక రాష్ట్రప్రభుత్వ లోపమో కాని మాకు 9.9 కోట్లు హడ్కో వారు మనకు ఇచ్చారు. గుజరాతుకు 27 కోట్లు. కర్నాటకకు 18 కోట్లు, మహారాష్ట్రకు 18 కోట్లు. మధ్యప్రదేశ్‌కు 18 కోట్లు, రాజస్థానుకు 18 కోట్లు తమిళనాడుకు 33 కోట్లు, యు.పి. కి 37 కోట్లు ఇచ్చారు. మనం చేసిన పాపం ఏమిటో తెలియదు. ఇటువంటి విషయాలలో రాష్ట్రప్రభుత్వం, మంత్రులు గట్టిగా పోరాడి మన రాష్ట్రానికి ఎక్కువ కేటాయింపులు తెచ్చి గ్రామాలలోను పట్టణాలలోను మురికివాడల నిర్మూలన త్వరితగతిని జరిగేట్లు చూడాలని కోరుతున్నాను. ఎస్.ఎఫ్.డి ఏ, డి.పి.ఏ.పి. కార్యక్రమ క్రింద మైనర్ ఇరిగేషను కార్యక్రమాల క్రింద యానిమల్ హజ్బెండ్రీ కార్యక్రమాలక్రింద కొన్ని కోట్లు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నది. డి.పి.ఏ.పి: క్రింద రాష్ట్ర ప్రభుత్వం కూడా కొంత ఖర్చు చేస్తున్నది. ప్రభుత్వ డైరెక్ట్ లేకపోతే యంత్రాంగంమీద కంట్రోలు లేకపోతే కేవలం అధికారులతోనే ఈ కార్యక్రమాలు అవుతాయి అనుకుంటే పొరపాటు. 4.3 కోట్లు రూపాయలు సబ్సిడీగా కేంద్ర ప్రభుత్వం రిలీజ్ చేశారు. అందులో ఇప్పటికి మనం వాడింది 1.27 కోట్లు మాత్రమే. ఎస్.ఎఫ్.డి.ఏ కార్యక్రమాలకు సంబంధించి కృష్ణా జిల్లాలో జాగ్రత్తగానే చేస్తున్నారు కలెక్టరుగారు చొరవ తీసుకుని. కొన్ని జిల్లాలలో చూస్తే 40 లక్షలు వుంటే మూడు లక్షలు కూడా వాడలేదు. ఫండ్సు లాప్స్ కాకుండా ఉపయోగించుకోడానికి మంత్రిగారు శ్రద్ధ తీసుకుని సన్నకారు రైతులకు సహాయం చేయాలని కోరుతున్నాను. ఏ ఏ ప్రాంతాలలో ఇరిగేషను సౌకర్యాలు లేవో అటువంటి చోట్ల భూమి నుంచి అండర్ గ్రౌండు వాటర్ పొందడానికి 4 హెక్టార్ల నుండి 10 హెక్టార్లకు సౌకర్యం చరణసింగ్ గారు కేంద్ర బజ్జెటులో పెట్టారు. ప్రభుత్వం డైరెక్ట్ ఇచ్చి గ్రామాలలో సక్రమంగా ఇంప్లిమెంటు అయేట్లు తద్వారా రైతులకు సహాయం అందేట్లు చేయాలని కోరుతున్నాను. మోటార్లు పెట్టుకోవాలంటే ఎలక్ట్రిసిటీ బోర్డువారు కూడా సరైన సహకారం ఇవ్వడం లేదు. రైతును ఒక టికి పదిసార్లు తిప్పించుకుంటున్నారు. చాలా మంది రైతులు తిరుగలేక ఇంట రెస్టు కోల్పోతున్నారు. బావులనుండి మోటారు పెట్టుకోడానికి రైతు అడుగ గానే సహకారం వచ్చేట్లు రూల్సు రిలాక్స్ చేయాలని మనవిచేస్తున్నాను. పంటల భీమా పథకం పరిశీలించాలని కోరుతున్నాను. గత రెండు సంవత్సరాలుగా ప్రకృతి వైపరీత్యాల వల్ల ధాన్యం, పొగాకు, మెట్ట పైరులు అనేకంనష్టపోవడం తెలిసినదే. రైతుకు పంట నష్టం జరిగినప్పుడు శాసనసభలో నష్టం జరిగింది అనుకుంటాము. కోయకు వచ్చేసరికి రైతుకు దొరికేది ఏమీ ఉండదు. వరదలు వచ్చి

గందున కొంత డబ్బు ఇచ్చారు, దానితో రోడ్లు వేసారు. మరొకటి వేసారు కాని వంద, రెండువంపల బస్తాల పంట కొట్టుకుపోయిన రైతుకు పందరూపాయి లైనా ఇచ్చారా అంటే లేదు. డైరక్టుగా రైతుకు సహాయం అందడంలేదు. అందుకే పంటల భీమా పథకం జేకప్ చేస్తారని ఆశిస్తున్నాను. ఈ విధంగా జరుగుతున్న పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకోకపోవడం వల్ల రైతాంగం నష్టపోయే కార్యక్రమం, వారిపై కక్ష సాధించే ఉద్దేశంతో, తీసుకోడమే జరుగుతోంది. పక్కనున్న కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను సమదృష్టితో చూసి వ్యవహారం చేస్తున్నది. అటువంటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నాలుగుకోట్ల ప్రజలను మా బిడ్డలు అనుకోవాలి. రైతాంగంపట్ల కక్ష సాధింపు చర్యలు శోభాయ్యకరం కాదని దుష్పలితాలు ఇస్తాయని చెబుతున్నాను. ఇటువంటి పరిస్థితులలో ఉంటూ పుష్టిపూర్తి ఉత్సవాలకని తలాభారాలకని సన్మానాలకని ఖరీదైన పోగుచేయడం చాలా సిగ్గుచేటైన వ్యవహారమని ఇటువంటి ప్రభుత్వాన్ని ప్రజలు ఎక్కువకాలం సహించరని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ ఎమ్. ఆదెయ్య (పాయికరావుపేట):—అధ్యక్షా, సహకార, వ్యవసాయ, మత్స్య, పశు సంవర్ధక శాఖామాత్యులు పరిషత్ పెట్టిన డిమాండ్లను నేను బలపరుస్తున్నాను. యువకులైన అమరనాథరెడ్డి గారు పరిషత్ పెట్టిన సహకార డిమాండుకు సంబంధించి ఒకటి రెండు విషయాలు చెబుతాను. మన రాష్ట్రంలో సహకార రంగం చాలా ప్రధానమైనది. 80 శాతం పేద ప్రజలున్న గ్రామాలలో ప్రతి ఒక్కరు వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. 20 సూత్రాల పథకం కిందా ఇచ్చినవి తప్ప ఈనాడు ప్రభుత్వం పేది ప్రజానీకానికి ఉపయోగ పడలేక పోతున్నదని మనవి చేస్తున్నాను. ప్రతి గ్రామంలోను, పంచాయతీ సమితిలోను కోఆపరేటివ్ సొసైటీలుండడం మనకు తెలుసు. అవి ధనవంతులైన రైతాంగానికి తప్ప చిన్న, సన్నకారు రైతులకు హరిజన, గిరిజన, వెనుకబడిన వర్గాలకు సరైన పద్ధతిలో లోన్సు ఇవ్వడం లేదని మనవిచేస్తున్నాను. గ్రామ స్థాయిలో 61830 వ్యవసాయ పరపతి సంఘాలున్నాయని చెప్పారు. సంతోషం. భూకామందులకు కాకుండా పేద రైతులకు సన్నకారు రైతులకు సక్రమమైన రీతిలో వీటి ద్వారా న్యాయం కలుగుతున్నదో లేదో చూడడానికి సూపర్విజను పెట్టకపోతే అందులోని డబ్బు భూకామందులు భక్షించే పరిస్థితి కలుగుతుంది. సమాజంలోని పేద ప్రజలకు సన్నకారు రైతులకు బలహీన, వెనుకబడిన వర్గాలకు, ప్రతి వ్యక్తి ఆర్థికాభ్యుదయానికి దోహదం చేయాలి అనుకుంటున్నప్పటికి అమలు చేయడంలో ప్రతిబంధకాలు ఏర్పడుతున్నాయి. 12-50 p.m.

లాండ్ మార్ట్‌గేజి బ్యాంక్స్ వున్నాయి. వారు ప్రపోజ్ చేసి హెడ్ క్వార్టర్స్‌కి పంపిస్తూ వుంటారు. రైతు భూమి దున్నుకోవాలన్నా, పంట పండించుకోవాలన్నా బండి, ఎడ్లు కావాలి. యల్.యం.బి. లు ఎడ్లకు, బండికి ప్రపోజల్ పంపిస్తే ఎన్ని నెలలైనప్పటికి పట్టించుకొనడంలేదు. పేద రైతు బండి ఎడ్లమీద ఆధారపడి వుంటాడు. ఎంతమంది ట్రాక్టర్స్ కొనుక్కో గలుగుతారు,

దీనిని దృష్టిలో పెట్టుకుని సన్నకారు, చిన్నకారు రైతులకు ఎన్ని సొసయిటీలు పెట్టినప్పటికి వాటి ఫంక్షనింగులో సరియైన న్యాయం జరగడములేదని మనవి చేస్తున్నాను. సూపర్ బజారులు గురించి మంత్రిగారు చెప్పారు. ఎక్కువ విస్తరించవలసిన అవసరం లేదు. లాస్‌లో వున్నాయి. తాండవ కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ ఎక్స్‌పెన్షన్‌కోసం ప్రభుత్వానికి రిప్రజంట్ చేసాము. దయతో మంత్రిగారు అంగీకరించారు. ఇంకా డబ్బు యివ్వవలసిన అవసరం వుంది. రైతుల యిబ్బందులను తొలగించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చి సహాయం అందచేస్తారని ఆశిస్తున్నాను. శోభనాద్రీశ్వరరావుగారు చెప్పినట్లు సొసెయిటీలను పెర్సన్స్ ఇన్ ఛార్జి నుంచి తప్పించి స్థానికంగా వున్న నాన్ అఫిషియల్స్‌తో కమిటీని ఏర్పాటు చేసి నడిపించాలి. పెర్సన్స్ ఇన్ ఛార్జిమీద ఆధారపడే పరిస్థితినుంచి తప్పించాలని కోరుతున్నాను.

వ్యవసాయ శాఖామాత్యులు యడ్లపాటి వెంకట్రావుగారికి రైతు పడే బాధ గురించి వేరే చెప్పవలసిన అవసరం లేదు. ఈనాడు మన ఆంధ్రదేశములో చాల మంది గ్రామ పాంతాలలో వ్యవసాయముమీద ఆధారపడి వున్నారు. రైతును బాగు చేయాలని ఒక్కడ అంటూవుంటాము కాని వారిని నిర్లక్ష్యం చేస్తున్నాము. ప్రతి ఒక్కరు ఆ పార్టి, ఈ పార్టి అనే సమస్య కాకుండా రైతు అనేవాడు ఒక ఎకరం వున్నా రైతే, 10 ఎకరాలున్నా రైతే వారి అవసరాలు తీరుస్తున్నామా, ఎరువులమ సకాలములో సరఫరా చేస్తున్నామా, ఏమి చేస్తున్నామనేది మంత్రి గారు ముందుకు వచ్చి, ఈ రంగములో వున్న అస్తవ్యస్థ పరిస్థితులను గమనించి రైతాంగానికి సహాయపడాలని వ్యవసాయ శాఖామాత్యులకు మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వంపైన వత్తిడి తెచ్చి రైతు పండించిన పంటకు సరియైన ధర పచ్చేట్లు చేయాలని మనవి చేస్తున్నాను.

పశు సంవర్ధక శాఖ. గ్రామాలలో ఆవుగాని, ఎద్దుగాని లేకుండా ఏ రైతు వుండడు. ప్రతి గ్రామములో వెటరినరీ డిస్పెన్సరీ పెట్టాలి. డిస్పెన్సరీ పెట్టితే అక్కడ మందులు, డాక్టరు వుడరు. మంత్రిగారు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఇఫెక్టివ్ ఏని చేసేటట్లు ప్యూచర్ సూపర్‌విజన్‌ని ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను.

మత్స్య శాఖ. మా ఏరియాలో కొన్ని వేల మంది ఫిషర్‌మన్ వున్నారు. వారికి వలలు కో ఆపరేటివ్ సొసయిటిలద్వారా సప్లయి చేస్తున్నారు. ఫిషర్‌మన్ కమ్యూనిటీ అభివృద్ధికి పంచాయతి సమితులుగాని, జిల్లా పరిషత్తులుగాని, సొసైటీలుగాని ముందుకు రావడంలేదు. ఫిషర్‌మన్ కోఆపరేటివ్ సొసైటీలు సెపరేట్‌గా వారి అభివృద్ధికి కృషి చేసే విధంగా దోహదం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కొరటాల సత్యనారాయణ :—అధ్యక్షా, మనది వ్యవసాయక రాష్ట్రం మనుషులపట్టికి రైతుల స్థితిగతులు ఈనాడు ఏమిటనేది అర్థమవుతున్నది. ఈ పద్దులన్ని ప్రత్యక్షముగా రైతులకు సంబంధించినవే. ఈ స్థితి నుంచి రైతులను

ఆదుకొనడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నామనేది ప్రధానము. వరుసగా 76 77లలో పంటలు దెబ్బతిన్నాయి. ఈ సంవత్సరం కొన్ని చోట్ల పంటలు దెబ్బతిన్నప్పటికి కొన్ని పంటలు సజావుగా లేకపోయినప్పటికి కొన్నిచోట్ల పండిన పనుకుంటున్నాను. పండిన పంటకు కూడా గిట్టుబాటు ధర లేదని మంత్రిగారి దృష్టికి అందరూ అంగీకరిస్తున్నారు. తగు చర్యలు తీసుకోనవలసినది కేంద్ర ప్రభుత్వమా, రాష్ట్ర ప్రభుత్వమా అనే వివాదము వస్తున్నది. వివరాలలోకి పోవడానికి సమయములేదు. లోభనాద్రీశ్వరరావుగారు ఒకటి చెప్పారు ఈమధ్య అఖిల పక్ష రైతు సంఘము కేంద్రప్రభుత్వ మంత్రిగారిని కలిసినప్పుడు నవంబరులో వారు ఒక ఆదేశాన్ని పంపినట్లు, మరల పంపుతున్నట్లు చెప్పారు. వారికి వున్న యఫ్.సి.ఐ యంత్రాంగము చాలదు. రాష్ట్ర ప్రభుత్వము ఎంత ధాన్యమును కొన్నా కేంద్ర ప్రభుత్వము తీసుకొంటుందని కేంద్ర మంత్రి బరూవాగారు మన ప్రతినిధి వర్గానికి చెప్పారు. నవంబరులో ఉత్తర్వు యిచ్చారు. మరల పంపుతున్నట్లు చెప్పారు. ఇంతవరకు ఆ ఉత్తర్వును రాష్ట్ర ప్రభుత్వం బయటపెట్టకుండా అనేక సాకులు చెబుతూ ధాన్యం కొనుగోలు విషయంలో అశ్రద్ధ చేస్తున్నారని వేరే చెప్పక్కర్లేదు. కేంద్రమా, రాష్ట్ర ప్రభుత్వమా అనేది కాదు, రైతులు యిబ్బందులలో వున్నారు. మన రాష్ట్రములో పొగాకు చాల ప్రధానమైనది. వ్యాపార పంటలలో ముఖ్యమైనది. 450 కోట్ల రూపాయల ఎక్సైజు డ్యూటీని సంపాదిస్తున్నాం. ఈ ఎక్సైజు డ్యూటి నుంచి రాష్ట్రానికి వాటాను తెచ్చుకుంటున్నాము ఈ నాడు 100 కోట్ల ఫారిన్ ఎక్స్చేంజి సంపాదిస్తున్నాం. 70 వేలమంది రైతులు పొగాకు పంట మీద ఆధారపడి వున్నారు. రాష్ట్రంలో 3 లక్షల ఎకరాలలో పొగాకును పండిస్తున్నారు. గత సంవత్సరం పొగాకుకు ధర లేక రైతులు అవస్థ పడినారు. ఈ సారి పొగాకు మార్కెట్‌కి వచ్చేటప్పటికి అవసరమైన చర్యలను తీసుకొని కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తీసుకవచ్చి రైతులను ఆదుకున్నారా అంటే లేదని చెప్పాలి. దురదృష్టవశాత్తు వర్షాలు అకాలములో పడ్డమువల్ల పొగాకు పంట దిగుబడి తగ్గినది 180 మిలియన్ కే.జీ.లు పండుతుందని అంచనావేస్తే 85 మిలియన్ కే జీ ల కంటె పండలేదని పొగాకు బోర్డుతోసహా అందరూ అంగీకరిస్తున్నారు. 85 మిలియన్ కే. జి.లు పండినప్పటికి దానిని అమ్ముకునే తాహతు రైతుకులేదు. రైతులు 88 వ తుల పంటలు అమ్ముకొనలేక అవస్థ పడుతున్నారు. ఇతర పంటలవలె ఇది క్యూర్ అయిన తరువాత నిల్వ చేసుకొనడం సాధ్యముకాదు. 15 రోజుల లోపల అమ్ముకొనగలిగితే ధర వస్తుంది. లేకపోతే పంట అంతా మట్టిపాలవుతుంది. మరొక రకంగా ఉపయోగములేదు. పొగాకు వ్యాపారములో గుత్త సంస్థలు అన్నీ మార్కెట్లను అల్లకల్లోలం చేస్తున్నాయి. గత సంవత్సరం 75 మిలియన్ కే. జీ.లు కొన్న ఐ.ఎల్.టి.డి. ఈనాడు వారికి అవసరము లేదని 80 మిలియన్ కే.జీ.లకన్న ఎక్కువ కొనగలము అన్నారు. ఇప్పటికి 15 మిలియన్ కే జి.లు కొన్నారు. ఇదే కాలానికి గత సంవత్సరం 40 మిలియన్ కే.జీ.ల పొగాకును కొనడము జరిగింది.

ఇప్పుడు 15 మిలియన్స్ కంటే ఎక్కువ ఎల్.టి.డి. కోనలేదు, రైతులు బాగాకును అమ్ముకోలేని స్థితిలో వున్నారు. వ్యవసాయ ఖర్చులు పెరిగాయి. పంట దిగుబడి తగ్గింది. దిగుబడి అయిన కొద్ది పంటకు కూడా మార్కెట్టు లేని
1-00 p. m. దుస్థితిలో రైతు వున్నాడు. ధర విషయం చూస్తే ప్రభుత్వం నిర్ణయించిన ధర కూడా రావడం లేదు. 400 రూపాయల నుండి 750 రూపాయలకు మించి రావడం లేదు. కేంద్ర ప్రభుత్వం టొబాకో బోర్డు 15 వేల మిలియన్స్ కొంటామని చెప్పింది. కొన్ని కేంద్రాలు ఏర్పాటు చేసింది. కాని అక్కడ ఇస్తున్న ధర తక్కువగావుంది. ఎక్స్‌పోర్ట్ (క్వైస్) కంటే తక్కువగా ఉంది. కోఆపరేటివ్ సొసైటీలు, స్మాల్ ప్యాకర్స్, మార్కెఫెడ్ 15 వేల టన్నుల వరకు పంపకం చేస్తాయని చెప్పారు 15 వేల టన్నుల కొనుగోలు నామ మాత్రంగా ప్రారంభమైంది. ముందుగానే ప్రభుత్వం మార్కెట్టులోకి ప్రవేశి చివుంటే ఇంత పోటీ వుండేది కాదు వర్షం పడి పొగాకుకు మచ్చ వచ్చింది. ఇటువంటి సమయంలో రైతును ఆదుకోవలసిన అవసరం వుంది. గిట్టు బాటు ధర నిర్ణయించి రైతుకు నష్టం లేకుండా అవసరమైతే కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి అయినా అది సాధించేటట్లు మన ప్రభుత్వం బాధ్యత తీసుకొని పని చేయాలని మనవి చేస్తున్నాను. ఈ సహకార రంగం చూస్తే ఎక్కడ చూసినా కోట్ల రూపాయల నష్టంతో నడుస్తున్నవే. అమరనాథ రెడ్డి గారు యువకులు, వాటిని ఉద్ధరిస్తారు అని అంతా చెబుతున్నారు. మీరు అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం అయింది ఈ నష్టాన్ని ఎలా తగ్గించగలుగుతారు? సూపర్ బజార్లలో 12 కోట్లు, జిల్లా మార్కెటింగ్ సొసైటీలలో 4·67 కోట్లు తాలూకా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలో 1.77 కోట్లు సహకార నూనె మిల్లులలో 5.89 కోట్లు, సహకార పంచదార మిల్లులలో కొన్ని కోట్లు ఇలా ఎక్కడ చూసిన కోట్లు రూపాయలు నష్టం కన్పిస్తున్నది. ఎప్పుడు మూసివేస్తారో తెలియని పరిస్థితి వుంది. 142 బియ్యం మిల్లులు నష్టంలో నడుస్తున్నాయి. నా నియోజకవర్గం రేపల్లెలో నమూనాగా వాలుగన్నర లక్షలతో ఒక మిల్లు పెట్టారు, రోజుకు వేయి బస్తాలు ఆడగల్లిన మిల్లు అది నేడు ఆ మిల్లు ఆడని పరిస్థితిలోవుంది. మొత్తం సహకార రంగం అంతా నష్టంలో వుంది హాస్యాస్పదమైన పరిస్థితిలో వుంది. దానికి బాధ్యులెవరు బాగు చేయటానికి మార్గాలున్నాయా, ఏమి చర్యలు తీసుకున్నారని అడుగుతున్నాను. అనుభవం గల పెద్దల సలహాలను తీసుకుని, ఇతర రాష్ట్రాలలోని అనుభవాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవాలి. రైతులు అప్పులపాలైనప్పుడు సహకార రంగం చేయవలసిన సహాయం ఏమిటి? పదమూడున్నర నుండి పదకొండుం బావుకు తగ్గించామన్నారు. ఇంకా తగ్గించటానికి వీలులేదా? మూడు ఏజన్సీలు అవసరమా? వాటిని ఇంకా తగ్గిస్తే రైతుకు ఇంకా తక్కువ వడ్డీకి ఇవ్వటానికి అవకాశం వుంటుంది వాటిని ఎలా తగ్గించాలనేది ఆలోచించాలి. 1976 లో తుఫాను వచ్చిన ప్రాంతాలలో షెడ్యూల్డు బ్యాంకులు రీషెడ్యూల్ చేసి పార్టు లోరమ్ లోక్స్‌ను మీడియం టరమ్ లోన్‌గా మార్చారు. కాని 1978 లో వచ్చిన తుఫానును కోపరేటివ్ డిపార్టుమెంటు పరిగణనలోకి తీసుకున్నట్టు కనబడటంలేదు.

1976 లో ఇచ్చిన అప్పులు రిషెడ్యూల్ చేయడం జరగలేదని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎన్. అమరనాధరెడ్డి :—38 కోట్ల రూపాయల షార్ట్ టరమ్ లోన్‌ను మీడియం టరమ్ లోన్‌గా కన్వర్టు చేయడం జరిగింది. అది పాలసి స్టేటుమెంటులో కూడా చెప్పడం జరిగింది. ఆ కన్వర్షను ఫెసిలిటి రైతుకు అందచేయడం జరిగింది.

(శ్రీ కొరటాల సత్యనారాయణ :—మంత్రిగారు చెప్పేది 1977 తుఫాను విషయం. నేను చెప్పేది 76 లో వచ్చిన తుఫాను విషయం. గుంటూరుజిల్లాలో షెడ్యూల్డు బ్యాంకున్ను 76 లో వచ్చిన తుఫాను విషయంలో షార్ట్ టరమ్ లోన్స్‌ను మీడియమ్ టరమ్ లోన్సుగా రిషెడ్యూల్ చేశాయి రాని కోపరేటివ్ డిపార్టుమెంటు మాత్రం 76 తుఫానును పరిగణనలోకి తీసుకోలేదు. అది రిషెడ్యూల్ చేయలేదు. దానిని రిషెడ్యూల్ చేయాలని కోరుతున్నాను. హరిజన, గిరిజన వెనుకబడిన వారికి అప్పు ఎంత ఇస్తున్నాము. ఎన్ని సౌకర్యాలు కలిగిస్తున్నామని చూస్తే మన టార్గెట్ 15 పర్సంటు అనుకున్నాము కాని 5.6 పర్సంటుకు మించి ఇవ్వలేకపోతున్నాము. షెడ్యూల్డ్ క్రైబ్స్‌కు 3 పర్సంటు ఇవ్వాలనుకుని 1.8 పర్సంటుకు మించి ఇవ్వలేకపోయాము. వినిమయ అప్పులు నామమాత్రంగా 89 లక్షలు ఇచ్చామని చెబుతున్నారు. హరిజన గిరిజన వెనుకబడినవారికి కోఆపరేటివ్ డిపార్టుమెంటు ద్వారా ఇస్తున్న అప్పులకు సంబంధించి తన వంతు భాగం ఇవ్వటానికి యంత్రాంగాన్ని గేరప్ చేయాలని కోరుతున్నాను. రైతులు తీసుకున్న అప్పులను తిరిగి ఇవ్వలేని స్థితిలో వుంటే వారిపై పనల్ వడ్డీ వసూలు చేస్తామని, ఏప్రిల్ లోగా కడితే వేవ్ చేస్తామని చెబుతున్నారు. ప్రైవేటు అప్పులు కాకుండా షెడ్యూల్డ్ బ్యాంకుల ద్వారా కాని, కోపరేటివ్స్ ద్వారా కాని తీసుకున్న అప్పులు 100 కోట్లు వున్నాయి. కేవలం ఫినల్ వడ్డిని వేవ్ చేసినంత మాత్రాన రైతు కష్టే పరిస్థితిలో లేదు. దానిని రిషెడ్యూల్ చేసి ఒకటి రెండు సంవత్సరాల వాయిదాలలో కట్టే పరిస్థితి ఏర్పాటు చేయండి. అలాగే గత సంవత్సరం వచ్చిన తుఫానువల్ల దెబ్బ తిన్నవారికి కూడా బాకీలకు వడ్డీని రద్దు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ బి. టి. ఎల్. ఎన్ చౌదరి (అనంతపురం) :—అధ్యక్షా, సహకార, పశు పోషణ, మత్స్య, ఖదితర శాఖా పద్దులను బలపరుస్తూ కొన్ని విషయాలను మనవి చేయదలచుకున్నాను. వీటిని మునిసితమైన పరిపాలనా దృక్పథంలో సమీక్ష చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. అనాదిగా రాయలసీమ కరువు ప్రాంతంగా వుంది. కరువు ప్రాంతాలలో ఒక పథకాన్ని పెట్టారు. దానికి పది కోట్లు వెచ్చించడం జరిగింది. వర్షం మీద ఆధార పడకుండా నీటిని అందించే సదుపాయాలకు ప్రయత్నిస్తున్నట్లు కన్పించడంలేదు. అది విచారకరమైన విషయం. భూగర్భజలం ద్వారా కానివ్వండి, మరో మార్గం ద్వారా కానివ్వండి శాశ్వతమైన ప్రవాహం కల్గిన నదుల ద్వారా ఆ కరువు ప్రాంతాలకు నీటిని అందించాలి, అలాంటి పథకాలను చేపట్టాలని కోరుతున్నాను.

ఒక స్మాల్ ఫార్మర్స్ డెవలప్‌మెంటు ఏజన్సీ అని ఒకటి వుంది. అది వింటున్నాం, కాని ఇంత వరకు మా జిల్లాలలో ఏ కారణాలవల్ల ప్రవేశపెట్ట బడలేదు మా రైతులు మా వెనకబడిన వర్గాలవారు యీ సదుపాయానికి నోచుకో లేదో మరి ఏ పాపం చేసుకొన్నారో వారిచ్చే సమాధానములో వివరించాలని కోరు తున్నాను. ఇవి మీ దృష్టికి తేవలసిన అంశాలు మాకు లేని అంశాలు, ప్రతి పక్షము అయినా పాలక పక్షము అయినా ఒక బడ్జెటు రూపాన్ని ఆయన ముందు వుంచి నప్పుడు పరిశీలనాత్మకదృష్టితో వాటిని సమీక్షించాలి ఆ పరిశీలనలో మంచి చేడు రెండు వుంటాయి, తప్పు లెన్నువారు తండోపతండంబులు ఉర్వీజనులకెల్ల నుండు తప్పు, తప్పులెన్నువారు తమతప్పులెరుగరు. అనే అంశాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. మంచిని కూడా గమనించాలి. ఆ మంచి ఏమిటీ అంటే సహకార శాఖలో యీ ప్రభుత్వం తీసుకొన్ని ప్రధానమైనటు వంటివి మూడు నిర్ణయాలు వున్నవి. అందులో మొట్ట మొదట మా రాయలసీమలో వెనుకబడిన ప్రాంతాలలో ఎక్కడైన నేస్యపు బావులు త్రవ్వితే 150 నుండి 300 అడుగుల లోతు వరకు వేల్చినా నీరు పడక బంది పడి లక్షా రెండు లక్షాలు ఖర్చు అయినా ఘటనలు కోకొల్లలుగా వున్నవి. అటువంటి బావులను దృష్టిలో వుంచుకొని రైతుకు వచ్చేనష్టాన్ని ఆదుకోడానికి ప్రభుత్వం ప్రథమ పర్యాయం యీ సంవత్సరం 25 పర్సంటు అసలు రూపములో యిచ్చే అప్పుకు ముదరా యిస్తున్నది. ఆది విప్లవాత్మకమైన పరిణామం రైతుల పేరు చెప్పి ప్రతి శాసన సభ్యుడు అభినందించాలి. ఆలాగే మారుమూల ప్రాంతాలలో సహకార రంగం అంటే ఏమిటో తెలియని అట్టడుగున వున్న సన్నకారు రైతుకు చాలమంది వున్నారు. వానికి వాటా ధనం చెల్లించే పరిస్థితి లేకపోతే ప్రభుత్వమే వాటా ధనం యిచ్చి రుణాలు అంద జేసే విప్లవాత్మకమైన నిర్ణయం యీ సంవత్సరము ప్రవేశ పెట్టడం జరిగింది.

1-10 p m

దానిని కూడ అభినందించాలి, మూడవది, చాలా సంవత్సరాలుగా మనం రైతుల తరపున వడ్డీలు తగ్గించాలని అందోళన చేస్తున్నాము. అపరాధ వడ్డీ రూపములో సహకార బ్యాంకులు రైతులను దోచుకుంటున్నాయి. ఆ రూపములో అసలు కంటే మించిన నష్టాన్ని భరిస్తున్నారు. అటువంటి అపరాధపు వడ్డీని 4 పర్సంట్ తగ్గించింది. యీ చర్యను కూడ అభినందించాలి. అయితే అన్ని మంచే గాకుండా సహకార రంగంలో లోటు లోపమూ కూడా వున్నాయి. సహకార రంగాన్ని రెండు విధాల విభజిస్తారు, ఒకటి క్రెడిట్ సైడ్ రెండవది కమర్షియల్ సైడ్. పరపతి సంఘం చాలా ప్రధానమైనటువంటిది. దీనిలో షార్ట్ టర్మ్ క్రెడిట్, లాంగ్ టర్మ్ క్రెడిట్ వున్నాయి. మీడియం టర్మ్ లాంగ్ టర్మ్‌లో భాగమే. అగ్రికల్చరల్ డెవలప్‌మెంటు బ్యాంకులు అన్ని యిప్పుడు పిలుస్తున్నాం. వాటిని రిజర్వు బ్యాంకు నిర్దేశిక సూత్రాలకు లోబడి అమలు జరుపుతున్నాం. రైతుకు ఏ మేలు చేయాలన్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ నిర్దేశిక సూత్రాలను అధికమించి పోలేవు. అయితే ఆ సూత్రాలను సడలించే అవకాశం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వుంది. ఈ నిర్దేశిక

సగ్రాశాల అడ్డంకు వల్ల రిజర్వు బ్యాంకు నుండి ఏడు పర్సంటు వరకు వడ్డీ రూపములో పోగొట్టుకుంటున్నారు. దానిని నివారించాలంటే త్రి టైరు సిస్టం నుండి టుటైరు సిస్టంగా మార్చాలి. సియల్.యం,బి. రెండు పర్సంటు తీసుకుంటుంది. ప్రయిమరీ డెవలప్‌మెంట్ బ్యాంకు ఒకటిన్నర పర్సంటు తీసుకుంటున్నది. ఆ రెండు పర్సంటు దోపిడిని తగ్గించవచ్చు ఈ సంవత్సరం ఆ మంచి పనిని కూడా చేసి ఏంచి పేరు తెచ్చుకుంటారనే ఆకాంక్ష నాకు వుంది. పార్టు టర్మ్ క్రెడిట్ విషయములో ఎపెక్స్ బ్యాంకు రాష్ట్ర స్థాయిలో వుంది. ఆదాయపు పన్ను రూపములో కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించే అవకాశం వుందని విన్నాం. ఈ ఆదాయపు పన్ను ఆ రెండు పర్సంటునుండి వస్తున్నది, అది రైతులకు చెందకుండా పోతున్నది మన రాష్ట్రం నుండి పోతున్నది. అందుకని టు టైర్ సిస్టం పెట్టాలని సహకార శాఖామాత్యులను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మల్లాది స్వామి (కాకినాడ):—అధ్యక్షా, మత్స్యశాఖ సహకార శాఖ మంత్రులు ప్రవేశపెట్టిన డిమాండ్సును బలపరుస్తున్నాను. మత్స్య శాఖకు సంబంధించి వివిధ కార్యకలాపాల కొరకు 7 కోట్ల 23 లక్షల 88 వేలు కేటాయించడం జరిగింది. మత్స్యపరిశ్రమ జీవనోపాధి కలిగినటువంటి మత్స్య పారిశ్రామికులు రాష్ట్రములో ఆగ్నికుల క్షత్రియులు, వాడ బలిజలు, జాలర్లు, బెస్తలు, గంగపుత్రులు, గొండ్లు, వట్టపాలు అని సుమారు 80 లక్షల మంది వున్నారు. వారిలో నూటికి ఒకరు మాత్రం చదువుకుంటున్నారు. ఇప్పటికి వారి గ్రామాలలో పాఠశాలలు లేవు. అలాగే విద్య, వైద్య, రహదారి, గృహవసతి, లైటింగ్ పారిశుధ్యం, మంచినీటి వసతి లేనటువంటి పరిస్థితులలో జీవిస్తున్నారు. కాబట్టి వారికి కనీస సౌకర్యాలు కల్పించే విధానం ప్రభుత్వం ఏర్పాటు చేయాలి.

ఫిషరీస్ ట్రేనింగు యినిస్టిట్యూట్‌లో శిక్షణ పొందేదానికి ఎన్నిక సమయములో అవలంభించే విధానం చాలా శోచనీయంగా వుంది. ఈ కులములో వుట్టి పెరిగినటువంటివారికి శిక్షణ పొందేదానికి 5 సంవత్సరాల అనుభవం వున్నట్లు సర్టిఫికెటు తీసు రమ్మంటున్నారు. పరీక్షల సమయములో వల ముడిపించి చేపల రకాలను పరీక్షకు పెడుతున్నారు. ఇతర కులాలవారిసట్ల యిటువంటి నిబంధనలు లేకుండా యీ కులములో వుట్టినవారికి పెట్టడం గురించి గమనించాలి. శిక్షణ పొందినటువంటి మత్స్య పారిశ్రామికునకు బోట్సు యివ్వవిపరిస్థితులలో డ్రైవరుగా యిచ్చారు. ఆ విధానం గాకుండా ప్రతి బోటుకు డ్రైవరువుండి నడిపించే విధానం చేపట్టాలి. ఇందుకు సంబంధించి ప్రస్తుతం వున్న విశాఖపట్నం కాకినాడ రేవులకు అదనంగా ఎసిస్టెంటు డైరక్టర్సును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మన రాష్ట్రములో విశాఖపట్టణము, కాకినాడలలో రెండు హార్బర్సు వున్నవి. 980 కిలో మీటర్లు కోస్తా తీరములో కావలసినంత మత్స్య సంపదను సేకరించే అవకాశం లేకుండా వుంది. మత్స్య పరిశ్రమ అభివృద్ధి కావాలంటే కోస్తా తీరములో ప్రతి జిల్లాకు ఒక హార్బరు వుండేట్లు చూడాలి. విజాంపట్నములో, శ్రీకాకుళం జిల్లాలోని భావుపాడులో ఏవో పెడుతామంటున్నారు. మచిలీపట్నములో హార్బరును

సరిచేయాలి. అదే విధంగా నర్సాపురం, కృష్ణపట్నం రామయ్యపట్నంలలో తగినటువంటి హార్బరు సదుపాయాలు చేస్తే మనకున్నటువంటి మత్స్య సంపదను వెలికి తీసి విదేశీమారక ద్రవ్యాన్ని సంపాదించడమేగాక ఆహార సమస్యను పరిష్కరించడానికి వీలుపడుతుంది. 1951 జి.ఓ. ప్రకారము గతములో వున్నటువంటి సదుపాయాలు మత్స్యపారిశ్రామికులకు లేకుండా పోయినవి. గత 20 సంవత్సరాలుగా చూస్తే బోటు మీద 12. 1/2 శాతం సబ్సిడీ యింజను మీద 50 పర్సంటు సబ్సిడి శిక్షణ పొందినటువంటి మత్స్యపారిశ్రామికులకు యిచ్చేవారు. గత రెండు సంవత్సరాలుగా నిలిపివేయబడింది. ఇది అన్యాయం ఏదో కొద్ది మందికి బోట్సు ఇచ్చి లక్షలాది మంది అభివృద్ధి అయ్యారని చెప్పడం చాలా శోచనీయం కోటాను కోట్ల రూపాయలు యితర పర్గాలకు ఖర్చు చెడుతున్నప్పుడు మత్స్య పరిశ్రమకు కావలసిన సబ్సిడి యిచ్చే విధానం అమలు పర్చాలని కోరుతున్నాను.

ఈనాడు బోట్సు కావలసినటువంటివారు 5% పెట్టుకోవాలి. 15% మార్జినల్ మనీ ఇవ్వబడుతుంది. మిగిలిన 80% బ్యాంకుల నుంచి తీసుకోవాలనే నిబంధన ఉంది. 7 సంవత్సరాల కాలంలో 60 నెలసరి వాయిదాలలో 11% పడ్డితో తీర్చాలనే పద్ధతిని ఈనాడు అమలు చేస్తున్నారు. ఈ పద్ధతి మంచిది కాదు. మత్స్యపారిశ్రామికులైనటువంటివారు ఈ పరిస్థితులలో బోట్లు తీసుకుంటే తిరిగి తీర్చే విధానం కాదు కనుక గతంలో జరిగిన విధానాన్నే కొన సాగించాలని మనవిచేస్తున్నాను. 25% అయినా సబ్సిడి ఇచ్చి ఈ బోట్సు నిర్మాణం కావించాలని మనవిచేస్తున్నాను. 8485వ జీ.ఓ పరిశీలించినట్లయితే మత్స్య పారిశ్రామికులకు చాలా అన్యాయం జరుగుతున్నది. మైనర్ ఇరిగేషన్ టాంక్సు కాని పంచాయతీ చెరువులు కాని స్థానిక మత్స్య పారిశ్రామికుల సొసైటీలకు ఇచ్చే కార్యక్రమం చేసారు. కాని ఈ సొసైటీలకు ఇచ్చే కార్యక్రమం చేశారు. కాని ఈ సొసైటీలకు ఈ మైనర్ ఇరిగేషను టాంక్సును కాని చెరువులను కాని ఇవ్వడం లేదు. రజికులకు చెరువులు కేటాయించారు. చెరువులు చిన్నవి అయినా ఎక్కువ మొత్తాలు పెట్టి రజులుకు తీసుకొనడం లేదనిచెప్పి బహిరంగ వేలం పెట్టడం జరుగుతున్నది. ఏ చెరువులను అయితే రజకులు తీసుకోకుండా ఉంటారో ఆ చెరువుల్నింటిని మత్స్య పారిశ్రామిక సొసైటీలకు ఇచ్చే కార్యక్రమాన్ని జరిపించాలని కోరుతున్నాను. ఆంధ్ర మత్స్య పారిశ్రామిక కేంద్ర సహకార సంఘానికి 45 కోట్లు విలువచేసే బోట్లు ఇవ్వడం జరిగింది. అడ్మినిస్ట్రేషన్ లోపంవల్ల దానికి ఇప్పటికి 14 లక్షల రూపాయలు నష్టం వచ్చిందని తెలుస్తున్నది. ఈ నష్టాన్ని ఈ బోట్లు తీసుకున్నటువంటివారే భరించాలని అనడంవల్ల ఈ బోట్సు ఖరీదు కన్నా మించిపోయే పరిస్థితి ఉంది. కనుక దీనిపైన సరైన దర్యాప్తు చేయించి వారికి న్యాయం కలుగజేయాలని కోరుతున్నాను. ఆంధ్ర ప్రదేశ్ ఫిషరిస్ కార్పొరేషను చూస్తే ఇది సామాన్యమైన మత్స పారిశ్రామికులకు ఉపయోగపడే పరిస్థితి లేదు. కనుక దానిని డెవలప్‌మెంటు కార్పొరేషనుగా మార్చే విధానాన్ని తీసుకొని రావలసినదిగా కోరుతున్నాను. ఇందులో అడ్మినిస్ట్రేషనులో కాని మార్కెటింగు

పద్ధతిలో కాని జరుగుతున్నటువంటి విధానాలు చాలా శోచనీయంగా ఉన్నాయి. ఈ విషయంలో కూడా సరైన దర్యాప్తు జరిపించి న్యాయం కలుగజేయాలని మనవిచేస్తున్నాను. ప్రస్తుతం రొయ్యలమీద పన్ను ఉంది చేపలమీద పన్ను లేదని అన్నారు. రొయ్యలమీద పన్ను ఏందుకు వేసారని అంటే రొయ్యలకు కాళ్లు ఉన్నాయి అందుకు వేసామని అంటున్నారు. చేపలకు కాళ్లు లేవు కనుక పన్ను వేయలేదని అంటున్నారు. దీని మీద 5% పన్ను వసూలు చేస్తున్నారు. ఆ పన్నును రద్దుచేయాలని మనవిచేస్తున్నా. ఉప్పు నీటి వత్స్య సామానులపై సబ్సిడి నిమిత్తం కోంత డబ్బు కేటాయించడం జరిగింది. ఆ డబ్బును సక్రమైన పద్ధతులలో వినియోగించాలని మనవిచేస్తున్నాను. దీనికి సంబంధించిన రుణాలు ఇచ్చే పద్ధతి సక్రమంగా జరగాలి. ఆ రుణాలు సామాన్య మత్స్య పారిశ్రామికులకు, ప్రాథమిక సహకార సంఘాలకు అంచే విధానం ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. శ్రీకాకుళంలో అనేక సంవత్సరాల క్రితం ఒరిస్సా ప్రాంతంనుంచి వచ్చి ఉన్నటువంటివారు ఉన్నారు. ఇప్పుడు ఆ ఒరియాస్ ఫారువార్డు కాస్టుగా పరిగణించబడుతున్నారు. వారియొక్క విధానాలను పరిశీలించి మత్స్య పారిశ్రామికులకు కలిగించే సౌకర్యాలను వారికి కూడా కలుగజేయాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. సహకార సంస్థలలో, స్థానికంగా ఉన్నటువంటి కోఆపరేటివ్ బ్యాంకులలో మత్స్య పారిశ్రామిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించి మెంబర్‌షిప్ కల్పించి వాటికి కావలసిన రుణ సౌకర్యం కలుగజేయాలని కోరుతూ తమరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

1-20 p m

శ్రీ ఎన్.పి. వెంకటేశ్వర చౌదరి (చిత్తూరు):— అధ్యక్షా, మన రాష్ట్రంలో వ్యవసాయదారులు పండించే పంటలకు సరైన ధరలు రావడం లేదనే విషయం అందరికి తెలిసినదే. కనీసం ధరలు రాకపోయినా వ్యవసాయదారునికి కావలసిన ఇన్‌పుట్సును అయినా తక్కువ ధరలలో దొరకడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని మనవిచేస్తున్నాము. చాలా వరకు అగ్రికల్చర్ ఇంప్లిమెంట్సు అన్నీ తయారు చేస్తున్నారు. పెద్ద పెద్ద మెషినరీనే కాకుండా చిన్నచిన్నవి చిన్నచిన్న రైతులకు అందుబాటులో ఉండేట్లు తయారు చేస్తున్నారు కాని వాటిని గురించి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు తెలియజేయడం లేదు. ప్రతి బ్లాకులో సీడ్ స్టోర్సులో అటువంటివి తీసుకొని వచ్చి పెట్టి వాటి ఉపయోగం గురించి ప్రజలకు తెలియజేసి వాటిని అందుబాటులో ఉండేట్లు చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాము. పోయిన బడ్జెటు డిస్కషనులో మంత్రిగారికి కొన్ని విషయాలు చెప్పాము. అయినా మీ ప్రయోజనం చేకూర్చలేదని మనవిచేస్తున్నాను. మా చిత్తూరు జిల్లాకు కావలసిన ఎరువుల గురించి చెప్పాము. అక్కడ సి.ఎ.ఎస్ కావాలి, అది దొరకడం లేదు, చెరకు పంటలకు ఇబ్బంది పడుతున్నామని చెప్పాము.

శ్రీ వై. వెంకటాస్వామి:—సి.ఎ.ఎస్., అమ్మోనియా సల్ఫేటుకు ఆర్డర్లు ఇచ్చాము, పంపించాము.

శ్రీ ఎన్.పి. వెంకటేశ్వర చౌదరి :—అక్కడ ఇప్పటికి లేదు, అది మాకు అందడం లేదు. పంపించామని ఇప్పుడు మంత్రిగారు చెప్పారు, చాలా సంతోషం. వెల్లు నాశే లోపల అయినా వాటిని అందజేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. రైతులు పెట్టిసైడ్సును బ్లాకులో కొనే పరిస్థితి ఉంది. చిత్తూరు జిల్లా కావలసిన పెస్టిసైడ్సును రైతులకు అందజేయాలని మనవి చేస్తున్నాను. చిత్తూరు జిల్లాలో కొత్తగా నిమ్మతోటలు పెడుతున్నారు. దానికి మందులు కొట్టాలి. కాబట్టి ఆ మందులను సబ్సిడితో ఇవ్వాలని మనవిచేస్తున్నాను. మామిడి తోటలకు ఈ సంవత్సరం సెంట్రల్ గవర్నమెంటు సబ్సిడీ స్కీము క్రింద పెలికాప్టర్ తెచ్చి స్ప్రే చేసారు. చిత్తూరు జిల్లాలో మామిడి తోటలు ఎక్కువగా ఉన్నాయి కనుక పళ్ళ రసం తీయడానికి ఒక ఫ్యాక్టరి చిత్తూరులో నెలకొల్పే అవకాశం ఉందని మంత్రిగారు చిత్తూరు వచ్చినప్పుడు చెప్పారు. అది ఏమైనదో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. చిత్తూరులో ఒక కోల్డు స్టోరేజి లాంటి చిన్న ఫ్యాక్టరీలు నెలకొల్పాలని మనవిచేస్తున్నాను. సహకార రంగం గురించి చాలా మంది సభ్యులు మాట్లాడారు. సహకార సంస్థలలో కోట్ల రూపాయలు నష్టం వస్తున్నదని అంటున్నారు. ఈ నష్టం రావడానికి గల కారణమేమిటని ప్రభుత్వం పరిశీలించి నష్టం రాకుండా ఆపడానికి ప్రయత్నం చేస్తారా ? అంతా పూర్తి అయిన తరువాత కల్పలత సూపర్ బజారు మూసివేసిన పరిస్థితి రాకుండా నష్టం రాకముందే వాటిని అరికట్టడానికి ప్రయత్నం చేస్తారా ? సూపర్ బజార్లలలో రేట్లు తక్కువ ఉంచే ఎక్కువమంది కన్జ్యూమర్సు పోతారు కాని ఎక్కువ రేట్లు ఉంచే ఎవరూ పోరు. ఈనాడు చాలా సూపర్ బజార్లలలో ఎక్కువ రేట్లు పెడుతున్నారు. దానివల్ల వారికి బిజినెస్ సరిగా జరగడం లేదు. అన్నింటికి నామినేషెడ్ బోర్డును వేస్తున్నారు. సహకార శాఖామాత్యులు అన్నింటికి ఎలక్షన్సు జరుపుతాము, నామినేషె చేయము అని ఇదివరకు చెప్పారు. కాబట్టి కనీసర ఈ సంవత్సరం అయినా ఆ ఎలక్షన్సు పెట్టి సరైన బోర్డును నియమించడానికి ప్రయత్నం చేస్తారా ? ఈ విధంగా నామినేట్ చేసే పద్ధతి ఉంచే ఏ సూపర్ బజారు అయినా, ఏ కోఆపరేటివ్ ఇనిస్టిట్యూట్ అయినా ఉండదు. హారతి కర్పూరంలాగ అందులోని డబ్బు అయిపోతుంది. తరువాత ఇంత నష్టం వచ్చింది, దానిని మేము ఏమీ చేయలేమని మూసివేసే పరిస్థితి ఏర్పడుతుందని మనవిచేస్తున్నాను. కాబట్టి ఎలక్షన్సు త్వరగా పెట్టి జనరల్ బాడి నడుస్తూ ఉంచే ఇటువంటిది జరగడానికి అస్కారం ఉండదు. అందులోని మెంబర్సు క్వాలిఫై చేస్తారనే భయం ఉంటుంది అప్పుడు ధనాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉండదని మనవిచేస్తున్నాను.

చిత్తూరులో జనతా బజారు ఒకటి ఉంది. దానికి ఉన్న ప్రెసిడెంటు ఒక డైరెక్టరు ఫిబ్రవరి 30 వ తేదీని టి. ఏ. బిల్లు డ్రా చేసినారు. ఫిబ్రవరిలో ఎప్పుడైనా 29 వ తేదీ ఉండవచ్చునుగాని 30 వ తేదీ కూడా వేసి టి.ఏ. డ్రా చేసినారు. మద్రాసు వెళ్ళి మళ్ళీ మదనపల్లినుంచి వచ్చినట్లు టి.ఏ. తీసుకున్నారు. అన్యాయంగా డబ్బు డ్రా చేశారు. దానిని అడిట్ కూడా చేశారు. ఇంటర్నల్ అడిట్ కూడా అయిపోయింది. ఇంత అన్యాయంగా తినివేస్తుంచే చూసుకుంటూ ఏమి చేయాలి

ఇటువంటి విషయాలు జరుగుతున్నాయి కాబట్టి కనీసం జనరల్ బాడీ ఉంచే ఏ ఒక్క మెంబరు అయినా వాళ్ళని ఆడిగే అవకాశం ఉంటుంది. ఇంత దుర్మార్గంగా మీరు తింటున్నారు అని ఆడిగే అవకాశం ఉంటుంది. కాబట్టి త్వరగా వీటికన్నటికి అన్ని కోపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి ఎలక్షన్సు పెట్టేదానికి తగిన తీతిలో చేయాలని మనవి చేస్తున్నాను. వయోబుల్ యూనిట్స్ కూడా పెట్టారు. వయోబుల్ యూనిట్స్‌కి మా జిల్లాలో ఎలక్షన్స్ జరగలేదు. వీటికి కూడా ఎలక్షన్స్ జరపాలి.

(శ్రీ ఎమ్. అమరనాథ రెడ్డి :—వయోబుల్ యూనిట్స్‌కి ఎన్నికలు ఎక్కడా జరగలేదు. సూపర్ బజార్లకి, అర్బన్ బ్యాంకుకి హౌసు బిల్డింగు సొసైటీస్‌కి ఎన్నికలు జరిగాయి. 1 30 p. m.

(శ్రీ ఎస్. పి. వెంకటేశ్వర చౌదరి :—మరి వీటికి ఎలక్షన్సు జరగకపోతే చాల పొరపాటు అవుతుంది కాబట్టి వీటికి కూడా ఎలక్షన్సు పెట్టాలని లేకపోతే అదే విధంగా నామినేటు చేసుకుంటూ పోతూ ఉంటే అక్కడ కూడా ఇటువంటివి జరిగే అవకాశం ఉంటుందని మనవి చేసున్నాను.

పశువులకు ఏ జబ్బు వచ్చినా వేక్సిన్ ఇస్తారుగాని ఒక్కదానికి మాత్రం వేక్సిన్ ఇవ్వడంలేదు. ఫుట్ అండు మౌత్ డిసీజ్ వస్తే దానికి మాత్రం వేక్సిన్ ఇవ్వడం లేదు. రైతు సగము డబ్బు వేసి కొనుక్కొచ్చి వస్తేనే అవుకి వేస్తున్నారు ఇప్పుడు చిత్తూరుజిల్లాలో పాడి పరిశ్రమ చాల ఇంప్రూవ్ అయింది. వేద రైతులు కొంతమంది హరిజనులు గాని చిన్న కారు రైతులుగాని ఆ వేక్సిన్ ఎక్కువ ఖరీదు కాబట్టి దానిని కొనుక్కొచ్చి వేయించే పరిస్థితిలో ఉండదు. మరి ఆ డిసీజు వసే పాలు పట్టిపోయే పరిమాదం ఉంది. జర్సీ ఆవులకు ఇతర వాటికి కూడా ఆ జబ్బు వసే ఇక పాలు ఇచ్చే పరిస్థితి ఉండదు. అవులు పనికి రాకుండా పోతాయి కాబట్టి ఈ ఫుట్ అండు మౌత్ డిసీజ్ వేక్సిన్ కూడా ప్రభుత్వం ఫ్రీగా వేద రైతులకు హరిజనులకు సప్లయి చేయాలి. అదే విధంగా సెమన్ సప్లయి చేస్తున్నారు. దానిని ఇంకా పాత కాలపు పద్ధతిలోనే ఇస్తున్నారు. అట్లాకాకుండా దానిని ఇంకా బాగా అన్ని చోట్లకు సప్లయి చేస్తే ఆవులు త్వరగా కట్టి పాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది కాబట్టి దానిని టెన్‌గా అట్లా పాత పద్ధతిలో కాకుండా మంచి కంటేనర్స్‌లో అన్ని చోట్లకి అందడానికి వీలుగా ఉండేట్లు సప్లయి చేయాలని మనవి చేస్తున్నాను. ఇప్పుడు గవర్నమెంటువారు డి.పి.ఏ.పి ద్వారా గాని ఇంకా అనేక విధాలుగా ఆవులు కొనుక్కోడానికి లోన్సు చాల ఇస్తున్నారు. బ్యాంకులవారు ముందుకు వచ్చి ఆవులను కొనుక్కోడానికి లోన్సు ఇస్తున్నారు. కాని కొనుక్కోడానికి అవులు దొరకడంలేదు. అటువంటి పరిస్థితిలో ప్రభుత్వమువారు కొన్ని దూడలను అయినా ఇంప్రూవ్ చేసి, ఏదైనా ఇంప్రూవ్ చేసిన దూడలను అమ్మడానికి ఒక స్కీము క్రింద గవర్నమెంటు ఏర్పాటు చేసి దూడలను సప్లయి చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

వెటరనరీ సెంటర్స్ పెట్టారు. 5, 10 మైళ్ళ ఏరియాలో మా తల్లి మేకలు ఉన్నాయి. మరి ఆవుని అంత దూరము పిలుచుకుపోవాలి అంటే చాల కష్టముగా ఉంది. ఆ పెట్టిన సెంటర్స్‌లో కూడా ఇప్పుడు డాక్టర్లు గాని కాంపౌండర్లుగాని లేరు. ఎటెండర్సుని పెట్టి నడుపుతున్నారు. కనీసం మందులు లేకపోయినా డిసీజ్ ఏమిటో చూసి మందులు పేర్లు అయినా చెపితే మందులైనా బయటతెచ్చుకొని వేసుకుంటానే అవకాశం లేకుండా పోతోంది. కాబట్టి డాక్టర్సుని కాంపౌండర్సుని ఏర్పాటు చేయాలి, ఈ డెయిరీ డెవలప్‌మెంటులో కూడా ఆ కాన్సెషను బాడీ కాకుండా ఎవరైతే చూస్తున్నారో వారే వాళ్ళ ఇష్టము వచ్చినట్లుగా దానిని నడిపే పరిస్థితి ఎర్పడింది. డెయిరీలో పాలు సప్లయి చేసిన వారికి పోయిన నెల నాల్గవ తారీఖున మా చిత్తూరులో ఎవరికీ డబ్బు ఇవ్వలేదు. అక్కడ కనీసం ఒక రోజుకి 50 వేల లీటర్సు సప్లయి చేస్తారు. ఒక రోజుకి డబ్బు ఇవ్వలేదు. ఏమిటి అంటే హైదరాబాదులో గేస్టుహవుసుకి డబ్బు కావాలి అంటున్నారు. హైదరాబాదు గెస్టు హవుసుకి చిత్తూరు ఉండే రైతుల దగ్గరవసూలు చేస్తున్నారు. దగ్గర దగ్గరగా దాదాపు లక్ష రూపాయలు వసూలు చేశారు. ఇది కాకుండా బిల్డింగు ఫీజు అని రోజు పాలకి పైసా రెండు పైసలు చొప్పున కొన్ని లక్షలు వసూలు అవుతున్నాయి. డబ్బు దుర్వినియోగం చేయకుండా. కనీసం పాలు సప్లయి వారికి సరి అయిన ధర చెల్లించాలి అని మనవి చేస్తున్నాను

Mr. Deputy Spekaer:—We shall resume the discussions again in the evening As regards the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Ordinance, 1978, it is postponed for to-morrow and the amendments for the same also will be received to-morrow at 11-00 a.m.

In the evening, since the Cut Motions have already been moved, only we will take up the replies of the Minister.

1-35 p m

Now I adjourn the House to meet again at 4-00 p.m., to-day.

(The House then adjurned till 4-00 p.m.)

The House reassembled at 4-00 p. m.

(Mr. Deputy Speaker in the Chair)

Discussion on Demands Continued.

(శ్రీ) జి మల్లికార్జునరావు (గురజాల) :—అధ్యక్షా, ఈ నాడు రైతు పరిస్థితిని బాగుచేసేపద్ధతి కేంద్ర ప్రభుత్వంలో కానీ రాష్ట్ర ప్రభుత్వంలో కానీ కనిపించడం లేదు. కానీ రైతు సమస్యలు కొన్నయినా పరిష్కరించడానికీ, ప్రభుత్వ పరంగావారికి ఉన్నటువంటి ఖర్చు తగ్గించడానికి ప్రభుత్వం శద్ధ తీసుకుంటే రైతుకు కొంతవరకైనా మేలు చేసినట్లవుతుంది. పూర్వం రైతును చూసి అన్నదాత సుఖీభవ అని దీవించేవారు. కానీ ఈ నాడు రైతు పరిస్థితి చూస్తే అన్నదాత దుఃఖీభవ అని అంటున్నట్లు కనపడుతున్నది. అందరు రైతు పండించే పంటను పుష్కలంగా తింటూ, ఆరోగ్యంగా ఉంటూ, రైతు పరిస్థితి పట్టించుకునే స్థితిలో లేరు, అక్కడి ప్రజలలో గానీ ఇక్కడ ఎసంబ్లీలో గాని చూస్తే నూటికి 70 మంది రైతు కుటుంబాల నుంచి, వ్యవసాయ కూలీల నుంచి గానీ వచ్చిన సభ్యులే ఉన్నారు. ఇంతమంది ఉన్నప్పటికీ రైతు పరిస్థితి చక్కపరచడానికి ఎందుకు ఆలోచించలేక పోతున్నామో అర్థం కావడంలేదు నేను కొత్త సభ్యుణ్ణి. ఇంతమంది సీనియర్ మెంబర్సు ఉన్నారు. దానికి కారణం నాకు అనిపించేది-ఈ బడ్జెటు తయారు చేసేది ఆఫీసర్సు. కానీ ఇక్కడ ఉన్న సభ్యులకు గానీ పార్లమెంట్ లో ఉన్న సభ్యులకు గానీ దాంట్లో ఏమాత్రం కనీసం 10 శాతం కూడా పాత్ర ఉన్నట్లు కనిపించదు. రైతు పరిస్థితులు కూలంకషంగా తెలిసినటువంటి ఆఫీసర్లు లేకపోవడంవల్లనో, ఈ సభ్యులకు బాధ్యత లేకపోవడంవల్లనో రైతుకు నష్టం జరుగుతున్నదని నా అభిప్రాయం. అందరు సభ్యులు చెబుతూనే ఉన్నారు-రైతు అమ్మేప్పుడు మాత్రమే చాలా తక్కువ ధరకు అమ్ముతున్నాడు, అదే రైతు మళ్లీ అదే వస్తువు కొనాలంటే ఎక్కువ డబ్బుకు కొనవలసి వస్తున్నదని. ఉదాహరణకు ఈ నాడు 89 కిలోల వడ్ల బస్తా 65 రూపాయల చొప్పున అమ్ముతున్నారు. అదే వ్యాపారస్తుడు మిల్లుకు తీసుకుపోయి వడ్లు ఆడించి, తీసుకువచ్చినట్లయితే వాటికి 110 రూపాయల చొప్పున అమ్ముతున్నారు, 63 రూపాయలకు కొన్న వ్యాపారస్తుడు ఏమీ కష్టపడకుండా మిల్లు ఆడించి అమ్మి దాదాపు 40 రూపాయలు లాభం గడిస్తున్నాడు. మరి ఆ రైతు 360 రోజులు కష్టపడి, ఎండనక వాన అనక కష్టపడి పండించిన రైతుకు పెట్టుబడి రాకపోవడమే కాకుండా నష్టం కూడా కలిగే పరిస్థితి ఏర్పడుతున్నది. కాబట్టి దానిగురించి ఆలోచించి శద్ధ తీసుకొని రైతును బాగుచేసేట్లు చూడాలి. ఆ రైతు మీదే ఆధారపడి ఉన్నారు అందరూ అటు ఉద్యోగస్తులు ఇటు కూలీలు అందరూకూడా. ప్రభుత్వానికి ఎక్కువ ఖర్చు లేకుండా రైతులను బాగుచేసేందుకు కొన్ని సూచనలు చేస్తాను. ప్రభుత్వం కొంత శద్ధ తీసుకుంటే రైతులకు కొంతవరకు మేలు చేసినట్లు అవుతుంది. ఈనాడు కోస్తా జిల్లాలలో వాణిజ్య పంటలు పండించే రైతుకు కావలసిన పురుగు మందులు చాలా ఘోరంగా చాలా కల్తీతో వస్తున్న విషయం మనకు తెలిసిందే కావలసినటువంటి క్వాంటిటీ కూడా రైతులకు అందని పరిస్థితులు ఉన్నాయి,

దానికి డిపార్ట్ మెంటును అడిగితే ఏ ఏ పెస్టిసైడ్సు మార్కెట్‌లో తక్కువగా ఉంటుందో, దానిని 70 రూపాయలకు అమ్మేదానిని 100 రూపాయలకు కూడా కొనే పరిస్థితి వస్తుంది అంటున్నారు. ప్రభుత్వానికి దాని ధర నిర్ణయించే కంట్రోలు ఉండాలి. రైతుకు ఉపయోగపడ్డ పెస్టిసైడ్సు రేటు నిర్ణయించేప్పుడు ప్రభుత్వానికి తప్పకుండా దాంట్లో భాగం ఉండాలి. ఆ విధంగా భాగం లేనప్పుడు వ్యాపారస్తులు ఏ రేటు చెబితే ఆ ఎక్కువ రేటుకే కొని వాటిని ఉపయోగించాల్సిన పరిస్థితి వస్తుంది. అదేవిధంగా ఈ మధ్య నేను గుంటూరులో చూశాను. కొన్ని వేల మంది రైతులు వాళ్ళకు కావలసిన పురుగు మందుల కొరకు రోడ్లమీద మార్చి చేస్తూ ప్రతి పావుగోను వెతుకుతూ తిరుగుతున్నా ఎక్కడా దొరకలేదు. మంత్రిగారిని, డైరక్టరును కలిస్తే వారు ప్రత్యేకమైన శ్రద్ధతీసుకొనే వారికి కావలసిన దానిలో 50 శాతం ఇప్పించగలిగారు. మిగతా 50 శాతం దొంకక రైతులు చాలా నష్టపడ్డారు. ఇంకొకటి రైతుకు ఉపయోగపడేది విత్తనం. దానిలో కూడా రైతును మోసం చేసే పరిస్థితి జరుగుతున్నది. ఉదాహరణకు—చిలకలూరిపేటలో ఎమ్.సి. 5 కు సంబంధించిన విత్తనాలు, ప్రభుత్వం సర్టిఫై చేసినవి, సీడ్ బెడ్‌కు ఇచ్చారు. పాపం ఆ రైతుల పరిస్థితి చూస్తే ఒక్కొక్క రైతు కొన్ని లక్షలు ఖర్చు పెట్టి ఆ విత్తనాలు తయారు చేయడానికి సిద్ధపడ్డారు. కాని చివరకు చూస్తే ఆ విత్తనం ఎందుకూ పనికిరాని విత్తనమని తేలిపోయింది. అక్కడ ఉన్న రైతులు దాదాపు 400 ఎకరాలలో వేశారు, యీ విత్తనాలు తయారు చేయడానికి ప్రభుత్వానికి, డైరక్టరుకు రిప్రజెంట్ చేయడం జరిగింది. దానిమీద కొంతవరకు రాయితీ ఇవ్వడానికి ఏర్పాటు చేస్తామని చెప్పారు. కాని ఇంతవరకు వారికి రాయితీ ఇచ్చినట్లు కూడా కనపడడం లేదు. ప్రభుత్వం ఏ విధంగా అయినా సరే రైతులకు కావలసిన ధర యిచ్చే పరిస్థితిలో లేదు. పైరు వేసేప్పుడు మంచి విత్తనాలు ఎన్నుకోండి అని ప్రభుత్వ అధికారులు చెపుతూ ఉంటారు. కాని ప్రభుత్వపరంగా ఇచ్చే విత్తనమే ఇటువంటి విత్తనం ఉందంటే అది చాలా బాధపడవలసిన విషయం. అదే విధంగా నేను గత సంవత్సరం పొన్నూరులో చూశాను. వరి విత్తనం ఇచ్చారు. అది సంవత్సరం పొడుగూతా గింజరాలేదు. అది ఏరకమైన విత్తనమో తెలియదు. అదే విధంగా రైతు గత నాలుగు సంవత్సరాల నుండి తుఫానుల మూలకంగా వర్షాల మూలంగా పూర్తిగా నష్టపడ్డాడు. కాని సంవత్సరం బడ్జెటులోచూస్తే అప్పుల రూపంగా వారికి ఇవ్వడానికి ఈ ప్రభుత్వం రూ. 1 కోటి మాత్రమే కేటాయించింది అది చాలదు. ఇప్పుడు కమర్షియల్ బ్యాంకులు కాని, షెడ్యూల్డ్ బ్యాంకులు గాని లోన్స్ ఇవ్వడం లేదు కాబట్టి ప్రభుత్వపరంగా బలుమ్మయివ్ లోన్స్ ద్వారా వీరికి ఎక్కువగా డబ్బు ఇప్పించేలా చూడాలని నేను కోరుతున్నాను. రైతు మీద ప్రభుత్వం గాని, అధికారులు గాని నష్టం కల్గించేలా చేస్తూఉంటే—రైతులకు తెలియకుండా ఎలుకలు ఎంతో నష్టం కలిగిస్తున్నాయి దీనికి సంబంధించి మైసూర్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ వారు ఇచ్చిన లెక్కల ప్రకారం ప్రతి సంవత్సరం రూ. 165 కోట్ల రూపాయలు ఎలుక

గలిగిన ధాన్యాన్ని ఈ ఎలుకలు నష్టపరుస్తున్నాయని తెలుస్తోంది. అదే విధంగా మనదేశములో మొత్తం 250 కోట్ల నుంచి 500 కోట్ల వరకు ఎలుకలు ఉన్నట్లుగా వారు రీసెర్చిలో తెలియజేశారు. మరి ఇంత నష్టాన్ని కలుగచేస్తున్న ఈ ఎలుకలను నివారించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని ఈ రైతాంగానికి హాని చేసే ఎలుకలను నివారించడానికి ప్రత్యేకమైన పథకాలు తయారు చేయాలని నేను కోరుతున్నాను ఈ డిమాండుకు సంబంధించి కమాండు ఏరియా డెవలప్‌మెంటు అథారిటీ ఒకటి ఉంది. వారు చెప్పేవి చూస్తే రైతుకు చాలా లాభకరమైన ఉద్దేశాలు ఉన్నవి. కాని అవి ప్రాక్టికల్‌గా వచ్చేసరికి అమలు జరుగుతున్నాయా అంటే లేదు. అందుకని దానికి కూడా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రైతులకు సంబంధించిన తవరకు ఎక్కువ సౌకర్యాలు ఉండే పద్ధతిలో చూడాలని కోరుతూ నేను శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్. వెంకటరత్నంనాయుడు (రాపూర్) :—అధ్యక్ష మహాశయా, అరు శాఖలకు సంబంధించి ఐదుగురు మంత్రులు ప్రవేశపెట్టిన పద్దులను హృదయపూర్వకంగా బలపరుస్తూ ముందు సహకారశాఖామాత్యులు ప్రవేశపెట్టిన సహకార వ్యవస్థను గురించి కొద్దిగా చెప్పదలచుకొన్నాను. సహకారశాఖామాత్యులు కాస్త డైనమిక్‌గానే చొరవ తీసుకొని పనిచేస్తున్నట్లుగా వారి డిమాండ్లో పద్దులు చూస్తే కనిపిస్తోంది. పరపతి విషయములో మాత్రం ప్రాథమిక సహకార సంఘాలకు అయితేదేమి, ఇతర సహకార సంఘాలకు అయితేనేమి ఇచ్చే ఋణ పరపతి గత సంవత్సరం కన్నా కొంత తగ్గించారు. దానిని పెంచిస్తే బాగుంటుంది. అందువల్ల ప్రాథమిక సంఘాలు క్రొత్తగా ఏర్పాటు చేసుకొన్న వారికి, ఋణ సదుపాయము దొరకడం లేదు. ఏదైనా సరే ముందు చెల్లించే వాడికి ఇచ్చే పద్ధతిలో జరుగుతూ ఉంది. దానికి సంబంధించి కొన్నిచెల్లింపులకు కూడా అవకాశం కలుగచేశారు. కాస్త చొరవ తీసుకొని కొన్నిరాయితీలు ప్రకటించారు. పెనాల్టీ ఇంటరెస్టు లేకుండా తోసెయ్యడం జరిగింది. ఇది ఇక సాహసోపేతమైన చర్య, శాఘనీయమైనది ఒక విధంగా రైతులు ఆరోజు ఇంకా అత్యధికంగా ఋణభారముతో క్రుంగిపోతున్నారు. ఆ పరిస్థితిలో బయటి బజారులో అప్పులు చిక్కే పరిస్థితి లేదు. మారిటోరియం ప్రకటించారు. అందుచేత ఎక్కడ కూడా పరపతి రైతుకు చిక్కకుండా పోయే ప్రమాదము ఉంది. ఆ సందర్భములో డిఫాల్టర్‌గా ఉండేవారు కో ఆపరేటివ్ సంస్థలు మరి ఇతర సంస్థలలో అప్పు తెచ్చుకొనే అవకాశములేదు. డిఫాల్టర్స్ బయటపడే సౌకర్యాన్ని మన అమరనాథరెడ్డిగారు కలుగచేశారు. అందుకు వారిని తప్పకుండా అభినందిస్తున్నాను. అట్లాగే కొన్ని రాయితీలు ప్రకటించారు. అవి అన్ని చక్కగా ఉన్నాయి. అయితే ఇదే సందర్భములో కొన్ని చేయవలసిన కార్యక్రమాలు ఉన్నాయి. కో ఆపరేటివ్ సంస్థ అంటే బాగా కుళ్ళిపోయిన సంస్థగా ఆ రంగము కుళ్ళిపోయిందన్న పరిస్థితి ఉంది. దానిని కొంత శుభ్రం చేయవలసిన 4-10 p. m.

అవసరం ఉంది. కుమారస్వామిరెడ్డిగారు, ఆర్ సిఎస్‌గా నిష్ణాతంగా ఉన్నారు. మరి అమరనాథరెడ్డిగారు, వారు-వీరిద్దరూ కలిసి పని చేసినట్లయితే ఇంకా కార్యక్రమం కూడా చేయవచ్చు. మార్కెటింగు సొసైటీలలో కన్‌స్యూమర్స్ కోపరేటివ్ సొసైటీలు ఇంతో అంతో ఎక్కువ మోతాదులోనే నష్టపడుతూ వచ్చినట్లుగా లెక్కలు చూపిస్తున్నారు. ఇది రావడానికి అవకాశం ఉందా లేదా అని ఒకసారి కామన్ సెన్సు అప్లయి చేసి చూస్తే ఇది నచ్చే అవకాశం లేదు. చిన్న గుగ్గిళ్ళబుట్ట పెట్టుకొన్నవాడు, మన హాస్టలులో వేరుశనగకాయలు అమ్ముకొనేవాడు రోజు కొంత ఆదాయము సంపాదిస్తున్నాడు. కన్‌స్యూమర్స్ కోపరేటివ్స్‌కి ఇంత పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టితే సొసైటీలకు నష్టము రావడం అంటే అది హాస్యాస్పదమైన విషయము. అట్లాగే మార్కెటింగు సొసైటీల వ్యవహారము చూస్తే ఒకరు. 10 వేల పెట్టుబడితో ఒక ఎరువుల వ్యాపారము పెట్టుకొన్నవాడు ఈరోజు రూ. 10 లక్షల సంపాదించి మేడలు కట్టుకొన్న పరిస్థితి ఉంది. ఈ కోపరేటివ్ వ్యవస్థలో పని చేస్తూ నెల్లూరు జిల్లాలో ఒక అధికారి ఇ. వో. గా ఉంటూ రాజీనామా చేసి ఎరువుల వ్యాపారము చేసుకుంటూ ఈరోజు ఆయన పరిస్థితి మెరుగ్గా ఉంది ఈ లోపము ఎక్కడ ఉంది? ఇది గాదె క్రింద పందికొక్కులు చేసే వ్యవహారం. ఈ పందికొక్కులను అరికట్టే పరిస్థితి వారు ఆలోచించాలని నేను కోరుతున్నాను. ఈ మార్కెటింగు వ్యవస్థను పునరుద్ధరించడమే కాకుండా కొన్ని అనవసరమైన వ్యవహారాలు నడుస్తున్నాయి? వాటిని చూడాలి. ఈరోజు కోపరేటివ్ జాయింట్ ఫార్మింగు సొసైటీలు ఏర్పాటు చేశారు. వారికి ఇంతో అంతో కోపరేటివ్ సంస్థలు అయితేనేమి, షెడ్యూల్డు బ్యాంకులు అయితేనేమి రుణాలు ఇచ్చాయి. కాని ఈ రుణము ఏ సొసైటీ ఎంత చెల్లించాలో, వ్యక్తిగతంగా ఎవరెవరు ఎంత చెల్లించాలో అన్నదానికి ఈ రోజుకు లెక్కలు లేవు. దీనికి సరైన మెషినరీ లేదు కాని బ్లేమ్ వారిమీద పడుతుంది. ఈ సంవత్సరం వారికి ఇచ్చే రుణసౌకర్యము చాలా తగ్గించబడింది. కారణం ఏమిటంటే తిరిగి చెల్లింపులు వచ్చే పరిస్థితి లేదు. ఒక విధంగా మనము ఊహించినట్లుగా హరిజన, గిరిజనులకు ఇచ్చే పరపతి ఇచ్చే ప్రాతినిధ్యం పోయే ప్రమాదం ఉంది, అందుకని దానిని కాస్త జాగ్రత్తగా చూసి కొద్ది ఏర్పాట్లు చేయాలని సహకారశాఖామాత్యుల వారిని నేను కోరుతున్నాను. అట్లాగే మార్కెటింగు కమిటీలు ఉన్నాయి. ఇవి అన్నీ వ్యవసాయ శాఖకు సంబంధించిన కమిటీలు. ఇవన్నీ శుద్ద దండగ కమిటీలని చెప్పక తప్పదు. వీటికి గోడౌన్సు, మార్కెటింగు యార్డ్సు లేవు. కొంతమంది కలక్టింగు ఏజంట్సుగా తయారై ఎక్కడికక్కడే వసూలుచేయడం స్వాహాచేయడం జరుగుతోంది తప్ప వీటి వల్ల రైతుకు ఉపయోగపడే పరిస్థితిలేదు. దీనిని కూడా గమనించాలని కోరుతున్నాను.

అట్లాగే వ్యవసాయశాఖామాత్యులు కేవలం వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి ఆదర్శప్రాయంగా మొదటినుంచి వ్యవహరిస్తూ, వ్యవసాయదారుల అభివృద్ధి అనే లక్ష్యాన్ని ఆకాంక్షతో పనిచేసేటటువంటి వారు. వారు వచ్చాక యిప్పుడు బ్లాక్ మార్కెట్లో ఎరువులు కొనే దౌర్భాగ్య పరిస్థితి తప్పిపోయింది. వారు ముందుగా

చొరవ తీసుకొని ఏ పైరుకు కావలసిన ఎరువులు ఆ పైరుకు కావలసినవి తీసుకు రావడం జరుగుతూ ఉంది. అలాగే వ్యవసాయ శాఖకు సంబంధించి రెండు మేళ్ళు జరిగాయి. ఈరోజు కేంద్రములో ఉన్నటువంటి ఆర్థికశాఖామంత్రి చరణ్ సింగ్ గారు ఒక మేలు చేశారు. ఎరువుల ధర కాస్త తగ్గించేటటువంటి అవకాశం కలుగ జేశారు. అట్లాగే పొగాకు వగైరా వాటికి సంబంధించి ఎక్సయిజ్ సుంకము తోసేశారు. ఆయన రైతు బాంధవుడు అనిపించుకున్నారు. ఏది ఏమయినా ఈ సంధర్భములో వారిని కూడా అభినందించక తప్పదు. ఇటువంటివి కొన్ని చొరవ తీసుకొని మన వ్యవసాయ శాఖామాత్యులు కూడా చేయాలి. ఇందాక మిత్రుడు మల్లి ఖార్జున రావుగారు చెప్పినట్లు వీరు వారి తలను బడ్జెట్‌లో చొప్పించి చేయాలి. ఏదో అధికారులు ఎయిర్ కండిషన్స్ రూములో, లేక ఫేనుల క్రింద కూర్చొని తయారుచేసేటటువంటి బడ్జెటులో కాకుండా వాస్తవానికి దగ్గరగా ఉండేటట్లుగా రైతుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని చేయాలి, రైతులు అంటే కేవలం ఇన్సటిదాకా భూస్వాముల క్రిందే లెక్క. కాని ఈరోజు పరిస్థితి అది కాదు. దేశములో రైతుల సంఖ్య పెరుగుతూ ఉంది సర్‌ప్లస్ ల్యాండ్సు వచ్చిన తరువాత, ఇంకా అటవీ భూములు పంపకం చేసిన తరువాత రైతుల సంఖ్య దినదినానికి అభివృద్ధి చెందుతోంది. సమస్యలు అందరివీ ఒక్కటే. చిన్న రైతు అయినా పెద్ద రైతు అయినా నెంటు ఉన్నా, కుంట ఉన్నా, 10 ఎకరాలు ఉన్నా, 25 ఎకరాలు ఉన్నా వారి సమస్యలు ఒక్కటే, పెట్టుబడులు అందరివి ఒక్కటే. దానిమీద వచ్చే ఆదాయం కూడా ఒక్కటే. అటువంటప్పుడు ఈ రైతు ఏమాత్రం దెబ్బతిన్నా ఈ రాష్ట్రానికే కాక దేశమే దరిద్రంలో పడిపోయి, ఆర్థిక సంక్షోభములో పడిపోయే ప్రమాదం ఉంది. దీనిని గమనించి రైతులకు కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ముఖ్యముగా, ఈరోజు ఏది వచ్చినా సరే— ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడితే రైతు తట్టుకోలేని పరిస్థితి ఉంది దీనికి ఏదయినా చక్కటి సదుపాయము మన మంత్రిగారు చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే పంటల భీమా వంటిది ఏదయినా ప్రవేశ పెట్టకపోయినట్లయితే రైతుకు రక్షణ లేదు, గ్యారంటీ లేదు. తుఫాను వచ్చినా, కరువు వచ్చినా రైతుకే దెబ్బ తగులుతోంది. వరద వచ్చినా, కరువు వచ్చినా డబ్బు సరాసరి నేరుగా రైతుకు ముట్టే పరిస్థితి లేదు. ఏ వ్యవసాయ కూలీల పేరుతోనో మరి కార్మికుల పేరుతోనో అది ఖర్చు పెట్టబడుతూ ఉంది కాని నేరుగా రైతుకు చేరడం లేదు. రైతుకు జరిగిన నష్టాన్ని పోగొట్టి అంతో ఇంతో అతను తట్టుకొనే శక్తి ఆర్థికంగా కలుగచేసే పరిస్థితి లేదు కనుక దానివల్ల పెద్ద ప్రయోజనం లేదు. అందుకు ఏదయినా ఒక పథకము ఏర్పాటు చేస్తే తప్ప రైతును ఏవిధంగానూ ఆదుకోలేని పరిస్థితిలో ఉన్నామని మనవి చేస్తున్నాను.

పాడిపరిశ్రమకు సంబంధించి మా నెల్లూరు జిల్లాలో ఎక్కువగా అటవీ భూములు ఉన్నాయి. మా ప్రాంతములో ఎక్కువగా పశువుల పెంపకం జరుగుతూ ఉంది. మెట్ట ప్రాంతాలయిన ఉదయగిరి, రావూరు, ఆత్మకూరు, కావలి, వెంకటగిరి తాలూకాలలో ఎక్కువగా పశుపోషణ జరుగుతోంది. ఏమీ లేని వాడికి 4.20

కూడా 4 ఆవు పశువులో 4 బర్రె పశువులో మేపుకొనే అవకాశం ఉంది. అటువంటి చోట్ల పాడి పరిశ్రమను అభివృద్ధి చేసే అవకాశాలు ఉన్నాయి. దీనిని ముఖ్యముగా మన మంత్రిగారు గమనించాలని కోరుతున్నాను. నెల్లూరు జిల్లాకు సంబంధించి నెల్లూరు డెయిరీ అని ఒకటి ఉంది అంతకన్నా ఎక్కడ చిల్లింగ్ సెంటర్స్ లేవు. వెంకటగిరిలో ఒకటి ప్రారంభించారు. అది ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. అంతేకాకుండా రావూరులో ఒకటి, ఉదయగిరిలో ఒకటి మిల్క్ చిల్లింగ్ సెంటర్సు ఏర్పాటు చేస్తే చక్కగా ఉంటుంది. ఆ ఏరియాలో పశువుల సంఖ్య తీసుకొన్నా తెలుస్తుంది ఎన్ని వేల సంఖ్యలో పశువులు అక్కడ ఉన్నాయి అనేది. పశుగణాభివృద్ధికి సంబంధించి వాటి పెక్ సెన్స్ ను బేస్ చేసుకొని అక్కడక్కడ హాస్పటల్స్ కి విలేజ్ సెంటర్స్ లో ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నది. వారి దృష్టికి తీసుకవస్తున్నాను. తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఫారెస్టు విషయానికి సంబంధించి 33 పర్సంట్ ఫారెస్టు ఏరియా ఉండాలని నియమంగా పెట్టుకొని మన రాష్ట్రంలో 23 పర్సంట్ వున్నది కనుక డిఫారెస్టు చేసే అవకాశాలు లేవని అటువంటి ప్రపోజల్స్ పంపించవద్దని కేంద్ర ప్రభుత్వం చీనిపైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది అని మాకు వ్రాయడం జరిగింది. దీనిలో ఒక లోపం వున్నది. పనికి మాలిన దానిని కూడ ఫారెస్టు క్రింద లెక్క వేసుకొని నీటిపారుదలకు అనుగుణమైనటువంటిది, గ్రామ పరిసరాలలో ఉన్న ఫారెస్టును అయినా దృష్టిలో ఉంచుకొని మార్పు తీసుకురాకపోయినట్లయితే కష్టం. ఇప్పుడు ఫారెస్టు ఏరియాలో తోటలు పెంచేదానికి అవకాశాలు కల్పిస్తున్నారు. ఆ ప్రాంతంలో వున్న సన్నకారు రైతులకు తోటలు పెంచే అవకాశం కలుగజేస్తే బాగా ఉంటుంది. గొఱ్ఱెల పెంపకం ఫారెస్టులో జరుగుతున్నది. గొఱ్ఱెల పశువుగా ఎక్కువగా ఆదాయం వచ్చే అవకాశం వున్నది. గాంధిమహాత్ముడు కూడ మేకపాలు త్రాగేవాడట. ఇది ఆరోగ్యానికి మంచిదని వింటున్నాము. మేక సంవత్సరానికి రెండు మూడు ఈతలు ఈనుతుంది. గొఱ్ఱె ఈత తప్పిపోయింది అంటే ఆ సంవత్సరం అంతా వృథా ఆవుతుంది. అందుచేత మేక పిల్లలను ఫారెస్టులో మేపుకొనే అవకాశం కలుగజేయాలని మంత్రివర్యులను కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య:—అధ్యక్షా, బడ్జెట్ లను ప్రవేశపెట్టడం, మామూలు పద్ధతులలో జరుగుతూ సమస్యలకు మౌలికమైన పరిష్కారాలు చూపకుంటే ఏ మాత్రం సమస్య పరిష్కారం కాదని మనవి చేస్తున్నాను. వ్యవసాయం స్టేట్ సబ్జక్టులో వున్నది. వ్యవసాయ ఉత్పత్తి అయిన వెంటనే దానికి ధర నిర్ణయించేది కేంద్ర ప్రభుత్వం, కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలిసి ఈ వ్యవసాయక సంబంధమైన పరిష్కారం చేయాలి. ఈ రోజున రైతు రకరకాలు పంటలు పండిస్తున్నాడు, ఈ పంటలకు గిట్టుబాటు ధర యిస్తున్నారా అనేది మొట్టమొదటి ప్రశ్న. లేదు. కేంద్రం రాష్ట్రం మీద, రాష్ట్రం కేంద్రం మీద ఉభయులు ఒకరిపైన ఒకరు వేసుకొని రైతాంగానికి తీరని నష్టం కలుగజేస్తున్నారు. గిట్టుబాటు ధర అంటే ఎవరికి తెలియదేమో. ఎక్కువ

చెప్పకుండా కొద్దిగా చెపుతాను రైతు పండించే పంటకు అయ్యే ఉత్పత్తి ఖర్చులు, ఆ రైతు కుటుంబానికి అయ్యే ఖర్చులు, ఒక మేరకు కావలసిన పెట్టుబడి ఈ మూడు అంశాలతో కూడిన గిట్టుబాటు ధర ఈ రోజు యిస్తున్నారా ? ఇవ్వడం లేదు. వ్యవసాయ మంత్రి, సహకార మంత్రి రాష్ట్ర ప్రభుత్వం మొత్తంగా విఫలం అయింది. రైతును గాలికి వదిలివేశాము. పొగాకు పండించారు. వర్జీనియా పొగాకు పండించి రైతు ఏమి అయ్యాడు అది కొనే నాధుడు లేక ఏరేటుకు అయినా అమ్మి అసలు వెళ్ళక, గిట్టుబాటుగాక వడ్డీలు పెరిగి ఋణ బాధ పెరిగి దివాళా తీసే స్థితికి వస్తున్నాడు. కారణం మీరు కాదా? ఈ ప్రభుత్వం వాగ్దానం చేసినది. నా మాటే జి.ఓ అన్నారు ముఖ్యమంత్రిగారు. ఆ విధంగానే నమ్మారు రైతాంగం. వాస్తవంగా ఏమి అయింది? రెండు వందల పొగాకు కొనలేదు. 40 వందల పొగాకు దిబ్బలో వేయవలసి వచ్చింది. దానికి కూడ ఎక్సైజ్ అధికారులకు రైతు ఎక్కౌంట్ చేయవలసిన దుస్థితి ఏర్పడింది. అక్టోబరులో కొన్నారు. ఇంత వరకు రేటు యివ్వలేదు. వీరు రైతుల ఎడల చూపించే వైఖరి యిదా అని వారిని నూటిగా ప్రశ్నిస్తున్నాను. ధనియాలు వండించారు. ధనియాలు పండించిన రైతు దమ్మిడికి కొరగాకుండా పోయాడు. ఎవరు కొనే నాధుడు ? ఆ విధంగా అన్నిరకాల పంటలు, దానికంతటికి మన ప్రభుత్వం ఏ వైఖరి తీసుకుంటున్నదో, యిది రైతుకు అనుకూలమైన ప్రభుత్వమా? లేకపోతే వ్యతిరేక మైన ప్రభుత్వమా? ఈ విషయాలన్ని చెప్పాలి. రైతు ఈ రోజు నేను పండించడమే నేరమా అని ప్రశ్నిస్తున్నాడు. నేను ఎందుకు పండించాలి. పండిస్తే నాకు ఒరిగేది ఏమిటి ? అని దివాళా. నిస్సహాయ పరిస్థితిలో రైతు ఈ రోజు చెపుతూ ఉంటే మనం యిక్కడ ఆ మేరకు పెంచలేదా, ఈ మేరకూ పెంచలేదా, అని అసలు సమస్య పరిష్కారం చేసే స్థితిలో లేము. దీనికి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఈ రెండు ప్రభుత్వాలు బాధ్యత వహించవలసి వున్నదని మనవి చేస్తున్నాను. ఈ రెండు కూడ సమైక్యంగా రాడికల్ మెజర్సు తీసుకు వస్తే తప్ప దీనికి పరిష్కార మార్గం లేదు

మన రాష్ట్రంలో సహకార క్షేత్రాలు ఉన్నాయి. అని నడిచే తీరుతెన్నులు చూసే సహకార మంత్రి విఫలం అయ్యాడు. వ్యవసాయమంత్రి విఫలం అయ్యాడు. సహకార వ్యవసాయ క్షేత్రాలు వేదలకు చాల ప్రధానమైనవి. వరప్రసాదాలు అని చెప్పాలి. మనం ఏకరాలు భూమి యిస్తున్నాము. దానికి ట్రాక్టర్ కావాలి. యిన్‌పుట్స్ వగైరాలు కావాలి. పెట్టుబడి కావాలి. ఇదంతా సమకూర్చేదానిలో యిటు వ్యవసాయ రంగం, అటు సహకార రంగం రెండూ సమైక్యంగా ముందుకురాక వారిని గాలికి వదిలివేశారు అది దివాళా తీసి యిక సహకార సంఘం వద్దు అని రాయలింగని పిల్ల వ్యవహారం వలె వ్యవహరిస్తున్నదని మనవి చేస్తున్నాను. సహకార క్షేత్రాలు వేదలపాలిటి వెన్నిధి. వారికి ఉండేవాటాను కూడ మీరే చెల్లించాలి చెల్లించి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కేరళ ప్రభుత్వం ఏ విధంగా అయితే వేదల సహకార సంఘాలకు సహాయం చేస్తున్నదో ఆ పద్ధతిలో ఈ ప్రభుత్వం చేసి సర్ ప్లస్‌లాండ్ యిచ్చిన వేదలకు, బంజరు

భూముల పట్టాలు యిచ్చిన వాని అందరిని సహకార సంఘాలలోకి తీసుకువచ్చి వారు ఉత్పత్తి చేసి వారికి కాకుండా దేశానికి కూడా ప్రయోజనం కల్పించండి. వ్యవసాయ మంత్రి సహకార మంత్రి యిద్దరు ఒకరికొకరు సహకారం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. సహకార రంగం తీసుకుంటే యిది స్వాహా రంగం అని తేలిపోతున్నది. సహకార రంగం ఎక్కడ ప్రారంభం పెడితే అక్కడ, పెద్దలు చెప్పినట్లు అక్కడ, రాయి అయిపోయేటటువంటి పద్ధతులలో ఉన్నది సహకార రంగం ఏ పద్ధతులలో నడుస్తున్నది అంటే అంచ గొప్ప దీనతతో నిధులు స్వాహా చేయడంలో ఆ పద్ధతిలో నడుస్తున్నది. విస్తరింప చేయకపోగా వేదలకు అన్ని విధాలుగా కష్టాలు పెట్టే విషయాలు ఉన్నాయి. ప్రతి నిత్యం, దినం మార్చి దినం అయినా సహకార సొసైటీ నిధులు దుర్వినియోగం, సూపర్ బజారులలో కోట్ల రూపాయల దుర్వినియోగం, గురించి వింటున్నాము ఏ సహకార సంస్థ అయినా సక్రమంగా జరిగి బాగా ఉన్నదని మంత్రిగారు గుండె మీద చెయ్యి వేసుకొని చెప్పగలరా? ఈ సహకార రంగంలో ఏదో ఒక తీరనిలోటు వున్నవి. ఈలోటు భర్తీ చేసే దానికి అఖిలపక్ష కమిటి, ఎక్స్‌పర్టు కమిటి వేసి, యితర రాష్ట్రాల, ఇతర దేశాల అనుభవాలను జోడించుకొని సహకార రంగం విఫలం కావడానికి కారణాలు ఏమిటి అనేది తెలుసుకొని చట్టాన్ని సవరించి సహకార రంగం పేదలకు, సన్నకారు చిన్నకారు రైతులకు. బలహీన వర్గాల వారికి తోడ్పడే విధంగా సహకార రంగం ఉండాలని మనవి చేస్తున్నాను. రైతులకు పరపతి సౌకర్యం యిస్తున్నాము. అది 9 పర్సంట్ కంటె ఎక్కువ ఉండకూడదు అని మనని చేస్తున్నాను ఈ రోజు రైతు ఉన్నటువంటి పరిస్థితులలో వీరికి ఉన్నటువంటి 20% లాండ్ యిం ప్రూవ్‌మెంట్ బ్యాంక్స్ వ్యవసాయాభివృద్ధి బ్యాంక్స్ వీటికి మధ్య దొంతర లేకుండా ప్రాథమిక వ్యవసాయాభివృద్ధి బ్యాంక్ అట్లాగే పైన సెటిలైజ్డ్ బ్యాంక్ ఉంటే తప్పకుండా 9, 9 1/2 పర్సంట్‌కు యివ్వవచ్చునని మనని చేస్తున్నాను. అభివృద్ధి బ్యాంకులలో పని చేసే వారు ఈ రోజున ముందుకు వస్తున్నారు. మేము పని చేస్తాము, 9 1/2 శాతం వడ్డీకి రైతాంగానికి మేము రుణాలు యివ్వగలము అని చక్కటి సూచనలు చేస్తున్నారు దానిలో వారి ప్రగతి కూడ ఉన్నది అనుకోండి.

(శ్రీ) యస్. అమరనాథరెడ్డి:—11 పర్సంట్ పైన ఉన్నదని చెపుతున్నారు. మొన్న కేంద్ర బడ్జెట్ వచ్చిన తరువాత యిక్కడకూడ 15-3-79 మంచి ఫర్ దర్ రిడక్షన్ చేయాలని నిర్ణయం తీసుకొన్నాము. మైనర్ యిరిగేషన్. ఆయకట్టు డెవలప్‌మెంట్ లోన్స్ 9 1/2 పర్సంట్. ప్రైమరి అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ బ్యాంక్‌లో 9 1/2 పర్సంట్ దొరుకుతున్నది. For all other purposes 9 1/2% to small farmers and 10% to others. ఈ రిడక్షన్ 15-3-79 నుంచి ఈ రాష్ట్రంలో ప్రైమరి అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ బ్యాంక్స్‌లో అమలులోకి వస్తున్నది.

4-30 p m. (శ్రీ) పూల సుబ్బయ్య :—అధ్యక్షా, సరే, మాకు రాయితీ యిస్తే సంతోషమే, ఈ పంటకర్ణంలో యింకొక విషయం కూడా మనవిచేయాలి. ఇప్పుడు

మనకు అపరోధబోర్డు వున్నది. ఏప్రిల్ లోపల పెట్టినవారికి ఇస్తామని చెప్పడం న్యాయం కాదు, రైతులు ఆర్థికంగా బాధపడుతున్నారు కాబట్టి రైతు కు పైములు పెట్టకుండా, మీరు అపరాధబోర్డును రద్దు చేయాలి, తక్కిన అప్పు ను రెండు సంవత్సరాలలో చెల్లించుకోవచ్చునని చెప్పడం న్యాయం రాయలసీమ రైతు వున్నాడు, ఎంత లోతుకుపోయినా అక్కడ నీళ్ళు పడవు రాయితీలుతుంది. వారికి కన్‌సెషన్ ఇస్తామని అంటున్నారు. అది చాలదు. మొత్తం రద్దు చేసి నప్పుడే కరవు ప్రాంతపు రైతుకు సహాయం చేసినట్లు అవుతుంది ఆ విధంగా చేయడానికి ఆలోచించమని మనవిచేస్తున్నాను

ఇంక, ఫారెస్టు విషయం. సహకార రంగానికి, వ్యవసాయ రంగానికి తోడుగా ఫారెస్టు కూడా వుంది. ఇది కూడా చాలా అవసరం వారు అన్నట్లుగా 33 1/3 ఫారెస్టు వుండవలసిందే. లేకపోతే వర్షాలు వుండవు. దానికితోడు అడవులలో—ఒక ప్రక్కన చెట్లు పెరుగుతూవుంటాయి, మరొక ప్రక్కన అడవి లోనే వ్యవసాయం చేసుకుంటూవుంటారు. వారికి కూడా సహాయం చేయవలసి వుంది, ఎందుకని చెయ్యరు. వారి విషయం కూడా దృష్టిలోకి తీసుకుని ఆలోచించమని చెబుతున్నాను. ఇంక, లక్షలాది బీడీ ఆకులకు సంబంధించి కార్మికులు వున్నారు. వారికి పదిపైసలు ఇవ్వండని ఎన్నిసార్లో ప్రభుత్వానికి రిప్రజెంట్ చేయడం జరిగింది. అది జాతీయం చేసినప్పటికీ, ఆదాయం పెరుగుతున్నప్పటికి. వారికి పదిపైసలు మాత్రం ఇవ్వడం లేదు, బాగా ఆలోచించి, సానుభూతితో వారి విషయం పరిశీలించి ఆ విధంగా సహాయం చేయవలసినదిగా కోరుతున్నాను, ఇంక, మేర్లు, చిన్న చిన్న వృత్తులవారు వున్నారు. వారికి బోనసులు ఇవ్వాలి. డి.ఎఫ్.ఓ లు వారికి పరిగా ఇవ్వడం లేదు. గవర్నమెంటు నిర్ధారణ చేసిన రేటుకు తప్పనిసరిగా పర్మిటెల వారికి ఇవ్వాలి. సహకార సంఘాలు వుంటే మేదర్లు, నేరుకలు మొదలయిన వారికి సంబంధించి—అవి ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చెయ్యాలి. చింతచెట్లు ఎక్కడవున్నాసరే వాటిని కొట్టకూడదని ఒక ఆర్డినెన్స్ తీసుకురావాలని మనవిచేస్తున్నాను. గ్రామములలోని పేదలకు చింత తొక్కు, సంకటి తప్ప మరొక దిక్కులేదు. అంచేత, చింతచెట్లు ఎక్కడ వున్నాసరే కొట్టకూడదని, కాబినెట్ లో డిస్కస్ చేసి, వెంటనే చట్టం చేయడానికి వీలుగాకపోతే. ఒక ఆర్డినెన్స్ నయినా తీసుకురావాలి.

ఇంక, ఇప్పుడు గ్రేడెడ్ యానిమల్స్ పేదలకు ఇస్తున్నారు. వీటిని పేదలెవ్వరూ మేపలేరు. ఆయా ప్రాంతాలలో వుండే పశువులను కొని వారికి ఇవ్వడం వలన శ్రీ ఉపయోగంగా వుంటుంది, గ్రేడెడ్ యానిమల్స్ అయితే పేదలు మేపలేరు, పాలువచ్చే పరిస్థితి లేదు. ప్రకాశం జిల్లాలో సబ్సిడీ కాంపొనెంట్ లేదని మార్కాపూర్, గిద్దలూరు, పొదిలి, దర్శి వగైరాలలోట్లు బ్సిడీ కాంపొనెంట్ లేదని యేదో విడుదల కాలేదు. తప్పకుండా ఇది దృష్టిలో పెట్టుకుని ఆలోచించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను,

మరొక ముఖ్యమైన విషయం. మార్కఫెడ్ ద్వారా ఆహారపదార్థాలు కొనుగోలు చేయడానికి సెంటర్స్ తెరవాలి. సజ్జలు, జొన్నలు, రాగులు వున్నాయి. మెట్ట ప్రాంతాలలో, కరువు ప్రాంతాలలో రైతులు బాధపడుతున్నారు. సజ్జలు, రాగులు మొదలయిన యీ ఆహార పదార్థాలను కొనుగోలు చేయడానికి వెంటనే కేంద్రాలు తెరిచి, ఆ రైతులను ఆదుకోవాలని, అందుకు సహకార, శాఖామాత్యులు, వ్యవసాయ శాఖామాత్యులు వాకబు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. వి. అమ్మిరెడ్డి (అనపర్తి)—అధ్యక్షా, కోఆపరేషన్ మినిస్టర్ గారు ప్రవేశపెట్టిన ఈ డిమాండులో కొన్ని విషయాలు అభినందించవలసినవి ఉన్నాయి. అయినప్పటికి. కొన్ని సవరణలు మాత్రం చేయవలసి వుంది.

వేద ప్రజలకుగాని రైతులకుగాని ఎంతో సహాయకారిగా వుపయోగపడడానికి యీ కోఆపరేటివ్ డిపార్టుమెంటుకు మించిన డిపార్టుమెంటు లేదు అయితే ఇంతకు ముందు సభ్యులు చెప్పినట్లుగా, యీ అవినీతి యీ కోఆపరేటివ్ డిపార్టుమెంటు కంచే మీ దే ఫ్లటినట్లుగా వుంది. ఎందుకంటే—సెంట్రల్ బ్యాంక్సుగాని, విలేజ్ పంచాయతి సంఘాలుగాని, సూపర్ బజార్లుగాని చూసే—ప్రతిదానిలోను అధికారుల అవినీతివలనగాని, అనధికారుల అవినీతివలనగాని నూటికి 80 సంస్థలు సక్రమంగా పని చెయ్యడం లేదని చెప్పాగు. ఈ పరిస్థితే యింకా కొనసాగితే, యింకొకటి రెండు సంవత్సరాలలో కోఆపరేటివ్ డిపార్టుమెంటు అసలేమీ పని చెయ్యలేదేమో ననుకుంటున్నాను. దీనికి ను ఒక నిర్దిష్టమైన కార్యక్రమం తీసుకుని, అవినీతికి కారణమైన అధికార, అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోకపోతే యీ కోఆపరేటివ్ డిపార్టుమెంటు ఎంతోకాలం పనిచెయ్యలేదు. నేను మంత్రిగారికి మనవిచేస్తున్నాను. అలాగే యీ విలేజి పంచాయతి సంఘాలనుండి లోను శాంక్షను చేసినప్పుడు వారివద్దనుండి 5 పర్సెంట్ డబ్బు తీసుకుంటున్నారు. ఆ మేరు ధనాన్ని వెనక్కి ఇవ్వడంలో అయిదారు సంవత్సరాలు ఆలస్యం జరుగుతున్నది. రైతులు చాలా బాధపడుతున్నారు కనీసం రెండు మూడు సంవత్సరాలని ఒక టైము లిమిట్ పెట్టి వారి మేరు ధనాన్ని వెనక్కి ఇచ్చేవిధంగా చెయ్యాలని మనవిచేస్తున్నాను.

తరువాత, వ్యవసాయశాఖమంత్రిగారికి ఒక విషయం మనవిచేయాలి. ధాన్యం రేటుగురించి చాలా మంది చెప్పారు. మళ్ళీ చెబితే చర్వితచరణము అవుతుంది. విత్తనాల విషయం ఉంది దానిగురించి తప్పకుండా శ్రద్ధతీసుకోవలసి ఉంది. ఎందుకంటే, ఏ పంట అయినప్పటికీ, ఎక్కువ దిగుబడి కొరకు మేలురకం విత్తనాలు వుపయోగించడం అవసరం. ఈ విత్తనాలను other ప్రభుత్వం వారు ఫార్మ్స్‌లో తయారుచేస్తున్నారు. అయితే, యీ విత్తనాలు మాత్రము రైతులకు సకాలంలో అందడం లేదు. నవంబర్ ఎండ్‌కిగాని, డిసెంబర్ విత్తనాలు రావడం లేదు. సకాలంలో విత్తనం రాకపోతే చాలా నష్టాలు ఉనాయి. వారు అప్పులు తీసుకొచ్చి సిద్ధంగా వున్నా వుపయోగం లేకుండా పోతున్నది.

అలాగే బలవంతంగా, ఆ తరువాత అంటగట్టడం జరుగుతున్నది. అందువల్ల, మంచి విత్తనాలు అక్టోబర్ 20 లోపలనే రైతులకు, రెండవ పంటకోసం సప్లయ్ చేయాలని మనవిచేస్తున్నాను. రైతులు పండించుకునే విత్తనాలు క్లీన్ చేసే చిన్న యంత్రాలున్నాయి. రాష్ట్రంలో మూడు నాలుగు చోట్ల మాత్రమే అవి ఉన్నాయి. జిల్లాలో రెండు మూడు చోట్లనైనా అటువంటి విత్తనాల ప్రాసెసింగ్ యంత్రాలు ఏర్పాటు చేసి సమితి లెవెలులో రైతులకు అందుబాటులో ఉండేట్లు చేయాలని కోరుతున్నాను. మందుల విషయం. అనేక నకిలీ మందులు మార్కెట్‌తో పరిచేస్తున్నాయి. రైతులు దగా పడుతున్నారు. ఒక మందు పాకేలో కొడితే, 200 ఎమ్ ఎల్. డెమెకార్సిన్ కొడితే, రెగులు తగ్గుతుందనే లక్షణం ఇప్పుడు లేకుండా పోయింది. అవి డెమెక్రాన్ లవునో కాదో రైతులకు తెలియదు. వాటిని అమ్మేవారిపై సరైన చర్య తీసుకోకపోవడంవల్ల మార్కెట్‌లో వల్లరులు అసలు వాటికంటే నకిలీవి ఎక్కువై పోయాయి. నకిలీ మందులు చేసే వారిపైన మార్కెట్ చేసే వారిపైన నిర్మొగమాటంగా చర్య తీసుకోవాలని కోరుతున్నాను. యానిమల్ హజ్బెండ్రీ డిపార్టుమెంటు చాలా ముఖ్యమైంది. గేదెలకు గాళ్ళు తెగులు నోటికి కాళ్ళకు వస్తుంది అది పరిమాణం గలైన వ్యాధి దీనికి తప్పనిసరిగా డిపార్టుమెంటు శ్రద్ధ తీసుకుని వాక్సినేషను చేయించాలి. ఎన్నో వేల ఖర్చు చేసి పాడి పశువులు సప్లయి చేస్తున్నాము. వ్యాధి వచ్చినప్పుడు గేదెలకాని లవు కాని పాలు ఇవ్వవు. ఒకవేళ దూడ పాలు త్రాగినప్పటికి 24 గంటలలో చనిపోతుంది. తప్పనిసరిగా వాక్సిన్‌ను డిపార్టుమెంటు ద్వారా తెప్పించి సప్లయి చేయాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. గ్రామాలకు రెండు మైళ్ళ వరకు వెటర్నరీ కాంపౌండర్లు లేకుండా ఉన్నారు. డి. డి. గారిని అడిగితే స్టాఫ్ లేదు అంటున్నారు. మనుష్యులైతే సైకిలు మీదనో మరొక విధంగానో వెళ్ళవచ్చును. పశువులకు వ్యాధి వచ్చిందంటే ఆర్జంటుగా కూడా తీసుకు వెళ్ళడం కష్టం. బిల్డింగు ఇస్తున్నారు. రూ. 100 లలో రూ. 1500 లలో పంచాయతీ నుంచో గ్రామస్థుల నుంచో తీసుకుని ప్రతి గ్రామానికి వెటర్నరీ కాంపౌండరును వేయాలన్నా వేసే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. ప్రజలు ఉత్సాహం చూపించి ముందుకు వచ్చిన చోటనైనా వెటర్నరీ కాంపౌండర్లను ఏర్పాటు చేయాలని మంత్రి గారికి మనవి చేస్తున్నాను. అటవీ శాఖామాత్యులకు ఒకటి చెప్పవలసి ఉంది. ప్లెయిన్ ఏరియాలైన కృష్ణమండ్రి, పెద్దాపురం తాలూకాలలో కూడా చింత వెట్టు తప్ప మిగతా చెట్లకు రిస్ట్రిక్షను పెట్టడం సంబుగా లేదు. రిజర్వ్ ఏరియాలలో కట్టు బట్ట మైన చర్యలు తీసుకుని అడవులు పాడు కాకుండా చూడాలని అక్కడ వర్తించే ప్లెయిన్ ఏరియాలలో పెట్టడం భావ్యం కాదని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ జి. ప్రభాకర రావు (యల్లవరం):—అధ్యక్షా, సహకార శాఖామాత్యులు, వ్యవసాయ శాఖామాత్యులు, అటవీ శాఖామాత్యులు, పశు సంవర్ధన శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్లను నేను మనస్ఫూర్తిగా బలపరుస్తూ, కొన్ని విషయాలు ముఖ్యంగా అటవీ శాఖ గురించి చెప్పదలచుకున్నాను.

వుంటుంది. ఐ.ఎమ్ ఎస్. లోన్స్ హరిజనులకు సరిగా అందేట్లు చూడాలి. కోఆపరేటివ్ సొసైటీల వల్ల పేదలకు ప్రయోజనం కల్గడంలేదు. వున్నవారే సభ్యులు అవుతున్నారు కాని కొత్తవారికి అందులో స్థానం కల్గడంలేదు. మెడ్యూల్డు కాస్టు వారికి ప్రత్యేకంగా సొసైటీలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. వయబుల్ సొసైటీలో ఒక వ్యక్తి డిఫాల్టర్ అయితే డిఫాల్టర్ అయినవాడు వుండడానికి వీలుండదని డి ఆర్. చెపితే ఆయన బదులు ఆయన కొడుకును వేస్తున్నారు. రాయితీలు ఇచ్చాము, 4 పర్సంటు తగ్గించాము అని చెబుతున్నారు. అందరకూ లాభం కలిగే విధంగా తగ్గిస్తే బాగుంటుంది కాని కేవలం పెద్దవారికే లాభం కలిగే విధంగా తగ్గించకూడదు సొసైటీలలో ఎన్ని మార్పులు తీసుకువచ్చినా పేదవారికి లాభం కల్గడంలేదు. ఇప్పుడున్న సొసైటీలను రద్దుచేసి కొత్త మెంబర్లతో, కొత్త సొసైటీలను ఏర్పాటు చేస్తే లాభం కలుగుతుంది. మా చిత్తూరు జిల్లాలో బెల్లం తయారు చేస్తున్నారు కాని మార్కెటు యార్డు లేక చాలా ఇబ్బందిగా వుంటున్నది కనుక అక్కడ మార్కెటు యార్డు ఏర్పాటు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. సిద్దయ్య :—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తున్నాను. ఈ సంవత్సరం చెరుకు పండించిన రైతులు చెరకుకు ధర లేక పండించిన చెరుకును తగలబెడుతున్నారు. గజ్వేల్ తాలూకాలోని ఫ్యాక్టరి తెరవటానికి 2-3 నెలలు పట్టింది. ఇంకోచోటకు తీసుకువెళ్లే పరిస్థితి లేదు కనుక చెరుకును కాలబెట్టుతున్నారు.

ధాన్యానికి సరైన ధర లేకపోవడం వల్ల రైతు అప్పులో పడి ఉన్నాడు. కోఆపరేటివ్స్, ఎల్ ఎమ్ బిలు స్టేటు బ్యాంకులకు రైతులు చాలా రుణపడి వున్నారు. కాబట్టి ధాన్యానికి సరైన ధర యిస్తే రైతులకు లాభదాయకంగా వుంటుంది. అప్పుడు రుణాలు తీర్చుకోవానికి వీలుంటుంది వ్యవసాయ శాఖ మంత్రిగారు దాని గురించి ఆలోచించాలి. రైతులు ధాన్యాన్ని బజార్లోకి తీసుకుపోయినా గిర్నీలకు తీసుకపోయినా తీసుకోవడం లేదు తీసుకున్న అప్పులే కట్టలేకపోతున్నారు. వారికి రోజులు నడవని పరిస్థితి ఏర్పడింది. జయరాములు గారు చెప్పినట్లు దర్వాజలు కూలగొట్టడం, తలెము తలు ఎత్తుకొని పోవడం, నీళ్లు తెచ్చుకునే బకెట్లు ఎత్తుకపోవడం జరుగుతున్నది ఆ విషయం చూడాలి. కోఆపరేటివ్ మినిస్టరుగారిని బలపరుస్తున్నాను. ఇచ్చిన వారికే చాలావరకు రుణాలు యిస్తున్నారు. బండ పడిన బావులకు మినిస్టరు గారు 20 పర్సంటు మాఫీ చేశామంటున్నారు. 50 పర్సంటు మాఫీ చేస్తే బాగుంటుంది. దానివల్ల రైతులు బాగుపడుతారు. దగ్గులు లేని బావులు వుంటున్నాయి. తీసుకున్న డబ్బు సరిపోదు. 50 పర్సంటు యివ్వాలని కోఆపరేటివ్ మినిస్టరు గారిని కోరుతున్నాను. అడవి శాఖ మంత్రిగారికి చెప్పాలి. ఎక్కడ చూచినా అడవులు వున్న చోట్లనే అడవులు పెంచుతున్నారు. మైదాన ప్రాంతాలలో చేకు, తీరుమని తెవ్వకుండా పెంచాలి. మీకు కావలసిన తరంగల్ వుంది. అది ఆలోచించాలని కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు చెబుతున్నాను.

(శ్రీ) కె. గోవిందరావు :— అధ్యక్షా, చాలా మంది వడిలిపెట్టిన ఫిషరీస్ గురించి చెబుతాను. ఈ పద్దు క్రింద నాన్ ప్లాను ఎక్స్‌పెండిచరు 1.52 కోట్లు, ప్లాను క్రింద 5.75 కోట్లు బడ్జెటులో ప్రతిపాదన చేశారు. నిజానికి అది చాలదని మనవి చేస్తున్నాను. మత్స్య పరిశ్రమ ఎంత ప్రధానమైనటువంటిదో మనందరకు తెలుసు. పౌష్టికాహారం సమకూర్చడానికి ఫారిన్ ఎక్స్‌చేంజ్ తెచ్చిపెట్టడానికి ప్రజలకు జీవనోపాధి కల్పించడానికి చాలా ముఖ్యమైనటువంటిది అని వేరే చెప్పనక్కర లేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కూడ యీ పరిశ్రమ గురించి శ్రద్ధ తీసుకోవడం లేదనేది వాస్తవమైనటువంటి విషయం. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు వేయి కిలోమీటర్ల సముద్ర తీరం వుంది. మనకంటే చాలా తక్కువ సముద్ర తీరము కలిగినటువంటి తమిళనాడు, కేరళ మహారాష్ట్రలలో ఎక్కువ అభివృద్ధి చేశారు. ఉదాహరణకు మహారాష్ట్ర తీసుకోండి. 400 కి.మీ. సముద్రతీరం వుంటే 20 ఫిషింగ్ హార్బర్స్ వున్నవి. వేయి కి.మీ. సముద్ర తీరం వున్న మనకు 4 ఫిషింగ్ హార్బర్స్ వున్నవంటే విచారకరమైన విషయం. అత్యవసరంగా మన రాష్ట్రములో మనకు వున్నటువంటి కేటాయింపులు వున్నప్పటికి యింకొక నాలుగు ఫిషింగ్ హార్బర్స్ తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి. అందుకొరకు ప్రభుత్వం కృషి చేయాలి.

రెండవది, ఆంధ్రప్రదేశ్ ఫిషింగ్ కార్పొరేషనుఅనిఒకటి పెట్టారు.అది మెరీన్ ఫిషింగ్ ఇతర్రాతా కొంతఅభివృద్ధిచేయడానికిప్రయత్నంచేస్తున్నట్లుగా ఈ నోటులో వ్రాశారు. విశాఖపట్నం, కాకినాడ రెండు పోర్టులలో ప్రాన్స్ కల్చర్ చేయడం జరుగుతుంది. కోటానకోట్ల రూపాయల ఆదాయం రావలసి వుంది. నిజానికి యీ కార్పొరేషను పెట్టిన తర్వాత మనం అనుకున్న పద్ధతిలో మత్స్య పారిశ్రామికుల యొక్క అభివృద్ధి జరుగుతున్నదా అనేది ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఎందుకంటే పెద్ద రొయ్య కే జి. 90 రూపాయలు యితర దేశాలు కొంటున్నాయి. మన పారిశ్రామికులకు సొసైటి ద్వారా గాని యితర్రాతా గాని కార్పొరేషను ద్వారాగాని 75 రూపాయలు ముడుతున్నాయి. అంటే కే.జి. 15 రూపాయలు నష్టం వస్తున్నది. ఎందువల్ల వస్తున్నదో ప్రభుత్వం ఆలోచన చేసిందా అని సందేహించవలసి వస్తున్నది. విశాఖపట్నానికి జార్జిమేడ్ లాంటి ప్రైవేటు కంపెనీల వారు తమిళనాడు కేరళ నుండి రావడం ప్రాన్స్‌ను కొనే ధరను నిర్ణయించడం జరుగుతున్నది. ధర నిర్ణయించడములో ప్రైవేటు కంపెనీలు ఎందుకు డిక్టేటు చేయాలి? కే.జి. 90 రూపాయల చొప్పున సంపాదించడానికి కార్పొరేషను ఎందుకు ప్రయత్నం చేయకూడదు? మన కార్పొరేషనుకు తమిళనాడు, కేరళలలో వుండే కంపెనీలకు ఏదైనా కొల్యూజన్ వుందా అనేది అర్థం కావడంలేదు, దాని గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలి.

ఇక మెకానైజ్డ్ బోట్సు క్రెడ్ ఫిషర్‌మెన్‌కు యిదివరకు సబ్సిడి యిచ్చి కొనిపించారు. కొత్త జి.ఓ. ప్రకారం మెకానైజ్డ్ బోట్సు అన్ని యిక ముందు 15 పర్సంటు మార్జిన్ మనీ యిచ్చి 80 పర్సంటు యినిస్టిట్యూషనల్ క్రెడిటు 5-30 p. m.

చేస్తాను. యువకుడు, ఉత్సాహవంతుడు అయిన శ్రీ అమరనాథరెడ్డి ఈ సహకార శాఖను చేబట్టి సంవత్సరకాలం అయినా అనేక విధాలైన మార్పులు తీసుకొని వచ్చారు. కాని గత 30 సంవత్సరాలుగా పాతుకొనిపోయిన అనేక అక్రమాలను ఈ రోజు కూడా నిరోధించ లేకుండా పోతున్నాడని మనవి చేస్తున్నాను, ఇందులో ఆడిట్ డిపార్టుమెంటు ఉంది. చాలాచోట్ల డబ్బు తినే సహకార ఆడిట్ డిపార్టుమెంటువారు స్పష్టంగా రిపోర్టులు ఇచ్చినా అధికారులనుంచి కాని అనధికారులనుంచి కాని ఇంతవరకు ఏ మాత్రం డబ్బు రాబట్టారని అడుగుతున్నాను. రాష్ట్ర పురోభివృద్ధికి రూపాయల కొన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగం అయింది. ఉత్తమ ఆదర్శం కోసం ప్రవేశపెట్టిన సహకార రంగాన్ని కలుషితం చేసిన వ్యక్తులమీద ఈనాటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని మంత్రిగారిని అడుగుతున్నాను. ప్రాథమిక సహకార సొసైటిలలో పెయిడ్ సెక్రటరీలను పెట్టారు, అంతవరకు సంతోషం. ఈనాటివరకు గ్రామ స్థాయిలో ఒక కార్యాలయం అనేది సహకార సొసైటీలకు లేదు. అధ్యక్షుల ఇంటిలోనే పుస్తకాలు ఉంటున్నాయి. ఇనస్పెక్షను ఆఫీసరు వచ్చినప్పుడు పుస్తకాలు లేవని అధ్యక్షుడు అంటే తిరిగి వెళ్ళడం జరుగుతున్నది సహకార రంగానికి సంబంధించి సన్నకారు రైతులకు అనేక రాయితీలు ప్రవేశపెట్టారు. ఈ సహకార రంగంలో స్మాల్ ఫార్మర్సు డెవలప్ మెంటు ఏజన్సిలకు అభివృద్ధి చెందిన ప్రాంతాలు కొన్ని అసి బ్యాక్ వర్డు ఏరియాలు కొన్ని అని పెట్టారు సన్నకారు రైతులలో అభివృద్ధి పొందిన ప్రాంతాలలో ఉండేవారు వేరని, బ్యాక్ వర్డు ప్రాంతాలలో ఉండేవారు వేరు అని విచక్షణ చూపిస్తున్నారు. ఎక్కడైనా స్మాల్ ఫార్మర్సు—అభివృద్ధి చెందిన ప్రాంతంలో ఉన్నా, అభివృద్ధి చెందని ప్రాంతంలో ఉన్నా బీదవారే కనుక అటువంటి బేధాభిప్రాయం లేకుండా రాష్ట్రం అంతటా ప్రతి తాలూకాలోను ఈ స్మాల్ ఫార్మర్సు డెవలప్ మెంటు ఏజన్సిని స్థాపించాలని మనవిచేస్తున్నాను. సెంట్రల్ బ్యాంకువారు 10% వాటా ధనాన్ని సన్నకారు రైతుల దగ్గరనుంచి పట్టుకొంటున్నారు. ఈ 10% మీద ఏ విధమైన వడ్డి ఇవ్వడం లేదు. ఈ 10%ను సెంట్రల్ బ్యాంకు అదాయంగా చూసుకొంటున్నాయి. అది మంచి పద్ధతికాదు. ఈ 10%ను వడ్డితో సహా ప్రాథమిక సహకార సంఘాలకు ఇచ్చేట్లు చూడాలని మనవిచేస్తున్నాను. గ్రామగ్రామంలో ప్రాథమిక సహకార సంఘాలకు భవనాలు కట్టించడానికి నిధులు కేటాయించాలని మనవి చేస్తున్నాను.

40 సంవత్సరాలు వ్యవసాయంలో అనుభవం ఉన్నటువంటి వ్యక్తి వ్యవసాయ శాఖామాత్యులుగా ఉన్నారు. వారు అనేక సంస్కరణలు చేసినా ధాన్యం కొనుగోలు విషయంలో కాని పుగాకు కొనుగోలు విషయంలో కాని అనేక ఇబ్బందులు ఉన్నాయి. ధాన్యం కొనుగోలు కాక రైతులు అవస్థలు పడుతున్నారనే విషయం మనకందరికి తెలుసు. బడ్జెటు కేటాయింపులకు ఆదాయం ఎక్కడ నుంచి వస్తుందో చెప్పడం లేదని మాటిమాటికి ప్రతిపక్ష నాయకులు అడుగుతూ కేంద్ర ప్రభుత్వాన్ని వెనుక వేసుకొని రావడం విడ్డూరంగా ఉంది. అది మంచి పద్ధతి కాదు. మనం అంతా ప్రయత్నం చేసి కేంద్ర ప్రభుత్వం కొనేట్లు చూడవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. ఫలానా విధంగా

టాక్సేషను వేస్తే నిధులు వస్తాయని, చాలా తొందర్లో ధాన్యం కొనుగోలు చేయండని చెబితే ప్రతిపక్ష నాయకులకు విజ్ఞత ఉంటుంది రాష్ట్ర వనరులు చూపించకుండా రాష్ట్రప్రభుత్వం కొనలేదని అపనిందల పాలు చేయడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.

ఈ ఎఫ్.సి.ఐ. మధ్యదళారీగా తయారయి రైతు దగ్గర డైరెక్టుగా వడ్లు కొనుగోలు చేయకుండా కేవలం మిల్లర్ల దగ్గర మాత్రం కొని మధ్యదళారీ వ్యాపారంగా రైతుకి రావలసిన ఆదాయాన్ని రానివ్వడంలేదు కాబట్టి ఈ మధ్యదళారీ తనాన్ని తొలగించాలని మనవి చేస్తున్నాను. భూసార పరిరక్షా కేంద్రాలను తాలూకా స్థాయిలో ఏర్పాటు చేయమని అదే విధంగా భూగర్భ జలాల అన్వేషణ కార్యక్రమాన్ని చేపట్టి త్వరితగతిని రిగ్గుల ఏర్పాటు చేయమని మనవి చేస్తూ మా కృష్ణాపట్టణం ఓడరేవును చేపల ఓడరేవుగా మార్చి ఆ పరిశ్రమలో ఉండే పిషర్ మెన్‌కి సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను. 5-30 p.m.

అడవుల డిపార్టుమెంటు గతములో అనేక రకాలుగా చెట్లు పెంచుతామని చెప్పి డబ్బు వృధా వ్యయముచేసిన సంగతి మన అందరికీ తెలుసు. జామాయిల్ చెట్లు అని ఆ చెట్లు అని, ఈ చెట్లు అని చెట్లు కొట్టి వేసి వాడు చెట్లు వేశారు. ఆ చెట్లు ఎక్కడా మొలవలేదు ఆ విధంగా రాష్ట్ర ఆదాయం నష్టమయింది. ఇప్పుడు మరల ఒక పరిణామిక ఏర్పాటు చేసి ప్రతి గ్రామంలో చెట్లు వేస్తాము అని కార్యక్రమానికి వచ్చారు. రేపు పర్సంటు చెట్లు లేనిదే, ఈ ప్రకృతి సంపద లేనిదే ఈ రాష్ట్రము ముందుకు పోదు వర్షం రాదు అని చెబుతున్నారు ఏదో ఒక పరిణామిక మీద సన్నకారు రైతులకు ఏదో ఒక దామాషా పద్ధతిలో వారికి ఇస్తే ఆ రైతులు పెంచుతారు. ఆ సన్నకారు రైతులు పెంచుతారు. ఆ విధంగా బలహీన వర్గాలకు మనం ఉద్యోగం కల్పించినట్లు బలహీన వర్గాలకు ఆదాయం చేకూర్చినట్లు, ఈ చెట్లు పెంచడం కార్యక్రమం రెండూ కార్యక్రమాలు అవుతాయి ఆ విధంగా చేయమని ఫారెస్టు శాఖా మాత్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ వి. సన్యాసినాయుడు (యలమంచిలి):—అధ్యక్షా, మన వ్యవసాయ శాఖ, కోపరేటివ్ శాఖ ఫిషరీస్ శాఖ, అటవిశాఖ పద్దులపై పరిశీలన పెట్టడం జరిగింది ప్రభుత్వం. కాని ప్రజలకు ఎంత మాత్రం ఉపయోగకరంగా లేదు అని మనవి చేస్తున్నాను, వ్యవసాయం దృష్ట్యా చూస్తే మా విశాఖపట్టణం జిల్లా చాల వెనుకబడిన జిల్లా. అందులో ఎలమంచిలి తాలూకా చాల వెనుకబడినటువంటిది. కరువుకి వరదకి అలవాలమైన తాలూకా. మరి అటు ప్రభుత్వం తరపున దీనిని ఏమీ అభివృద్ధి చేయడంలేదు. మోడల్ ఫారమ్ ఏదైన పెట్టి కరువు ప్రాంతంలో పొలాలను ఎలాగ ఆదుకోవాలి, వరద ప్రాంతంలో పొలాలను ఎలాగ ఆదుకోవాలి సలహాలు ఏమైనా డిపార్టుమెంటు వారు ఇచ్చి రైతులకు ఏమైన దారి చూపిస్తున్నారా అంటే ఏ విధమైన చర్య లేదు. పైగా ఇక్కడ మారుమూల ఫారమ్‌లోనే ఎప్పుడో విత్తనాలు తయారి కేంద్రాలు పెట్టారు. విత్తనాలు తయారు అయినటువంటి ఆరు సంవత్సరాలకు విశాఖపట్టణానికి వస్తాయి.

నారింజ, నిమ్మ, బత్తాయి, పుల్లదబ్బ, సపోటా, ఏసర వగైరా ఫూట్స్ లేవండి. ఐనప్పటికి They will not come under the category of forest produce. So, if they impose Forest Transit Rules upon such garden produce the ordinary people especialy Agriculturists and Agricultural coolies will be badly undone. I therefore request the Honourable Forest Minister to see that the forest Transit Rules system may, not be imposed specially on Agricultural produce viz., Orange Batavia Panasa etc. అందుచేత ఎవరుకూడా గుమ్లుపెట్టే కోడిని కోసుకోరు. కాచే చెట్టును ఎవరు కూడా చంపుకోరు. అక్కడ కేవలం రెండు మూడు లతల ఎకరాలలో ఉంటుంది. అందులో రెండువేల ఎకరాలలో వెయ్యి ఎకరాలు ఫారెస్టు కాలుకు ఇచ్చారు. అక్కడ ఫారెస్టులో ఒక గార్డు, ఒక రేంజరు ఉన్నారు. ఒక వెయ్యి ఎకరాలకు ఇంతమంది సేఫ్‌గార్డు చేస్తుంటే వారి లష్టి పోతుంది అంటే అర్థంలేదు. అసలు అక్కడ చెట్లేలేవు ఇదిమాత్రం అక్కడ విధించడానికి వీలులేదని మనవి చేస్తున్నాను.

5-40 p.m. (శ్రీ బి. నారాయణస్వామి (కొక్కలి) :-అధ్యక్షా, వ్యవసాయ, సహకార, ఆటవీ శాఖా మాత్యులు పరిశీలనకై పెట్టిన డిమాండ్సుపైన నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. నేను గత సంవత్సరంలో కూడా కొన్ని సూచనలు చేసి ఉన్నాను. కానీ అవి ఒకటికూడా అమలులోకి రాలేదు, సరికదా కనీసం ఆలోచనలో కూడా లేకుండా పోయాయి. ఆ సూచనలు మళ్ళీ ఒకసారి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. పంటల భీమా పథకం, పశువుల భీమా పథకం చాలా ముఖ్యమైనటువంటివి. పొలాలలో పనిచేస్తున్నప్పుడు తమ విధి నిర్వహణలో చనిపోయిన పశువులకు గానీ, కార్మికులకు గానీ ఏవిధమైన సహాయం దొరకడం లేదు. వాళ్ళు ఏ పాము వాతో, ఎలుగ్గొడ్డు వాతో, పులి వాతో పడి చచ్చిపోయిన పరిస్థితులు కూడా ఉన్నాయి. అటువంటి వాటికి ప్రభుత్వం తరపున ఏ సహాయం లేకుండా పోతున్నది. వారికి ఏదో ఒక విధమైన సహాయం అందించవలసిన కనీస బాధ్యత ఉంది. ప్రభుత్వోద్యోగాలలో పనిచేస్తున్నవారికి, కార్మాగారాలలో పనిచేస్తున్నవారికి విధి నిర్వహణలో చచ్చిపోయినప్పుడు వారికి ప్రభుత్వము తరపున తప్పకుండా ఒకవిధమైన సహాయం చేస్తున్నాము. అలాగే వీరికి కూడా ఎందుకు ఇవ్వకూడదు? ఒకవైపు నుండి వ్యవసాయంలో రాడికల్ ఛేంజెస్ ద్వారా అధికోత్పత్తి సాధిస్తాము. దానికి అవసరమైనటువంటి కార్యక్రమాలు పొందుపరుస్తాము అంటున్నారు. ముఖ్యంగా వ్యవసాయంలో అధికోత్పత్తి సాధించాలనే ఉద్దేశం ఉంటే తప్పనిసరిగా దానికి కావలసిన వీరు కూడా అభివృద్ధి

చేయాలి. రైతులకు నీరు కూడా సమృద్ధిగా అందివ్వవలసిన అవసరం ఉంది. కొన్ని ప్రాంతాలలో జలాధారాలు లేనిచోట్ల, భూమి లోపల జలాలు బయటికి తీసి గొట్టపు బావుల ద్వారా వ్యవసాయానికి సరైన ఆధారాలు ఇవ్వవలసిన అవసరం ఉంది. శ్రీకాకుళం జిల్లాలో ఈనాటికి కూడా ఈ రెండూ లేక ఉన్నటువంటి పరిస్థితిలో రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వడం జరుగుతున్నది. ఈ పంటలు పోయినందువల్ల వారు ఆ రుణాలు తీర్చలేనటువంటి పరిస్థితిలో బాధపడుతూ బాకీలు పెడుతున్నారు. వ్యవసాయదార్లు గిట్టుబాటు ధర లేక, వేసిన పంటలు ఫెయిల్ అయిపోయి, వ్యవసాయాన్ని విడిచిపెట్టి, పట్టణాలకు పరుగులు పోవడంవల్ల నిరుద్యోగుల సంఖ్య చాలా పెద్దఎత్తున పెరిగిపోయింది

సహకార శాఖకు సంబంధించినంతవరకు వైబుల్ యూనిట్స్ అనే పెట్టారు. ఇవి పెట్టడం అవసరమని మొదట్లో భావించాము. ఇప్పటికి కొన్ని ప్రాంతాలలో అవసరంగానే ఉన్నాయి. కానీ ఆ వైబుల్ యూనిట్స్ ప్రారంభించినప్పుడు మాత్రం ఆ బైఫర్‌కేట్ సొసైటీస్‌గా చేసినప్పుడు కొంత రాజకీయమైనటువంటి విధానం దృష్టిలో పెట్టుకొని కొన్ని ప్రాంతాలలో జరిగిన విషయాలు ఉన్నాయి. తప్పనిసరిగా వాటిమీద ఇప్పటికి రివర్‌కషన్స్ ఉన్నాయి. ఆ సొసైటీస్ తప్పకుండా చెడిపోవడానికి తగినటువంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. అట్లాంటి సొసైటీస్‌ను తప్పనిసరిగా బైఫర్‌కేట్ చేసి సరైనటువంటి ఆర్గనైజేషన్ పెట్టమని కోరుతున్నాను. ల్యాండ్ మార్కెటింగ్ సొసైటీస్ ద్వారా ఇచ్చే రుణాలు సక్రమంగా చెందడం లేదు ల్యాండ్ మార్కెటింగ్ బ్యాంకులు పూర్తిగా కరప్షన్‌లో ఉన్నాయి. ఈ సంవత్సరం దరఖాస్తు పెడితే 8 సంవత్సరాల తరువాత గానీ రైతుకు లోన్ దొరకడంలేదు. దొరికినా సక్రమమైన పద్ధతిలో దొరకడు లేదు. ఎస్.ఎఫ్.డి.ఎ. లోన్ను గ్రామీణ బ్యాంకులకు మొదలైన వాటికి అప్పగించేకంటే ఆ ఎస్.ఎఫ్.డి.ఎ. లోన్ను సెంట్రల్ బ్యాంకు ద్వారా, ప్రాథమిక కోపరేటివ్ సొసైటీల ద్వారా సన్నకారు రైతాంగానికి అందచేయాలని కోరుతున్నాను. ఈనాడు రైతులకు బకాయి పెట్టకుండా మార్కెట్లలో రేటు లేదు కాబట్టి ధాన్యానికి గోదాములమీద లోన్ను పుచ్చుకొని, ఆ లోన్ను తీర్మానం చేసుకొని, తిరిగి వారికి లోన్ను ఇచ్చి ఆ గోదాములు వారికి ఇప్పించేవిధంగా అవకాశం కల్పించమని కోరుకున్నాను. సముద్ర ప్రాంతంలో ఫిషరీస్ డెవలప్‌మెంట్ అని పెడుతూ సరుగుడు తోటలు ప్రారంభిస్తున్నారు. కోట్లాది డబ్బు ఖర్చుపెడుతున్నారు. అక్కడ ఎంతవరకు అమలు అయింది అనేది సరైన ప్రభుత్వ అజమాయిషీ లేదు. అక్కడఉన్న ఒక్క ఫారెస్టు రేంజర్ ప్రతి సంవత్సరానికి కనీసమైనటువంటి ఆదాయం లక్షా 50 వేల రూపాయలు. రోజంతా కష్టపడి పనిచేస్తున్న కూలీవారికి ఇస్తున్న డబ్బు రు. 2.75 మాత్రమే, 8 గంటలు పని చేయించుకొని. దాని గురించి ఎన్నో రకాలు అడిగితే వాళ్ళ మీద మీరు వేసిన మొక్కలు నలిపివేస్తున్నారు అని చెప్పి గ్రామాలలో సముద్ర ప్రాంతంలో నివసిస్తున్న మత్స్య పారిశ్రామికుల మీద కేసులు పెడుతున్నారు. వాళ్ళు వలలు ఎండేసుకోడానికి గ్రామానికి సముద్రానికి మధ్య కొంత స్థలం అవసరం. వాళ్ళు సముద్రం నుంచి వలలు తీసుకువచ్చిన వెంటనే వాటిని ఎండెయ్యాలి. ఆ స్థలం

విడిచి పెట్టకుండా భాళీ లేకుండా మొక్కలు నాటుతున్నారు. ఆ మొక్కలు అభివృద్ధి కూడా చెందక ముందే వాళ్ళు పీకేస్తున్నారని వాళ్ల మీద కేసులు పెడుతున్నారు. ఆ శాఖకు ముఖ్యమైనా నేనేది ఉన్నట్లయితే సరైన చర్య తీసుకోవాలి కోరుతున్నాను.

శ్రీ వి. బి. తిరుమలయ్య (విశాఖపట్నం) :—అధ్యక్షా, సహకార మాత్యులు, పంచాయతీరాజ్ మాత్యులు, పశుసంవర్ధక శాఖామాత్యులు, ఇంగ్లాండ్ మాత్యులు ప్రవేశపెట్టిన బడ్జటును నేను బలపరుస్తూ కొన్ని సమస్యలు మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. కోపరేటివ్ శాఖలో తాలూకాలలో ఎంతో అన్యాయం జరుగుతున్నది. ఎంత నీచంగా ప్రవర్తిస్తున్నారో చెప్పడానికి వీలు లేదు. విశాఖపట్నం తాలూకాలో ఒక సెల్ ఆఫీసరు ముసల్మానను వేస్తే ఆయన దొంగలాగా పోయి పట్టపగలు తాళాలు ఇరగగొట్టి, ఇంటిలో జొర్రి, కుండలు, బిందెలు, వెండి, బంగారం ఉంటే ఎత్తుకొని పచ్చి రసీదులు కూడా ఇవ్వకుండా ఉంటున్నాడు. తలుపులు పీక్కువస్తే ఎంత అప్పు తీరుతుంది ఆలోచించండి. మంచినీళ్ళు తాగే గ్లాసులు, కడవలు కూడా తీసుకు వచ్చి బజారులో పెట్టి బేయిజత్తు చేసుకుంటే ఈ ప్రభుత్వం చూస్తూ పూరుకుంటున్నదా? మీరు పోయి ముఖ్యమంత్రికి చెప్పుకోండి. కోపరేటివ్ మంత్రికి చెప్పుకోండి అని అతను అంటూ ఉంటే ఇది మన ప్రభుత్వానికి ఎంత సిగ్గుచేటు అని మనవి చేస్తున్నాను. పల్లెలలో దొంగలాగా పోయి తాళాలు ఇరగగొట్టి సామాన్లు పట్టుకుపోతున్నాడు. మన రూల్సులో కరంటు మోటారు తీసుకురాకూడదని, ఆయిల్ ఇంజన్ తీసుకురాకూడదని, రెండు ఎద్దులు ఉంటే ఒక ఎద్దును తీసుకురాకూడదని ఉన్న తరువాత మీరు ఇచ్చిన భూములను హరాజీ పెట్టండి పెట్టుకుంటే కానీ ఇళ్ళలో దూరి కుండలు కూడా తీసుకువచ్చిన సంఘటనలు ఉన్నాయి. కావాలంటే నేను రుజువు చేస్తాను. కోపరేటివ్ మంత్రి వాణ్ణి వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయాలి. శివరాత్రి పండక్కని ఆడపిల్లలను ఇంటికి తీసుకువస్తే ఆ పిల్ల మెడలో నాను, పుస్తెలు కూడా తెంపి తీసుకపోయారు. నేను ఎమీ తీసుకు రాలేదని పోలీసులకు ఆరోపణ ఇచ్చాడు. ఇంత అన్యాయం జరుగుతూ ఉంటే, వాడు దొంగతనం చేసి సంపాదించుకుంటూ ఉంటే ఈ ప్రభుత్వం ఎట్లా చూస్తూన్నది. ఇళ్ల తలుపులు తీసిన తరువాత ఇళ్లగతి ఏమి కావాలి? ఇళ్ళు ఎవరు చూడాలి? ప్రభుత్వం అప్పు తీరుతుందా? రెండు తలుపులు తీస్తే? దానిని ఆలోచన చేసి ఫర్టైన పద్ధతిలో వారం రోజులలో దానిని అరికట్టకపోతే అది పెద్ద సమస్య అవుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరశర్మ (ఇచ్ఛాపురం):—అధ్యక్షా, ఫిషరీస్ డెవలప్‌మెంట్లో మా ఇచ్ఛాపురం ఏరియాలో చాలా గ్రామాలు ఉన్నాయి. వాళ్లకు పెద్ద పడవలు ఉంటాయి. ఆ పడవకు కనీసం 5 వేల లోన్ కావాలి. కాని ప్రభుత్వం ఆ లోను ఇవ్వవంటున్నారు. వాళ్ళు ప్రయివేటు వ్యక్తుల దగ్గిర 5 వేలు తీసుకొని వచ్చి ఆ సంవత్సరము పడిన చేపలు వాయిదాకు అందానికి యిస్తున్నారు.

అ ఫాయిదా ఏమిటంటే కనీసం ఒక 20 కేజీల చేపలు ఒక ఐదారు రూపాయలకే మామూలు అని పెట్టుకొని ఆ మామూలు ప్రకారం ఆ చేపలు అస్నీ ఇచ్చే సరికి వారికి దినభత్యము కూడా గిడవదు. అలాంటి పరిస్థితులలో ఈ పెద్ద వలలు ఉన్న ప్రతి వారికి ఒక రు. 5 వేలు చొప్పున ప్రభుత్వము లోన్సు ఇపిస్తే వారు బాగా అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుంది. 5.50 p. m

మాకు ఇచ్ఛాపురములో బాహుదా నది అని ఒకటి ఉంది. ఆ నది కనీసం ఏడు వేల ఎకరాలకు పారుబడి ఇస్తు ది. 15 సంవత్సరాల క్రిందం బిస్సా వారు దీని మీద అడ్డముగా ఒక కట్ట కట్టేశారు. 15 సంవత్సరాల నుంచి ఈ సంవత్సరం మినహా ఈ 15 సంవత్సరాలలో ఈ 7 వేల ఎకరాలలో పంట పండలేదు. కాని దానిపైన వ్యవసాయానికి మరి డబుల్ ఎసెస్‌మెంటు అనేది ఒకటి నిర్ణయించడం వల్ల అక్కడ పంట పండినా పండకపోయినా డబుల్ ఎసెస్‌మెంటు కలక్టు చేస్తున్నందువల్ల ముఖ్యముగా రెండు, మూడు ఎకరాలు ఉన్న రైతులు ఈ 10 సంవత్సరాలలో 8 ఎకరాల ఉన్నవారు అప్పుడే 2 ఎకరాలు అమ్ముకోవడం జరిగింది. ఇంక మిగిలిన ఒక్క ఎకరమూ కూడా ఈ సంవత్సరము అమ్మే పరిస్థితిలో ఉన్నారు. ఈ వ్యవసాయం వల్ల వారు చాలా నష్టపడుతున్నారు. అందుచేత సన్నకారు రైతులకు అయినా ఈ డబుల్ ఎసెస్‌మెంటు అనేది లేకుండా చేస్తే చాలా బాగుంటుందని చెప్పి నేను విన్నవిస్తున్నాను.

రివాల్వింగు క్రెడిట్ మా శ్రీకాకుళం జిల్లాలో ఎక్కడా లేదు. ఒక ఒక బ్రాంచి ఓపెన్ చేశారు. మన కోపరేటివ్ మినిస్టరు గారికి ఆ విషయం చాలా సార్లు తెలియచేయడం జరిగింది. గొరివెంకలో ఒక బ్రాంచి ఓపెన్‌చేశారు. అక్కడ 22 మైళ్ళ పొడవు 22 మైళ్ళ వెడల్పు కలిగిన కొబ్బరి తోటలు ఉన్నాయి. అక్కడి రైతులు వ్యాపారస్తుల చేతిలోపడి కొబ్బరి కాయలు అమ్ముకోవడములో నూటికి నలభై రూపాయలు నష్టపడుతున్నారని చెప్పి నేను చాలా ఆందోళన చేస్తే ఒక బ్రాంచి గొరివంకలో ఓపెన్ చేశారు. రెండు సంవత్సరములు అయిన ప్పటికి దానికి రివాల్వింగు క్రెడిట్ కాని ఏమీ కాని సప్లయిచేయకుండా డిపాజిట్ తోటే నడిపిస్తున్నారు అక్కడ సుమారు 22 మైళ్ల పొడవు, 22 మైళ్ళ వెడల్పు కలిగిన కొబ్బరి తోటలను సంబంధించి సుమారు రెండు వేలమంది కొబ్బరి రైతులకు ఉపకారము చేస్తారని చెప్పి ఆశిస్తూ ఇంతటితో శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. రంగారావు (బందరు) :—అధ్యక్షా, ఈ ప్రభుత్వములో ఒకేసారి ఎక్కువ డిమాండ్సు పెట్టి మాట్లాడమంటున్నారు. అధ్యక్షుల వారు చైము కుదిస్తారు. అందువల్ల మరి రైతు సమస్యల గురించి అనేకమైనటువంటి సమస్యలను బాగా వివరంగా విపులీకరించి చెప్పారు, ఏమయినా మరి ఈ ప్రభుత్వం బీద వారి ప్రభుత్వమా అంటే కాదు, రైతు ప్రభుత్వమా అంటే అది తెలియడం లేదు. ఇప్పుడు ఉన్న పరిస్థితి ఆ విధంగా ఉంది అందుచేత ముఖ్యముగా ఒక్కటి మటుకు ఇందులో లోపము కేవలం ఈ ప్రభుత్వములోనే అని కాదు. మనము చేసేటటువంటి పరిపాలనలో ఆత్మవిమర్శ చేసుకొని ఎవరో ఒకరు ఒక్క

రోజున దీనిని ప్రారంభించకపోతే ఈ దేశానికి మోక్షము లేదు. ఇంతమంది పరిపాలకులు మనము ఉండి, తగిన సిబ్బంది ఉండి, దేశములో అన్ని వనరులు ఉండి ఏ ఒక్క పరిశ్రమ చూసుకున్నా, రైతు పరిస్థితి చూచినా, ఎక్కడ చూసినా ఎవరిని చూసినా, ఏ డిపార్టుమెంటు చూసినా బాగోలేదు అనేటటువంటి మాట తప్పితే ఈ రంగము హేపీగా ఉంది అభివృద్ధి చెందింది అని చెప్పుకోడానికి మనకు ధైర్యము కాని, సాహసము కాని లేక అటువంటి విషయము కనిపించడము లేదు ఒక విషయము చెపుతాను సహకార రంగము తీసుకుందాము ఈ సహకార రంగములో ఆంధ్ర దేశములో ఉన్నటువంటి ఆర్.సి.యస్. గారు ఉత్తమమైన ఆఫీసరు. ఆయనకు చాలా మంచి పేరు ఉంది. అటువంటి నిక్కచ్చి ఆఫీసరు ఉండగా, అదే విధంగా సహకార శాఖ మంత్రిగారు చాలా యువకులు, మంచి అభిప్రాయాలు కలవారు ఉన్నారు. దేశములో మహా విప్లవము తీసుకురావాలన్న కోరిక ఉంది. మరి అటువంటి అభిప్రాయము ఉన్నటువంటి మంత్రిగారు ఉండగా, మంచి ఆనెస్టు ఆఫీసరు ఉండగా జరిగేది ఏమిటి? ఎక్కడ ఉంది ఈ లోపము అనేది ఎందుకు ఆలోచనకు రాదని నేను అడుగుతున్నాను. మీరు చూడండి, సహకార రంగములో ఇతర దేశాలు మంచి అభివృద్ధిని సాధించాయి. మరి ఇక్కడ మనము ఎందుకు ఈ రంగములో ఫెయిల్ అవుతున్నాము అనేటటువంటి దృక్పథం మనము తీసుకోవాలి. అటువంటి ఆలోచన లేకుండా ఉంటే మనము ఎప్పుడూ బాగుపడడానికి వీలులేదు. నిజముగా ఈ రోజు సహకార రంగము తీసుకుంటే ఇంతకంటె మంచి మంత్రికాని, ఇంత కంటె మంచి ఆర్.సియస్ ఇంతకు ముందు ఉన్నారా, బహుశా ఇక ముందు వస్తారా అనుకుంటే నేను నమ్మడం లేదు. నిజముగా ఆయన చాలా యువకుడు. చాలా మార్పులు తీసుకురావాలనే పట్టుదలతో ఉన్నటువంటి ఆనెస్టు ఆఫీసరు మనకు ఉన్నారు. అటువంటప్పుడు, ఈ వేళ దానికి ఉన్న దుస్థితి ఏమిటి? నేను చెపుతాను. దయచేసి యువకులైనటువంటి సహకార శాఖా మాత్యులు గమనించాలని కోరుతున్నాను. ఆయన నిజముగా విప్లవవాది. రైతుకు సంబంధించి సొసైటీలలో మార్పులు తీసుకురావాలని, సహకార రంగాన్ని అభివృద్ధి చేయాలనే కోర్కె ఉంది. దానిలో నూటికి నూరు పాళ్లు ఆయనను మేము అభినందిస్తాము. ఇంతవరకు ఆంధ్ర దేశములో పెట్టినటువంటి కోపరేటివ్ స్టోర్సులు లేదా సూపర్ బజార్లు ఎందుకుగాను మొత్తముగా ఇంత నష్టపడుతున్నాయి. ఈ కోటానుకోట్ల రూపాయలు ఎందుకు దుర్వినియోగం జరిగింది. దీనికి ఏదయినా విధానంగురించి ఆలోచించమంటున్నాను. జరిగినవి మేము అంటున్నాము మీరూ అంటున్నారు. అలా చెప్పుకుంటూనే పోతున్నాము. దానిని ఆపడానికి ఉన్న మార్గము ఏమిటి? అది మనకు కావాలి. కోటానకోట్ల రూపాయలు నష్టపడుతూ ఉంటే దేశము ఏ విధంగా బాగుపడుతుంది. ఈ రోజున ఈ సహకార రంగములో ఎన్ని మిల్లులు ఉన్నాయి ఈ రోజున అవ్వీ పని చేస్తున్నాయా, చేయకపోతే దానికి కారణం ఏమిటి? వాటిని ఏవిధంగా పని చేయించాలి. అటువంటి ప్లాన్ ఏమయినా వారి దగ్గర ఉందా, వారు ఎన్నడైనా వెళ్ళి ఎన్ని చూశారు. ఎన్నిటిని విచారణలో పెట్టారు, ఎన్ని

ఏ విధంగా నష్టపడి ఉన్నాయి. ఎన్ని కోట్లు వాటి మీద పెట్టుబడి పెట్టాము. ఈ పెట్టుబడి పెట్టినది ఎందుకు వృధా అవుతున్నది దీనికి మూల కారణం ఏమిటి? దీనిని ఆలోచించండి. వ్యక్తులను ధూషిస్తే ప్రయోజనంలేదు. మన విధానములో ఎక్కడో లోపము ఉంది. ఈ లోపము ఉండడం వల్లనే ఈ కోటానుకోట్ల రూపాయలు నష్టపడిపోతున్నాము. నాకు తెలిసినంతవరకు సహకారరంగములో ఎన్నో వేల రూపాయలు తిన్నవాడు కూడా తప్పకు పోతున్నాడు. ఎక్కడ ఉంది. ఈ లోపం? ఈ లోపాన్ని సరిచేయడానికి ప్రయత్నించండి వ్యక్తిగత ముగా నేను కాని, వారుకాని. ఇంకొకరు కాని దేశాన్ని ఎల్లకాలము పాలించలేము. మనము పని చేస్తాము అంటే కాదు. మనము చేసే విధానం. మనము తీసుకున్న స్టాండు అది నడపాలి ఆ విధానములో మార్పుకావాలి. ఆ విధానములో వాడు చిక్కుకు పోవాలే తప్ప వ్యక్తిగా చేస్తాము. వ్యక్తిగా రక్షిస్తాము అంటే దేశాన్ని ఏ వ్యక్తి కూడా రక్షించలేదు. ఈ రోజున ఏన్నో లక్షలు, కోట్లు తిన్న ఆఫీసర్ల మీద ఏమి చర్య తీసుకున్నారు? వారు ఎందుకు తప్పుకుపోతున్నారు? అదే విధంగా ప్రెసిడెంట్సుగా ఉన్న నాన్ ఆఫీషియల్స్ అనేక కోట్ల రూపాయలు తింటే వారి మీద ఎటను తీసుకున్నది ఏమిటి? ఇంతవరకు ఏ ఒక్కరు ఆయినా జైలుకు పెళ్ళారా ఏ ఉద్యోగికి అయినా ఉద్యోగము పోయిందా? ఇప్పటికీ ఆ పని మానేశారా? ఇది ఎందుకు జరుగుతోందో ఆలోచించండని నేను హృదయపూర్వకంగా కోరుతున్నాను ఈ నాడు కోటానుకోట్లు ఈ సహకార రంగములో వృధా అయిపోతున్నది. అనేక మిల్లులకు కోట్ల రూపాయలు మనము ఖర్చు పెడుతూ ఉంటే ఎన్ని మిల్లులు పడుకొని పని చేయడంలేదు? ఎందుకుగాను పని చేయడంలేదు. అదే విధంగా, ఇంకొకటి కూడా నేను మనవి చేస్తున్నాను. క్రిందటి సారి కూడా అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చాను. ప్రశ్నోత్తరాల సమయంలో సహకార శాఖామాత్యులు నాకు సమాధానం చెప్పారు. పామర్రు ప్రవృత్తి ఉత్పత్తి సంఘము మేనేజరు గురించి వారు చెప్పారు. అతని మీద కమిటి యాక్షన్? అతనిని మీరు ఏమి చేయగలిగారు? అదే విధంగా భట్లపెనుమర్రులో ఒక సంఘం వున్నది. అక్కడ కోటి రూపాయలు కలిగిన రైస్ మిల్ దివాళా తీసి పడుకున్నది. గొడౌన్స్ ఉన్నాయి. ఎన్నో కోట్ల రూపాయలు దానిమీద ఖర్చు పెట్టినవి. అతనిని సస్పెండ్ చేసి కేసు విచారణ చేయకుండా అది ఏమి అయినది తెలియకుండా అతనికి ఉద్యోగం ఇచ్చారు. ఆ సెక్రటరీకి ఉద్యోగం ఇచ్చారు. ఏ రూల్ ప్రకారంగా ఇచ్చారు? దీనిని ఏ విధంగా బాగు చేస్తారు? మీరు విధానం మార్చడానికి ప్రయత్నం చేయండి. బ్రిటిష్ వారు అనుసరించిన విధానాన్ని అనుసరించుకుంటూ, సవరణ చేసుకోకుండా పోతే తినేస్తారు. ఈ దేశాన్ని ఏ విధంగా కూడ బాగు చేయడానికి వీలు లేదు. సైహా చూడండి, రష్యా చూడండి. కోఆపరేటివ్ సిస్టమ్ ఎంత బాగా ఉన్నది? బాగా పని చేస్తున్నది. ఆ దేశం అభివృద్ధి చెందినది. మనం ఎందుకు అభివృద్ధి చెందలేక పోతున్నాము? ఈ లోపం ఏమిటి? ఈ మూల సిద్ధాంతాన్ని కనుగొనవలసిందిగా మనవి చేస్తున్నాను. ఈ కోఆపరేటివ్స్‌లో అనేక మంది రైతులకు ఋణాలు 6.00 p.m.

ఇచ్చారు. బుణాలు ఇచ్చినప్పుడే లోపాలు ఉన్నాయి. లోపాలు ఎందుకు ఉన్నాయి అంటే—నాన్ అఫిషియల్, అఫిషియల్ అట్లా ఉంచండి. ఎప్పటికప్పుడు చేంజెస్ జరిగితే తప్ప సరిగా నడవదు. తమ స్వంత ఎస్టేట్‌గా పరిపాలనా వారికి స్వాధీన పరచినట్లయితే ఆఫీసర్స్ చెడిపోతారు. నాన్ అఫిషియల్స్ కూడ తినేయడానికి ప్రారంభిస్తారు. ఎలక్షన్స్ జరిగి ఎంత కాలం అయింది? తమ స్వంత ఎస్టేట్ లాగా వారు భోజనాలు చేస్తున్నారు. ఎంత తొందరగా సమస్యను తేల్చి ఎలక్షన్స్ జరిపి ఎలక్టెడ్ బాడీ తీసుకువస్తే అంత మంచిగా ఉంటుంది. బాగా ఉంటుందని సలహా చెపుతున్నాను.

ఇంకొకటి కూడ మనవి చేస్తాను. మత్స్య పారిశ్రామికుల గురించి మన వారందరు మాట్లాడారు. 1000 కిలో మీటర్స్ ఉన్న కోస్టల్ ఏరియాకు ఎన్ని హార్బర్స్ పని చేస్తున్నాయి. మనకు వచ్చే సహకారం ఎంత? ఇందుకుగాను మనం వెనకబడి ఉన్నాము? ఏవిధంగా ఈ దేశంలో ఉన్న దారిద్ర్యాన్ని తుడిచిపెట్టగలము? ఆలోచన చేయండి. ఏ వని తీసుకొన్నా నిర్దుష్టమైన కార్యక్రమాన్ని రూపొందించుకొని, పర్యవేక్షణ లోపం లేకుండా చేస్తే తప్ప జరగదు. మచిలీపట్టణం. దాని పేరే మచిలీపట్టణం. ఒకప్పుడు చాల ప్రసిద్ధిచెందిన పట్టణం. ఇంతకముందు గాని, ఇప్పుడు గాని ఫిషరీస్ హార్బరు పెట్టాలనే దృష్టి మన ప్రభుత్వానికి రాలేదు. ఇంతకంటె విచారపడవలసిన విషయం వేరే లేదు. ఈ ప్రభుత్వం ఎక్కడ ఆలోచిస్తున్నది, ఏవిధంగా ఆలోచన చేస్తున్నది అని తలచుకొన్నప్పుడు ఏదో అక్కడ కూర్చుని ఏది జ్ఞాపకం వస్తే అది వ్రాస్తున్నారు తప్ప ప్రాక్టికల్‌గా ఎక్కడ అవసరం, ఎక్కడ పారిశ్రామికులు ఉన్నారు, ఎక్కడ ఏ పారిశ్రామికులు నివసిస్తున్నారు, ఎక్కడ ఏది చేస్తే ప్రయోజనం అని ఆలోచన ఆ సూచనలలో లేదని చెప్పాల్సి వచ్చినందుకు చింతిస్తున్నాను. ఈ రోజున ఉన్న మంత్రులు సౌమ్యులు. వారు చాల పెద్ద మనిషి వారికి మనవి చేస్తున్నాను. మచిలీపట్టణంలో ఫిషరీస్ హార్బర్ లేకపోవడం ఆంధ్రదేశానికి ఎంత చిన్నతనమో ఆలోచన చేయమని మనవి చేస్తున్నాను. ఈ రోజుకు కూడ అన్ని హార్బర్స్‌లో కంటే మచిలీపట్టణంలో ఉన్న మత్స్య పారిశ్రామికులలో టెక్నికల్‌గా అన్ని రంగాలలో నైపుణ్యం కలిగిన శక్తివంతులైన వర్కర్స్ ఉన్నారు. నాలుగువేల మంది ఒకే ప్రాంతంలో సముద్రానికి అనుకొని వున్న స్థలంలో ఉండి జీవిస్తున్నారు. అటువంటి వారికి ప్రోత్సాహం ఇవ్వడం కోసం మీరు అక్కడ హార్బరును ప్రసాదించవలసిందిగా కోరుతున్నాను. రెండు హార్బర్స్ పని చేస్తున్నాయి. కాకినాడ, విశాఖపట్టణం. 1000 కి.మీ ఏరియాలో రెండు హార్బర్స్ పెట్టుకొన్నాము. 400, 500 కి మీ ఏరియా ఉన్న వారు 10 హార్బర్స్ పెట్టుకొని వారు అభివృద్ధి చెందారు. వారు ఎందుకు అభివృద్ధి చెందారు? మనం ఎందుకు అభివృద్ధి చెందలేకపోతున్నామో ఊహించడానికి వీలు లేకుండా వున్నది. మత్స్య పారిశ్రామికుల విషయంలో శ్రద్ధ తీసుకొని ఫిషరీస్ హార్బర్ వచ్చేటట్లు ప్లాన్ చేయాలని మనవి చేస్తున్నాను. ఆ విధంగా చేసుకొని మనం ఆదాయాన్ని పెంచుకోగలిగినట్లయితే దారిద్ర్యాన్ని ఇంకో రూపంలో తీర్చలేము. ఇంకో విధంగా

సంపద పొందలేము అని మనవి చేస్తున్నాను. దానిలో లోపాలు కూడ మనవి చేస్తాను. నేను ఎప్పుడుచెప్పినా నా అభిప్రాయం ఒకే మాదిరిగా వున్నది. కొంతమందికి పడవలు కట్టమనికి అప్పులు యిస్తున్నారు. ఒక్కొక్కపడవకు 7 లక్షల రూపాయలు సెంట్రల్ గవర్నమెంటు నుంచి అప్పులు తీసుకువచ్చారు. ఎవరైతే నిజంగా మత్స్యపారిశ్రామికులు దానిని ఉపయోగించుకుంటారో వారు వాటిని నడుపుతున్నారు. ఎవరైతే నాన్-బోటి వారు పలుకుబడి ఉపయోగించుకొని లేక్ క్రింద లక్షల లక్షల రూపాయలు తెచ్చుకొన్నారో వారు ఈ రోజుకు కూడ ఆ పడవలు పూర్తి చేయడం లేదు గవర్నమెంట్ ఏమి చేస్తున్నది? వారి మీద ఎందుకు యాక్షన్ తీసుకోరు? ఇచ్చివేయడమే తప్ప పుచ్చుకొనేదానికి పర్యవేక్షణ, అన్వేషణ మన ఆంధ్ర గవర్నమెంటులో లేదని చెప్పడానికి చింతిస్తున్నాను. ఆ పదవిలో ఉన్నంతకాలం మీ స్వంత ఎస్టేట్ అని భావించి మనిషి మీ మనిషి అని అనుకొన్నప్పుడే మీరు పరిపాలన సవ్యంగా చేయగలరు తప్ప కాగితాల మీద పాస్ చేసి పడలివేస్తే లక్షల లక్షల రూపాయలు వృధా అయి పోతున్నాయి. ఆ విధంగా మత్స్యపారిశ్రామికుల సొమ్ము ఎవరికి దక్కాలో వారికి దక్కకుండా యితరులు దానిని లోన్స్‌గా తీసుకొని కొన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగపరచారు. ఇప్పటికైనా దాని మీద పర్యవేక్షణ జరిపి ఆ డబ్బు సద్వినియోగ పరచేందుకు ప్రయత్నం చేయాలని ఈ సభ ద్వారా ఆ మంత్రిగారిని కోరుకుంటున్నాను వారు చాల సౌమ్యులు. వారితో కలిసి మాటాడినప్పుడు వారికి కూడ ఈ కోరిక వున్నదని తెలిసినది అటువంటి అభిప్రాయాలు కలిగిన మంత్రులు ఉన్నప్పుడు చేయలేకపోతే యింకో విధంగా సాధ్యం కాదని మనవి చేస్తున్నాను

ఆంధ్రరాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంకు యిప్పటివరకు పెద్దలు పరిపాలించే వారు. ఇప్పుడు కేవలం గవర్నమెంటు ఆఫీసర్స్ చేతిలో పెట్టారు. ఐ. సి. ఎస్. ఆఫీసర్స్ చేతులలోవున్నది. దానికి జిల్లాలలో ఉండే కో ఆపరేటివ్ బ్యాంకులకు అవినాభావ సంబంధం వుంది మన చేతులలో ఉన్నప్పుడు పరిపాలన ఎట్లా వున్నదో ఆ విధంగా యీ రోజున లేదు. సహకార శాఖామాత్యుల దృష్టికి తెస్తున్నాను. రోజు రోజుకు ఎక్కువ అప్పులు యిచ్చి రైతులకు సహకరించాలనే ఈ రోజులలో జిల్లాలశాఖ బ్యాంకుల పరపతి దెబ్బతిన్నది. ఎందుకు దెబ్బతిన్నదో కారణాలు అన్వేషణచేయమని మనవిచేస్తున్నాను మేనేజింగ్ డైరక్టర్ ఆయన ఏదో ఆఫీసర్స్ అనుకొనే దానికి, సహకార రంగం రైతులకు పనికి వచ్చేది. రైతులకు సహకారం చేయాలి అనుకొనేదానికి చాల తేడా వున్నది. మన దృక్పథంలో మార్పు రావలేదు. అందుచేత ఈ అన్వేషణలో మార్పు తీసుకురావాలని మనవి చేస్తున్నాను. రైతుల గురించి యింతకుముందు అందరు చెప్పారు. రెండు పాయింట్లు మాత్రం తమ దృష్టికి తీసుకువస్తున్నాను. చిన్న చిన్న రైతులకు బ్యాంకులలో లోన్స్ యిస్తున్నారు. బ్యాంకులు మీ కంట్రోల్ లో లేవు, ఆంధ్ర బ్యాంకు గాని, స్టేట్ బ్యాంకు గాని లోకల్‌గా ఉండే ఏ బ్యాంకులయి

వెళ్లినా, 100 కేసులు తీసుకు వెడితే 12, 15 మందికి యిస్తున్నారు. మిగిలిన వారిని పంపించేస్తున్నారు. తిరిగి తిరిగి మీరు యిచ్చిన డబ్బులో సగం దుర్వినియోగం అయిపోతున్నది. ఒక ఉదహరణ చెపుతాను. మాకు ఉప్పెన వచ్చి 15 నెలలు అయింది. హరిజనులు బుట్టలు తట్టలు అల్లుతారు. 50 రూపాయలు సబ్సిడి యివ్వడానికి తీర్మానం అయింది. నేను మా ఊరికి వెళ్ళి అడిగి వచ్చాను. 15 నెలలు అయింది. 50 రూపాయలు చెల్లించలేదు. ఏదో పేచీ పెట్టి రేపు రా ఎల్లుండి రా ఆవులెల్లుండి రా అని ఈ విధంగా తిప్పి చంపేస్తున్నారు. 50 రూపాయలకంటె వారు ఎక్కువ ఖర్చు పెట్టారు. మన విధానం ఎంత లోపభూయిష్టంగా వున్నదో చెప్పడమే నా అభిప్రాయం. అందువల్ల ఏ స్టాండ్ తీసుకొన్నా అది సక్రమంగా పోర్సిబుల్‌గా, నిర్మాణయుతంగా జరిగేటందుకు శ్రద్ధ తీసుకోవాలని మరొకసారి అధ్యక్షుల ద్వారా మనవి చేసుకుంటూ ఈ అవకాశం యిచ్చినందుకు తనకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

6-10 p. m. మిస్టర్ డిప్యూటీస్పీకర్ :— మినిస్టర్ ఫర్ కోఆపరేషన్ ఇప్పుడు సమాధానమిస్తారు.

(శ్రీ ఎం వెంకయ్యనాయుడు.—అధ్యక్షా, మనకు యీరోజున ఆగిన కల్చర్. కోఆపరేషన్ మొత్తంలయిన డిమాండ్సు వున్నాయి, మార్కెటింగ్ కూడా అందులో వుంది. కాని వా ప్పుడు యిక్కడ లేరు. డిమాండు పరిశీలన పెట్టేటప్పుడు కూడ వారు లేరు, మీకు—గౌ. సభ్యులకు అయా డిపార్టుమెంట్సు యొక్క తీరు తెన్నుల గురించి చెప్పే అవకాశం బడ్జెట్ సందర్భంలో, ఇంకా వివరంగా చెప్పాలంటే, డిమాండు సందర్భంలోనే వుంటుంది. ఆ డిమాండును పరిశీలనకెటేటప్పుడుగాని, సభ్యులు డిస్కస్ చేస్తున్నప్పుడుగాని, రిప్లయ్ యిచ్చే సమయంలోగాని ఆ శాఖకు సంబంధించిన మంత్రిగారు లేకపోతే ఎలా? మా అభిప్రాయాలు వారికి ఎట్లా అర్థమవుతాయి? ఇంకొక మంత్రిగారు నోట్ చేసుకున్నారు అనవచ్చు. ఆ విధంగా అయితే ఇంతమంది మంత్రులు వుండ వలసిన అవసరం లేదు. మొత్తం కాబినెట్ తరపున ఒకరు కూర్చుని నోట్ చేసుకుని తరువాత వారికి అందజేస్తే సరిపోతుంది అందువలన, ఆ మంత్రిగారు ఎక్కడికైనా వెళ్లారు? ఎక్కడకు వెళ్లారు? మీ అనుమతి తీసుకున్నారా? చెప్పి వెళ్ళారా? అని అడుగుతున్నాను.

Mr. Deputy Speaker:—The entire House would have been more happy if the Marketing Minister had been here when his demand is discussed. Once in a year, the Demands would be moved and I think every Minister invariably should be in the House when his Demands are moved and being discussed. It is not proper for the Minister for Marketing not to be present here. Any way, the Minister for Agriculture, who has moved the Demand, will reply. It is not proper for anybody not to be present in the House, especially when his demands are being discussed. He should be present in the House during the discussion on his Demands.

Now, the Minister for Cooperation will reply.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—అధ్యక్షమహాశయా, ప్రతిపక్ష నాయకులు, వ్యవక్షంలో వుండే నాయకులు ఎంతోమంది నిర్మాణాత్మకమైనా సూచనలు చేశారు. కొంతమంది అభినందించారు. వారందరికీ నా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

తమకు తెలుసు—యీ సహకార సంస్థలు, గత ఇరవై సంవత్సరాలుగా, యీ సంస్థలు కేవలం మరచిపోయిన సంస్థలుగా, వుపయోగం లేని సంస్థలుగా వీటికి ఏమీ ప్రాధాన్యత లేని పరిస్థితిలో వీటిని పెట్టడం జరిగింది. అయితే, దేశంలో గ్రామాభివృద్ధిగాని, వ్యవసాయాభివృద్ధిగాని, ప్రొడక్షన్ విషయంగాని, బలహీన వర్గాలకు సంబంధించి చేయవలసిన సౌకర్యాల విషయంలో నయితేనేమి, యీ సహకార సంసలు మాత్రమే అ పనులు చెయ్యగలవు అనేది యింతకుముందు ప్రభుత్వాలు గుర్తించడం జరిగింది. ఈనాడు కిందట కూడా సహకార సంస్థల ద్వారానే మనం అన్ని సౌకర్యాలు చేయాలనే ఆలోచనకలిగి వున్నదని యీ సందర్భంలో నేను మీకు మనవి జేస్తున్నాను. మీకు తెలుసు యీ సహకార సంస్థలు; యివి గ్రామాలలో పల్లెజలకు వుపయోగపడి సంస్థలుగా, ఇవి కొంత మంది జేబునంస్థలు కాకుండా, యివి ప్రజా సంస్థలుగా, యివి వుపయోగపడే సంస్థలుగా యివి సేవా సంస్థలుగా ఉండాలనే ఉద్దేశంతోనే, గత శాసనసభలో తమరందరూ కూడా యీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో బలహీనవర్గాలకు, బడుగు వర్గాలకు. హరిజనులకు, తదితరులకు అందరికీ కూడా ప్రాతినిధ్యం కల్పించడం అవసరమని, ఎన్నికలు త్వరలోనే జరిపించాలనే ఉద్దేశంతో యీ కార్యక్రమం అంతా కూడా చేయడం జరిగింది. అయితే, మనం పంచాయతీ సమితి ఎన్నికలు అయిన తరువాత యీ సహకార సంస్థల ఎన్నికలు జరపాలి అనుకున్నాం. ఇంతలో, యీ ప్రభుత్వం పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ముఖ్యమైన యీ సూపర్ బజార్సుకు అయితేనేమి. అర్బన్ బ్యాంక్సుకు అయితేనేమి. హౌస్ బిల్డింగు సొసైటీస్‌కు అయితేనేమి ఆ సంస్థలకు నూటికి 90 సంస్థలకు ఇప్పుడు ఎన్నికలు జరిగి పోయినవి. ఇంకా పదిపర్సెంట్ మిగిలివుంటాయి, ఒక నెలలో అవి జరగ బోతున్నాయి. ఈనాడు ఎన్నిక చేసుకోవలసింది. వ్యవసాయం సందర్భంలో ప్రైమరి అగ్రికల్చర్ సొసైటీస్, సెంట్రల్ బ్యాంక్సు, స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంక్సు మొదలయిన షార్ట్ టర్మ్ క్రెడిట్ స్ట్రక్చర్ కు సంబంధించినవి. ఇదేవిధంగా, దీర్ఘకాలిక అప్పులు యిచ్చే ప్రైమరీ అగ్రికల్చర్ డెవలప్‌మెంటు బ్యాంక్సు. ఆపెక్సు బ్యాంక్సు, ప్రైమరీ మార్కెటింగ్ సొసైటీస్‌గాని, డిస్ట్రిక్టు మార్కెటింగ్ సొసైటీస్‌గాని—రాష్ట్రంలో మార్కెఫెడ్‌కు—యీ మూడు సెక్టర్సుకు సంబంధించి యీనాడు మనం ఎన్నికలు జరుపుకోవాలి. ఇందులో షెడ్యూల్డుకాస్టు, ప్రైబ్స్, బ్యాక్‌వర్డుక్లాసెస్ వారికి మీ అందరి సహకారంతో యిందులో ప్రాతినిధ్యం కలగజేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఇవి అందరికీ అందుబాటులో వుండాలని మీరు చేసిన విమర్శతో నేను ఏకీభవిస్తున్నాను. అందులో ఎలాంటి

సందేహం లేదు. అందుకే వడ్డీబుల్ కార్యక్రమం పెట్టాము. ఎకనమిక్లీ వడ్డీబుల్‌గా, ఒక పెడ్ పెట్రోకెట్రీని పెట్టి, ఒక ఆఫీసు భవనం పెట్టుకుని, ఆ గ్రామంలో ఒక సహకార సంస్థవున్నది అది అందరి వుపయోగం కొరకు, ఏర్పడిందనే భావం వచ్చేటు చేయడానికి ప్రయత్నిస్తున్నాం. ఏవ్వడు పెయిడ్ సెక్రటరీస్‌ను పెర్మనెన్ చేస్తున్నాం. అంతా అన్ని ప్రదేశాలలో భవనాలు లేవు. చూస్తున్నాం. 10 కోట్ల ఇంటర్నేషనల్ ఫండ్—వరల్డు బ్యాంక్ ఎసిస్టెన్స్‌తో ఒక కార్యక్రమం తయారుచేయబడింది. వారు కూడా ప్రపెలిమినరీగా డిస్కస్ చేశారు. ఇంకా, ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాంలో మనము కొంత దీనికి సంబంధించిన కార్యక్రమ కూడా పెట్టాము. వడ్డీబుల్ సొసైటీస్‌కు మంచి భవనాలు కట్టి అక్కడనే గోడౌన్ ఫెసిలిటీ కలగజేసి, చవలం క్రెడిట్ కొరకే ఇని గాక, మల్టిపర్పస్ యాక్టివిటీస్ వుండేటట్లుగా వీటిని తయారుచేయాలని, సేవా సంస్థలుగా తయారుచేయాలని యీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని మనవిచేస్తున్నాను.

ఇంక, పార్టుగ్రామ్ క్రెడిట్ స్ట్రక్చర్ గురించి తమకు మనవిచేయాలి. ఇది గతంలో వందకోట్ల రూ. కార్యక్రమం పెట్టుకుంటే, మనకున్న పరిస్థితులు, కరువు కాటకాలు, ఇబ్బందులనుబట్టి అది పూర్తిగా పంపకం జరగలేదు, 84 25 కోట్లు ఖరీఫ్‌కు బయట జరిగినది. ఇప్పుడు 79-80 కి మనం ఒక పెద్ద కార్యక్రమము పెట్టుకోవచ్చు. ఖరీఫ్ కయితేనేమి, రబికయితేనేమి, స్వల్పకాలిక, మధ్యకాలిక, అప్పులయితేనేమి, 150 కోట్లవరకు అప్పులు ఇవ్వాలని కార్యక్రమం పెట్టుకోవడం జరిగింది. రిజర్వేషన్స్ రెస్ట్రిక్షన్స్ వలన యీ సంవత్సరం రబీలో పెద్దగా కార్యక్రమం జరగలేదు. అప్పు ఇచ్చేవాడు నిబంధనలు పెడతాడు. మనము వాటిని కొంతవరకయినా ఆమోదించక తప్పదు. అప్పు తీసుకున్నవారిలో వెంటనే వెంటనే తిరిగి చెల్లిస్తూవుంటే యీ కార్యక్రమం బాగా నడుస్తుంది. ఓవర్ డ్యూస్ పరిస్థితి చాలా విచారకరంమైనస్థితిలో వుంది, సుమారు 48 కోట్ల 65 లక్షల వరకు
6-00 p. m. వుంది. అంచేత యీ విషయం బాగా ఆలోచించి, ఓవర్ డ్యూస్ వున్న రైతులకు రాయితీలుప్రకటించకపోతే లాభంలేదని,వారు అధిక భారంతో బాధపడుతున్నారని అంచేత రైతు చక్రవడ్డీ కట్టే పరిస్థితి రానివ్వకూడదని నేనుకూడ సభ్యులతో ఏకీభవిస్తున్నాను. చక్రవడ్డీని తీసివేయడం జరిగింది. మొత్తం ఓవర్ డ్యూస్ స్వల్పకాలిక రుణాలకు సంబంధించి శాతం దీర్ఘకాలిక రుణాలకు సంబంధించి శాతంచొప్పు, దీర్ఘకాలిక రుణాలు సుమారు 11 కోట్లుంటే ఆ ఓవర్ డ్యూస్‌లో సుమారు 2కోట్లు ఆంధ్ర ప్రదేశ్‌లో రైతులకు సహాయం చేసినట్లు అవుతుంది. ఏప్రిల్ 80 వ తేదీకి మొత్తం కడితే అటువంటి రైతులకు పీనల్ ఇంటరెస్టు రాయితీ వస్తుంది. 5—10 సంవత్సరాలుగా కట్టలేని దుస్థితిలో రైతులున్నారు కనుక మొదటిసారిగా ఈ సౌకర్యం కలుగచేసామని మనవిచేస్తున్నాను. దీర్ఘకాలిక రుణాలకు సంబంధించి మనం మొత్తం భారత దేశంలో రెండవ స్థానంలో ఉన్నాం.

శ్రీ పి సుబ్బయ్య :— రైతుల ఆర్థిక దుస్థితి గురించి కరువు కాటకాలు గురించి మంత్రిగారు చెప్పారు. గిట్టుబాటు ధరలు లేక బాధ పడుతున్నారని కూడా చెప్పారు ఏప్రిలు వరకు ఇచ్చిన గడువు జూన్ నెల వరకు పెంచుతారా ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :— అన్నీ ఆలోచించే ఈ విషయం తీసుకున్నాం. ఏప్రిలు ఆఖరు గడువు కు మనం బాగా వసూలు చేస్తేనే తప్ప వచ్చే సంవత్సరం మనం పెట్టుకుంటున్న కార్యక్రమాలు—స్వల్పకాలిక రుణాలకు 65 కోట్లు దీర్ఘ కాలిక రుణాలకు 55 కోట్లు— ఈ కార్యక్రమాలలో బాగా ఫలీకృతం కాలేము. రిజర్వు బ్యాంకు వారినుంచి రీ ఫైనాన్సు చేయడానికి ఇబ్బందులు రాకూడదు. అటువంటి హీన దశకు మనం రాకూడదు అందువల్ల ఈ ప్రకారం చేయవలసి ఉంటుందని మనవి చేస్తున్నాను. దీర్ఘ కాలిక అప్పులకు సంబంధించి ప్రైమరీ అగ్రికల్చరల్ డెవలప్‌మెంటు బ్యాంకుల విషయంలోను మనం మొత్తం భారత దేశంలో రెండవ స్థానంలో ఉన్నాము. ఈ సంవత్సరం మొదటి స్థానానికి కూడా పోవచ్చు కొంత మంది అనీతి వరించి చెబుతూ బాగా పనిచేయలేదని చెప్పారు. ప్రతి డిపార్టుమెంటులోను అక్కడక్కడ మనుష్యులను బట్టి అవినీతి ఉంటుంది. ఇంత ఇబ్బంది పరిస్థితులలో కూడా రైతులు ఎంత కష్టమైన పరిస్థితులలో ఉన్నప్పటికి రాష్ట్రంలో కరువు కాటకాలు, సైక్లోన్ వచ్చినప్పటికి కూడా ఈ బాంకులు బాగా పనిచేస్తున్నాయి. వసూళ్లు బాగానే జరిగాయి. 1978-79 సంవత్సరానికి టార్గెట్ దీర్ఘ కాలిక రుణాలకు సంబంధించి 59 కోట్లు అయితే ఇప్పటివరకు 87 కోట్ల 51 లక్షలు ఐనది ఇంకా కోఆపరేటివ్ సంవత్సరం ఉంది. కనుక ఇంతటితో మించిపోలేదు. అందరికి అభినందనలు కార్యక్రమం చేస్తున్నారు. భారత దేశంలో రెండవ స్థానంలో ఉన్నాం డియరీకి కాని చిలింగ్ సెంటర్లకు కాని, కాంప్రెహెన్సివ్ స్కీములు పెట్టి పేద వారికి చిన్న కమతాలున్న వారికి చిన్న రైతులకు డియరీ కార్యక్రమం పెట్టడానికి మైసూరు ఆరిగేషనుకు ఇంతవరకు సుమారు 13 కోట్లు ఇవ్వడం జరిగింది. టోబాకో బారన్స్ కట్టుకోడానికి సుమారు 75 లక్షలు, లేయింగ్ ఆఫ్ పైప్ లైన్సుకు కోట్ల రూపాయిలు, డ్రయిన్స్‌కు 445 లక్షలు కమాండ్ ఏరియా డెవలప్‌మెంటుకు 181లక్షలు సిల్ రేరింగ్‌కు 86 లక్షలు — ఇంకా ఇంక్రీజ్ చేయాలనే ఆలోచన కూడా ఉంది. కొల్లేరు వంటి ప్రాంతాలలో ఫిషరీస్, సేరికల్చర్ వంటి కార్యక్రమాలు ఎన్నో చేపట్టాం. ఐనప్పటికి, ఎంతో బాగా సిబ్బందిపని చేసినప్పటికి, 11 కోట్ల 17 లక్షలు ఓవర్‌డ్యూస్ ఉన్నది. జయరాములు గారు చెప్పారు. కొంతం సారి రాజేశ్వరరావు గారు సప్లిమెంటరీ వేశారు. 1975 లోనే ఫేయిల్డ్ వెల్సుకు సంబంధించిన నిధి కార్యక్రమం ఏర్పాటు చేశారు ప్రతి సంవత్సరం రెండు మూడు లక్షల చొప్పున సుమారు 35 లక్షలతో నిధి ఖర్చు చేయగలిగారు. కొన్ని ఇబ్బందులవల్ల రూల్సు చేయడంలో డిలే వల్ల అమలు చేయడంలో కొంత ఆస్యం మైనది. ఈ కార్యక్రమం ఇప్పుడే మొదలు పెడుతున్నాం. 600 బావులు ఫెయిల్ ఐనవని చెప్పారు. మా అంచనా ప్రకారం సుమారు 7 వేల నుంచి 10 వేల వరకు బావులు ఫెయిల్ ఐనవి ఆంధ్రలో ఉండవచ్చును. తెలంగాణా

ప్రాంతంలోను రాయలసీమ ప్రాంతంలోను సర్కారు జిల్లాలలో మెట్ట తాలూకాల లోను ఫిల్టర్ పాయింట్ల వద్ద బోర్ వెల్స్ మొత్తం అన్నిటికి ఈ కార్యక్రమం వర్తిస్తుంది పీనల్ ఇంటరెస్టు తీసివేసిన మాదిరిగానే, వీటికి సంబంధించి కూడా ఇప్పుడున్న బాకీలలో 25 శాతం నిల్ ఇంటరెస్టు కట్టి వారికి సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయం తీసుకోడం జరిగింది. ఇందుకు ఈ ప్రభుత్వాన్ని హర్షించక తప్పదు. సుబ్బయ్య గారు చెబుతారు మొత్తం తీసివేయాలని. మనకు ఫైనాన్షియల్ కమిట్ మెంట్సు ఉన్నాయి. దానిని పూర్తిగా తీసివేయడానికి లేదు. ఈ సందర్భంలో సభ్యులందరూ సహకరించాలని కోరుతున్నాను. ఈ సందర్భంలోనే నేను తమ ద్వారా ఆంధ్ర దేశంలో రైతాంగానికి సన్నకారు రైతులకు విజ్ఞప్తి చేస్తున్నాను. స్వల్పకాలిక రుణాలకు దీర్ఘ కాలిక రుణాలకు సంబంధించి పీనల్ ఇంటరెస్టు విషయంలో ఇచ్చిన రాయితీని ఫిబ్రవరి 30 వ తేదీ లోపల సద్వినియోగము చేసుకోవాలని ఆంధ్ర దేశంలోని రైతాంగానికి సన్నకారు రైతులకు తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎవరు బాపులకు డబ్బు క్తిసుకని రాయి పడో బడ పడో నీరు పడక, బోర్ వెల్సు, ఫిల్టర్ పాయింట్ 50 అడుగుల లోతుకు పోయినప్పటికి నీళ్ళు రాని పరిస్థితి ఉంటే, ఒక్క ఎకరానికి నీళ్ళు సరఫరా చేయ లేని పరిస్థితి ఉంటే, వారందరికి తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎక్కడైనా లాప్స్ ఉంటే, కల్పలత సూపర్ బజారులో లాప్స్ కనిపిస్తే, బ్రహ్మాండంగా పత్రికల వారు ప్రచురిస్తారు ఇటువంటి మంచి రాయితీలు ప్రభుత్వం ప్రకటిస్తున్నాం కనుక అగ్రికల్చర్ డెవలప్ మెంటు బాంకు తరపున 25 శాతం సబ్సిడీ ఇస్తున్నాం కనుక పత్రికలు రైతులకు బాగా తెలియచేయవలసిన ధర్మం ఉంది. వీటని పీనల్ ఇంటరెస్టు విషయమై కూడా బాగా పబ్లిసిటీ చేయాలని పత్రికల వారిని కోరుతున్నాను. ఎప్పుడైనా చిన్న పొరపాటు జరిగితే చిన్న దానిని గురించి బ్రహ్మాండమైన వార్త విస్తరణ వస్తుంది. మంచివని చేసినప్పుడు కూడా పత్రికలలో బాగా వచ్చేట్లు తమరు కూడా సలహాలు ఇవ్వాలని కోరుతున్నాను. భారత దేశంలో మొదటి తూరి షేరు కాపిటలు విషయమై చేస్తున్నాము. ఇంతకు మునుపు 10 శాతం షేరు కాపిటలు సన్నకారు రైతుకు బలహీన వర్గాలకు ఇవ్వడమనేది లేదు. 5 శాతం మాత్రమే ఉండేది. ఈ సంవత్సరం మొదటి తూరిగా లక్ష మంది ప్రజానీకానికి షేరు కాపిటలు ఇవ్వాలని నిర్ణయం చేసాం. బలహీన వర్గాలకు చెందిన వారినుంచి ఒక ఎకరం అర్ధ ఎకరం లోపల ఉన్న సన్నకారు రైతులనుంచి భూసంస్కరణల కింద ఎక్సెస్ లాండు ఇచ్చినవారి నుంచి డి-ఫారం పొందిన వారినుంచి ఇంతకు పూర్వం అప్పు తీసుకోని వారినుంచి సహకార సంస్థలో సభ్యులు కాని వారినుంచి ఒక లక్ష మందిని ప్రభుత్వం ఐడెంటిఫై చేసి వారికి షేరు కాపిటలు ఇస్తుంది. అటువంటి వారిని ఐడెంటిఫై చేసి షేరు కాపిటలు పెట్టి వారి పేరుతో నమోదు చేస్తారు. జిల్లా కలెక్టర్లను కో ఆపరేటివ్ ఆఫీసర్లను ఇటువంటి వారిని ఐడెంటిఫై చేయాలని అడుగుతున్నాం. ఇటువంటి నావెల్ కార్యక్రమం పెట్టడం జరిగిందని మనవిచేస్తున్నాను.

ఇటువంటి మంచి కార్యక్రమాలపైన ఇంకా సూచనలను చేస్తే వాటిని ప్రభుత్వం పరిశీలన చేస్తుంది. సూపర్ బజార్ల విషయం చెప్పారు. ఇవి బ్రహ్మాండంగా జరుగుతున్నాయని చెప్పడం లేదు. ఇంకా కొన్ని బాగానే జరుగుతున్నాయి. చాలా నష్టము వచ్చింది. తమకు తెలుసు. గత తూరి ఈ సభలో చెప్పాను. అన్ని సూపర్ బజార్లు తాలూకాలలో వున్న 105 గాని, నగరాలలో వున్నవి గాని, సెంట్రల్ అసిస్టెన్స్‌తో వున్న సూపర్ బజార్లు పని చేసే తీరు, మిస్ అప్రాప్రియేషన్ అయినది. షార్టేజెస్ అన్ని వివరాలు సభముందు పెడతాను అని ఒప్పుకున్నాను. త్వరలోనే ఆ వివరాలతో కూడిన నివేదికను సభముందు పెడుతున్నాను. గవర్నమెంట్ ఏదీ హైడ్ చేయడం లేదు. ఎవరిని షీల్డ్ చేయడం లేదు నా అంచనా ప్రకారం సూపర్ బజార్లలో ఇంతవరకు 5,6 కోట్లు నష్టము వచ్చింది. కల్పలత సూపర్ బజార్ విషయం తెలుసు. వాటిని రీ అర్గనైజ్ చేయాలి. ఇటీవలనే కేంద్రమంత్రి ధారియాగారితో మాట్లాడాను. పెద్ద సూపర్ బజార్ల కన్న కాలనీలలో అయితేనేమి, స్లమ్ ఏరియాలలో, రూరల్ ఏరియాలలో చిన్న సూపర్ బజార్లను పెట్టి యస్. సి. డి.సి. ద్వారా అసిస్టెన్స్ యివ్వాలనే కార్యక్రమాన్ని తీసుకుంటామని ధారియా గారు చెప్పారు. ఆ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నాం. పెద్ద స్టోర్సులోవున్న దుర్వినియోగాన్ని పరిశీలన చేసి అవసరము వుంటే యింకా కొన్నిటిని లిక్విడేట్ చేయడానికి ప్రభుత్వం వెనుకాడదు. మార్కెటింగ్ స్ట్రక్చర్. చాల విచారించ వలసిన విషయం మార్కెటింగ్ కమిటీలు కాదు. 160 తాలూకా మార్కెటింగ్ సొసైటీలలో సుమారు 60, 70 సొసైటీలు లాభముగా పని చేస్తున్నాయి. జిల్లా మార్కెటింగ్ సొసైటీలు, తాలూకాలలో వున్న మార్కెటింగ్ సొసైటీలు, ఫిర్కాలలో వున్న ప్రైమరీ మార్కెటింగ్ సొసైటీలు, మార్క్‌ఫెడ్ ఇది 3 టయర్ స్ట్రక్చర్ భారత దేశ సహకార మంత్రుల సమావేశములో ఎంపైర్ మార్కెటింగ్ మార్క్‌ఫెడ్ తీసుకోవాలి, యఫ్.సి.ఐ మీదస్టేటు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ మీద గాని ఆధారపడకూడదని బర్మాలా గారు చెప్పినపుడు నాకు చాల విచారమైనది. మన మార్కెటింగ్ స్ట్రక్చర్‌ని మరమ్మత్తు చేయాలి. రీవైటలైజ్ చేయాలి. ప్రజలకు ఉపయోగపడే సేవా సంస్థలుగా చేయాలనే ఆశ నాకు వుంది. దానికి మీ అందరి సహకారము కావాలి. తాలూకా మార్కెటింగ్ సొసైటీలలో గాని, జిల్లా మార్కెటింగ్ సొసైటీలలో అయితేనేమి నష్టము అనుకోండి, దుర్వినియోగము అనుకోండి మొత్తము 6 కోట్ల పైన వుంటుంది. నాటు పొగాకు విషయం. వర్టీలయా పొగాకు 5 వేల టన్నులకో ఆపరేటివ్ సొసైటీలద్వారా తీసుకునే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలి. సెంట్రిల్, యస్.టి.సి ద్వారా 6 వేల టన్నుల టొబాకోను యిచ్చాము. ప్రతిపక్ష నాయకులు, స్వపక్ష నాయకులు చెప్పినట్లు చురుకగా డిస్ట్రిబ్యూషన్ చేసే దానికి కో ఆపరేటివ్ సొసైటీలకు పంపించడం జరిగింది. వాటు పొగాకు విషయంలో ఎంతో విమర్శ చేశారు. రిజర్వ్ బ్యాంక్ డబ్బు యిస్తామని చెప్పింది. కాని యింతవరకు రాలేదు. 10 లక్షల కె. జి. ల నాటు పొగాకును కొనడం జరిగింది. ఇంకా కొంటాము. ఎక్స్‌పోర్ట్ చేసే పరిస్థితి లేకుండా అన్ని

వస్తువులు కొనే పరిస్థితి వుంటే మార్క్ఫెడ్ కి ఇంకా నష్టము వస్తుంది కనీసము వచ్చే సీజనుకు అయినా రైతు పండించే ధాన్యమయితే నేమీ ఇతర వస్తువులు అయితేనేమి కొనే పరిస్థితులలో మార్కెటింగ్ సౌకర్యము కలుగచేసే పరిస్థితి తీసుకురావాలని ప్రభుత్వము కృషి చేస్తున్నది. జిల్లా మార్కెటింగ్ సొసైటి గాని, వైజాగు మార్కెటింగ్ సొసైటి గాని మరమ్మత్తుకు వీలులేదో, దాని ఫైనాన్షియల్ కండిషన్స్ని రీపైటలైజ్ చేయలేమో, అని ప్రశ్నలకు ఉపయోగపడే సంస్థలుగా లేవో వాటిని ప్రభుత్వం గుర్తించి ఎన్ని అయినా సరే లిక్విడేట్ చేయడానికి వెనుకాడము. లిక్విడేట్ చేసినంతమాత్రాన పూర్తిగా మూసివేయడమనికాదు. లిక్విడేట్చేసి ఫ్రెష్ సొసైటిలను అర్గనైజ్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ యిచ్చే అర్హతను తీసుకుచ్చే పరిస్థితి చేసుకుంటే అక్కడున్న ఎంప్లాయీస్ని రిట్రెంచ్ చేస్తున్నారనే విమర్శకు తావు వుండదు. పనిచేయని మార్కెటింగ్ సొసైటీలను లిక్విడేట్ చేయాలి. చేయకుండా వుంటే రైతుకు ఉపయోగపడవు. శోభనాపర్వేశ్వరరావుగారు పర్టినియా పొగాకు గురించి చెప్పారు. అపనిందకు గురికాకూడదని పరిశీలిస్తామని మాటిచ్చాం. ఈ విషయాన్ని మరోసారి సంబంధిత అధికారులతో చర్చించి అందరికి ఆమోదయోగ్యముగా వుండే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

6-40 p. m. ఎన్నికల సంగతి చెప్పారు. నిజమే, వాగ్దానము చేసిన ప్రకారము ఎన్నికలను ఆపలేదు. పంచాయతీ సమితుల ఎన్నికలు తరువాత వీటికి ఎన్నికలు జరపాలని ఉద్దేశ్యము. పెర్సన్ ఇన్ చార్జిగా నాన్ అఫీషియల్ ని చేస్తే బాగుంటుందని చెప్పారు, ఈ విషయంలో తుది నిర్ణయం జరుగలేదు. అడిట్ సంతృప్తి బాగా వుందని చెప్పడం లేదు. ఆడిట్ బ్రిటిష్‌వారు పెట్టిన సంప్రదాయాలు, సిద్ధాంతాల ప్రకారం వుంది. ఇప్పటి పరిస్థితులను బట్టి ఆడిటింగ్ పిట్రమ్‌ని మార్చాలనే ఉద్దేశ్యము నాకు కూడా వుంది. రంగారావుగారు చెప్పినట్లు కొన్ని చోట్ల 2, 3 సంవత్సరాలుగా ఆడిట్ కాని విషయం వుంది. అవసరం వుంటే చార్టర్డ్ అకౌంటెంట్స్‌ని అడిట్‌కి ఉపయోగించి ప్రతి సంవత్సరం ఆడిట్ చేసే కార్యక్రమాన్ని చేపట్టడానికి ప్రయత్నం చేస్తాము. వడ్డీ రేటు. లాంగ్ టరమ్ క్రెడిట్ స్ట్రక్చర్, యల్. యం బిలలో 11 శాతము పైన ఎప్పుడూ లేదు. 1-7-78 నుంచి 10 1 2 శాతానికి రెడ్యూస్ చేయడం జరిగింది.

Minor irrigation 10 and for other purpose 11.

15-3-79 నుండి ఈ రేటు తొమ్మిదిన్నర పర్సంటుతో దీర్ఘకాల అప్పులు తీసుకునేవారికి ఎల్ ఎం బి ల నుండి అప్పులు తీసుకునేవారికి—పంపు సెట్లుకు అయితే నేమి, పైపు లైన్లు వేసుకోడానికి అయితేనేమి లిఫ్ట్ యిరిగేషనుకు అయితేనేమి గ్రామాలలో ఈ కార్యక్రమం చేయాలనేది వుంది. తొమ్మిదిన్నర పర్సంటు స్మాల్ ఫార్మర్సుకు—అదర్ దాన్ మైనరు యిరిగేషను, స్కీమ్సుకు-పదిన్నర పర్సంటు ఫర్ అదర్స్—యిప్పటికి బాగా రెడ్యూస్ చేయడ

మయింది. ఇప్పటికే ఎగ్రికల్చరల్ డెవలప్‌మెంటు బ్యాంకు పైన వెల్స్ కార్యక్రమం పడడం, పీనల్ యింటరెస్ట్ పడడం, యిదంతా మనం భారం మోయవలసి వస్తున్నది. ఈ కార్యక్రమం ఒకటి రెండు సంవత్సరాలు చూచి బాగా పని చేసే తీరునుబట్టి అవసరముంటే బాగా రాయితీల గురించి చూడవచ్చు. ఎగ్రికల్చరల్ డెవలప్‌మెంటు బ్యాంకు యింటరెస్టు రేటు ఎక్కువ తీసుకుంటుందనేది కరక్టు కాదు. ఒకటిన్నర పర్సంటు తీసుకుంటు ఎన్ని రాయితీలు యిస్తుందో చూడండి. రిబేటు ఒకటీ వుంది పీనలు యింటరెస్టు యిప్పుడు తీసివేశాము ఎల్ ఎంబి ఆప్పులు ఆకాలములో చెల్లిస్తే పదిన్నర పర్సంటులో రెండు పర్సంట్ రెడక్షను యిస్తారు. గత సంవత్సరము సకాలములో చెల్లించిన 18.1/2 లక్షల పైన రెండు పర్సంట్ చొప్పున రిబేట్ను యివ్వడం జరిగింది. సుమారు 40,45 లక్షలు ప్రైమరీ ఎగ్రికల్చరల్ డెవలప్‌మెంటు బ్యాంక్సులలో పని చేసే స్టాఫ్ జీతాల కొరకు వెచ్చించడం జరిగింది రీజినల్ ఆఫీసు పెట్టి ఎఫెక్టివ్‌గా కార్యక్రమం చేసేదానికి ఖర్చు, యిటువంటివి అన్ని భరిస్తూ ఎగ్రికల్చరల్ డెవలప్ బ్యాంకు భారతదేశములోనే బాగ పని చేస్తున్నదని చెప్పడానికి సందేహం లేదు.

బలహీన వర్గాలవారికి పరపతి సౌకర్యాల గురించి ఆదయ్యగారు చెప్పారు. ఈ ప్రభుత్వం పాలకవర్గములోనే బలహీన వర్గాలకు ప్రాతిపధ్యం కల్పించి బాగా సేవ చేయాలనే కార్యక్రమం తీసుకున్నది. బండ్లు, ఎద్దు యిచ్చే కార్యక్రమం గురించి చూడాలని వారు చెప్పారు. కాంప్రెహెన్సివ్ స్కీము తయారుచేసి ఎ ఆర్ డి సి కి వారి అనుమతి కొరకు పంపించడం జరిగింది. సహకార సంస్థలలో నష్టాలను గురించి షుగరు ఫ్యాక్టరీల నష్టాలను గురించి మిత్రులు సత్యనారాయణ గారు చెప్పారు. ఇంటర్నేషనల్ మార్కెటులోనే షుగరుకు ఇబ్బంది వచ్చింది. బాగా మార్కెట్ వుండినప్పుడు లెవీ వుండినది. మనకు ఫ్రీడం యివ్వలేదు. అప్పుడు నార్తరన్ స్టేట్సుకు వుపయోగపడ్డది బాగా ప్రొడక్షను వచ్చినప్పుడు ఇంటర్నేషనల్ మార్కెట్ పడిపోయింది. షుగరు ఫ్యాక్టరీస్‌కు నష్టాలు వచ్చే పరిస్థితి ఏర్పడింది.

ఇక కంజమ్‌ప్షన్ లోన్సు గురించి శివరామన్ కమిటీ విషయం యిదివరకే చెప్పాను. ఇప్పుడు కూడ 217 లక్షల కార్యక్రమం పెట్టుకున్నాం. 89 లక్షల కంజమ్‌షన్ లోన్సు యిదివరకే యివ్వడం జరిగింది. మెడికల్ ఎక్స్పెండిచరు. ఎడ్యుకేషను ఎక్స్పెండిచరు, డెత్ సెర్మనేస్, బర్త్ సెర్మనీస్, రిలీజియస్ సెర్మనీస్, వీటి కొరకు కంజమ్‌ప్షన్ లోన్సు గ్రూప్ గ్యారంటీ మీద, యిండివిడ్యువల్ గ్యారంటీ మీద ఇవ్వవచ్చు. రిస్క్ ఫండు సెంట్రల్ గవర్నమెంటుది పది పర్సంట్ వుంది. ఈ సంవత్సరము యీ కార్యక్రమం బాగా జరిగేట్లు అధికారులకు సరైన ఆదేశాలు యిచ్చి కార్యక్రమం ఏర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను. బి. టి. ఎల్. ఎస్. చౌదరిగారు అభినందనలు తెలియ జేశారు. వారు మంచి సలహాలు యిచ్చారు. వాటిని పరిశీలన చేయిస్తాను. మలాది స్వామిగారు ముక్తకార్లకు సంఘములో స్థానం కల్పించాలన్నారు, వారి కొరకు సొసైటీలు పెట్టడం జరిగింది, ముక్తకార్లకు చేపలు పట్టేవారికి జేక్ ఫర్డ్

క్లాసు రిజర్వేషన్సు వున్నాయి. వెంకటేశ్వరచౌదరిగారు ఎన్నికల విషయం చెప్పారు, త్వరలో జరుపుతాము. ప్రజాప్రతినిధులు వస్తే తప్ప యీ సంస్థలు బాగా పని చేయవనేదానితో నేను ఏకీభవిస్తున్నాను. చిత్తూరు సూపరబజార్లో ఇంతకు ముందు ఎప్పుడో వున్న పాలకవర్గం గురించి చెప్పారు. అన్ని లోపాలున్నా, వెంకటేశ్వర చౌదరిగారు వచ్చి అడిగితే 5 లక్షలు ఇవ్వడం జరిగింది. లోపాలు సర్దుకుని ప్రజలకు సేవ చేయాలనేదే ఆలోచన. వెంకటరత్నం నాయుడుగారు ఋణ సౌకర్యాల గురించి మార్కెటింగ్ సౌకర్యాల గురించి చెప్పారు. నెల్లూరు జిల్లాలో బాగా సౌకర్యాలు చేయాలనే ఆలోచన ఉంది. ఎక్కడైనా అవకతవకలు వుంటే తగు చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. జాయింటు ఫార్మింగు సొసైటీలు నెల్లూరు జిల్లాలో బాగా జరుగుతున్నాయి. సుమారు 55 లక్షలు జాయింటు ఫార్మింగ్ సొసైటీలకు యిచ్చాము. ఇంతకుముందు వున్న కలక్టరు అర్జునరావుగారు చక్కటి కార్యక్రమాలు వేశారు. నిమ్మతోటలు పెట్టారు. బావులు త్రవ్వించారు, పంపుసెట్సు పెట్టారు, ఎన్నో మంచి కార్యక్రమాలు జాయింట్ ఫార్మింగ్ సొసైటిస్ ద్వారా చేపట్టడం జరిగింది అప్పులు వున్న మాట నిజం, అప్పులు కట్టనందున తిరిగి దొరకలేదు. రాయితీలు యిచ్చి బాగా కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాం. సుబ్బయ్యగారు చెప్పారు. ప్రభుత్వం ఎంత చేసినా కొంత మంచి కొంత చెడు వుంటుంది. 20, 30 సంవత్సరాలుగా పేరుకొనిపోయిన సహకార సంస్థలలోని జిడ్డు ఒకే సంవత్సరములో తొలిగించాలంటే అసాధ్యం. సుబ్బయగారు మంత్రి అయినా అంతే. ఎంతో చిత్తశుద్ధితో పని చేసే మనుష్యులు అధికారులు వున్నారు. సబ్సిడి ఫేల్డు వెల్స్‌పైన 25 శాతం రాయితీలు ప్రకటిస్తే మొత్తం తీసివేయమన్నారు పెనాల్టి తీసివేస్తే అసలు తీసివేయమంటున్నారు. చెప్పడం చాలా సులభం. సుబ్బయ్యగారు కూడ నిర్మాణాత్మకమైన సూచనలు చేశారు. వర్జీనియా పొగాకు గురించి చెప్పారు. 60 లక్షల కె.జి.ల నాటు పొగాకు కొని నెత్తిన పడేసుకున్నాము. అది నస్యానికి తప్ప దేనికి పనికిరాదు. అదనపు బాధ్యత మార్కఫెడ్ మీద పడింది. వాటు పొగాకు ఒక నష్టంగా తయారు అయింది. సహకార క్షేత్రాల గురించి సుబ్బయ్యగారు నిర్మాణాత్మకమైన సూచనలు చేశారు. లోపాలు వుంటే సవరించడానికి వారు సలహాలు యిస్తే స్వీకరిస్తాము. సహకార సంస్థలలో దుర్వినియోగం చేసినవారిని అవినీతికి పాలుపడినవారిని చూడాలంటే కొంత మంది పోలీసు అధికారులకు కేటాయిస్తే వుపయోగంలేదు. స్పెషల్ సెల్ పెట్టడానికి పర్కవుట్ చేస్తున్నాం. ఎక్కడక్కడ ప్రాసిక్యూషను కేసులు పెట్టి కఠినంగా చర్యలు తీసుకుంటే తప్ప కార్యక్రమాలు జరగవని మిత్రులు చెప్పినదానితో ఏకీభవిస్తున్నాను. అమ్మిరెడ్డిగారు మాట్లాడారు. రామచంద్రాపురం బ్యాంకుకేసు బ్రహ్మాండమైన అవినీతికి సంబంధించింది వచ్చింది. అయిదారు లక్షలకు సంబంధించిన కేసు. వారు ఎంత పెద్దవారు

అయినా, ఎంత పెద్ద అధికారి అ [illegible] యోగం చేస్తే అవినీతికి పాల్పడితే మాల్ ప్రాక్టీస్, మిస్ [illegible] పైయేటను చేస్తే వారిక [illegible] ఎట్టి పరిస్థితులలోను పెట్టరు యివ్వదు. చర్య తీసుకోవటుంది. య [illegible] గారు [illegible] గిరిజనుల అప్పుల [illegible] చెప్పారు. గిరిజనులకు సరైన పద్ధతిలో అప్పులు [illegible] లో [illegible] ఏర్పాటు చేస్తాం. మనుష్యులు మారినా సొసైటీలు మారలేదని మరొక [illegible] వ్యాఖ్యానించారు. ప్రజలకు ఉపయోగంగా లేవని చెప్పారు. అంత వేచాం [illegible] పోతే ఎట్లా? ఈ నాడు బిసిల కొరకు హరిజనుల కొరకు కా [illegible] కమం పెట్టాం. కొత్త మనుష్యులను ఎన్ను కోవాలి, సొసైటీస్‌ను నడిపే యంత్రాంగాన్ని తీ [illegible] కవస్తే అవి బాగుపడుతాయని నా అభిప్రాయం. సైదయ్యగారు, గోవిందరావుగారు, జగన్నాథం గారు సహకార సంస్థలలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. సిమెంటు సహకార సంస్థలకు యివ్వాలన్నారు. కాల్‌గ్యాస్, సిమెంటు [illegible] సహకార సంస్థలకు, నూపరబజార్లకు ఇచ్చే అభిప్రాయం గురించి అధికారులతో మాట్లాడుతాను. శేషారెడ్డిగారు నెల్లూరు జిల్లాలో సహకార సంస్థల భవనాలు కట్టాలన్నారు, ఫుడ్ ఫర్ వర్క్ క్రింద భవనాలు కట్టే [illegible] ఏర్పాటు చేస్తున్నాం. వెన్నాసినాయుడుగారు తృప్తికరంగా అప్పులు యివ్వడం లేదని చెప్పారు. ఆరు కోట్ల ప్రజానీకం వున్నారు. గ్రామాలలో వేదవారికి, సన్న కారు రైతులకు సంబంధించి క్రెడిటు గ్యాప్ వుంది. సహకార సంఘాలు యిచ్చేది 100, 150 కోట్లు మాత్రమే. ఇంకా మూడు నాలుగు వందల కోట్ల క్రెడిటు గ్యాప్ వుంది. పరిస్థితులను బాగా మార్పు చేసుకోవాలి. డిపాజిట్ల పొజిషను బాగు చేసుకోవాలి. అప్పు యిస్తే తిరిగి వస్తుందనే నమ్మకం కలుగజేస్తే తప్ప రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియావారు యివ్వరు. కేరళ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. సుమారు 40, 50 కోట్లు గ్రామీణ [illegible] ంఘాలలో డిపాజిట్లు వున్నవి. మన వద్ద సెంట్రల్ బ్యాంకు లెవల్లలో 50 కోట్లు వుంటే స్టేటు కోఆపరేటివ్ బ్యాంకు వద్ద 50 కోట్లు, ఇట్లా వంద కోట్ల డిపాజిట్లు వున్నవి. గ్రామీణ రైతాంగములో గ్రామీణ సొసైటీలలో మిగులు నిధులు ఏసైనా పెడితే తీసివేస్తారనే యింప్రెషన్ వుండి సహకార సంస్థలలో పెడితే సేవనలైజ్డు బ్యాంకులలో యిచ్చే ఇంటరెస్టు కంటే ఎక్కువ యిస్తారనే యింప్రెషన్ రైతాంగములో కలగజేసి కావలసిన బిల్డింగులుకట్టి పేయిడ్ సెక్రటరీలను పెట్టి సరైన పద్ధతిలో యువతరాన్ని ఎన్నికల ద్వారా సహకార సంస్థలలోకి తెస్తే తప్ప తృప్తిగా జరగవు. అనకాపల్లి గురించి చెప్పారు. సైక్లోను వల్ల సుమారు 8 లక్షల రూపాయల మెటీరియల్ నష్టం వచ్చిందని రిపోర్టు రావడం జరిగింది. స్టేటు ఎలక్ట్రిసిటీ బోర్డు విచారణ జరిపి నష్టం వచ్చిందని చెప్పడం జరిగింది. దానిమీ [illegible] లోన్సు 8 లక్షలు యివ్వడం జరిగింది. పద్మరాజుగారు అప్పులు కట్టినవారికి అప్పులుయివ్వడం లేదని చెప్పారు. లాస్ట్ ఇయర్ వదలివేశాం 25 పర్సంటు కడితే తెలంగాణా, రాయలసీమ సర్కారు జిల్లాలలో కొన్ని ప్రాంతాలలో రిలాక్సు చేయడం జరిగింది. ఓవర్ డ్యూ పరిస్థితులలో చాలా

యిబ్బందికర పరిస్థితులలో వ్యవసాయం వున్నాయి. కొన్ని రూల్సు పెట్టకపోతే లాభం లేదు రిజర్వు బ్యాంకు చెప్పిన కొన్ని నిబంధనలు పాటించకపోతే కష్టం. అప్పు యిచ్చినవాడు అడుగుతాడు. ఎబ్బందులు వున్నవి. రిజర్వు బ్యాంకు అధికారులతో మాట్లాడి కైలాసంకు ప్రయోజనకరమైన విధంగా సరిచేసేటానికి అవసరం వుంటే ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. ఎప్పులు చేస్తూ ప్రజానిధులను నాశనం హింసలు పెడుతున్నారని తిరుమలయ్యగారు చెప్పారు. అధికారులకు చెప్పి విచారణ చేయిస్తాను. చట్టాన్ని వుల్లంఘించే ఏ అధికారి అయినా అతని మీద చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను. వేంకటేశ్వర శర్మగారు కొబ్బరి పండించే రైతుల విషయం, మార్కెటు స్ట్రక్చర్ లోను గురించి చెప్పారు. అవి కూడా పరిశీలన చేయిస్తాను. వడ్డే రంగారావుగారు అభినందించారు, వారికి ధన్యవాదాలు వారు నిర్మాణాత్మకమైన విమర్శలు చేశారు. సహకార రంగం విషయము గురించి వారు విమర్శించారు. నాకంటే వారు పెద్దవారు, ఏ విధంగా అయింది ఎందుకు అయింది ఏ విధంగా బాగు చేయాలనేది వారికి బాగా తెలుసు. వారి అమూల్యమైన సలహాలు బాగాపరిశీలన చేయించి మంచి వుద్యమగాతయారు చేయడానికి ప్రభుత్వం వెనుకాడదని మనవి చేస్తున్నాను. మిగతా సభ్యులు ఎంతో మంది మాట్లాడారు. వారికి రిప్లయిస్ నా వద్ద వున్నవి. కట్ మోషన్స్ ఇచ్చారు వాటి రిప్లయిస్ వున్నవి. వాటి అన్నింటికి పది రోజులలోపల వ్యక్తిగతంగా గౌరవ సభ్యులందరికి రిప్లయి పంపే ఏర్పాటు చేస్తాను. గౌరవ సభ్యులు చాలా మంచి సూచనలు చేశారు, విమర్శలు చేశారు, వాటిని స్వీకరిస్తున్నాను. ఈ సహకార సంస్థలను బాగు చేయడానికి ప్రజలకు మేలు చేయడానికి ఏ నిర్మాణాత్మకమైన విమర్శ చేసినా గౌరవంగా స్వీకరిస్తానని మనవి చేస్తూ యీ డిమాండును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ కట్ మోషన్సు అన్నింటిని వ్యతిరేకించవలసిందిగా కోరుతున్నాను

6.50 p.m. శ్రీ వీసెంచ్. రాజేశ్వర రావు:—అధ్యక్షా, గౌరవనీయ సహకార మంత్రిగారు చాలా సమగ్రంగా సమాధానం చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలోఎక్కువ జనాభా వుంది. సహకార ఉద్యమం ద్వారా సాధ్యమైనంతవరకు ఎక్కువ మందికి బలహీనవర్గాలవారికి ప్రయోజనము చేకూరాలంటే, క్రెడిటు రంగములో, వ్యవసాయోత్పత్తి రంగములో, మార్కెటింగు రంగములో, కంజ్యూమర్సు రంగములో వున్న సహకార సంస్థలకు సంబంధించి బోర్డ్ డైరక్షన్సు వుండాలి: గ్రామాల యింటిగ్రేటెడ్ డెవలప్ మెంటు కొరకు కేంద్ర ప్రభుత్వం అనేక ఏనరులను యిస్తున్నది. ఈ వాలుగు రకాల సహకార వ్యవస్థలను ఒక వయబుల్ వ్యవస్థగా మార్చి రూరల్ డెవలప్ మెంటు బ్యాంకు అని పేరు పెట్టండి అలాంటి పేరు పెట్టిన కరీంనగరం జిల్లాలోవున్న ముల్కనూరు బ్యాంకు చాలా ఆదర్శవంతంగా నడుస్తున్నది. వేర్వేరు మార్గాలలో ధనదుర్వినియోగం, కరప్షన్ సాగే బదులు నీటన్నింటిని సక్రమంగా కేంద్రీకరిస్తే దుర్వినియోగం తగ్గిపోతుంది. ప్రజల పాత్ర ఎక్కువ అవుతుంది. అన్నింటికి కలిపి ఒక పాసు బుక్ ద్వారా రుణాలు పొందే ఏర్పాటు చేస్తే యీ

వుద్యమం లో నుండి ఆడుగు వేసినట్లు ప్రభుత్వం గమనించలేదా? గమనిస్తే ఎందుకు ఆలోచిస్తున్నారు?

శ్రీ ఎన్.అమరనాథరెడ్డి:—ఇంతకుముందు చెప్పాను, గూడ్ పార్టిసిపేషన్ తగించడానికి కోఆపరేటివ్ సొసైటీస్ భవనం కట్టి ఆఫీసు పెట్టి పైథమరీ ప్రాసెసింగ్—మార్కెటింగు అయితేనేమి, కంజూమర్స్ షాప్ అయితేనేమి, అన్నింటిని—బాగా ఆర్గనైజ్ చేయాలని. వారు మంచి సలహాలు చెప్పారు. ఎఫెక్టివ్‌గా ఎలా మార్పు చేస్తే బాగుంటుందో పరిశీలన చేయిస్తాను.

శ్రీ యం. వెంకటసుబ్బానాయుడు: రాజేశ్వరరావుగారు చెప్పినట్లు మంత్రి గారు సమగ్ర సమాధానం చెప్పారు. నేను యీ డిమాండు మీద మాట్లాడలేదు. ఈ సభలో విమర్శలు గురి కాని మంత్రి వుండరేమో. అయితే సహకార శాఖ మంత్రిగారు తీసుకువచ్చిన కొద్దో గొప్పో సంస్కరణలు రైతాంగానికి మేలు చేసేవిగా వున్నందుకు వారికి అభినందిస్తున్నాను. నెల్లూరు జిల్లాలో సహకార వ్యవసాయ రంగంలో ఒప్పులు తిరిగి యివ్వడంలో, కొత్త అప్పులు యివ్వడం ఆగిపోయిందని చెప్పారు. అది నిజమే. కొత్తగా కోఆపరేటివ్ జాయింటు ఫార్మింగ్ సొసైటీలు పెట్టాలంటే ఎవరు ముందుకు రావడంలేదు. పాత అప్పులు పెండింగ్‌లో పెన్నవి వుంటున్నారు. సహకార రంగంలో వున్న సభ్యులే దానికి కారణం. దానిలో ఇన్‌వాల్వ్ అయిన అఫిషియల్స్ వారి నుండి కలక్ట్ చేయాలనే ఫీలింగు అప్పుడు యివ్వ లేదు. 20 పాయింట్సు ప్రోగ్రాంకిందట ఇందిరా గాంధీ వూరకనే ఇచ్చారనే భ్రమలు కల్పించారు. అప్పుడు చర్య తీసుకోని కారణంచేత ఆగిపోయినవి. దాని ఎఫెక్ట్ కొత్తగా జాయింటు ఫార్మింగు సొసైటీలు పెట్టుకుంటే అప్పులు దొరకడం లేదు. అటువంటి సొసైటీలు పెట్టుకుందామంటే ముందుకు రాడం లేదు. కలక్ట్ చేయడానికి ఎటువంటి చర్య తీసుకొని ఎటువంటి యినస్ట్రక్షన్సు మంత్రిగారు అధికారులకు యిస్తున్నారు. కొత్త సొసైటీలు పెడితే అప్పులు యివ్వడానికి అభ్యంతరం లేకుండా వుండేట్లు మంత్రిగారు చూడాలి.

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి:—వెంకయ్యనాయుడుగారు చెప్పిన జాయింటు ఫార్మింగ్ సొసైటీస్ గురించి పరిశీలన చేయిస్తాను. కలక్షన్స్ ఎఫెక్టివ్‌గా చేసే విషయం కొత్తగా పెట్టేటటువంటి వాటికి పరపతి సౌకర్యాల గురించి వారు చెప్పారు. పరిశీలన చేయించి అధికారాలు అధికారులకు యిస్తాను అని చెబుతున్నాను.

శ్రీ పిల్లి అప్పారావు (రామచంద్రాపురం) :—అధ్యక్షా, కోఆపరేటివ్ వ్యవస్థనే పూర్తిగా మార్చవలసిన అవసరం ఎంతైనా ఉంది. గ్రామ స్థాయిలో మనం వెయ్యి మందికి అప్పు ఇచ్చే కన్నా 100 మంది ఇచ్చి దానిని సక్రమంగా ఉపయోగించుకునేట్లు చూడాలి. ఎవరికైతే అప్పులు ఇస్తున్నారో వారి జీవిత చరిత్ర చూసి ఇవ్వాలి. ఇచ్చట అప్పు తీసుకొని వెళ్ళి అంతకుముందు బయట అప్పులు చేసినవాటికి వడ్డీల కిందకు చెల్లిస్తున్నాడు. ఆ అసలు ఎప్పటికి తీరుతుందో

ఎకరానికి లోపము అప్పులు ... రు ... నిని ఏ సంవత్సరాలవరకు అడుగ కూడదనేది ... చేసి ... అని ... అరెస్టు చేయాలి. అతను వ్యవసాయం చేసి కొనుక్కొని ... లేకపోతే అప్పు కాకుండా వస్తు రూపంగా వస్తే చాలా బాగుంటుందని, ... మొత్తం మార్గములు పరిశీలించాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—గౌరవనీయులైన అప్పారావుగారి అభిప్రాయాలు నాకు బాగా తెలుసు. అవన్నీ పరిశీలన చేయిస్తాను.

(శ్రీ వి. కోటేశ్వరరావు :—ప్రయివేటు అగ్రికల్చర్ డెవలప్‌మెంటు బ్యాంకులలో పని చేస్తున్నవంటి స్టాఫ్‌కు రెమ్యూనరేషను పెంచడానికి 50 లక్షల రూపాయలు ఇచ్చామని చెప్పారు. అక్కడ సూపర్‌వైజర్సుకు 250 రూపాయల బేసిక్ పే ఉంది. ఎక్కువగా బాధ పడేది. బరువు మోసేది వారే. ఇప్పటికి ప్రయివేటు అగ్రికల్చర్ డెవలప్‌మెంటు బ్యాంకులలో ఒక క్యాడర్‌లో ఉన్నవారికి ఎంప్లాయీస్ ఇన్సూరెన్స్ ఇస్తున్నారు. కాని క్రింద పని చేసే స్టాఫ్‌కు ఇన్సూరెన్స్ లేదు. మెడికల్ ఎలవెన్సు లేదు, వారికి అటువంటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను.

(శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—నేను చెప్పింది సూపర్‌వైజర్లకు ఇచ్చేది కాదు. ఈ ప్రయివేటు అగ్రికల్చర్ డెవలప్‌మెంటు బ్యాంకులు లాంగ్ టెరం పెయిడ్ స్ట్రక్చరులో ఎక్కువ ఇంట్రెస్టు తీసుకుంటే అగ్రికల్చర్ డెవలప్‌మెంటు బ్యాంకునుంచి వారికి వచ్చిన 11 2 శాతం ఇంట్రెస్టులో 40 నుంచి 45 లక్షల రూపాయలు ఇన్‌కైర్ కాస్టు ఆఫ్ మేనేజ్, సెక్యూరిటీ ఆఫ్ ది ప్రయివేటు బ్యాంక్సు అండు ఎంప్లాయీస్ సూపర్‌వైజర్సుకు ... ప్రయివేటు బ్యాంకులలో పనిచేసే వారికిమాత్రమే వారు జీతాలు ఇస్తున్నారని చెప్పాను. సూపర్‌వైజర్సు జీతాలు అవెక్సు అగ్రికల్చర్ డెవలప్‌మెంటు బ్యాంకు ఇస్తుందని నేను చెప్పలేదు.

7-00 p. m. (శ్రీ వి. కోటేశ్వరరావు :—అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేదు. సూపర్‌వైజరీ స్టాఫ్‌కు 200 రూపాయలు బేసిక్ పే ఇస్తున్నారు. పి.ఎల్.ఎమ్. బిలో 400,500 రూపాయలు ఉంది. అందుచేత ఆ సూపర్‌వైజరీ స్టాఫ్‌కు కూడా ఆ విధంగా ఇచ్చేట్లు చూస్తారా?

(శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి:—నేను దానిని పరిశీలన చేయిస్తాను.

(శ్రీ కోరటాల సత్యనారాయణ:—ఇప్పుడు స్టేట్ అవెక్సు సెంట్రల్ లాండు డెవలప్‌మెంటు బ్యాంకు ఏదైతే ఉందో అది ఇన్‌కం టాక్సు పే చేస్తున్నదా? స్టేటు అవెక్సు బ్యాంకులు ఇన్‌కం టాక్సు పే చేస్తున్నాయా? మనం ఇంటెరెస్టు తగ్గించడానికి అనేక మార్పులు తీసుకొంటున్నాము. ఈ మార్పు గురించి కూడా ఆలోచిస్తారా?

(శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి:—కోఆపరేటివ్ డిపార్టుమెంటులో అవెక్సు కాకుండా షార్టు టెరం, లాంగ్ టెరంలలో ఇన్‌కం పే చేసేది లేదు. ఒక్క-

సూపర్ బజారు కన్జ్యూమర్స్ స్టోర్స్‌లో మార్కెట్ ఉంది. ఉదాహరణకు విద్యుత్ సరఫరా ఉన్నాయను కోండి. సేనిపైన రెంట్సు వస్తాయి అనుకోండి. ఆదర్ చాన్ అగ్రికల్చర్ లెండింగు ఉంటే ఇన్‌కం టాక్సు ఉంది. సూపర్ బజార్సులో కన్‌జ్యూమర్సు స్టోర్సులో 80 వేలనరకు ఉండేది. ఇప్పుడు దానిని ఇంక్రీజు చేసారు. ఇప్పుడు కన్‌జ్యూమర్సు సూపర్ బజార్సుకు సేల్సు టాక్సు ఉంది, ఇన్‌కం టాక్సు ఉంది.

(శ్రీ) పి. సుబ్బయ్య:—ఈ సుభ్య రైతుల దగ్గర నాటు వగాకు కొన్నారు. ఆ సందర్భంలో ఇవ్వవలసిన డబ్బు గురించి మంత్రిగారు ఏమీ చెప్పలేదు. ప్రకాశం జిల్లాలో ఇప్పటికి 5 లక్షల చిల్లర రైతులకు ఇవ్వాలి దానిని గురించి చెప్పాలి. రాయలసీమలో కాని తెంగాణాలో కాని—ఎక్కడైనా మెట్ట పార్శంతాలలో బావులు తవ్వారు, నీరు పడలేదు. అది వారి తప్పు కాదు. ఇప్పుడు మనం ఇచ్చిన అప్పులు వాళ్ళ దగ్గర వసూలు చేయాలని అంటున్నారు. ఆ భూములు అమ్మితే కాని రుణాలు తీర్చలేరు. ఇప్పుడు రుణాలు తీర్చాలంటే వారి జీవనోపాధి కోల్పోవటమే. కాబట్టి ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి ఆ పేద రైతాంగానికి రుణాలు మాఫీ చేస్తారా?

(శ్రీ) ఎన్ అమరనాధ రెడ్డి:—నాటు పొగాకుకు మొత్తం 50 లక్షల రూపాయలు రైతులకు ఇవ్వాలి ఈ పుగాకును కొనాలని నిర్ణయం చేసినప్పుడు 8 మాసాలైన పరవాలేదు, తరువాత పే చేసుకుంటే, పుగాకును తీసుకున్నప్పుడు స్లిప్స్ ఇమ్మని అన్నారు. ఆ డబ్బు త్వరలో ఇచ్చేట్లు చూస్తాము. ఇప్పటికి 80 లక్షల కిలోలు కొనడం జరిగింది. ఇప్పుడు మార్కఫెడ్ వారు కొనడం లేదు, నిలిపివేసారు. ఇవ్వవలసిన డబ్బు త్వరతో ఇప్పిస్తాము

(శ్రీ) పి.సుబ్బయ్య:— ఒక వారం రోజులనా, 10 రోజులనా? త్వరలో అంటే ఎప్పుడు?

(శ్రీ) ఎన్. అమరనాధ రెడ్డి:—అతిత్వరలో ఇప్పిస్తాము.

(శ్రీ) పి.సుబ్బయ్య :—వారం రోజులలో అనుకోవచ్చా?

(శ్రీ) ఎన్.అమరనాధ రెడ్డి:—అతిత్వరలో ఇప్పిస్తాను కదా. ఈ బావుల గురించి చెప్పారు. ఉన్న నిధులతో మనం కార్యక్రమం చేయాలి. వెయిడ్డు వెల్సుకు 25% పిన్సివుల్ ఇంటెర్సిస్టులో సబ్సిడి ఇవ్వడం జరిగింది ఈనాడు ఎక్కడ ఈ కార్యక్రమం జరగాలన్నా నిధులు కావాలి. కొన్ని సంవత్సరాలు అయిన తరువాత నిధులు బాగా పెంచుకొని ఎన్ని రాయితీలు ఇచ్చినా ఎవరూ వద్దు అనరు.

మిస్టరు స్పీకరు:— వారు వెయిల్డు వెల్సు గురించి అడుగుతున్నారు.

(శ్రీ) ఎన్.అమరనాధ రెడ్డి:—ప్రభుత్వం ఆంతకుముందే ఒక నిర్ణయం తీసుకున్నది.

శ్రీ పి. సుబ్బయ్య: ఆ రైతాంగానికి వెల్స్ ఫెయిల్ అయినాయి. వారు ఆ రుణాలను ఎగ్గొట్టలేరు ఆ భూమి అమ్మితే కాని రుణాలు చెల్లించలేరు ఆ భూమి అమ్మడానికి లేకుండా పోతుంది ఆ రైతు తప్పు ఏమీ లేదు. ట్యూబ్‌వెల్ వేయించుకోవాలనే ఆశతో ఆ పని ఎన్నుకున్నాడు. దురదృష్టవశాత్తూ నీళ్లు పడలేదు కనుక ఆతని ఆర్థికాభివృద్ధి పోకూడదు, సన్నకారు రైతులకు కనీసం 5 ఎకరాల లోపు ఉన్న రైతులకు అయినా రద్దు చేయమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—అధ్యక్షా, మేము అమెరికాలో పుట్టినట్లు, సుబ్బయ్య గారు రష్యాలో పుట్టి పేదరైతు పక్షపాతిగా ఉన్నట్లు మాట్లాడితే ఎట్లాగ? We are for the farmers we are for the weaker section. ఫెయిల్డ్ వెల్స్ కార్యక్రమం కింద ప్రభుత్వం చేబట్టిందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. వెంకట్ శ్యామలరావు :—అధ్యక్షా, మంత్రిగారు తీసుకువచ్చిన ఎమెండుమెంట్లలో ఫీచర్స్ ఉన్నాయి. మరి ఈ వేళ డిమేండులో కూడా ఫీచర్స్ ఉన్నాయి మన్ మీలో కూడా ఫీచర్స్ ఉన్నాయి. వారికి అంతా మంచి ఫ్యూచరు ఉండవచ్చు. అందులో సందేహము లేదు. కాని అధ్యక్షా, చిక్కోళ్లు అనేవి అగ్రిమెంట్ రూపకారములో ఉన్న మా శ్రీకాకుళం సెంట్రల్ బ్యాంకు గురించి ఫ్యూచరు ఏమిటి నంబరు వన్. నంబర్ టు. ఇంత వరకు ఎక్కడా ఎమెండుమెంట్స్ లేనటు ఆపరేషనులు. పోర్టు ఆపరేషను, మేజరు జరగనివి అసలు ఆపరేటివ్ వ్యవస్థ. సర్దుబాటు కావడానికి అవకాశం లేదు. దీనిని మొత్తంగా సమగ్రమైనటువంటి ఒక కాంప్రహెన్సివ్ కోపరేటివ్ బిల్లుతీసుకువచ్చి డిమోక్రసీ ఇన్ ప్రిన్సిపుల్ మనం అంగీకరించాము కనుక కోపరేటివ్ రిజిస్ట్రారు స్థాయిలో నాన్ అఫిషియల్ బాడీ వేయడానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా? ఇక మూడవది. ఎక్కడ ప్రారంభించినా సరే, భూమి గుండ్రముగా ఉన్నది అన్నట్లు, అక్కడికే వచ్చినట్లు ఏ సబ్జెక్టు మీద ప్రారంభించినా చివరికి ఇందిరాగాంధీ ప్రస్తావన తీసుకురావడం, అచ్చన్నగారి పరిభాషలో వెంకయ్య వాయుడిగారికి ఏమైనా రోగమా ?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఎవరికి రోగము ఉందో ఎవరు ఆ రోగమువల్ల గెలిచారో రోగగ్రస్తులైన జనానికి అందరికీ తెలుసు. మంత్రిగారిని క్లారిఫికేషను అడుగుతూ ఇలాంటి మాటలు మాట్లాడే రోగము శ్యామలరావుగారికి ఎప్పుడు వచ్చింది ?

శ్రీ పూల సుబ్బయ్య :—అది అంటురోగముగా తయారయింది.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—అధ్యక్షా, శ్యామలరావుగారు శ్రీకాకుళం సెంట్రల్ బ్యాంకు గురించి చెప్పారు. ఇటీవల అది మంచి కార్యక్రమంచేస్తోంది. మంచి కలెక్షన్లు చేస్తున్నారు. అది సరిగా పనిచేయనిమాట వాస్తవం. తరువాత ఇటీవల 4,5 పర్యాయాలు నేను శ్రీకాకుళం జిల్లా పోయినప్పుడు రెవ్యూ చేయడం, మేమ అదృష్టమో, దురదృష్టమో ఆ జిల్లాకి ఇన్‌చార్జి మినిస్టరుగా ఉండి అక్కడ సహకార వ్యవస్థలు సరిగా పని చేయకుండా పోవడం దానిని బాగా

రీ లైటలైజు చేసి చేయాలి అని చెప్పి అక్కడ ఉన్న కొంతమంది ఉద్యోగస్తులకు కూడా ఉద్వేగం చేసి దానిని రిపోర్టు చేసి వ్యాంకుకు పంపినటనికాగా ఆ నిర్ణయాన్ని ఒక కార్యక్రమం చేయడమూ ఉన్నారు. కాబట్టి ఈ కోపరేటివ్ బిల్లు అన్నారు ప్రజలకు ఉపయోగపడే ఏ కార్యక్రమము అయినా తెచ్చేదానికి ప్రభుత్వం వెనుకాడదు.

శ్రీమతి ఎం. స్వరాజ్యం (తుంగతుర్తి):—అధ్యక్షా కోఆపరేటివ్ బ్యాంకును గురించి చెప్పాము గత ఎలక్షన్లలో కూడా అన్నాము. అయినా ఆచరణలో జరగడంలేదు అందుకని అవి జరగడంలేదని మీరు ఏమి చర్యలు తీసుకున్నారో ఇంతవరకు ఏమీ చెప్పలేదు. ముఖ్యంగా బంజరు భూములు నిర్మూలనం చేసి తినబడ్డాయి అక్కడక్కడ అని నేను సూర్యాపేట గురించి మీ ముందరికి తెచ్చాను దీనికి మినిస్టరుగారు ఏమి సమాధానం చెబుతారు ఏమైనా విచారించారా? అన్నది ఒకటి. రెండవది నేను అడగదలచుకున్నది వ్యవసాయంలో పాత నాగళ్ళతోనే దున్నడం చేస్తూ ఉన్నారు దానివల్ల సాగరుకింద వచ్చి నటువంటి భూమిని దున్నలేక కలుపు పట్టి చాల అవస్థ పడుతున్నారు. అది ఎగుడు దిగుడుగా దున్నటంవల్ల పంటలు లేక చాల అవస్థ పడుతున్నారు. అందువల్ల మంత్రి గారు కాస్త ఆలోచించి వ్యవసాయ రంగంద్వారాగాని, సహకార రంగంద్వారా గాని ట్రాక్టర్లను ప్రవేశపెట్టి సాగరుకింద ముఖ్యంగా వీరు ఇస్తున్నట్లు ట్రాక్టర్సుని సమిష్టిగా ప్రవేశపెట్టిగాని లేదా తీసుకుని అయినా సరే అట్లా ఇచ్చేందుకు గ్రామాలలో ఏమైనా ఏర్పాటు చేస్తారా? అలాగే గ్రామాలలో నిత్యావసర వస్తువులు ఒక్కొక్కసారి ఒకదానికి పెరిపోవడం ఒకదానికి తగ్గిపోవడం ఉన్నది, మరియొక్క శాసనాలు వల్లకూడా కిరసనాయిలు లాంటిది ఒకసారి దొరకకపోవడం ఇలాంటి ఎగుడు దిగుడులు జరుగుతూ చాల ఇబ్బందులు పడుతున్నారు. అందుకని మహిళా సంస్థలద్వారా గ్రామ గ్రామానికి చౌకదుకాణాలు పెట్టించి వాటిద్వారా సరసమైన ధరలకు నిత్యావసర వస్తువులు జీవితావసర వస్తువులు వేదలకు అందేటట్లు ఏర్పాటు చేస్తారా? అలాగే పంచాయతీ ఎన్నికలకు సహకారసంస్థల ఎన్నికలకు పోటీ ఎందుకు పెట్టారు? పంచాయతీ ఎన్నికలు ఎప్పుడో జరుగుతాయి? సహకార ఎన్నికలు త్వరగా జరిపించి మీరు దీనిని రీఆర్గనైజు చేయడానికి ఎందుకు పూనుకోనడంలేదు? ఇనంలో లోనంలో ఒక భాగము అయి నటువంటి సంస్థలను అలాగే పడేస్తే ఇప్పుడు ఏవిటకో రోగాలు అన్నారుగాని పశువాత రోగము వీటికి పట్టింది, ఆ పశువాత రోగాన్నివారణకు ఆపరేషను చేయక పోతే అందరికి రోగము పడుతుంది. పెద్ద రోగము. ఆ రోగము యేమిటి అంటే జనంతో మనం కొంటినిజమ్‌లో పడి అలు సర్దుబాటులో పడే రోగము మనకు వస్తుంది అందుకని దీనిని సీరియస్‌గా తీసుకొని దీనికి ఏమైనా ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి:—అధ్యక్షా, అమ్మగారు చెప్పారు. సూర్యాపేట విషయం చెప్పారు. నేను ఎంక్వయిరీ చేయించినది ఇంతకు ముందే దానిపై ఎంక్వయిరీ ఆర్డరు చేయడం అయింది. జరుగుతుంది ఇంకా ఆ కార్యక్రమం జరగకుండా పోతే వారు నాకు ఆ ఇన్ఫర్మేషను పంపిస్తే ఒక అధికారిని పంపించి

ఎంక్వయిరీ చేయించి ఎవరినికి బాధ్యులో వారివయిూ కఠినమైన చర్య తీసుకోడానికి ప్రయత్నం చేస్తాము. మహిళా సంస్థల ద్వారా నిత్యవసర వస్తువులు సరఫరా చేస్తామని చెప్పారు. మంచి విషయం చెప్పారు. ఎప్పుడు ఎన్.సి.డి.సి. కార్యక్రమం సొసైటీద్వారా, సూపర్ బజారుద్వారా ఈ కార్యక్రమం ప్రారంభించి ఒక వేన్ పెట్టి ఈ నిత్యావసర వస్తువులు సప్లయి చేసే ఒక కార్యక్రమం ఉన్నది వారు మహిళా సంస్థలద్వారా చేయమని చెప్పారు. అదికూడా నేను పరిశీలన చేస్తాను.

శ్రీ వి వెంకట రత్నం నాయుడు :—అధ్యక్షా, ఈ వయబుల్ సొసైటీస్ ప్రారంభంలో కొన్ని సొసైటీలు ఏర్పాటు చేయడం జరిగింది. వాటిని గురించి ఇంతకు ముందు నేను మాట్లాడినప్పుడు చెప్పాను. వాటికి ప్రగతి సౌకర్యం లేదు. అప్పు తీరిగి చెల్లించినవారికే అప్పు ఇచ్చే పద్ధతి ఇప్పుడు సెంట్రల్ బ్యాంకులో జరుగుతోంది. ఈ పద్ధతిగా అయితే కొత్తగా ఏర్పాటయిన సొసైటీస్ ప్రగతి లేకుండా పోయే ప్రమాదం ఉంది. కావలి తాలూకాలో కొత్తగా ఏర్పాటయిన సొసైటీ ఉన్నది. ఇటీవల కొత్తగా యేర్పాటయిన సొసైటీలకు కొన్ని నిధులు కేటాయించక పోతే వాటి ప్రగతి సౌకర్యం దెబ్బతింటుంది, దానినిగురించి ఆలోచన చేయాలి మేరు కేపిటల్ మొత్తమును తీసి అసొసైటీ కే ఇచ్చి వారికి లెండింగు ఇంటరెస్టు కాకుండా, ఆ సొసైటీకి ఆదాయం కింద ఇవ్వాలి. ఎట్లాగూ డివిడెండు ఇచ్చే పరిస్థితి లేదు. సెంట్రల్ బ్యాంకు నష్టము చూపిస్తోంది. అటువంటప్పుడు ఈ మేరు కేపిటల్‌మీద వారికి ఎలాంటి ఆదాయము వచ్చే పరిస్థితి లేదు. కనుక ఎవెక్సు బ్యాంకునుంచి తీసుకొనే ఇంటరెస్టు అయినా ఆ సొసైటీ ఆదాయానికి అనండి లేపోతే ఆ మెంబరు ఖాతాకు అనండి జమచేసే పరిస్థితి ఏమయినా ఆలోచన చేస్తారా ?

శ్రీ ఏ. నారాయణస్వామి వెంకట్రి :—గోడౌను లోను గురించి నేను డిమాండుమీద మాట్లాడినప్పుడు చెప్పి వుంటిని. ఇప్పుడు చాలవరకు రైతులు గత సంవత్సరం, ఈ సంవత్సరం బాకీలు పడిపోయి ఉన్నారు. కాబట్టి ఆ గోడౌన్సు లోన్సు అవకాశం ఇస్తేనేకాని రైతులలో ప్రస్తుతం ఉన్న ఋణరోగము విము క్తి అయ్యేటట్లు లేదు. ఈ రోగము అరికట్టించడానికి డాక్టరుగారేమో అమరనాథ రెడ్డి గారు తప్పకుండా ఈ అవకాశాన్ని కల్పించగలరని నేను భావిస్తున్నాను.

శ్రీ కె. వి. సిద్ధయ్య :—ఇప్పుడు జనతా బజారులు ఏర్పాటు చేస్తున్నారు కదా ! వాటిని గ్రామీణ ప్రాంతాలలో పెట్టి సామాన్యమైన జనులకు, రైతాంగానికి నిత్యావసర వస్తువులను సరసమయిన, సరిఅయిన ధరలకు ఇప్పించేందుకు మంత్రిగారు ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—నారాయణస్వామి గారు చెప్పారు. వెంకట రత్నం నాయుడుగారు చెప్పారు. వయబులిటీ సొసైటీల గురించి అక్కడ క్రొత్త సభ్యులకు ప్రగతి సౌకర్యం ఏర్పాటుచేసే పరిస్థితి, కొత్త సభ్యులకు అక్కడ వనరులను అట్టి ఇచ్చే పరిస్థితి ఉంటే అభ్యంతరము లేదు. కొత్త సభ్యులకు ఇవ్వకూడదు అనే రూల్ లేదు. వాటిని అంతా కూడా మనం వైవాన్షియల్ ఎబిలిటీ పెంచుకునే

వద్ధతిని మనం డిపోజిట్స్ ద్వారా కార్యక్రమాలు తెచ్చుకోవాలి. ఇంతకుముందు జనతా పాపుల సంగతి చెప్పారు. నిజంగా రూరల్ ఏరియాలోనే పెట్టాలనే ఉద్దేశం ఉంది. వారి ప్రక్క తాలూకాలోనే కాళవా స్థితో ఒక ఎన్.సి.డి.సి. కార్యక్రమం 40, 50 గ్రామాలకు పోయి ఆ పేను మైకు ఒకటి పెట్టుకొని ఈ ఫలానా దినము ఫలానా హాజనవాడలకు వస్తుందని ఫలానా గ్రామానికి వస్తుందనిచెప్పి అటువంటి స్కీములు సుమారు 50, 60 ఆంధ్రదేశంలో ఉన్నాయి. కావాలి అంటే మీగతా గ్రామాలకు కూడా ఎక్స్‌టెండు చేసేదానికి ఎన్.సి.డి.సి. ఇటీవల ఒక కార్యక్రమం రూపొందించడంకూడా జరిగింది. నారాయణస్వామిగారు చెప్పారు. వాటిని గూడా పరిశీలిస్తాను. గోడౌన్సుకి 80 కోట్ల రూపాయలు ఒక కార్యక్రమం పెట్టుకున్నాము. ఫుడ్‌ఫర్ వర్క్ ప్రోగ్రాములో, ఎపెక్స్ బ్యాంకు స్టేటు కోపరేటివ్ బ్యాంకు ఇచ్చే కొంత లోను తరువాత గవర్నమెంటు కొంత లోను ఇచ్చే ఫుడ్‌ఫర్ వర్క్ ప్రోగ్రాములో ఒక కార్యక్రమం చేసుకునేదానికి అదే విధంగా రూపొందిస్తున్నాము.

శ్రీ కె. విజయనరశింహారాజు (భీమవరం):—వెస్టుగోదావరిలోనే ఉన్న భీమవరం తాలూకా కృష్ణాజిల్లా బందరు బ్యాంకులో ఉంది. ఆ బ్యాంకని విడదీయమని చాలకాలం నుండి మన మంత్రులను అడగడం, శాసనసభలో చెప్పడం జరిగింది. ఏ కారణం చేతనోగాని బహుశ: కృష్ణాజిల్లా వారు ఏమైనా ఆపుచేస్తున్నారేమో అర్థము అవడంలేదు. వెస్టుగోదావరినుండి బందరు వెళ్ళండి అంటే చాల ప్రయాసగా ఉంది. మా జిల్లాలోనే పెట్టండి, మా ఏలూరు ఉంది ఆ సెంట్రలు బ్యాంకులో కలపరు కృష్ణాజిల్లాలో కలుపుతున్నారు. వారు పలుకుపడి పెట్టి వారిమీద ఉపయోగిస్తున్నారేమో అని మాకు అనుమానం. మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ ఎన్. అమరనాధరెడ్డి:—ఇది ఈ ప్రభుత్వం చేసింది కాదు. ఈనాడు ఉన్న 21 జిల్లాలకు 28 బ్యాంకులు ఉన్నాయి. భువగిరి తాలూకాకు ఒక బ్యాంకు నల్గొండ జిల్లాలో రెండు బ్యాంకులు మచిలీపట్టణం విజయవాడలో ఉన్నాయి. ఈస్టు గోదావరి జిల్లాలో నాలుగు బ్యాంకులు ఉన్నాయి. శ్రీకాకుళం, విశాఖపట్టణంలలో 2 బ్యాంకులు ఉన్న విజయనగరం బ్యాంకు కూడా విశాఖపట్టణంలో ఉండవలసింది. విజయనగరం బ్యాంకుకి శ్రీకాకుళం జిల్లాలో చాల ప్రాంతాలు ఉన్నాయి.

రాజుగారు చెప్పారు; పశ్చిమ గోదావరిజిల్లా ప్రాంతానికి ఇప్పుడు మచిలీపట్టణంలో బ్యాంకు ఉంది, ఇంతకు ముందు కమిటీ వేయడం, ఆ కమిటీ రిపోర్టు ప్రభుత్వానికి రావడం జరిగింది. ఇప్పుడు ఎక్కడ ఏమి మాట్లాడినా రాజకీయంగా ట్రెషర్ వచ్చే పరిస్థితులు ఇంతకు ముందు ఉన్నాయి కాబట్టి దానిని నిలుపు పెట్టారు దానిని మళ్ళీ పరిశీలన చేసి ఏది రైతాంగానికి ఉపయోగపడేదో ఆ కార్యక్రమం చేయడానికి ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని మనవి చేస్తున్నాను

శ్రీ బి. రాందేవ్ :—అధ్యక్షా, నాకు సంబంధించిన డివిజిన్ వాజ్ బెండరీ, జైలీ డెవలప్ డిపార్టుమెంట్సు విషయంలో ఎనమండుగురు గౌరవసభ్యులు 7-20 p.m.

మాట్లాడారు. అందులో కామన్ సూచనలు కొన్ని ఉన్నాయి. వాళ్ళ పార్లమెంటులో వెటర్నరీ యూనిట్స్ లేవని, యూనిట్స్ ఉన్నచోట డాక్టర్సు, కంపౌండర్సు లేరని, ఆ యూనిట్స్‌లో కొన్నిచోట్ల మందులు లేవని, డైరీ డెవలప్ మెంటు కార్పొరేషనునుంచి కావలసినంతగా చిల్లింగు సెంటర్సు, కూలింగు సెంటర్సు, స్థాపించాలని సూచించారు. వెటర్నరీ యూనిట్స్‌కు సంబంధించి 1977 వ సంవత్సరంలో ఏనిమల్ హజ్‌బెండరీ డిపార్టుమెంటును రీఆర్గనైజు చేసిన దానికి ముందు 8009 వెటర్నరీ సంస్థలు, అందులో కొన్ని రూరల్ లైవ్ స్టాక్ యూనిట్స్, కొన్ని సూపర్ వైజరీ యూనిట్స్ కొన్ని వెటర్నరీ ఆస్పత్రులు ఉండగా, రీ ఆర్గనైజేషన్ తరువాత 8558 అయినాయి. అంటే 547 పెరిగాయి. అందువల్ల డాక్టర్సు కొరత వచ్చింది, కొంత కాంపౌండర్సు కొరత వచ్చింది. ఇంకా 400 కొత్తవి కూడా స్థాపించాలని ప్రొగ్రాము ఉంది. ఆ కొరత ఎప్పుడు పూర్తి అవుతుందంటే కొంతమంది కాంపౌండర్సు ట్రయినింగులో ఉన్నారు. డాక్టర్సు కూడా కొరత ఉంది. ఆంధ్ర ప్రాంతంలో 19 డాక్టర్ల కొరత ఉంది. తెలంగాణాలో 68 డాక్టర్ల కొరత ఉంది. ఆంధ్ర ప్రాంతంలో పరీక్షలు పూర్తి అయిన తరువాత వీరి నియామకాలు అయిపోతాయి. అప్పుడు కొరత ఉండదు తెలంగాణాలో రెండు సంవత్సరాలలో కొరత లేకుండా పూర్తి అవుతుంది. కంపౌండర్సు కొంతమంది ట్రయినింగులో ఉన్నారు. అది పూర్తయిన తరువాత కాంపౌండర్సు, మరియు లైవ్ స్టాక్ అసిస్టెంట్సు కొరత తీరుతుంది. ఇప్పుడు 505 మందికి పరీక్షలు అయిపోయి మార్చి ఆఖరులో రిజల్టు వస్తాయి. ఏప్రిల్‌లో వీళ్ళకు నియామకాలు జరుగుతాయి. కొందరు పనిచేసే కంపౌండర్సు ఉన్నారు. వారు లైవ్ స్టాక్ అసిస్టెంట్సు పరీక్షలో కూర్చున్నారు, వీళ్ళను కూడా నియామకం చేస్తే ఆ కొరత పూర్తి అవుతుంది. ఇకముందు 400 యూనిట్స్ స్థాపించే విషయం అప్పుడు డాక్టర్స్ గాని కంపౌండర్సుగాని సర్ప్లస్ ఉండే విషయం చూసుకొని స్థాపించగలమని మనవి చేస్తున్నాను. There is one veterinary institution for every 5,300 feedable cattle and we are much ahead of the recommendations of the National Commission on Agriculture which deisres to provide one instution for every 20,000 by 1980 and forevery 10,000 by the year 1990 ఇట్లా నే. నల్ కమిషన్ ఆఫ్ ఎగ్రికల్చర్ రికమండేషన్ ఉంది. మందుల విషయం వెటర్నరీ ఆస్పత్రులకు ముందు 1500 రూపాయలే ఉంది. ఇప్పుడు 6000 రూపాయల వరకు ఇస్తున్నాము. లైవ్ స్టాక్, సూపర్ వైజరీ యూనిట్సుకు 1000 రూపాయలు ఉంటే ఇప్పుడు 8000 రూపాయలు ఇస్తున్నాము. రూరల్ స్టాక్ యూనిట్సుకు 700 రూపాయలు ఉంటే ఇప్పుడు 2000 రూపాయలు ఇస్తున్నాము. ప్లాన్ బడ్జెట్ కట్ అయిపోయిన తరువాత కొంత తక్కువ ఎమౌంటు అయిపోయింది. పోయిన సంవత్సరం 1978-79 లో నాన్-ప్లాన్‌లో 53.48 లక్షలు పెట్టాము. ఇప్పుడు 57.28 లక్షలు పెట్టాము. ప్లాన్‌లో 12.89 లక్షలు ముందు ఉంది. ఇప్పుడు 7.72 లక్షలు పెట్టాము. ఎందుకు తక్కువ అయిందంటే ప్లానులో రిడక్షను వచ్చినందువల్ల. 6 పాయింటు ఫార్ములాలో 5.75 లక్షలు ఉంటే ఇప్పుడు 5.00 లక్షలు పెట్టాము. డ్రాట్ ప్రోన్ ఏరియా

ప్రోగ్రామ్‌లో 6.82 ఉంటే 6.06 పెట్టాము. లైవ్ స్టాక్ ప్రొడక్షన్ ప్రోగ్రాములో 12.10 ఉంటే ఇప్పుడు 8.00 లక్షలు పెట్టాము. టోటల్ 89.84 లక్షలు ఉంటే 1978-79 లో 1979-80 లో 84.58 లక్షలు పెట్టాము. అందువల్ల కొరత ఏమీ ఉండదు. అవసరం ఉంటే ఎమర్జన్సీ కేసెస్‌లో ఇంకా డబ్బు కూడా కేటాయిస్తాము. డెవ్యూలేషన్ మీద కొంతమంది డాక్టర్లు పోయారు. అందువల్ల డాక్టర్లు కొరత ఉంది. చిల్లింగ్ సెంటర్లు, కూలింగ్ సెంటర్లు విషయంలో డైరీ డెవలప్‌మెంట్ వారు నడుపుతున్నవి మథర్ డైరీస్ అని, జిల్లా డైరీస్ అని ఉన్నాయి. చిల్లింగ్ సెంటర్లు ఉన్నాయి. మినీ చిల్లింగ్ సెంటర్లు, కూలింగ్ సెంటర్లు మొత్తం 57 ఉన్నాయి. కొన్ని ప్రపోజల్స్ ఉన్నాయి. కాత్తగా చిల్లింగ్ సెంట్లు పెట్టాలంటే నాలుగేళ్ల వరకు అవి వైబుల్ కాదు, నష్టం వస్తుంది. ఇప్పుడు 22 ప్రపోజల్స్ ఉన్నాయి. ఆ చిల్లింగ్ సెంటర్లు గానీ, మినీ చిల్లింగ్ సెంటర్లు గానీ పూర్తయిన తరువాత కొత్త ప్రపోజల్స్ తీసుకోవచ్చు ఇప్పటికి కొత్తగా కావాలంటే అవి చాలా డబ్బు నష్టం భరించవలసి వస్తుంది. The Dairy Development Corporation is not in a position to take up new schemes. శోభనాద్రీశ్వరరావుగారు ఆపరేషన్ ఫ్లడ్స్ విషయం చెప్పారు. అది చాలా మంచి స్కీము. రూ. 488 కోట్లు మొత్తం దేశానికి అవుతుంది. మనం అది ఒప్పుకున్నాము. In Principle that it must be based on cooperative system on Anand pattern. ఆనంద్ పేట్రన్‌లో సిస్టం ఒప్పుకున్నాము కానీ కండిషన్స్ ఏమీ ఉన్నాయంటే ఇప్పుడు ఉన్న కార్పొరేషన్‌ను ఫెడరేషన్ చేయమంటారు. విలేజి లెవల్‌లో కేపిటల్ ఏర్పాటు చేయాలి. దానికి కొంత సమయంపడుతుంది. ఆ కండిషన్స్ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. చైర్మన్ మిల్క్ సహకార కేంద్రానికి అప్లయి చేశారు. వారు మిల్క్ ప్రొడ్యూసర్స్ నుంచి కలెక్టు చేస్తున్నారని, డైరీ డెవలప్‌మెంట్ వారి కాంసెంట్ తీసుకొని కలెక్టు చేయమని, డిడక్ట్ చేయమని చెప్పారు. అట్లా ఏమన్నా వస్తే నేను డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారికి చేపుతాను. There is no force. ఫోర్సు చేసినట్లయితే వాళ్ళు ఇవ్వద్దని చెపుతాను. కలక్టు చేయవద్దని మనవిచేస్తున్నాను, 80 వేల రూపాయలు మిల్క్ చిల్లింగ్ సెంటర్, చల్లపల్లికి కడతాము అన్నారు. కలక్టు చేసినట్లు తెలిసింది. ఆ ఫైల్ తెప్పించాను. అప్పుడు కార్పొరేషన్ లేదు. మిల్క్ కమిషనర్ ఉండె. సెక్రటరీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కమిటీ మిల్క్ చిల్లింగ్ సెంటర్, చల్లపల్లి ప్రొపోజ్ చేసాడు. 80 వేల రూపాయలు కలెక్టు చేశాము, కలెక్టరు లక్ష రూపాయలు ఇస్తున్నాడు, మీరు బిల్డింగు ప్రారంభించమని ప్రొపోజ్ చేసాడు. కానీ డిటెయిల్స్ తెలియడం లేదు. ఫైల్ చూసిన తరువాత చెపుతాను. ఏమన్నా ఉన్నట్లయితే వారికి నేను తెలియపుతానని మనవిచేస్తున్నాను. వెంకటేశ్వరచౌదరిగారు ఫుట్ అండ్ మౌత్ వాక్సిన్‌కు హాఫ్ రేట్ కలెక్టు చేస్తున్నారు అని చెప్పారు. అది పాజిబుల్ కాదు. చాలా కాస్ట్‌లీ మెడిసిన్. రూ. 6-75 పైసలు కాస్ట్ అవుతుంది. ఇప్పుడున్న మెడిసిన్స్ హాఫ్ పైసాకు గవర్నమెంట్ ఆఫ్ యిండియా వారు యిస్తున్నారు. వేరే మెడిసిన్స్ కొనబడుతున్నవి. 18 వాక్సిన్స్ 7-30 p.m.

మనం ప్రొడ్యూస్ చేస్తున్నాము. ఫుట్ అండ్ మౌత్ వాక్సిన్ చేయాలని హైదరాబాదులో ఒక ఫాక్టరి పెట్టాలని గవర్నమెంట్ ఆఫ్ యిండియా వారు ప్రయత్నం చేస్తున్నారు. అది మనకు వచ్చినట్లయితే అప్పుడు మనం చూసుకోవచ్చు. ఇప్పుడు కష్టంగా వున్నది. It is not possible to reduce the price or to give it free of cost. ఫాస్ఫేజన్ సెరున్ చిత్తూరు జిల్లాకు యివ్వాలని చెప్పారు. ఎప్పటివరకు అయితే లిక్విడ్ నైట్రోజెన్ ప్లాంట్ తయారు గాదో అప్పటివరకు పాజీబుల్ కాదు తిరుపతిలో నైట్రోజెన్ ప్లాంట్ తయారు అవుతున్నది. అది అయిన తరువాత చిత్తూరులో ఫోజెస్ సెమన్ యివ్వడానికి యింకా ఎడ్జాస్టింగ్ డిస్ట్రిక్ట్స్‌కు కూడ యివ్వవచ్చునని మనవి చేస్తున్నాను. పూల సుబ్బయ్యగారు గ్రేడెడ్ యానిమల్స్ యివ్వాలి అని చెప్పారు. గ్రేడెడ్ మిల్క్ లేకుండా పాలు ఎట్లా వస్తుంది? గ్రేడెడ్ మిల్క్ యివ్వాలనే పద్ధతి వున్నది. గవర్నమెంట్ ఆఫ్ యిండియా యిన్‌స్ట్రక్షన్స్ ఉన్నాయి. నేషనల్ కమిషన్ ఆన్ అగ్రికల్చర్ వారిది కూడ యిదే ఉద్దేశ్యం వున్నది. సబ్సిడి కాంపొనెంట్ ఎదైతే వున్నదో అది యివ్వడం లేదని చెప్పారు. అది కలెక్టరుతో మాట్లాడి తొందరగా ఎక్స్‌పిడైట్ చేస్తామని మనవి చేస్తున్నానండి. జగన్నాథంచారు మానుసూరులో ఫారం వున్నది ఆఫారం నుంచి పశువులు బైటకు అమ్మడం లేదని చెప్పారు. అది నిజమే. క్రొత్త పశువులు తయారైనాయి. ఆ పశువులు అమ్ము కామని మనవి చేస్తున్నాను. కట్ మోషన్స్ యిచ్చారు. వెటరినరి యిన్‌స్టిట్యూషన్స్ తక్కువ ఉన్నాయి. చిల్లింగ్ సెంటర్స్ ఎక్కువ చేయాలి. కొల్లాపురం మార్కి గద్వాల్‌లో పెట్టారు అని. అది టెక్నికల్‌గా ఫిజిబుల్ కాదని రిపోర్టు వచ్చిన తరువాతనే. ఆ డెవలప్‌మెంట్ కమిటి ప్రూవ్ చేస్తేనే కలెక్టరు మార్చినారు. క్రొత్తగా చేయలేదు టెక్నికల్ రిపోర్ట్ వచ్చిన తరువాత దానిని ఆధారం చేసుకొని చేసినారు. కట్ మోషన్స్ ఎన్ని ఉన్నాయో అవి విత్‌డ్రా చేసుకొని ఈ బడ్జెట్స్ ఏకగ్రీవంగా ఆమోదించమని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్.ఎమ్. మనోహర్ (అచ్చంపేట):—నా నియోజకవర్గం అచ్చంపేట తాలూకాలో కొండవాగుల గ్రామం ప్రక్కన, మాజి మంత్రి ఎస్ వెంకటస్వామి రెడ్డిగారు వెయ్యి ఎకరాలు ఫారెస్ట్ లాండ్ కబ్జపడి తెచ్చుకొని బ్రహ్మాండంగా కాటిల్ బ్రీడింగ్ సెంటర్ తయారుచేసి యిచ్చారు, దురదృష్టం.

The Director from other region gave a wrong report. As a matter of fact there is every facility like water, grass, etc. and with help of the Chairman, Telangana Regional Committee (Planning and Development), sanction was obtained for Rs. 5000/- and the Collector of Mahboobnagar district was also asked to do the necessary survey. Mr. Ramdev, Minister for Animal Husbandry also was kind enough to refer the matter. I pray Mr. Ramdev to take up this project and see that it is completed.

శ్రీ వి. రామదేవ్:—ఇది డిపార్ట్‌మెంట్ ఇవ్వకోతేదనే విషయంకాదు, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్స్ రాచ్చినది. ఇక్కడ కాదుఅని చీఫ్ కన్‌సర్వేటర్ జియాలజిస్ట్ రిపోర్ట్ యిచ్చారు.

Even then he has given a representation. I shall go into the matter. అదంతా పూర్తి యిన్ వెస్టిగేట్ చేయమని మళ్లీ వానాము. అది వచ్చిన తరువాత చూసుకుంటాము.

Sri R M. Manohar:-After that no action has been taken on this issue. The Chenchus and Lamoadis in that area are roaming about without any occupation they are starving.

Sri B. Ramdev:-If the funds are given and water is not available. what will happen?

Sri R.M. Manohar:-I will resign my membership if water is not available.

Sri B. Ramdev:-It is not the Director of Animal Husbandry : it is the Geologist who has given the report.

Sri R M. Manohar -Rs. 5000/—has been sanctioned by the Telangana Planning & Development Committee Chairman and I request that a report may be called for immediately and proper action taken in that direction.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:— మంత్రిగారు తమ సమాధానంలో ఒప్పుకొన్నారు. 30 వేల రూపాయలు చల్లపల్లి వరియాలో వసూలు చేసిన మాట వాస్తవం అని. అది తిరిగి యిస్తారా? అక్కడ మిల్క్ చిల్లింగ్ సెంటర్ పెడతారా?

(శ్రీ బి.రామ్‌దేవ్:— పామ్రులో వున్నది. యింకోచోట వున్నది. రెండు దగ్గర దగ్గర ఉన్నాయి. అందువల చిల్లింగ్ వెంటర్ పెట్టే ప్రశ్న లేదు.

Who has collected the money? The President of the producers Union has collected. I will read the letter:

"We the members of the Building Construction Committee, Milk Chilling Centre, Challapalli, write the following few lines for favourable consideration of the Milk Commissioner and request for the issue of early orders for starting the milk chilling centre construction work. The Collector, Krishna has kindly promised to provide 2/3 funds, i.e., Rs. 1 lakh from the Welfare Fund and the remaining 1/3 i.e., Rs. 50,000/- is being contributed by the milk producers of the area a sum of Rs. 30,000/- is already collected and we have also made ready certain material like bricks, sand, etc. worth Rs. 10.000/- as our contribution and the remaining Rs 10,000/- will be made available after starting the work. The foundation-stone was laid by Dr. K. Bhattacharya, Dairy Development Officer, Government of India and the Milk Commissioner, Hyderabad presided over the function. Therefore in view of the above circumstances, we request the Milk Commissioner to kindly arrange for the immediate commencement of the work.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:— ఆ డబ్బు పాల ఉత్పత్తిదారుల [illegible] దగ్గర లేదు. డైయిరి డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో వసూలు చేసే ఉద్యోగస్థులు, అంతా కలెక్ట్ చేశారు. ప్రొడ్యూసర్స్ దగ్గర నుంచి కలెక్ట్ చేశారు. [illegible]

ఆ లెటర్ వ్రాసి ఉండవచ్చు. డబ్బు ఆ ఆఫీసర్ దగ్గర వున్నది. అది ఏమైనది అని అడుగుతున్నాము.

(శ్రీ) వి. రామ్‌దేవ్:— ఆ భోగట్టా మాకు యిస్తే తెలుసుకుంటాను. వేరు అడిగితే వారు చెప్పలేదు.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:—ఆ డబ్బు తిరిగి యిచ్చేయమనండి. దగ్గరే చిల్లింగ్ సెంటర్ వున్నది ఆ రోజులలో అక్కడ పెడదామని ఉత్పత్తిదారుల దగ్గర కలెక్ట్ చేసారు.ఆ డబ్బు తిరిగి యిప్పించివేయండి.

(శ్రీ) వి. రామ్‌దేవ్:— లెటర్ చూస్తే ప్రొడ్యూసర్ దగ్గర ఉన్నదని తెలుస్తున్నది.

(శ్రీ) వి. శోభనాద్రీశ్వరరావు:— అయితే నేను యిస్తాను.

(శ్రీ) జి.వెంకట నారాయణ రెడ్డి (మదనపల్లి) :—మదనపల్లిలో దాదాపు 4,5 మాసాల క్రిందట చిల్లింగ్ సెంటర్ స్టార్ట్ చేశారు. కాని యింతవరకు స్టాఫ్ లేదు. మిల్క్ కాస్ యిస్తామని గొప్పగా చెప్పుకొన్నారు. సమితిలో 180 కాస్ యిస్తామని చెప్పినారు గాని ఏ బ్యాంక్ దగ్గరకు పోయినా ఒక్క అవు తీసి యిచ్చేవారు లేరు. డాక్టర్స్ ఏమి చెబుతారంటే ఉద్యోగస్థులైన బ్యాన్ ఉన్నది. బ్యాన్ లిఫ్ట్ అయ్యేదాకా మీరు అసంబ్లిలో మాట్లాడండి. బ్యాన్ పోతే గాని ఉద్యోగస్థులు రారు ఉద్యోగస్థులు వస్తే గాని చిల్లింగ్ సెంటర్ రాదు. చిల్లింగ్ సెంటర్ వచ్చినా అవులు లేవు. పాలు లేవు. కాబట్టి చిల్లింగ్ సెంటర్ ఏమీ చేసే దానికి మదన పల్లిలో పెట్టారో నాకు అర్థం కాలేదు. మంత్రివర్యులు ఏమైనా సమాధానం చెపుతారా ? దాని కేమైనా మన మంత్రివర్యులు సమాధానము చెబుతారా ?

7.40 p.m.

(శ్రీ) వి. రామ్‌దేవ్ :—చాలా క్రిటినిజమ్ అయింది. ఓవర్ హెడ్స్ ఎక్స్‌పెన్సెస్ చాలా ఉన్నాయి. దుబారా ఖర్చులు ఉన్నాయని డిడిని అంటే వేసే జేబ్ పెట్టాను. అందుకే ఫర్‌దర్ రికూయిట్‌మెంటు మీద బేస్ పెట్టాను. ఈ మధ్యనే మదనపల్లే. కాళహస్తి, హిందూపూర్‌లలో మూడు చిల్లింగు సెంటర్స్ వచ్చాయి. మేమే పోయి చేసినాము. నేను ఆర్డర్సు ఇచ్చినాను. ఈ నెలాఖరువరకు అది పని చేయడం ఆరంభమౌతుంది. Immediately it Will be commissioned.

(శ్రీ) వై. వెంకటరావు :—అధ్యక్షా, ఈ పద్దు చర్చపై దాదాపు 21 మంది గౌరవసభ్యులు పాల్గొని విమర్శ చేయడమే కాకుండా నిర్మాణాత్మకమైన సూచనలు కూడా చేశారు. వారికి నేను కృతజ్ఞత తెలియజేసుకుంటున్నాను. ఈ చర్చలో పాల్గొన్న సభ్యులు చాలా మంది ముఖ్యముగా వ్యవసాయోత్పత్తులకు పరయిన ధరలు లేవని, ఎరువులు సకాలములో అందడం లేదని, భూమిని భూమిలోనే కలిసి ఉన్నాయని, పంటలకు భీమా పథకం లేదని, అలాగే చిన్న చిన్న తక్కువ విషయాల గురించి కూడా మాట్లాడారు. ముఖ్యముగా ఈ విషయములు మీద మీరు కేంద్రీకరించడం జరిగింది

1975-76 వ సంవత్సరములో భారతదేశంలో రికార్డు ఇయర్ గా మన రాష్ట్రంలో మనము 94 లక్షల టన్నుల ఆహారధాన్యాలను పండించాము. ఈ సంవత్సరం 1.8 కోట్ల టన్నుల ఆహారధాన్యాలు మనము పండించాము. మన లక్ష్యము 98 లక్షల టన్నులు ఆహారధాన్యాలు కాగా 1.8 కోట్ల టన్నుల ఆహారధాన్యాలను పండించాము. ఇంకా కోంచెము ఎక్కువ అయ్యే పరిస్థితులు కూడా ఉన్నాయి. మన భారత దేశానికి స్వాతంత్ర్యము వచ్చే నాటికి నాలుగున్నర కోట్ల జన్నుల ఆహార ధాన్యాలను మన దేశములో పండిస్తూ ఉంటే ఈనాడు 12.66 కోట్ల టన్నుల ఆహారధాన్యాలను పండిస్తున్నాము. మొత్తం దేశములో ఇంత పండిస్తూ ఉంటే ఒక్క మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో 1.8 కోట్ల టన్నుల దాకా ఆహారధాన్యాలు పండించాము. అయినప్పటికి మన రైతుకు వ్యవసాయోత్పత్తులకు సరియైన గిట్టుబాటు ధర లేదనేది నగ్న సత్యము. దాని గురించి సర్వేసర్వత్రా ప్రతి ఒక్కరూ కూడా బాధపడుతున్నారు. సరిఅయిన గిట్టుబాటు ధర లేనిదే రైతు మనుగడకే ముప్పు వాటిల్లే పరిస్థితులు కూడా ఉన్నాయని అందరూ సర్వే సర్వత్రా బాధ పడుతున్నారు. కాని నేను ఒక్కటి మాత్రం ప్రతిపక్ష సభ్యులకు మనవిచేస్తున్నాను. రైతు సమస్యలు అపరిష్కృతంగా చాలా కాలముగా ఉన్నాయి. ఈ సమస్యలను పరిష్కారము చేసే దానిలో ఈ పార్టీ అని, ఆ పార్టీ అని కాకుండా అందరూ కలిసి కృషి చేసి సమస్యలు పరిష్కారము చేసే దానికి రైతాంగానికి తోడ్పడాలి. చాలా మంది సభ్యులు చాలా చక్కగా మాట్లాడారు. శోభనాద్రీశ్వరరావుగారు ఈ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యగా రైతులకు ఎక్కువ ధర ఇవ్వడంలేదని చెప్పడం మాత్రం సరైనదికాదు. కక్ష సాధింపు చర్య అనేది లేదు. వారికి రైతులంటే ఎంత ప్రేమ, అభిమానము ఉందో మేము కూడా రైతు కుటుంబము నుంచి వచ్చిన వారమే మాకు కూడా ఉంది. మా పరిస్థితులలో మేము రైతాంగానికి ఎంత సహాయము చేయగలో అంతా చేయడానికి సిద్ధముగా ఉండి పనులు చేస్తున్నామని సవినయముగా మనవి చేస్తున్నాను. 1.8 కోట్ల టన్నుల ఆహారధాన్యాలు ఈ సంవత్సరం పండించారు అంటే దానికి అధునాతన పద్ధతులు, శాస్త్రీయ పద్ధతులు అవలంబించడం వల్లనే ఆ లక్ష్యము సాధించడానికి వీలుపడింది కాని లేకపోతే వీలుపడేదికాదని కూడా నేను మనవి చేస్తున్నాను. మరి రైతాంగము కష్టములలో ఉన్నప్పుడల్లా ఆదుకోవడం జరుగుతూ ఉంది. నేను నిన్న పశ్చిమగోదావరి జిల్లాలోని మాగుటేలలో ఉన్న వ్యవసాయ పరిశోధనా క్షేత్రానికి వెళ్ళాను. ఆ ప్రాంతము చూస్తే చక్కటి పంట పండినది. ఇటీవల దోమకాటు జబ్బువస్తే దాదాపు 1.2 లక్షల ఎకరాలకు రూ. 28 లక్షలు సబ్సిడీని రైతాంగానికి అందించడం జరిగింది. రైతాంగానికి అవసరము అయినప్పుడు సహాయము చేయడానికి—సహకార రంగములో చేయడానికి తోటి మంత్రివర్యులు ఇప్పుడే చెప్పారు. మేము దాదాపు రూ. 80, రూ 90 కోట్లు డబ్బు వచ్చినా చాలకపోతే మా పరిధిలో వ్యవసాయ శాఖ నుంచి కేంద్రప్రభుత్వ అనుమతివచ్చినా రాకపోయినా తరువాత రేటిఫికేషన్ తీసుకుంటామన్న ఉద్దేశముతోనే 16.5 కోట్ల రూపాయలు క్రియమ్.యన్. లోన్సు క్రింద అందచేయడం జరిగిందని గౌరవసభ్యులకు తెలుపు.

అంతేకాదు, అనేక కార్యక్రమాలు తీసుకున్నాము. హైఈల్డింగ్ కవరేజ్ ఈనాడు తీసుకుంటే రాష్ట్రములో ఖరీఫ్ కాలములో రైతులు సాంప్రదాయముగా ఏ వైరును వేస్తారో ఆ వైరును వదిలిపెట్టి వేరే వైరు వేయడానికి ముందుకురారు. కాని ఈనాడు ముందుకు వచ్చి తమ స్వయం కృషితో అధికోత్పత్తి సాధించాలి. తను లాభించి, దేశానికి ఇత సహాయాన్ని అంది చాలి అన్న ఉద్దేశముతో ముందుకు వచ్చి హైఈల్డింగ్ వెరైటీస్ – ఎక్కువ దిగుబడి ఇచ్చే వరి వంగడాలు వేయడం రైతు మొదలు పెట్టడం జరిగింది. ఖరీఫ్ కాలములో 60 శాతం హైఈల్డింగ్ వెరైటీస్ కవరేజ్ రావడంజరిగింది. రబీ తీసుకుంటే దాదాపు 90, 95 శాతం దాకా స్వల్పకాలములో హైఈల్డింగ్ వెరైటీస్ కవరేజ్ వచ్చినందువల్ల ఈ లక్ష్యం సాధించగలిగామే తప్ప లేకపోతే లేదని కూడా మనవిచేస్తున్నాను.

హైఈల్డింగ్ వెరైటీస్ రావడానికి సీడ్ ఉంది. సకాలములో సీడ్ అందడం లేదని చాలా మందిచెప్పారు సీడ్ సరఫరా చేయడం జరుగుతూ ఉంది. కొన్ని ప్రాంతాలలో చాలని పరిస్థితులు కూడా ఉన్నాయి. అందుకని సీడ్ ఫారమ్స్‌ను కట్టుదిట్టము చేసి, స్ట్రెంథెన్ చేసి సకాలములో రైతాంగానికి విత్తనములు సరఫరా చేసే కార్యక్రమం తీసుకోవాలని ఈనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం (రీసెర్చి డిపార్టుమెంటు) వారు చాలా కృషి చేస్తున్నారని నేను ఈ సందర్భముగా వారందరినీ అభినందిస్తూ తప్పదు మీకు తెలుసు పేడీ సీడ్ కాకుండా – పేడీ తరువాత పెద్ద పంట అయిన జొన్న పంటకు ముఖ్యముగా సీడ్ ఎక్స్‌టెన్షన్ ప్రొగ్రాము పెట్టి రైతులు మామూలుగా పండించిన విత్తనాలు తీసుకొని తిరిగి మార్పుగా మంచి రకాల హైబ్రిడ్ దిగుబడి ఇచ్చేవి సిహెచ్ యస్-5 అటువంటివి అన్నీ కూడా రైతాంగానికి ఇచ్చి ఉత్పత్తులు ఎక్కువ చేసే దానికి అనేక విధాలుగా తోడ్పడుతూ రావడం జరుగుతోంది.

కమ్యూనిటీ నర్సరీస్ పెట్టారు. ఒక్కొక హెక్టారుకు నర్సరీ రెయిజ్ చేసిన వారికి దాదాపు వెయ్యి రూపాయలు ఇవ్వడానికి నిర్ణయించుకోవడం జరిగింది. కాలవ దిగువ భాగములో (తోలేడు) ఉన్న రైతులు చాలా ఇబ్బంది పడుతూ ఉండడం వల్ల వారు నర్సరీస్ రెయిజ్ చేసుకొనే దానికి వారికి వనరులు లేనందువల్ల – కాలువలు వచ్చిన తరువాత నర్సరీస్ రెయిజ్ చేస్తే లేట్ ట్రాన్స్‌ప్లాన్ చేసే అవడం వల్ల ఈల్డ్సు చాలా దెబ్బ దెబ్బ తింటాయనే కారణముగా వారికి సౌకర్యము కలుగచేయాలనే ఉద్దేశముతోనే ప్రతి హెక్టారుకు నర్సరీ రెయిజ్ చేసిన వారికి వెయ్యి రూపాయలు సబ్సిడీ ఇచ్చి రీజనబుల్ రేట్లు తక్కిన రైతాంగానికి అందే ధోరణిలో కమ్యూనిటీ నర్సరీస్ మేము కొనసాగించడం జరిగింది.

ఇంటెన్సిఫైడ్ పెద్ద కంట్రోలు మీద ఎక్కువగా ఇన్‌జుడిషియస్‌గా స్ప్రేయింగ్ జరిగినందువల్ల దాని మీద మామూలుగా పెర్ పైట్స్ అనేవి చనిపోకుండా ఉండే ధోరణిలో అనేక విధాలుగా తీసుకువచ్చి నర్సరీ సీడ్ లింగ్సు రిమూవ్ చేసిన తరువాత డిప్పింగ్ సెట్టమ్ పెట్టి అనేక రకాలుగా చేసి డైరక్టుగా రెసెన్ చెట్లు తెచ్చుకొనే పని కంపెనీలను తయారుచేసి ఈ విధంగా కూడా ఉత్పత్తిని

సాధించే దానికి అనేక విధాలుగా వ్యవసాయ విశ్వ విద్యాలయం వారు అనండి. కమేండు ఏరియా డెవలప్ మెంటు అథారిటీ వారు అనండి-వీరందరూ కలిసి కృషి చేసినందు వల్ల-వీటన్నిటిని మించి రైతు చొరవ తీసుకొని ముందుకు వస్తూ ఉన్నందున వల్ల ఈ లక్ష్యాన్ని సాధించగలిగాము అన్నది నిర్వివాదాంశమని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను.

అనేక మేజర్ ప్రాజెక్టులు వచ్చాయి. పెద్ద పొటన్షియల్ క్రియేట్ అయింది కాని మనము యుటిలైజ్ చేసుకోలేకపోయాము. మన రాష్ట్రానికి 7.18 మిలియన్ హెక్టర్ల యిరిగేషన్ పొటెన్షియల్ క్రియేటు అయితే 2.72 మిలియన్ హెక్టార్లు మనము యుటిలైజు చేసుకొన్నాము. అందుకొరకు అనేక కమాండు ఏరియాస్ పెట్టాము. ప్రపంచ బ్యాంకు సహాయముతో పెట్టాము. గౌరవసభ్యులు మల్లి భార్జునరావుగారు, గౌరవ సభ్యురాలు స్వరాజ్యంగారు బుల్ డోజర్సు పెట్టి తమ పొలాలను అభివృద్ధి చేయడం లేదని చెప్పారు. గౌరవ సభ్యులు మల్లి ఖార్జునరావుగారు కమాండు ఏరియా డెవలప్ మెంటు అథారిటి క్రింద మాట్లాడుతూ ఏదో ఒక డిపార్టుమెంటు ఉన్నది కాని అది ఏమీ చేయడం లేదని చెప్పారు. నేను ఒకటే మనవి చేస్తున్నాను. కమాండు డెవలప్ మెంటు ఏరియాలు నాలుగు ఉన్నాయి. దీనికి వరల్డు బ్యాంకు సహాయముతో రు. 12 కోట్లు బడ్జెటు కూడా కేటాయించడం జరిగింది. ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పోరేషన్ వారు బుల్ డోజర్లు తీసుకొని ఈ కార్యక్రమం చేయడం జరిగింది. ఆ స్లోప్స్‌ను బట్టి వారికి ఛార్జి ఎకరానికి దాదాపు రు. 800 నుంచి రు. 1100 దాకా ఛార్జి చేయడం జరుగుతోంది. ఎ. డి. బి. వారు లాంగ్ టరకులోను వెండ్ చేయడం జరుగుతుంది. ఈ విధంగా పిష్టమేటిక్‌గా లాండు డెవలప్ మెంటే కాకుండా ఐ.ఏ.ఆర్.పి ప్రోగ్రాము తీసుకొని కొన్ని వేల హెక్టార్లు కవర్ చేస్తూ అందులో ట్రెయినింగ్ అండ్ విజిట్ సిస్టమ్ కార్యక్రమం పెట్టాము. ఈనాడు రీసెర్చి స్టేషన్స్‌లో తయారయిన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతాంగానికి అందడం లేదని ఇది చేయడం జరుగుతోంది. ఈ పరిజ్ఞానాన్ని రైతాంగానికి అందచేయాలన్న ఉద్దేశముతో 'ట్రాన్స్‌ఫర్ ఆఫ్ టెక్నాలజీ ఫ్రమ్ లేట్ టులాండు' అనే కార్యక్రమం క్రింద అనేకమంది వి.ఇ.వో. లకు సబ్జక్టు మేటర్ స్పెషలిస్టుల దగ్గర, ఎడియల్ దగ్గర ట్రెయినింగు ఇప్పించి, ఆ ట్రెయినింగు అయిన తరువాత ఒక్కొక్క వి.ఇ.వో 500 కాంటాక్టు ఫార్మసీలు పెట్టుకొని ఈ పరిజ్ఞానాన్ని రైతాంగానికి అందచేస్తూ అధికోత్పత్తి సాధించేదానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతూ ఉంది.

వారాబంది సిస్టమ్ : శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఏరియాలో వారాబంది కార్యక్రమం జరుగుతూ ఉంది. కాలవ చివర, టేలెండులో ఉన్న వారికి మొదటి రీచ్‌లో ఉన్న వారు నీరు అందకుండా చేసే పరిస్థితులు ఉన్నాయి. ఆ ట్రెయిలెండర్స్‌కు సకాలంలో నీళ్లు అందాలి. ఆ ట్రాకింగ్ పాటర్న్ ప్రకారం అందకపోతే దెబ్బతినే పరిస్థితులున్నాయి. పంటలు ఫలోన్ముఖానికి వచ్చిన తరువాత కూడా పాడైపోయే ప్రమాదం వుంటుంది—ఉన్నవారికి నీళ్ళు అందే, లేరులేని వారికి నీళ్ళు అందని పరిస్థితి పోవాలని, యీ వారాబంది,

రొటేషన్ సిస్టమ్ ఇంట్రడ్యూస్ చేసి, సకాలంలో నీళ్లు అందించే ఏర్పాటు చేస్తున్నాం. ఇటీవల, ఆర్థిక సహాయం అందజేసిన, వరల్డ్ బ్యాంక్ టీమ్ వారు రావడం, ఇదంతా చూడడం జరిగింది. ఇది చాలా సక్సెస్‌ఫుల్‌గా వున్నదని, అధికోత్పత్తి సాధించడానికి ఇది చాలా తోడ్పడుతుందని దానిని కమెండ్ చేస్తూ వారు ముఖ్యమంత్రిగారికి, మాకందరికీ కూడా చెప్పివోవడం జరిగింది.

అంతేకాదు. ఈ కమాండ్ ఏరియా డెవలప్‌మెంటు అథారిటీలో — ఆయకట్టు రోడ్లు 1176 కి మీ. రోడ్లు 18 కోట్ల ఖర్చుతో తీసుకోవడం జరిగింది. పని జరుగుతున్నది, అయితే యింకా చాలా చురుగ్గా జరగాలి. అనేక డివిజన్స్ ప్రారంభించడం జరిగింది. ఎఫ్. ఎ. ఒ సెమినార్స్‌గాని, కామన్వెల్త్ స్పాన్సర్ సెమినార్స్ కూడా ఇక్కడపెట్టి — మన కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ గురించి అభినందించడం జరిగింది.

ఇంక, యీ ఉత్పత్తుల విషయంలో . ముఖ్యంగా కోస్తా జిల్లాలో — మీకు తెలుసు—పశ్చిమ గోదావరి జిల్లాలో యీ సాంద్ర వ్యవసాయ పథకం చాలాకాలంగా ఉన్నది. నిన్ననే వెళ్ళి చూడడం కూడా జరిగింది. మన రాష్ట్రంలో 7 పర్సెంట్ ఇరిగేటెడ్ ఏరియా వుంటే—16 పర్సెంట్ ఉత్పత్తులు ఆ ఒక్క జిల్లానుంచే వస్తున్నవి. ఎరువుల వాడకంలో కూడా — మనం మూడవ
7-50 p.m. స్థానంలో వున్నామని చెప్పకతప్పదు. మొదటిస్థానం—పంజాబ్ హరియానాలకు వస్తుంది వారు 70 కె. జి లు వాడుతున్నారు తమిళనాడు వారు 50 కె. జి. లు వాడుతున్నారు. మనం 40 కె. జి. లు వాడుతున్నాం. అందులో వెస్ట్ గోదావరి జిల్లాలో, పంజాబ్ హరియానాలను మించిపోయి 74 కె. జి. లు వాడడం జరుగుతున్నది. కోస్తా జిల్లాలు '76, '77 లలో తుఫానులవలన, '78 లో అధిక వర్షాలవలన విపరీతంగా నష్టపడడం జరిగింది వ్యవసాయ విశ్వవిద్యాలయంవారు, ఇతర సంస్థలు—నీళ్ళలో కొద్దికాలం వున్నప్పటికి దెబ్బ తినకుండా వుండే ఒక కొత్త వరి వంగడంకోరకు కృషి చేస్తున్నారు. ఇవ్వటివరకు చేసిన కృషి ప్రకారం డార్క్ వెరైటీ చేశారు. లాడ్జింగ్, నాన్-లాడ్జింగ్ వెరైటీస్ చేశారు. ఫెర్టిలైజర్స్‌కు రెస్పాన్సివ్‌గా వుండే వెరైటీని తయారుచేశారు. అలాగే, యింకో హైయిల్డింగ్ పొటెన్షియాలిటీ వుంటే వెరైటీ కూడా తయారుచేశారు. ఇవన్నీ కలసినప్పటికీ, డార్మెన్సీ లేదు, డార్మన్సీ కావాలి. ఎర్లీఫికి అయి వుండాలి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని, అదృష్టవశాత్తూ ఒక వరివంగడాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయంవారు మారుటేరులో తయారుచేసి -70-28 అనే వరి వంగడాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సిలర్ గారు, రఘోత్తమ రెడ్డిగారిచ్చారా రిలీజ్ చేయడం జరిగింది. ఈ వంగడంలో ప్రత్యేకత ఏమిటంటే. అక్కుళ్ళలాగా నీళ్లలో వున్నప్పటికి, పదిహేను ఇరవైరోజులు వున్నప్పటికి మొలక రాదు. ముసోరి ఫైవ్‌గ్రెయిన్ క్వాలిటీ ఇందుకో ఇమిడి ఉన్నది. అందువలన, దీనికి తప్పకుండా రైతుల ఆదరణ ఉంటుందని మేము అనుకుంటు

న్నాం ఓటీవలనే దాన్ని రిలీజ్ చేశారు. ఫలితాలు ఎట్లా వుంటయో చూడాలి.

ఇంక, గౌ. సభ్యులు పూల సుబ్బయ్యగారు చెప్పినట్లుగా- అగ్రికల్చర్ స్టేట్ సబ్జెక్టులో వున్నది. ప్రైసెస్ నిర్ణయించవలసింది మాత్రం అగ్రికల్చర్ ప్రైసెస్ కమిషన్ వారు. ఏది దానికి మనం అక్కడికు పోవలసిన పరిస్థితి ఉన్నది. గత సారి ప్రైసెస్ నిర్ధారణ చేయటానికి ముందు మన ముఖ్యమ తిగారు, నేను కూడా ఢిల్లీ వెళ్లడం జరిగింది. బచ్చాలాగారి ముందు తీవ్రంగా వాదించాము. పాయింట్స్ అన్నీ చెప్పాము. అన్ని వ్యవసాయోత్పత్తుల కాస్ట్- పరికారాలు, ఇన్‌పుట్స్ అన్నీ పెరిగినదృష్ట్యా, యీ ధర చాలదు, రు. 114 యాక్చువల్‌గా కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ అవుతున్నది. కాబట్టి దీనికి రు. 12 అయినా కనీస వుంటేతప్ప నీలుపడదని చెప్పడం జరిగింది. దానికి కారణాలు కూడా వివరంగా చెప్పాము. ఒకప్పుడు 20-25 వేలకు వచ్చిన ట్రాక్టరు ఇప్పుడు దాదాపు 50-60 వేలు అయింది. డిజెల్ ఆయిల్ ధర పెరిగింది. యూరియా టన్ను వెయ్యిరూపాయలు వుండేది రెండు వేల దాకాపోయి, ఇప్పుడు దాదాపు 1500 రు లు అయింది. చాలా సంతోషించవలసిన విషయం. అదృష్టవశాత్తూ ఫెర్టిలైజర్‌పై ఎక్సయిజ్ డ్యూటీ తగ్గినందువలన యిది జరిగింది. ఇది కైతు సంతోషించవలసిన విషయమే. అయిప్పటికి, అది చాలదు. ఇంక చేయవలసింది వున్నదని కూడా నేను మనవిజేస్తున్నాను. కాని, ఎంతచెప్పినప్పటికి, క్వింటాల్ ధర ఎనిమిది రూపాయలు పెంచడానికి వీలు పడిందిగాని అంతకుమించి వీలు పడలేదు. అలాగే, గత అనుభవం దృష్ట్యా, ఎఫ్.సి.ఐ. పని చేస్తున్న తీరు తెన్నులు మాకు సంతృప్తికరంగాలేవు. వారు తక్కువ సెంటర్సు ఓపెన్ చేయడం జరిగింది. యీ సంవత్సరం ఎక్కువగా చేయాలి. సమర్థవంతంగా చేయాలి. స్పెసిఫికేషన్స్ మొదలయినవన్నీ సడలించవలసిన అవసరమున్నదని చెప్పాము. ఎక్కువ సెంటర్సు ఓపెన్ చేస్తామన్నారు. ఈ సంవత్సరం 682 సెంటర్సు ఓపెన్ చేయడం జరిగింది దాదాపు 2 లక్షల 30 వేల టన్నులు కొనడం జరిగింది. గత సంవత్సరం కంటే ఎక్కువ కొన్నారుగాని, మనం ఎక్కువగా ఉత్పత్తి చేసినదృష్ట్యా, అది అంత పెద్ద మొత్తము కాదని భావిస్తున్నాను. అంతేగాక, వారు రైస్ మిల్లర్సు వద్ద 3 లక్షల 14 వేల టన్నులు కొంటే రైతులవద్ద నుండి 2 లక్షల 82 వేల టన్నులు మాత్రమే కొన్నారు. మేము అప్పుడు అడిగాము-తెల్ల హంస, సురేఖ అనేవి యీ ప్రాంతంలో ఎక్కువగా వేస్తారు. వర్గీకరణ విషయం వచ్చినప్పుడు దాని లెంగ్త్ అండ్ బెర్త్ మొదలయినవన్నీ మార్చారు. దురదృష్టవశాత్తూ మన అగ్రో-క్లయిమాటిక్ కండిషన్సు వలన కావివ్వండి, మరొక కారణాలవల్ల గానివ్వండి మెదక్ మొదలయిన ప్రాంతాలలో కొంత తక్కువ అయినందువల్ల అదిడౌన్‌గ్రేడ్ చేయడం జరిగింది. దానిపై మేము కేంద్రప్రభుత్వానికి వ్రాశాము, వ్రాసిన మీదట యీ వెరైటీ వరకు యీ క్లాసిఫికేషన్ తీసెయ్యడానికి ఒప్పుకున్నారు. అయితే, యీ సందర్భంలో ఫల్గుణా వెరైటీ గురించి కూడా కొంత చెప్పాలి. ఇది ఎక్కువగా

శ్రీకాకుళం జిల్లాలో, వెస్ట్ గోదావరి, ఈస్ట్ గోదావరి, నల్గొండ జిల్లాలలో, మిర్యాలగూడ ప్రాంతంలో ఎక్కువగా వేశారు. దాదాపు 8,9 లక్షల టన్నుల ధాన్యము పండినట్లుగా అంచనా వేసుకున్నాం. దురదృష్టవశాత్తూ అది బ్లాక్ టఫ్ డెవలప్ చేసింది. అన్ని చోట్లా కాదు, శ్రీకాకుళం జిల్లాలో తక్కువగావుంది. ఎఫ్. సి. ఐ వారు స్పెసిఫికేషన్స్ పరికారం లేదనడంతో, దానిపై కేంద్ర ప్రభుత్వానికి తీవ్రంగా ప్రాశాము. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యూట్రిషన్ వారు కూడా ఇది హెల్త్ హెజార్డ్ కాదని ఏగ్జామిన్ చేసి చెప్పారు. అయినప్పటికీవారు కొనడం లేదని ప్రాశాము. ఇది అక్కడక్కడ 8.9 పర్సెంట్ వుందితప్ప అన్ని చోట్లా లేదని తెలియజేశాము. వారు టాలరెన్స్ లిమిట్ 5 పర్సెంట్ పెట్టారు. అది ఎక్సిడ్ అయితే కొనము అన్నారు. నార్మల్ డిహస్కింగ్ రైస్ అయితే ఇది కనబడుతుంది, పాలిష్ చేస్తే కనబడదు. ఖరీఫ్‌లో కనబడుతుంది. రబీలో కనపడదు. 1966లో యు.ఎస్.లో లూజియానా రాష్ట్రంలో బ్యాసినెట్-50 అనే ధాన్యానికి ఇలాగే ఒక మచ్చ వచ్చింది. అది హెల్త్ హెజార్డ్ కాదన్నందువల్ల అది రైతుల ఆదరణ పొందింది. అదే విధంగా, ఇక్కడ దీనిని కూడా చూడాలని ప్రాశాము. ఇది రైతులు మాని వేయడం వీలు కాదు, ఇది అధికోత్పత్తి సాధనకు ఎంతో వీలుగా వుంది. వర్గీకరణలో సూపర్ ఫైన్‌గా వుంది. కేంద్ర ప్రభుత్వం కొనకపోవడంవల్ల వారు కొననంత మాత్రంచేత మనం

8-00 p.m.

ఆపడానికిలేదు. రాష్ట్రప్రభుత్వానికి కూడా నైతికమైన బాధ్యతఉండనే ఉద్దేశంతో ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమం క్రింద దీనిని తీసుకుంటాం అన్నారు. ఐదారు లారీలు కొని కవ్‌మ్యూమర్ ప్రిఫరెన్స్ ఉంటుందో, రిసిస్టెన్స్ ఉంటుందో చూసాము. కవ్‌స్యూమర్ ప్రిఫరెన్స్ ఉంది అనగానే లక్ష టన్నులు కొనండి అని ఎఫ్ సి.ఐ. వారికి స్టేటు సివిల్ సప్లయిస్ కార్పొరేషను వారికి ఆదేశాలు ఇచ్చారు. కట్టుదిట్టం చేసి కొనిపించాలనే ప్రయత్నం చేస్తున్నాము గౌరవ సభ్యులు కోదండరామేశ్వర రావు గారు ప్రక్క రాష్ట్రాలలో ఎక్కువ ఇస్తే మీరు ఎందుకు ఇవ్వకూడదు అన్నారు. కేరళ రాష్ట్రంలో మాత్రం క్వింటాలుకు రు. 120 లు ఇచ్చారు. వాము మాత్రం అంతటా ఇచ్చారా – 11 తాలూకాలలో ఇచ్చారు. అది కూడా మూడు వేల టన్నులకు మాత్రమే ఇచ్చారు. అది డిఫిసిట్ రాష్ట్రం. చిన్న రైతుల నుంచి అర్ధ ఎకరం పైగా ఉన్న వారిసుంచి మూడు వేల టన్నులకు మాత్రం ఇచ్చారు. కర్నాటక రాష్ట్రంలో ట్రాన్స్‌పోర్టు సబ్సిడీ అని క్వింటాలుకు రు. 5-50 లు ఇచ్చారు. అది కూడా 750 టన్నులకు ఇచ్చారు. ఇంకా ఇస్తే ఇవ్వవచ్చును. తమిళనాడు రాష్ట్రంలో ఏమీ ఇవ్వలేదు. రు. 120 ల ప్రకారం మనం ఇవ్వాలంటే మన ఆర్థిక వనరులను కూడా చూసుకోవలసి ఉంటుంది. 1975-76 లో మనం సెంట్రల్ పూల్‌కు 12 లక్షల టన్నులు సప్లయి చేసాం. ఇప్పుడు మార్కెటబుల్ సర్‌ప్లస్ బోలెడు ఉంది. ఈ విధంగా మనం ఇవ్వాలించే ఆర్థిక వనరులు చూసుకోవలసి ఉంటుంది. బడ్జెట్‌లో

కేటాయింపులు తక్కువగా ఉన్నాయనే విమర్శ కూడా వింటూనే ఉన్నాము. అన్ని స్కీములకు అదనంగా నిధులు కేటాయింపు చేసి ముందుకు తీసుకువెళ్ళాలనే ఉద్దేశం ఉంది కాని ఫైనాన్సియల్ కన్‌స్ట్రెయింట్స్ వల్ల చేయలేకపోయామని సవినయముగా మనవి చేస్తున్నాను. పొగాకు విషయం చెప్పారు. ఈ విషయమై పూల సుబ్బయ్య గారు చాలా శ్రద్ధ తీసుకుంటూ వచ్చారు. గత సంవత్సరం నాటు పొగాకు గురించి చాలా మంది గౌరవ సభ్యులతోబాటు వారు ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. అప్పుడు కొన్న దానికి డబ్బు ఇవ్వలేదు అంటున్నారు. 26 లక్షలు దీనికై ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోడం జరిగింది. కొన్ని కారణాల వల్ల రిజర్వు బ్యాంకు నుంచి వస్తుంది అనుకున్నది ఆలస్యమైనది కాని మరేమి కాదు. త్వరిత గతిని రిలీజ్ చేసి అందేట్లు చేస్తామని చెబుతున్నాను. 58 మిలియన్ల కె.జి ల పొగాకు కొన్నారు. అక్కడక్కడ రైతాంగం ఇబ్బందులకు గురి కావలసిన పరిస్థితి వచ్చిందని నాకు కూడా స్వయంగా తెలుసును. అనేక సార్లు వెళ్లి చూచాను కూడా. మార్కెటులో పొగాకు కొనడం అనేది నాణ్యతలో నిర్ణయం చేయవలసిన విషయం. ఎక్స్‌పర్టయిజ్ కావాలి. మార్క్‌ఫెడ్ వారు ఏదో వ్యాపారం చేసే వారిని పొగాకు వ్యాపారంలో పెడితే అనేక ఇబ్బందులకు గురి అవుతాము. గత సంవత్సరం నాటు పొగాకు కొనడం అనేది రైతులకు సహాయం చేయాలని లీఫ్ ఆపరేషన్స్ క్రింద తీసుకున్నదే కాని రెగ్యులర్ మార్కెటింగ్ క్రింద చేసినది కాదు. అమరనాథ రెడ్డి గారు చెప్పారు వ్యవసాయానికి సంబంధించిన మార్కెటింగులో ప్రవేశించడమనేది ఇక జరుగబోయే కాలంలో చేయాలని, ఆ విధంగా వారు సంకల్పించడం చాలా మంచిది. ఈ సంవత్సరం 100 మిలియన్ల కె.జి. లు ఉత్పత్తి అవుతుందని అనుకున్నాము. దెబ్బ తిన్న మాట వాస్తవం. క్వాలిటీ తగ్గిపోయింది, ఈల్డ్ కూడా తగ్గింది. నిన్న లెక్కలను బట్టి చూస్తే 40 మిలియన్ల కె.జి. ల వరకు కొన్నారు. ఇందులో ఐఎల్‌టిడి వారు 10 మిలియన్ల కె.జి. లు, జిటిసి వారు 6 మిలియన్ల కె.జి లు, నేషనల్ టుబాకో కంపెనీ వారు 5 మిలియన్ల కె.జి. లు, 5 మిలియన్ల కె.జి. లు ఇతర చిన్న కంపెనీలు కొన్నారు. ఏది ఏమైనప్పటికి, పొగాకు వ్యాపారం 85 శాతం 15 కంపెనీల చేతులలో ఉంది. తక్కిన 15 శాతం 150 కంపెనీల చేతులలో ఉంది. ఎక్స్‌ప్లాయిటేషను అనేది ఉంది. రైతులు ముందుగానే డిప్రెస్ సేల్సు చేసుకున్నట్లు మాదృష్టికి వచ్చింది. కేంద్రప్రభుత్వం 15మిలియన్ల కె.జిలుకొనాలని నిర్ణయం తీసుకున్నారు. టొబాకో బోర్డు ఛేర్మనుగారికి చెప్పాను. సకాలంలో రైతుమార్కెటుకు తెచ్చే ముందు నిర్ణయం తీసుకుంటేనే ప్రయోజనం ఉంటుంది. 9-2 న ప్రారంభించారు పర్చేజి ఆపరేషన్సు, అంతకు ముందే నిర్ణయం తీసుకోవాలి. రైతుల నుంచి విడుదల అన తరువాత నిర్ణయం తీసుకుంటే రైతాంగానికి సహాయం చేసినట్లు కాదని చెప్పడం జరిగింది. 5 మిలియన్ల కె.జి లు మార్క్‌ఫెడ్ సొసైటీల ద్వారాను 5 మిలియన్ల కె.జి లు టొబాకో బోర్డు ద్వారాను 5 మిలియన్ల కె.జి. లు ఎస్‌టిసి ద్వారాను చిన్న రైతుల నుంచి

కొనడానికి నిర్ణయించారు. అప్పుడే కొంటున్నారు. త్వరిత గతిని కొనాలని రైతాంగాన్ని ఆదుకోవాలని రుణ కల్పించాలని చెప్పడం జరిగింది. తక్కిన వివరాలు గురించి చెప్పా ంచే ఫర్టిలైజరు వాడకం గురించి గత సంవత్సరం కంటె గ్రోత్ రేటు తగ్గిందని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. వాస్తవమే. గత మూడు సంవత్సరాలుగా మూడు లక్షల చిల్లర టన్నుల ఫర్టిలైజరు వాడితే గత సంవత్సరం 5 లక్షల టన్నులు వాడుకోడం జరిగింది. గత సంవత్సరం కొంచెం పెరిగి ది. గత సంవత్సరం ఆగస్టు సెప్టెంబరులలో ఎర్లీ ప్లాంటేషన్సు

ఉండి చేలల్లో నీళ్ళు ఉండి రైతుల వద్ద సకాలంలో డబ్బు లేక పోలాల్లో వేసుకోడానికి వీలు లేక రైతులు ఎక్కువగా వాడుకోలేక పోయారు. ఎవైలబుల్‌గా లేక కాదు. పైప్‌లైనులో ఉంది. ఎక్కువగా స్టాక్స్ ఉన్నాయి. నైట్రోజిన్ ఎరువులు పెట్టాము. దండావతే గారితో మాట్లాడి వాగన్లు విషయంలో ట్రాన్సుపోర్టు బాటిల్ నెక్ లేకుండా చేయాలని చెబితే వారు ఆదేశాలు ఇచ్చి చాలా వరకు పరిస్థితి ఈజ్ చేసారు. వారు తీసుకున్న శ్రద్ధ వల్ల సకాలంలో ఎరువులు అందాయని మన గిడ్డంగులలో పెట్టుకొనడానికి వనరులు దొరికాయని మనవి చేస్తున్నాను. ఈల్డ్ విషయంలో మన రాష్ట్రం తమిళనాడు కంటె హర్యానా కంటె తక్కువలో ఉందని అన్నారు. మన రాష్ట్రానికి ప్రక్కనే

తమిళనాడు ఉన్నప్పటికి రెంటిని పోల్చడానికి లేదు. కోస్తాజిల్లాలలో ఎక్కువ మురుగు ప్రాంతం.ఎక్కువ వర్షంపడితే డ్రయినేజి సౌకర్యం లేకుండా ఉంది. ఆప్రయత్నం లోఉన్నారు. ఇందాక చెప్పినట్లు, డార్మెన్సీ స్టేజి విషయంలో మనకు దెబ్బతగిలే పరిస్థితి ఉంది. తమిళనాడుకు డ్రయినేజి సమస్య లేదు. కావేరి డెల్టా అంతా 8 లక్షల ఎకరాలు. మనకు వారికి ఈ విషయంలో పోలిక లేదు. పంజాబు, హర్యానాలలో కూడా మురుగు కనపడదు, వారు గ్రౌండ్ వాటర్ 78 శాతం టాప్ చేసుకుని ఉపయోగించుకుంటున్నారు. తమిళనాడులో హైడెల్ ప్రాజెక్టుల వల్ల ఎలక్ట్రిసిటీ డైరెక్టుగా అందించడం వల్ల 8 లక్షల పంప్ సెట్సు – దేశములో ఎక్కడా అన్ని లేవు-అక్కడ పని చేస్తున్నాయి.మన విద్యుత్ ఉత్పాదన కూడా ఎలక్ట్రిసిటీ బోర్డు ఛేర్మెన్ కృషి వల్ల 800 మె. వా నుంచి 1600 మె. వా లకు పోయాం. వ్యవసాయానికి కాని పరిశ్రమలకు కాని ఇకపై విద్యుచ్ఛక్తి కొరత ఉండదు. మనం ముందుకు పోవడానికి అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. పంటల భీమా పథకం గురించి చాలా మంది గౌరవ సభ్యులు చెప్పారు. పంటల భీమా పథకం ఉంటే తప్ప రైతుకు రుణ లేదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం యొక్క వ్యూస్ అడిగారు. మన వ్యూస్ వారికి తెలియచేసాము. కొన్ని సవరణలు కూడా మేము సూచించాము. 10 సంవత్సరాల పంట ియావరేజి తీసుకోవాలని వారు అన్నారు. మేము ఐదు సంవత్సరాల పంట యావరేజి తీసుకుని నష్ట పరిహారం చెల్లించాలని చెప్పాము. గత ఐదు సంవత్సరాలుగా హై ఈల్డింగ్ కవరేజి ఎక్కువ ఉంది. ఐదు సంవత్సరాల పంటమ పరిగణనలోనికి తీసుకుంటే ఎక్కువ నష్ట పరిహారం

వచ్చే అవకాశం ఉండడం వల్ల అ విధంగా సూచించాము. ఎంప్లైర్ హోల్డింగ్ ఎప్రోచ్ తీసుకోవాలని సిఫార్సు అందచేసాము కొన్ని సవరణలు చేస్తూ మన అభిప్రాయాలు చెబుతూ జనరల్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ల ద్వారా ఇక్కడ ఒక పైలటు ప్రాజెక్టు పెట్టాలని చెప్పడం కూడా జరిగింది. దీనికి సిద్ధంగా ఉన్నామని చెప్పాం. దీనినే సమగ్రమైన రిపోర్టు ద్వారా తెలియచేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాము.

పెస్టిసైడ్స్ విషయం. సస్య రక్షణ విషయంలో తగు శ్రద్ధ తీసుకొనవలసిన 8-10 p. m.
అవసరం వుంది. పురుగు మందులు భారతదేశములో 70 వేల టన్నులు ఉత్పోర్టు చేసుకుంటే 14 వేల టన్నులు మనము వాడుకుంటున్నాం. అందులో సగం వాడుకుంటున్నాం. కాటన్, చిల్లీస్‌కి చాల ఎక్కువగా వాడడం జరుగుతున్నది. పెస్టిసైడ్స్‌లో చాల అడల్టరేషన్ వుంది అని రిపోర్టు వచ్చింది. అడల్టరేషన్ అన్నింటిలో ఎక్కువ అయినది, కాటన్ క్రాపుకి, a stage has come where we have to check up every plant. దీనికి సంబంధించి టెస్టింగ్ లేబరేటరీస్ పెట్టడానికి సిద్ధముగా వున్నాం. పెస్టిసైడ్స్ క్వైస్ కంట్రోల్ ఆర్డరు లేదు. క్వైస్ కంట్రోలింగ్‌కి వీలుగా కొంతభాగము గవర్నమెంటు డిపోలలో పెడుతున్నాము. డిపార్టుమెంటల్ డిపోలలో కొంత స్టాక్ పెట్టకపోతే క్వైవేటు డీలర్స్ వారి యిష్టము వచ్చినట్లు ప్రవర్తించగలరు. గత సంవత్సరం గుంటూరులో, చిలకలూరిపేటలో నవాక్రిన్ అనేది బాగా వాడారు. అటువంటి యాక్టివ్ ఇంగ్రీడియెంటు వేరే చానిలో వున్నా కూడ వాటిని వాడడములేదు సింథటిక్ ఎరువులపైన ఎటువంటి మోజు చూపిస్తున్నారో అట్లాగే దీనిపైన అటువంటి మోజు చూపిస్తున్నారు. సకాలంలో అందే ఏర్పాటు చేశాము.

కాటన్ సీడ్ విషయం చాల బాధగా వుంది. 500 ఎకరాలలో 80 మంది రైతులు వరకు గుంటూరు జిల్లాలో సీడ్స్ వెయడం జరిగింది. ప్లవరింగు చాల లేట్‌గా వచ్చి సీడ్ గా పనికిరాని పరిస్థితి వచ్చింది కాటన్‌లో వరలక్ష్మి సీడ్‌కి సంబంధించినంత వరకు యిబ్బంది లేదు. దీనిలో కొంత తక్కువ అయితే కర్నాటక అగ్రికల్చర్ మినిష్టరుకు ప్రాయించి వరలక్ష్మి సీడ్ తెప్పించుకొనడం జరిగింది గత సంవత్సరం. ఈ సంవత్సరం యం. సి. 5 సీడ్ వచ్చింది. జెనిటల్ వెరైటీ తగ్గిపోయింది. కోయంబత్తూరు నుంచి ఈ సంవత్సరం తెప్పించాము. కృష్ణా జిల్లాలో 25 వేల ఎకరాలలో 600 క్వింటాల్స్ వస్తుందని ఎక్స్‌పెక్టు చేస్తున్నాము. కోయంబత్తూరు బ్రీడర్స్ వచ్చి చూసి చాల సంతృప్తిని వెల్లడించారు బాగా జరుగుతున్నది అని. వచ్చే సంవత్సరాలలో ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయడానికి ఏర్పాటు చేశాము. సీడ్ కార్పొరేషన్‌తో గత సంవత్సరం అగ్రిమెంటు ఎంటర్ అయిన చానికి 12 లక్షలు అదనముగా గోయర్స్‌కి యిచ్చాము. ఎక్కువ ఉత్పత్తి చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. గౌరవ సభ్యులందరకు సమాధానము చెప్పలేక పోతున్నాను. వారు నా దగ్గరకు వచ్చి చెబితే వాటిని దృష్టిలో పెట్టుకుని పరిశీలన చేయడానికి ప్రయత్నం చేస్తాను.

మార్కెటింగ్ గురించి ఒక విషయం మనవిచేస్తాను. మార్కెటింగ్ శాఖ తెలంగాణా ప్రాంతములో బాగా అభివృద్ధి చెందినది. రాయలసీమ, కోస్తా

పార్లమెంటులో మార్కెట్ యార్డ్స్ అనే కాన్సెప్టు ఇటీవల వచ్చినట్లు కన్పిస్తున్నది. చాల రెగ్యులేటెడ్ మార్కెట్స్ యిప్పుడే వస్తున్నవి. సెంట్రల్ మార్కెట్ ఫండ్స్‌నుంచి కొంత డబ్బు వస్తుంది. డెవలప్‌మెంటు కార్యక్రమాలను చేస్తున్నారు. పంజాబు, హర్యానా మార్కెట్ యార్డ్స్‌తో కంపేర్ చేస్తూ రైతులకు సర్వీస్ రెండర్ చేయకుండా మార్కెట్ ఫీజును వసూలుచేస్తున్నారని గౌరవ సభ్యులు చెప్పారు. మార్కెటింగ్ డైరెక్టరుకు, సెక్రటరీకి చెప్పాను సర్వీస్ రెండర్ చేయకుండా రైతులనుంచి ఫీజును వసూలుచేసే హక్కు లేదని చెప్పాను. రైతులు ధాన్యాన్ని గాని, మరొక పారిశట్టు గాని మార్కెట్ యార్డ్సుకి తెచ్చినపుడు బండ్లు ఎడ్లు అవి నిలబడడానికి కొంచెము నీడవుండే సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, అప్పుడే ఫీజును వసూలు చేయాలని చెప్పడం జరిగింది. దాని విషయంలో శ్రద్ధ తీసుకుని ఆదనముగా వాటిని స్ట్రెంగ్థెన్ చేసే ధోరణిలో వున్నారు. మార్కెటుకు తీసుకువస్తే కాంపటీటివ్ ప్రైస్ వుంటుందని, మాల్ ప్రాక్టీసెస్ వుండవు అని తీసుకువస్తున్నారు. వెంటనే డబ్బు వస్తుందని తీసుకువస్తున్నారు. మార్కెట్స్ క్రమబద్ధమైన రీతిలో వుంటాయి. పంజాబు, హర్యానా మార్కెట్స్‌లాగ కాకపోయినా కొన్ని సౌకర్యాలను కలుగచేసి ఫీజు వసూలుచేయాలని చెప్పడం జరిగింది. అనేక అభివృద్ధి కార్యక్రమాలను తీసుకొనాలనే ఆలోచనలో వున్నారు. గౌరవ సభ్యులు చెప్పిన సూచనలను నా తోటిమంత్రులకు చెప్పి అవసరమైన చర్యలు తీసుకొంటామని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు యిచ్చిన కట్ మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకొని ఏకగ్రీవంగా ఈ డిమాండ్లను పాస్ చేయాలని కోరుతున్నాను.

(శ్రీ) నిజామ్ వలి :—అధ్యక్షా, మన దేశ ఆర్థిక విధానానికి, ఆసలు మానవుని మనుగడకు ముఖ్యమైన అడవులగురించి చాలమంది గౌరవ సభ్యులు మాట్లాడనందుకు చింతిస్తున్నాను. కేవలం 6,7 మంది మాత్రమే మాట్లాడారు. శోభనాదీశ్వరరావు గారు, వెంకయ్య నాయుడుగారు అడవులలోకి వస్తారని అనుకున్నాను కాని వారు రాలేదు. ఈనాడు మాట్లాడినవారందరు కూడ అడవులను అభివృద్ధి చేయడానికి ఏమాత్రము సూచనలు చేయలేదని చెప్పడానికి విచారిస్తున్నాను. దేశ అవసరాలను తీర్చడానికి, దేశ ఆర్థికాభివృద్ధిని సాధించడానికి, మొత్తంగా మన దేశ ప్రగతిని సాధించడానికి 33 శాతము అడవులు వుండితీరాలనేది సిద్ధాంతరీత్యా అంగీకరించబడింది. అది కేవలము ఒకరి మెదడుకు వచ్చిన ఆలోచన కాదు. 23 శాతము అడవులు వున్నాయి. ఆ 23 శాతాన్ని 33 శాతానికి పెంచడానికి సభ్యులు సలహాలిస్తారనుకుంటే 23 శాతమునుంచి 20 శాతానికి తగ్గించడానికి ప్రయత్నం చేసినందుకు విచారిస్తున్నాము. 1964 లో అంతకుముందు దాదాపు 1,93,700 ఎకరాల భూమిని రిజర్వ్ చేసి వేరల కు పంచారు. మిగిలినది కూడ డిస్‌రిజర్వ్ చేసి వేరలకు పంచాలని చెప్పడం న్యాయం కాదు, అలాంటి ప్రయత్నమే చేస్తే తీవ్ర నష్టము వస్తుందని మనవిచేస్తున్నాను. అక్కడ చెట్లు లేవు, స్వాధీనముగా

వుంది, ఆ భూమిని వేలానికి పంచాలని చెప్పడం జరుగుతున్నది. చెట్లు లేకపోతే చెట్లను పెంచాలని చెప్పడం మంచిది కాని ఆ భూమిని పంచాలని చెప్పడం న్యాయంకాదు. అడవులను ప్రొటెక్ట్ చేయడంలో అధికారులు ఫెయిలులైనారు అనే వారన వచ్చింది. అది ఒకైనది కాదు, అక్కడక్కడ జరుగుతూ వుండవచ్చు. అడవులను ప్రొటెక్ట్ చేయడానికి అధికారులు కృషి చేస్తున్నారు. ఎక్కడో వచ్చిన కొన్ని వాటిను దృష్టిలో పెట్టుకొని మొత్తముగా అటవీ శాఖాధికారులు ఫెయిలీవారులు అని తీర్మానించడం మంచిది కాదు. ఎక్కడైనా తప్పులుంటే ప్రభుత్వదృష్టికి తీసుకువస్తే తప్పకుండా వాటిని పరిశీలించాలని ప్రభుత్వం కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను. ఇక, బీడీ ఆకుల కార్మికులకు తక్కువ వేతనాలు ఇస్తున్నారు, పదిపైసలు పెంచాలని హాల సుబ్బయ్యగారు, ఓంకార్ గారు చాలా రోజుల నుండి కోరుతున్నారు. ఎస్టిమేట్స్ కమిటి కూడా సలహా ఇచ్చింది. ఆ సలహా సంఘంలో కార్మిక ప్రతినిధి లేడు, ఓంకార్ గారు పిరి విషయం చాలాకాలం నుండి చెపుతున్నారు వారి శ్రేయస్సు కోరేవారు అని ఓంకార్ గారిని ఉపాధ్యక్షులుగా వేయడం జరిగింది. వారు అసెంబ్లీలో ఎంత గట్టిగా వాదిస్తారో అక్కడ కూడా అంత గట్టిగా వాదించి ఇతర సభ్యులను నచ్చచెబుతారని ఆశించాము. కాని వారు అక్కడ ఫెయిలయ్యారు. ఒక్కరు కూడా వాకి సహాయపడలేదని చెప్పటానికి విచారిస్తున్నాను. ఈనాడు బీడి ఆకుల ద్వారా నెట్ ఇన్‌కమ్ ఒక కోటి 78 లక్షలు వస్తున్నది. పదిపైసలకు పెంచడంవల్ల ఒకకోటి రూపాయలు తగ్గిపోతుంది. ఇక ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తక్కువ అవుతుంది, సున్నకి సున్న వాల్లకి వాళ్ళి అవుతుంది. కమిటి ఏకాభిప్రాయానికి రాలేదు. వేతనాలు ఇప్పుడు వున్నట్లే ఇప్పించాలని కోరటం వల్ల పెంచటానికి అవకాశం లేకుండా పోయిందని చెప్పటానికి చింతిస్తున్నాను. 8-20 p. m.

శ్రీ కె. గోవిందరావు :— పదిపైసలు ఇస్తే కోటి రూపాయలు అవుతుందన్నారు. ఎంత ఇవ్వటానికి సిద్ధంగా వున్నారో చెప్పవచ్చు కదా.

శ్రీ నిజాంవలి :— కమిటీ సలహా ప్రకారం చేయడానికి సిద్ధంగావున్నాము. కాని కమిటి అలాటి సలహా ఇవ్వలేదని చెప్పటానికి చింతిస్తున్నాను. బేరూన్ భూములకు సంబంధించి ఒక కట్ మోషన్ వచ్చింది. బెరూన్‌కు చుట్టూ రైతుల భూములు వున్నప్పుడు వారు ఇవ్వటానికి సిద్ధపడినప్పుడు వేదలకు వాటిని పంచి వేశాము. ఇక మంచికం సాధ్యంకాదని మనవిచేస్తున్నాను. వరంగల్లు అడవులలో ఉద్యోగులు ఆక్రమంగా ప్రవర్తిస్తున్నందుకు, కంట్రాక్టర్లు దొంగతనం చేసినా ఎటాటి చర్యలు తీసుకోలేదని ఒక కట్ మోషన్ వచ్చింది. ప్రభుత్వం ఒక ఎంక్వయిరి ఆఫీసరును వేసింది. ఆయన రిపోర్టు అందినవెంటనే ఆ ఉద్యోగస్థుల మీద చర్య తీసుకుంటామని హామీ ఇస్తున్నాను. మేదర్లకు, ఇతరులకు వెదురు సప్లయి చేయడంలో ఆలస్యం అవుతున్నది. ఉద్యోగులు మేదర్లను హింసిస్తున్నారు అనే దానిగురించి ఒక కట్ మోషన్ వచ్చింది. దానిని పరిశీలిస్తున్నాము. వారికి అన్యాయం జరుగకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుంది. పట్టణాలలో

కాని, తాలూకా కేంద్రాలలో కాని వంటచెరకు సప్లయి చేయాలని చెప్పారు. ప్రతి గ్రామానికి కాకపోయినా, ఎక్కడ అవసరం వున్నదో అక్కడ వంటచెరకు డిపోలు పెట్టటానికి ప్రయత్నం చేస్తుంది. ఆ విధంగా డిపోలు ఏర్పాటు చేసి సబ్సిడైజ్డ్ అనే ఎంప్లాయీస్ పీపుల్‌కు సంపాదించుకునే అవకాశం కల్పించటానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. అటువంటి చదువుకున్న సరదా గలు ముందుకు వస్తే వారికి డిపోలు ఇవ్వటానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని తెలియచేయటానికి సంతోషిస్తున్నాను గొర్రెలు, మేకలు పెంచుకోవటానికి అడవులలో అవకాశం కల్పించాలని కోరారు. మేకల పెంపకం సాధ్యం కాదు. అవి అడవులను నాశనం చేస్తాయి కనుక అది సాధ్యం కాదు. మేకలపై ఆధారపడిన వారికి రిజర్వ్‌ఫారెస్టులో కొంత భాగం కేటాయించటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని హామీ ఇస్తున్నాను. చెట్లు పెంచే కార్యక్రమం ఏమీ జరగడం లేదని చెప్పారు. ఇలా గట్టి ప్రయత్నం జరుగుతున్నది. ఈ నూతన ప్రభుత్వం వచ్చిన తరువాత అడవిలోనూ, వూరిలోనూ అనే మీమాంస లేకుండా అన్నిచోట్లా చెట్లను పెంచే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున స్వీకరించింది, ప్రభుత్వ పక్ష సభ్యులు కాని, ప్రతిపక్ష సభ్యులు కాని దీనికి సహకరించి ఈ కార్యక్రమం ముందుకు తీసుకువెళ్ళటానికి సహాయపడతారని ఆశిస్తున్నాను. గిరిజన సంక్షేమం విషయంలో కొంతమంది సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయంతో నేను ఏకీభవించడం లేదు. గిరిజన సంక్షేమ విషయంలో ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటున్నది. అడవులలో వుండే మైనర్ ప్రాడ్యూస్‌ను మొత్తం స్వీకరించి అమ్ముకోటానికి అవకాశం కల్పించింది. ఇంకా ఇతర సమస్యలు ఉంటే పరిష్కరించటానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది పెద్దపులులు పశువులను చంపుతున్నాయి. వాటికి నష్టపరిహారం సరిగా ఇవ్వడం లేదని చెప్పారు. వాటి విషయం ఆలోచిస్తున్నాము. అడవులలో వుండే పెద్ద పులి పొలంలోకి వచ్చి చంపితే నష్టపరిహారం ఇస్తున్నాము. మేకలు, గొర్రెలు అడవుల లోకి వెడితే ఆ అడవిని రక్షించటానికి ఆ పులి ప్రయత్నించినప్పుడు మాత్రం నష్టపరిహారం ఇవ్వటానికి వీలులేదు. అడవులలో వుండే పులి మీ పొలంలోకి వెళ్ళి చంపితే మాత్రం నష్టపరిహారం ఇస్తామని చెబుతూ సభ్యులు ఈ డిమాండును ఏకగ్రీవంగా పాస్ చేయవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ పి. సుబ్బయ్య :— బీడి ఆకుల వ్యాపారంలో 71 నుండి 78వరకూ సగటు వార్షిక ఆదాయం 201 లక్షలు వచ్చేది. 78-79 లో 222 లక్షలు వచ్చింది. అలా ఆదాయం పెరిగినప్పుడు కార్మికులకు రెండు వైపులు పెంచటానికి ప్రభుత్వం ఎందుకు వెనకాడుతున్నది ? రాజమండ్రిలో టింబర్ వుంది, ఇతర చోట్ల కూడా వుంది అక్కడ వర్క్‌చార్జెడ్ వున్నారు 20,30 సంవత్సరాల నుండి పని చేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయకుండా పెండింగులో వుంచడం న్యాయం కాదు కనుక వారిని రెగ్యులరైజ్ చేస్తారా ?

శ్రీ పి. చిన్న (విజయవాడ వెస్టు) :— అడవులను ఆక్షన్ చేయకుండా పెంచాలనేది ప్రభుత్వ అభిప్రాయం అయినప్పుడు అక్కడ పని చేసే కార్మికులకు పని లేకుండా పోయింది. వారికి పనులు చూపటానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది? అడవులను కొట్టుకొని జీవించే కార్మికులకు పని చూపవలసిందిగా మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. మీ డిపార్టుమెంటులో ఆక్షనులు నరకడం జరుగుతున్నది. మీరు పెంపుదల అనుకుంటున్నారు. మేడిపండు చూడు మేలిమైయుండు, పొట్టవిప్పి చూడు పురుగులుండు, అన్నట్లు కార్యక్రమం సాగుతున్నది. దానిని ఆలోచించి మంత్రిగారు అడవులు కొట్టుకొని బ్రతికేవారికి పనిపాటలు కల్పించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్. ఎం. మనోహార్ :—అధ్యక్షా, అడవుల విషయం తెలంగాణా ఏరియాలో చూస్తే There is lot of land where there are only bushes. There are thousands of acres of such land throughout Telangana area. You must deforest that area and give it to poor people for agriculture purposes or if it is not possible, grow some useful trees. 8-30 p. m.

శ్రీ యం. ఆదయ్య (పాయికరావుపేట) :—అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో పండే చింతపండు, కుంకుళ్ళు, చీపుర్లు వున్నవి. డైరక్టుగా వారు మార్కెటులోకి తెచ్చుకొని అమ్ముకోడానికి హక్కులేదు. గిరిజనులకు పట్టుకుపోవడానికి అవకాశం యిస్తామని మంత్రిగారు అన్నారు. ఈ విషయం మంత్రిగారికి తెలియదేమో. గిరిజన కోఆపరేటివ్ సొసైటీలు వున్నవి. వారు తప్ప ఒయటకు తీసుకువెళ్ళి అమ్మడానికి లేదు. క్లారిఫై చేస్తారా?

శ్రీ డి. నరసయ్య (అసిఫాబాద్) :—అధ్యక్షా, పోయిన సంవత్సరం, హరిజనులు యిండ్లు కట్టుకోడానికి కలప ఫారెస్టు నుండి తీసుకుపోవడానికి కలక్టరుకు అప్లికేషను పెట్టుకుంటే సప్లయి చేస్తామని హామీ యిచ్చారు. ఇంతవరకు అమలు కాలేదు. రెండవది, ప్లాంటేషను చేసిన ప్రాంతములో ఎగ్రికల్చర్ చేసుకోడానికి ఒక జి.ఓ. పాసు చేశారు. కాని ఫారెస్టు డిపార్టుమెంటు ఆ ప్రాంతములో ఎగ్రికల్చర్ చేసుకోడానికి అవకాశం యివ్వడంలేదు. మూడవది, ఫారెస్టు ల్యాండు డిక్లేరు చేసినతరువాత ఫారెస్టుకు వుపయుక్తం కాని ల్యాండ్సు వారు సరండరు చేసుకొని హౌసు సైట్సు క్రింద చేసి నివశించడానికి అవకాశం యివ్వడంలేదు. ఈ మూడింటిపైన మంత్రిగారు సెలవు యివ్వాలి.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు (రాపూరు) :—మంత్రిగారు మేకల పెంపకం విషయం ప్రస్తావించారు. నా వుపన్యాసములో నేనే ప్రస్తావించాను. మేకలు సమీపములోవున్న అడవులకు వెళ్ళి చిన్న చిన్న చెట్ల ఆకులు మేస్తాయి. ఎక్కువ గ్రోత్ వున్న అడవులకుపోయే ప్రమాదంలేదు. అనుభవం లేనిదానివల్ల మనవారు బ్రిటిష్ ప్రభుత్వ పద్ధతినే అనుసరిస్తున్నారు. కాని నాకు తెలుసు, గొర్రెలకన్నా మేకలే ఎక్కువ ఆదాయం యిస్తాయి. వాటివల్ల పెద్దగా అడవులు

చెడిపోయే ప్రమాదం లేక . సర్వే జరిపించి ఫలితాలు బాగుంటాయో లేదో తెలుసుకోవానికి మంత్రిగారు పూనుకుంటారా ?

శ్రీ కె. సుబ్బారెడ్డి :—స్పెషల్ స్క్వాడ్ సిబ్బంది అని ఒకటి వుంది. నెల్లూరు జిల్లాలో అడవులు లేకపోయినా యిన్ని కేసులు పెట్టాలని ప్రభుత్వ నియమం వుందని కేసులు పెడుతున్నారు. రోడ్ మీద పోయే పశువులను తీసుకు వచ్చి కేసులు పెడుతున్నారు. అటువంటి స్పెషల్ స్క్వాడ్‌ను రద్దుచేసే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద వుందా ?

శ్రీ బాల్ రెడ్డి (డిచ్‌పల్లి) :—డిచ్‌పల్లి నియోజకవర్గములో యెల్లారెడ్డి అనే గ్రామములో ప్రభుత్వం 75 ఎకరాల భూమి హరిజన గిరిజనులకు చూపించారు. చానిలో కమ్మ, కొమ్మ కొట్టుకొని ప్రభుత్వం చూపించిన భూమిని చేసుకున్న నిరుపేద నిజామాబాదు జిల్లా కన్‌సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు మీద మంత్రి గారికి ఒక కంప్లైంటు ఇచ్చినందుకు ఆ హరిజన గిరిజనుల మీద ఒక కేసు పెట్టారు. అటువంటి అధికారిని. మంత్రిగారు అచటకు యినస్పెక్షన్‌కు వచ్చి చూచి, ట్రాన్స్‌ఫర్ చేస్తామన్నారు. కంప్లైంటు ఇచ్చినందుకు హరిజనుల మీద కోర్టులో కేసు నడిపిస్తున్నారు. మంత్రిగారు వారి మీద చర్య తీసుకుంటారా ?

శ్రీ జయరాములు :— అధ్యక్షా, అడవి ప్రాంతాలలో మోదుగు చెట్లు వుంటాయి ఆ ఆకులు కుచ్చుకొని విస్తర్లు కుట్టుకొని బీదవారు జీవిస్తున్నారు. వారిని పట్టుకొని సుంకం వేస్తున్నారు. ఇది చాలా అన్యాయం. ఏ నాడు లేనటువంటి పరిస్థితిని నిజామాబాదు గారు తెచ్చి పెట్టారు. విస్తరాకుల మీద సుంకం వేయడం చాలా శోచనీయం. నిన్ననే కరీంనగరం నుండి కర్నూలుకు లారీలో విస్తర్లు తీసుకుపోతూ వుంటే పట్టుకొని రెండువందల రూపాయలు వసూలు చేసుకున్నారు. బీదవాడు నిరుద్యోగులైన వారు కుట్టుకొని అమ్ముకొని జీవించేవారి మీద సుంకం వేస్తున్నారు అటువంటిది వేశారా ? వేసి వుంటే మాఫీ చేస్తారా ?

శ్రీ వి. శ్రీధరాద్రీశ్వరరావు :—అధ్యక్షా, నెల్లూరుజిల్లాలో రైలుప్రక్కన వెడుతూ వుంటే కొన్ని వేల ఎకరాలలో పిచ్చిమొక్కలు కనబడుతూ వుంటాయి. కొన్ని వేల ఎకరాల భూమి వేస్టుగా వుంది. ఫారెస్టు డిపార్టుమెంటు క్రింద వుంచుకున్నా మామిడిలాంటి మొక్కలు వేస్తే కొంత ఆదాయం వస్తుంది. అటువంటి కార్యక్రమం తీసుకుంటారా ?

శ్రీ నిజాంవలి :—రిజర్వేషనుకు సంబంధించినంతవరకు ఇకముందు సాధ్యం కాదని చెప్పడానికి చింతిస్తున్నాను. ఎక్కడ మొక్క వుంది, ఎక్కడ చిన్న బుష్ వుంది అనే మీమాంసలోకి వెళ్ళకుండా అడవులు అభివృద్ధి చేయడానికి ప్రభుత్వముతో సానవసభ్యులు ప్రజలు సహకరించాలని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు వేమనపై వేమన వల్ల నిరుద్యోగ సమస్య వచ్చినట్లు చెప్పారు. వాస్తవం. కాంట్రాక్టర్లు నిరుద్యోగులు అయినారు. వారు అనుకున్న కూలీలు కాలేదు. అడవుల్లో పని చేసేవారికి చెట్లు నరికేవారికి వేమనపై వేమన ద్వారా పడే బాధలు

జాగ్రత్తగా పరిశీలనచేసి, వారు కూడ సలహాలు ఇస్తే ఏ రూపంలో ప్రభుత్వం సహాయం చేయగలుగుతుందో తప్పనిసరిగా ప్రభుత్వం పరిశీలన చేస్తుంది. మేకలకు అవకాశం కల్పించడం సాధ్యం కాదు. సర్వేచేయడం వుండదు. ఎందుకంటే భారతదేశంలో సైంటిఫిక్ ఆలోచనచేసి చాలా మంచి తీసుకున్న నిర్ణయం యిది. కేంద్ర ప్రభుత్వం యిచ్చిన సలహా యిది. ఇంతకుముందున్న ఇందిరాగాంధీ గారి ప్రభుత్వంగాని ఈనాడున్న మొరార్జీదేశాయ్ గారి ప్రభుత్వంగాని ఇదే సలహా ఇస్తుంది. ఉద్యోగస్థుల అక్రమాలు జరుగుతున్నాయని, కఠిన సాధింపు వైఖరి తీసుకున్నారని తెలియజేసారు. నేను దానిని పరిశీలిస్తాను. ఆ వివరాలు నాకు అందజేస్తే ఈ హరిజనులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తుందని, దానిని ప్రభుత్వం రద్దుచేస్తుందని మనవిచేస్తున్నాను. అటువంటి అక్రమం చేసినట్లైతే రుజువు అయితే తప్పకుండా వారిపై చర్య తీసుకుంటామని నేను వారికి హామీ ఇస్తున్నాను. గౌరవసభ్యులు చెప్పిన సలహాలన్నిటిని పరిశీలన చేసి వాటి పరిష్కారానికి ప్రభుత్వంప్రయత్నం చేస్తుందని హామీ ఇస్తూ సెలవు తీసుకుంటున్నాను.

8-40 p.m.

గౌరవసభ్యుడు:— గ్రామాలలోని స్త్రీల ఓట్లతోనే మనం గెలిచాము. గ్రామాలలో ఉన్నటువంటి స్త్రీలు వ్యవసాయపు పనులు లేనప్పుడు మోదుగాకులు తెంపుకొని అమ్ముకొంటున్నారు. దానిమీద సుంకం ప్రభుత్వం వేస్తున్నదా ? వేస్తూ ఉంటే దానిని రద్దు చేస్తారా ?

శ్రీ నిజాంవలి:— స్త్రీల విషయంలో నేను తప్పకుండా ఆలోచన చేస్తాను. వేదవారు ఆ ఆకులను తీసుకొని పోవడానికి ఏ మేరకు అవకాశం ఉందో పరిశీలన చేసి తప్పకుండా సహాయం చేయడానికి ప్రయత్నం చేస్తాము. అది ఏమేరకు సాధ్యమో అది ఉద్యోగస్తులకు చెబుతున్నాను. వారి రిపోర్టు వచ్చిన తరువాత దానిని పరిశీలన చేస్తాను. సభ్యులందరు ఇచ్చిన అభిప్రాయాలను నేను స్వీకరిస్తూ ఆ సమస్యల పరిష్కారానికి తప్పకుండా ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇస్తున్నాను. గౌరవ సభ్యులు ఇచ్చిన కట్ మోషన్సును ఉపసంహరించుకొని దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. వెంకటనారాయణరెడ్డి (మదనపల్లి):— హార్సిలిహిల్సులో చందనపు కర్రలు, శ్రీ గంధపు చెక్కల చెట్లు ఉన్నాయి. వాటికి సరైన పోషణ లేదు. సరైన వాచ్‌మెన్ లేరు. అవన్ని హైదరాబాద్ కార్లలో వస్తున్నాయి, పట్టా లాండ్సులో ఉన్న శ్రీ గంధపు చెట్టుతీసుకున్నామని వారు చెబుతారు. గవర్నమెంటు పర్మిట్ తీసుకున్న తరువాత పట్టా లాండ్సులో ఉన్న చెట్లు అమ్ముకోవచ్చు

అనే ధ్యేయంతో ఆర్డరు ఇస్తే ఈ స్మగ్లింగు తగ్గుతుందని పరిశీలిస్తామని ఆదాయం వస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ కాసు వెంకట కృష్ణా రెడ్డి (నరసరావుపేట):— నరసరావుపేట దగ్గర వినుకొండ, రేపూడు ఉన్నాయి. ఇంకొక 80 మైళ్ళ దూరంలో శ్రీశైలం ఉంది అక్కడ అన్నమలై ఫారెస్టు ఉంది. అక్కడ రోజురోజుకు చెట్లుతరిగి పోతున్నాయి కాని పెరగడంలేదు. అక్కడ ఫారెస్టు ఆఫీసర్సును చూద్దామన్నా ఎప్పుడూ కనిపించరు. మంత్రిగారి స్టేట్ మెంటుతో నా అనుమానం తీరిపోయింది వారందరిని అడవులలోకి పంపిస్తున్నామని అన్నారు. సీతారాములవనవాసంలాగ ఇప్పటికైనా అధికారులందరిని అడవులకు పంపించడం చాలా మంచిది. ఇప్పుడు కొంత మంచి జరుగుతుందనే ఆశ నాకు కలుగుతున్నది.

(శ్రీ) వి. నారాయణస్వామి :— కోస్తల్ ప్రాంతంలో సరుగుడు చెట్లు కొట్టివేస్తున్నారని ఫిషర్ మెన్ మీద కేసులు పెడుతున్నారు. వారు తమ పలలను ఆ చెట్లమీద ఆరవేసుకొంటున్నారు. లేకపోతే జాగాలేదు. నేను కలెక్టరుగారితో మాట్లాడాను. సముద్ర పాయింటుకు ఆ గ్రామానికి 200 మీటర్లు ఖాళీ వదలి పెట్టాలని అనుకున్నాము కాని ఇప్పుడు అది లేకుండా ప్లాన్ చేపను చేస్తున్నారు. దానిని గురించి ప్రత్యేకమైన ఆర్డర్లు జారి చేస్తారా?

శ్రీ నిజాంవలి:—సరుగుడు చెట్ల విషయం కాని ఇంకొక రకమైన చెట్లను కాని ఎవరైనా నరికితే చట్టం ప్రకారం చర్య తీసుకుంటాము. ఎవరైనా చట్టం బయటని మనవిచేస్తున్నాను. ఈ విషయంలో మినహాయింపు లేకుండా ఎవరు నరికినా నేరం అయిన పని.

మిస్టరు స్పీకరు:—అది కాదండి. కోస్తల్ ఏరియాలో ఫిషర్ మెన్ విలేజెస్ దగ్గర వారు వలలు ఆరవేసుకొనడానికి అవకాశం లేకుండా అక్కడ ప్లాన్ చేపను చేయబోతున్నారట. వారికి కొంత ప్రదేశం వదలిపెట్టి చేసుకోండి.

శ్రీ నిజాం వలి:—ప్లాన్ చేపనువల్ల జాలర్లకు ఏమైనా ఇబ్బంది ఉంటే పరిష్కారం చేయడానికి ఎక్కడైనా సాధ్యమైతే తప్పకుండా ప్రభుత్వం పరిశీలన చేస్తుంది.

శ్రీ గోకా రామస్వామి :—అధ్యక్షా, ఈ డిమాండుమీద 8 మంది గౌరవ సభ్యులు మాట్లాడి చక్కటి సలహాలు ఇచ్చారు. ఈ డిపార్టుమెంటు ఇంకా అభివృద్ధి చెందాలని, బీద ప్రజలసంక్షేమం కోసం ఇంకా కృషి చేయాలని చెబుతూ వారందరూ మంచి సలహాలు ఇచ్చారు. వారందరికి నా ధన్యవాదాలు. 1978—79లో ఈ శాఖకు 2.03 కోట్లు బడ్జెటు ఉండగా గత సంవత్సరం 27.6% పెంపు జరిగింది. ఈ సంవత్సరం 258.6% పెంపు జరిగింది. దీనివల్ల మేము మత్స్యకారుల సంక్షేమం కోసం విశిష్టంగా కృషి చేస్తున్నామో తెలుస్తుంది. ఈమధ్య

కాలంలో కోస్టల్ డిస్ట్రిక్ట్సులో-విశాఖపట్టణం, కాకినాడ, నిజామపట్నంలో ప్రపంచ బ్యాంకులద్వారా వచ్చిన ప్రాజక్టులు అనేకంగా ప్రారంభం మవుతున్నాయి.

శ్రీ బి. నారాయణ స్వామి:—బాపనపాడు గురించి దీంలో ఏమీ చెప్పలేదు.

శ్రీ గోకా రామస్వామి :— మొన్ననే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బాపనపాడులో శాంక్షను చేసింది. నెల్లూరులో పులికట్టులో ఒక హార్బరు నిర్మించడానికి యు.కె. టీములో చర్చలు జరుపుతున్నాము. ప్రకాశం జిల్లాలో రామాయణపట్నంలో కూడా సర్వే జరుగుతున్నది కొక్కిలేరు ఫిషరీస్ రిపోర్టు రావాలి. మచిలీపట్నం గురించి శ్రీ పి. రంగారావుగారు చెప్పారు. మత్స్య పారిశ్రామికులకు సహకారం అభిస్తుంది. అనేకమంది పలకాళ్ల జీవితాలను మెరుగు చేయడం జరుగుతుంది. ఎఫ్.టి.ఐ ద్వారా కార్యక్రమాలు జరుగుతున్నాయి కాకినాడలో 75 మందికి, మచిలీపట్నంలో 25 మందికి శిక్షణ ఇచ్చే మెకనైజ్డ బోట్సు ఉన్నాయి. ఈ రోజున దాదాపు 650 మెకనైజ్డ బోట్సు ఉన్నాయి. 4 సంవత్సరాలలో ఈ పథకాలు పూర్తి అయిన తరువాత ఇప్పుడున్న మెకనైజ్డ బోట్సు కన్నా దాదాపు 1 1/2, 2 రెట్లు ఎక్కువయ్యే అవకాశం ఉంది. శ్రీ గోవిందరావుగారు ఒక విషయం చెప్పారు ఫిష్ మెన్ దగ్గరనుంచి కిలో ప్రాన్సు 75 రూపాయలకు కాని 60 రూపాయలకు అమ్ముతున్నారని చెప్పారు. అంటే అది హెడ్, లెయిల్ అన్ని తీసిన తరువాత, ప్రాసెసింగు తరువాత వచ్చిన రేటు. ఇది మత్స్య పారిశ్రామికులకు ప్రోత్సాహకరంగా ఉండడానికి మాత్రమే చేస్తున్నామని మనవిచేస్తున్నాను.

లీజింగు ఆఫ్ టాంక్సుగురించి ఒక కట్ మోషను ఉంది. అది పంచాయతీల ద్వారా జరుగుతున్నది. ఫిషరీస్ డిపార్టుమెంటు ద్వారా నూత్రం కాదని మనవిచేస్తున్నాను. పాకాల లేక్ గురించి ఒక కట్ మోషను ఉంది. వాటిని విత్ డ్రా చేసుకోవాలని మనవి చేస్తున్నాను. శ్రీ సత్యనారాయణగారు ఒక విషయం చెప్పారు ఒక్కొక్కడికి ఒక జాయింటు డైరక్టరును పంపించి అక్కడ ఏమైనా పొరపాటు జరిగితే దానిని పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను. గౌరవనీయులైన సభ్యులు చెప్పిన సలహాలను దృష్టిలో ఉంచుకుంటామని మనవిచేస్తున్నాను.

ప్రెస్ గాలరీలో చాలామంది విజిటేరియన్సు ఉన్నారు. ఈ శాఖకు సంబంధించి వారు సరిగా వ్రాయడం లేదు.

మీ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ కట్ మోషన్స్ విత్ డ్రా చేసుకోవలసిందిగా కోరుతూ ఈ బడ్జెట్ డిమాండును పాస్ చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ కారటాల సత్యనారాయణ:—అసలు మన రాష్ట్రంలో బైస్తవాళ్ళలో చదువుకున్న యువకులే చాల తక్కువ. ఫిషరీస్ డిపార్టుమెంటులో బైస్తవారి 8-50 p. m.

బిడ్డలకు, ఆ చెరువుకానే కొద్దిమందికి అయినా వీటిలో అవకాశంలేదు. కార్పొరేషను లోనూ డిపార్టుమెంటులోనూ కూడా ఇతరులతో నింపుతున్నారు. స్వయంగా నాకు తెలిసిన ఎం.కామ్ ఫస్టుక్లాసులో పాస్ అయిన కాండిడేటుని నేను కలెక్టరుగారికి ఫిషరీస్ డెవలప్‌మెంటు కార్పొరేషను ఉన్న అధికారులు మా పాంతం నిమిత్తం కొన్ని పోస్టులు వస్తే వారికి ఇవ్వమని చేశాను. పార్టు టైములో ఇస్తామని అన్నారు. ఇవ్వలేదు. కాని ఈ లోపల మాతరం అనేకమంది ఉద్యోగులను డెప్యూటేషన్‌మీద కార్పొరేషనులో వేస్తున్నారు అందుకని నేను మంత్రిగారికి మనవి చేసేది ఏమిటంటే అసలు ఆ డిపార్టుమెంటులో ఎన్ని ఉద్యోగాలు ఇస్తున్నామని, ఫిషరీస్ డిపార్టుమెంటులో వారికి ఏమైనా అవకాశాలు ఇస్తున్నామా, లేదా, అనేటటువంటిది ఒకసారి పరిశీలన చేస్తారా ?

శ్రీ పూల సుబ్బయ్య :— మంత్రిగారు చెప్పిన సమాధానం ఆయనకు తృప్తిగా ఉన్నదేమో గాని మాకు అంత తృప్తిగా లేదు. ఓడరేవులకు పోయి చూశాము. వారిని మధ్యదళారీలు దోచుకుంటున్నారు. వారికి సరి అయిన రేటు ఇవ్వడంలేదు. మీరు కార్పొరేషనుకి ఎక్కువ డబ్బులు ఇచ్చి వారిని ఆ దోపిడీదారు నుంచి విముక్తి చేయడం ప్రధానమైన సమస్య. అందుచేత మధ్య దళారీలను రద్దు చేసి కార్పొరేషను ద్వారా సరి అయిన రేటుకి వారి దగ్గర చేపలు కొనడమే దరిష్కార మార్గము. అది ఆలోచన చేస్తారా ?

శ్రీ గోకా రామస్వామి: — అది తప్పకుండా చేస్తాము. అసలు ఈ కార్పొరేషను పెట్టిందే అందుకు. తరువాత మన గౌరవ సభ్యులు చెప్పినట్లు ఫిషర్‌మెన్ పిల్లలకు కార్పొరేషను ద్వారా ఇటువంటి అవకాశాలు కలుగ జేస్తాము అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఆదెయ్య:— ఫిషర్‌మెన్‌కి సహాయం కావాలి అంటే ప్రతి విలేజ్ ఒక రిజిస్టర్డు ఫిషర్‌మెన్ సొసైటీ కావాలి. అయితే అది రిజిస్టరు చేయించుకోవాలి అంటే ఈ ఫిషర్‌మెన్‌కి చాల ఇబ్బందిగా ఉంటుంది. దయచేసి ఒక ఇవిల్ గూలుగాని తమరు పంచినట్లయితే, ప్రతి విలేజ్‌కి ఒక ఫిషర్‌మేన్ కోఆపరేటివ్‌గాని లేదా తే గ్రూప్ ఆఫ్ విలేజస్‌కి ఒక ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీ పెట్టినట్లయితే అది ఎఫెక్టివ్‌గా మనం చేసే ఫన్క్షనింగు అంతా వారికి బెనిఫిట్ అవుతుంది కనుక మంత్రిగారు ఈ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తారా ?

శ్రీ గోకా రామస్వామి:— తప్పకుండా చేస్తాము.

Mr. Speaker ;—Now I am putting all the cut motions for voting.

The Question is :

To reduce the allotment of Rs.18,39,58,000/.. for (p by Rs. 100/ :

అనకాపల్లి రూరల్ ఎలక్ట్రిక్ ల్ కార్పొరేషను అక్కడ మేనేజింగ్ డైరెక్టరు వరదలు పేరుతో 8 లక్షలు పైగా నష్టం చూపించి, ఆ విధంగా ధనం దుర్వినియోగం చేసినప్పటికి యిందు పై నేటివరకూ ఎంక్వయిరీ జరిపించనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 18,39.58,800/—for Co operation by Rs.100/—

for the total failure of the public distribution system like Super Bazars to ensure Supplying of essential commodities at fair prices and reasonable rates and for the misappropriation misutilisation of public funds in the orgaisations.

To reduce the the allotment of Rs. 18,39,58,800/— for cooperation by Rs.100/—

మెదకు జిల్లా, నర్సాపూర్ తాలూకాలో శికిందరపూర్, నానుకపర్లి, శివ్వంపురం, బొడపట్ల, మొదలగు సహకారసంఘములో పక్షపాతము, దుర్వినియోగము, అపహరణలు, తీవ్రరూపము దాల్చినందుకు వాటిని అరికట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,39,58,800/— for Cooperation by Rs. 100/—

మెదకు జిల్లా సహకార సంఘాల యొక్క ధనమును, దుర్వినియోగము, రుణాల అపహరణలు విపరీతముగ పెరిగిపోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,39,58,800/— for Cooperation by Rs. 100/—

మెదకు జిల్లా సహకార సంఘ సభ్యులు, వరపతి లేని చినవారలకు వరపతి ఇవ్వగలందులకు లేనిపోని పరతులు విధించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,39,58,800/— for Cooperation by Rs. 100/—

To criticise the bankrupt administration of the Cooperation Department which has practically failed to build a genuine cooperative market and which has helped degeneration of the entire cooperative market.

To reduce the allotment of Rs. 18,39,58, 800/— for Cooperation by Rs. 100/—

For not providing required credit facilities ; for not recovering the misapproprited amout and not punishing the guility ; and for not holding elections to Cooperatives at all levels.

To reduce the allotment of Rs. 18,39,588,00/— for Cooperation by Rs 100/—

విశాఖపట్నం, జిల్లా, కోటఉరట్ల, నర్సీపట్నం, విస్తృత సహకార పరపతి సంఘాలలోని మిస్ ఎప్రొప్రియేషను యింతవరకూ విచారణ జరగనందున,

To reduce the allotment of Rs. 18,39,58,800/— for Cooperation by 100/—

విశాఖపట్నం జిల్లా, విజయనగరం సెంట్రల్ బ్యాంకులో మధ్య తరగతి వరవతి సౌకర్యము 1978-79 సంవత్సరములో రైతులకు అందనందున.

To reduce the allotment of Rs. 18,39,58,800/- for Cooperation by Rs. 100/—

విశాఖపట్నం జిల్లా, ఎలమంచిలి తాలూకా, పూడిమడక గ్రామములోఉప్పు పండించే జాలరు యువజన సంఘమును, గ్రాడ్యుయేట్సు సహకార ఉప్పు పండించే సంఘమును రెండు సంవత్సరముల నుంచి రాజకీయ వత్తిడివ ల్ల రిజిష్టరు చేయ కుండా ఉన్నందున

To reduce the allotment of Rs. 88,04,73,000/—for Agriculture by Rs.100/—

మెదకు జిల్లా, నర్సాపూర్ తాలూకాలో కాతివల్లి గ్రామంలో రసాయనిక గిడ్డంగి పెట్టనందుకుగాను, ఆ ప్రాంతపు రైతులకు తీవ్రమైన నష్టము జర్గుతున్నందున నిరసనగా.

To reduce the allotment of Rs.88, 04, 73,000/-for Agriculture by Rs.100/-

మెదకులో జిల్లాలో అవసరమైన రసాయనిక ఎరువులు, పెస్టిసైడ్స్ మంచి వంగడాల విత్తనములు అందించుటలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 88,04,73,000/—for Agriculture by Rs.100/—

మెదకు జిల్లా నర్సాపూరు తాలూకా సమితిలో మంచి, నూతన వంగడాల విత్తనాలు అందించడంలో సరియైన పద్ధతులలో విత్తనాలు ఉపయోగించుటలో విఫలమైనందుకు గాను నిరసనగా.

To reduce the allotment of Rs. 88, 04, 73,000/-for Agriculture by Rs.100/-

మెదకు జిల్లా, నర్సాపూరు తాలూకాలో వున్న బడె నర్సాపూరు సమితిలో తగిన సిబ్బందిని కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 88,04,73,000 for tAgriculture by Rs.100-

To criticise the failure of the Government in providing in good seeds, pesticides and fertilisers to the ryots in time and in the requisite quantities.

To reduce the allotment of Rs. 88,04,73,000/— for Agriculture by Rs. 100 /—

For not providing fertilisers and other inputs at cheaper rate to the farmers and remunerative prices to the agricultural produces

To reduce the allotment of Rs. 88,04,73,000/— for Agriculture by Rs. 100/—

No incentive prices to the crops raised by the forming commnnity and lack of efforts to modernise the very conventional agricultural system, though our state is mainly agricultural, state we must see what Haryana and Punjab have done.

To reduce the allotment of Rs. 88,04,73,000/—for Agriculture by Rs. 100/-

Lack of proper storage facility in rural area, resulting in damage to the agricultural wealth, request to seek the assistance of Central Govt. where it is constructing such facilities to many villages at Haryana, Orissa, Punjab with the help of World Bank assistance.

To reduce the allotment of Rs.88,04,73,000/– for Agriculture by Rs.100/-

గ్రౌండ్ వాటరు డిపార్టుమెంట్ వారు నేటి డి.పి ఎ.పి, జిల్లాయైన మహబూబ్ నగరులో చేరిన కొల్లాపురం తాలూకా గ్రామంలో నేటికి పరిశీలించ నందున

To reduce the allotment of Rs.10,88,10,000/- for Animal Husbandry by Rs.100/-

మెదకు జిల్లా నర్సాపూర్ తాలూకాలో చాలా ప్రాంతములో పశువుల హాస్పటల్ లేక పశువులు ప్రతి సంవత్సరము మరణవాతకు గురి అవుతున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.10,88,10,000/- for Animal Husbandry by Rs.100/-

మెదకు జిల్లా నర్సాపూర్ తాలూకాలో, గ్రామం పాతినూరుకు తరలించ వలసిన పశువుల సబ్—సెంటరును సంవత్సరముల తరబడి అక్కడనే వుంచుటలో పక్షపాత వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs.10,88,10,000/- for Animal Husbandry Rs.100/-

పశువైద్యశాలల్లో నేటికి కొల్లాపురం తాలూకా ప్రాంతములో వెటర్నరి అసిస్టెంటు సర్జను పోస్ట్‌లు ఖాళీగా యుంచినందున.

To reduce the allotment of Rs.10,88,10,000/- for Animal Husbadry by Rs. 100/

అచ్చంపేట తాలూకాలో కొండవాగులోకు సమీపంలో ప్రభుత్వ రిజర్వు ఫారెస్టులో భూమి కేటాయించిన తర్వాత కూడా లైవ్ స్టాక్ ఫారమ్ ఏర్పాటు చేయక చాటవేస్తున్న ఉదాసీన వైఖరికి వ్యతిరేకముగా.

To reduce the allotment of Rs.10,88,10,000/- for Animal Husbandry by Rs.100/-

ఇందుర్తి మరియు రామవరం గ్రామాలలో ఆర్.ఎల్.డబ్ల్యు. సబ్-సెంటర్లకు అనుమతి యివ్వనందుకు, యిచ్చిన బొమ్మనపల్లికి కనీసం కంపౌండరును కూడ యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1,70,00,000/- for Dairy Development by Rs.100/-

మెదక్ జిల్లా, నర్సాపూర్ తాలూకాలో డైరీ డెవలప్ మంట్ వైపు నుండి పాలశీతల కేంద్రము ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the alotment of Rs. 1,70,00,000/- for Dairy Development by Rs.100/-

For not sanctioning the mini milk chilling plant at Poramamilla Badvel for Cuddaph (Dt.).

To reduce the alotment of Rs.1,70,00,000/- for Dairy Development by Rs.100/-

కొల్లాపూరంలో పాలశీతల కేంద్రము ఏర్పాటుకై ప్రతిపాదన సిద్ధం చేసి తిరిగి యితర ప్రాంతాలకు తరలిస్తున్నందున.

To reduce the allotment of Rs.6,80,84,000/- for Fisheries by Rs.100/-

రాష్ట్రములో గతంలో రాష్ట్రప్రభుత్వము ఆదేశాల ప్రకారం పంచాయతీల ఆర్థికవనరులు పెంచుటానికు పంచాయతీల ప్రాంతములో వున్న చెఱువు కుంటలలో చేపలు పెంచటానికు వాటిద్వారా లభించే ఆదాయము పంచాయతీలకు లభించుము, కాని యిప్పుడు విడుదలైన జి.ఓ.ద్వారా తిరిగి ఫీషరీస్ డిపార్ట్ మెంటుకు అప్పగించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.6.80,84,000/- for Fisheries by Rs.100/-.

For not permiting the fishermen to fish in the Pakhal lake i Warangal District,

To reduce the allotment of Rs.6,80,84,000/- for Fisheries by Rs.100/

విశాఖజిల్లా, ఎలమంచిలి తాలూకా, బంగారమ్మపాలెం తుఫాను సమయమున నష్టపడిన జాలర్లకు కొయ్యలెప్పలు సరఫరాకు లక్షరూపాయలు శాంక్షను చేసి, యింతవరకు పూర్తి పరుపరాచేయక స్థానిక చేపల వ్యాపారులతో వ్యవహారంచుము గమనించగలరు. ఒక్కొక్క ఆసామి వద్ద 500 రూపాయలు అర్థించుచున్న వారిని వెంటనే ఉంచుటకు నిరసనగా.

To reduce the allotment of Rs.6,80,84,000/- for Fisheries by Rs.100/-

Failure in tapping the marin wealth of State and the consequent loss of foreign exchange, lack of scientific technological and scientific assistance to the fishermen and the obvious distress to the said community.

To reduce the allotment of Rs.15,65,68,000/- for Forests by Rs.100/-

To criticise the attrocities of Forest Officers that are being committed against the poor landless people who are cultivating cultivable waste lands in the reserved forest areas.

To reduce the allotment of Rs.15,65,68,000/- for Forests by Rs.100/-

To criticise the inability of the State Government to protect our forests from the hands of the unscrupulous forest officers and other who are connaving and destroying the forest.

To reduce the allotmant of Rs.15,65,68,000/- for Forests by Rs.100/-

For not perimitting fishing in Pakhal lake in warangal District and for not relaxing the restrictions improved under game sanctuary in respect of cultivation and transport communications.

To reduce the allotment of Rs.15,65,68,000/- for Forests by Rs.100/-

For not enhancing the wage rates to the Beedi leaves workers 10 paise per bundle containing 100 leaves as per the recommendation of the Estimates Committee.

To reduce the allotment of Rs.15,65,68,000/- for Forests by Rs.100/-

Since the Government have not accepted to disreserve all the Beroons in the Telangana area taken into the reserved forest under afforestation scheme 1956; and for not conceeding the demand that the cultivatad lands taken into ths forest be excluded.

To reduce the allotment of Rs.15,65,68,000/- for Forests by Rs.100/-

For not taking action against Sarvasri Pratap Reddy, Chandra Sekhar Rao, the D.F.O. anc Conservator of Forests respectively for their offenees committed in Warangal Districts in respect of destruction of Bamboo Coups in collution with the private contractors.

To reduce the allotment of Rs.15,65,68,000/- for Forests by Rs.100

గ్రామాల్లో రైతులకు సరసమైన ధరల్లో వంటచెరకు సరఫరా ఏర్పాటు చేయవందుకు

To reduce the allotment of Rs.15,65,68,000 - for Forests by Rs.100/-

వ్యవసాయ పనిముట్లుకు మరియు వంటచెరకు నిమిత్తం చౌక ధరలో రైతులు దుకాణములు కొల్లాపురం తాలూకా ప్రాంతములో ఏర్పాటు చేయక రైతులను, కూలీలను ఇబ్బందిపెట్టినందున.

To reduce the allotment of Rs. 15,65,68,000,- for Forests by Rs.100/-

No activity on the front of conservation of forest, wealth and sorry methods of deforestation leading to the pollution of atmosphere, effecting rain cycle.

Sri S. Jaipal Reddy pressed for division.

The House then divided thus:—

Ayes:— 14; Noes:— 51; Neutrals:— Nil.

The Cut Motions were lost.

Mr Speaker:— Now I am putting the demands to vote.

The question is:—

"That the Government be granted a sum not exceeding Rs. 10,39, 58, 800 under Demand No. XXX III Co-operation."

"That the Government be granted a sum not exceeding Rs. 10,88, 10,000 under Demand No. XXXVI- Animal Husbandry."

That the Government be granted a sum not exceeding Rs. 1,70,00,000, under Demand No. XXXVII Dairy Development."

"That the Government be granted a sum not exceeding Rs. 8804, 73, 000 under Demand No. XXXIV- Agriculture."

"That the Government be granted a sum a not exceeding Rs. 15,65, 68, 000 under Demand No. XXXIX- Forests."

"That the Government be granted a sum not exceeding Rs. 680, 84,000 under Demand No. XXXVIII- Fisheries."

The Motion was adopted and demands granted.

8.35p.m. Mr. Speaker:—Now the House stands adjourned till 8-30 a.m. tomorrow

(The House then adjourned to meet again at 8-30 A. M.' on Tuesday, the 13th March, 1979).